ఈనాడు
హైదరాబాద్
HMDA
సోమవారం అక్టోబరు 21, 2024



ఆదివారం.. ఆడిపాడి.. ప్రజా సంబరాలు కార్యక్రమంలో భాగంగా జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో బంజారాహిల్స్‌లోని కేబీఆర్ ఉద్యానం వద్ద ఆదివారం ప్రకృతి, సంస్కృతితో కూడిన పునరుజ్జీవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నాపెద్దా ఆటపాటలతో సందడి చేశారు. షాపింగ్ స్టాళ్లు ఏర్పాటు చేశారు. – న్యూస్‌టుడే, జూబ్లీహిల్స్

ఒళ్లు హూనం..
గన్యానా.. డెంగీనా..?



- కొత్త లక్షణాలతో బెంబేలు
- నిలోఫర్ ఓపీకి బాధితులు
- అప్రమత్తత అవసరమంటున్న నిపుణులు

చికున్ గన్యా బారినపడిన వారిలో కొత్త లక్షణాలు కనిపిస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. వీరిలోనూ ప్లేట్‌లెట్లు తగ్గిపోతుండటంతో తొలుత వైద్యులు డెంగీగా అనుమానంతో ఎన్ఎస్1, ఐజీజీ ఎలీసా పరీక్షలు చేస్తున్నారు. డెంగీ లేదని తేలాక చికున్‌గన్యాకు చికిత్స అందిస్తున్నారు. చిన్నపిల్లలపై దీని ప్రభావం ఎక్కువగా కనబడుతోంది. ● నిలోఫర్ ఆసుపత్రిలో ఓపీకి నిత్యం 5-6 వరకు ఈ తరహా కేసులు వస్తున్నాయి. పిల్లల్లోనూ కీళ్ల నొప్పులు తీవ్రంగా ఉంటున్నాయి. ● చికున్‌గన్యా సోకిన వారిలో కొత్తగా ముక్కు భాగంలో నల్లని ప్యాచ్‌లు వస్తున్నాయని వైద్యులు తెలిపారు. దీన్ని నిర్ధారించడానికి ప్రభుత్వ ఆసుపత్రుల్లో పీసీఆర్ టెస్టులు అందుబాటులో లేవు. లక్షణాలను పరిగణనలోకి తీసుకొని చికిత్స అందిస్తున్నారు.

● నగరంలో డెంగీ కంటే చికున్‌గన్యా కేసులు అధికంగా నమోదవుతున్నాయని వైద్యులు పేర్కొన్నారు. జ్వరం తగ్గినా.. చాలా మందిలో 3-4 వారాలపాటు తీవ్ర కీళ్ల నొప్పులు ఉంటున్నాయి. ఇందుకు టైగర్‌దోమే కారణం. ● డెంగీ, చికున్‌గన్యా వైరల్‌కు సంబంధించినవే. నొప్పులు తగ్గడానికి కొందరు పెయిన్‌కిల్లర్లు వాడుతున్నారు. వైద్యుల సూచనలు లేకుండా వాడొద్దని సూచిస్తున్నారు. ● తీవ్రమైన జ్వరం వల్ల శరీరం త్వరగా డీహైడ్రేషన్ బారిన పడుతుంది. ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవడం వల్ల నిస్సత్తువ ఆవహించదు.



చికున్‌గన్యా లక్షణాలు...

● హఠాత్తుగా 102 డిగ్రీలకుపైగా జ్వరం ● తీవ్ర కీళ్ల, కండరాల నొప్పులు ● నొప్పులతో కదలలేని పరిస్థితి ● చేతుల మణికట్టు, కాళ్లు, మడమలు, భుజాల్లో నొప్పి ● చర్మంపై దద్దుర్లు, ముఖంపై నల్లటి ప్యాచ్‌లు ● జ్వరం తగ్గినా.. నెల రోజులపాటు కీళ్ల నొప్పులు ● కొందరిలో ప్లేట్‌లెట్లు తగ్గిపోవడం.

డెంగీ ఇలా..

- ఆకస్మిక అధిక జ్వరం(102 డిగ్రీలకుపైగా)
- తీవ్ర తల, కళ్ల వెనుక నొప్పి
- తీవ్రమైన కండరాల నొప్పి
- అలసట, వికారం, వాంతులు, అతిసారం
- జ్వరం ప్రారంభమైన రెండు రోజుల తర్వాత చర్మంపై దద్దుర్లు ● తేలికపాటి రక్తస్రావం
- ప్లాస్మా లీకేజీలు ● కాళ్లు, కళ్ల కింద వాపులు.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

● ఇంట్లో దోమలు లేకుండా చూసుకోవాలి. దోమ తెరలు వాడాలి. ● కుండీల్లో నీరు నిల్వ లేకుండా చూడాలి. చెత్తా చెదారం తొలగించాలి.
● పిల్లలను స్కూళ్లకు పంపేటప్పుడు చేతులు, కాళ్లు కప్పి ఉంచేలా సాక్సులు, ఇతర వస్త్రాలు ధరింపజేయాలి.
● ఇంటి చుట్టూ నీరు నిల్వ లేకుండా చూడాలి.

ఈనాడు, హైదరాబాద్


వైద్యులను సంప్రదించాలి



ప్రస్తుతం నగరంలో చికున్‌గన్యా ఎక్కువగా కనిపిస్తోంది. పిల్లలు కూడా ఈ జ్వరం బారిన పడుతున్నారు. 102 డిగ్రీల పైన జ్వరముంటే.. వైద్యులను సంప్రదించాలి. కొన్నిసార్లు చికున్‌గన్యాలో ప్లేట్‌లెట్ల తగ్గుదల ఉంటుంది. అంత ముప్పు కాదు. కానీ డెంగీలో ప్లేట్‌లెట్లు తగ్గడం, ప్లాస్మా లీకేజీలతో రోగి పరిస్థితి విషమంగా మారే ప్రమాదం ఉంటుంది. పిల్లల విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలి. **-డాక్టర్ ఉషారాణి, చిన్న పిల్లల వైద్యనిపుణులు, నిలోఫర్ ఆసుపత్రి**

'అనుమతి ఉన్న ఇళ్లను హైడ్రా కూల్చదు'

ఈనాడు, హైదరాబాద్: ప్రభుత్వ అనుమతితో నిర్మాణమైన కట్టడాలపై చర్యలు తీసుకోవట్లేదని హైడ్రా స్పష్టం చేసింది. అనుమతులు పొందిన ఏ ఒక్క నిర్మాణాన్ని కూడా హైడ్రా కూల్చదంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన ప్రకటనపై కమిషనర్ రంగనాథ్ స్పందించారు. సీఎం ఆదేశాలను, ప్రభుత్వ విధానాలను హైడ్రా పాటిస్తుందని, చట్ట ప్రకారం నిర్మించిన భవనాలను తొలగించే ప్రసక్తే లేదని ఆయన మరోమారు గుర్తుచేశారు. సామాజిక మాధ్యమాలు, వేర్వేరు సంస్థలు, వ్యక్తులు, రాజకీయ పార్టీలు సృష్టిస్తోన్న అపోహలను నమ్మొద్దని కోరారు. చట్ట పరిధిలోని భవనాలను కూల్చబోమని ఆయన వెల్లడించారు.



ఓపెన్ హార్ట్ సర్జరీ లేకుండా శస్త్రచికిత్స



కార్యశాలలో డైరెక్టర్ బీరప్ప, కార్డియాలజీ విభాగాధిపతి శ్రీనివాస్, సీనియర్ ప్రొఫెసర్ సాయిసతీశ్, వైద్యులు

నిమ్స్, న్యూస్‌టుడే: ఓపెన్ హార్ట్ సర్జరీ లేకుండా గుండె చికిత్సలను విజయవంతంగా పూర్తి చేస్తున్నట్లు పంజాగుట్ట నిమ్స్ ఆస్పత్రి డైరెక్టర్ నగరి బీరప్ప చెప్పారు. ఓపెన్ హార్ట్ విధానంలో ఎక్కువ ప్రమాదం ఉంటుందని, ట్రాన్స్‌కాథెటర్ ఎయుర్టిక్ వాల్వ్ ఇంప్లాంటేషన్ (టీఏవీఐ) ప్రక్రియతో వేగంగా శస్త్రచికిత్స పూర్తి చేయడంతో పాటు రోగులు త్వరగా కోలుకుంటారని చెప్పారు. ఆస్పత్రి ఆడిటోరియంలో ఆదివారం నిర్వహించిన కార్యశాలలో ఆయన మాట్లాడారు. కార్డియాలజీ విభాగాధిపతి శ్రీనివాస్ మాట్లాడుతూ.. 50 ఏళ్ల పైబడిన వారిలో గుండె కవాటాలు మూసుకుపోతాయని, తప్పనిసరి పరిస్థితుల్లో ఓపెన్ హార్ట్ సర్జరీ చేయాల్సి వచ్చేదని, ఇక ఆ సమస్య ఉండకుండా రక్తనాళాల ద్వారా గుండెకు కృత్రిమ కవాటాన్ని అమర్చొచ్చని చెప్పారు. ఈ తరహా చికిత్సకు కార్పొరేట్ ఆస్పత్రుల్లో రూ.20లక్షల వరకు అవుతుందని, నిమ్స్‌లో రూ.10లక్షల్లోనే పూర్తవుతుందన్నారు. ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయనిధి ఉపయోగించే వెసులుబాటు ఉంటుందని చెప్పారు. సీనియర్ ప్రొఫెసర్ సాయిసతీశ్, వైద్యులు పురుషోత్తం, శ్రీకాంత్ పాల్గొన్నారు.

రెండో దశ పూర్తి.. యాదాద్రిపై దృష్టి

ఈనాడు, హైదరాబాద్


ఎంఎంటీఎస్ రెండో దశ పనులు పూర్తవ్వడం, చర్లపల్లి టెర్మినల్ సిద్ధమైపోవడంతో కేంద్ర ప్రభుత్వం యాదాద్రి రైల్వే లైన్ విస్తరణ పనులపై దృష్టిసారిస్తోంది. తాజాగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చర్లపల్లి టెర్మినల్‌ను సందర్శించిన నేపథ్యంలో యాదాద్రి రైల్వేలైన్ పనులను ప్రారంభించనున్నట్టు చెప్పారు. దీంతో ఏడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుపై ఆశలు చిగురించాయి.

రూ.20కే చేరుకోవచ్చు..

నగరం నుంచి 65 కిలోమీటర్ల మేర దూరంలో యదాద్రికి రోడ్డుమార్గంలో వెళ్లే భక్తులకు 2గంటల సమయం పడుతోంది. అదే ఎంఎంటీఎస్ అందుబాటులోకి వస్తే సికింద్రాబాద్ నుంచి కేవలం 45 నిమిషాల నుంచి గంట వ్యవధిలో గమ్యం చేరుకోవచ్చు. నగరవాసులకు రూ.20కే, గంట వ్యవధిలోనే యాదాద్రి ప్రయాణం కల సాకారమవుతుంది. ఘట్‌కేసర్ వరకు ఉన్న ఎంఎంటీఎస్ లైన్‌ను రాయగిరి రైల్వేస్టేషన్ దాకా విస్తరించాలని అప్పటి ప్రభుత్వం నిర్ణయించింది. అక్కడి నుంచి యాదాద్రికి కొత్తగా మూడో లైన్ వేయాలని నిర్ణయించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో



నిర్మించేందుకు 2016-17లో రూ.330కోట్లలో. . రూ.220కోట్లు రాష్ట్ర ప్రభుత్వం భరించేలా ప్రతిపాదనలు తయారుచేసి పంపించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి వాటా నిధులు అందకపోవడంతో ప్రక్రియ ఆగిపోయింది. దీంతో మొత్తం కేంద్రం వాటాతోనే విస్తరించేందుకు 2023లో నిర్ణయం తీసుకుంది. అప్పటికే అంచనా వ్యయం రూ.330కోట్ల నుంచి రూ.412కోట్లకు పెరిగింది. అప్పటి నుంచి పెండింగ్‌లో ఉండగా.. కేంద్రమంత్రి తాజా ప్రకటనతో మళ్లీ తెరపైకి వచ్చింది.



(c) eenadu

అభయాంజనేయ ఆలయంలో పూజలు

హిమాయత్‌నగర్, న్యూస్‌టుడే: హిమాయత్‌నగర్ డివిజన్, నారాయణగూడ రాజ్‌మోహల్లాలో కొత్తగా నిర్మించిన అభయాంజనేయ స్వామి ఆలయంలో శనివారం నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, స్థానిక కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మీగౌడ్, ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయారెడ్డి పాల్గొన్నారు. భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల రామచంద్రారెడ్డి సైతం పూజలు చేశారు.


పూజల్లో ఎమ్మెల్యే దానం నాగేందర్, కార్పొరేటర్ మహాలక్ష్మీగౌడ్

ఖైరతాబాద్

• ఖైరతాబాద్ • జూబ్లీహిల్స్

వైభవంగా సంకటహర చతుర్థి

వెంగళ్‌రావునగర్, న్యూస్‌టుడే : వెంగళరావునగర్ డివిజన్ పరిధి అభయాంజనేయస్వామి ఆలయంలో ఆదివారం సంకట హర చతుర్థి పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా గణపతికి పంచామృత అభిషేకం, మహా గణపతి హోమం, గణపతి నామ స్తోత్రం హవనము తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల్లో పాల్గొన్న భక్తులకు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ నిర్వాహకుడు టి. వెంకటరమణ, ప్రధాన అర్చకులు పవన్‌కుమార్‌స్వామి పూజా కార్యక్రమాలను పర్యవేక్షించారు.


ప్రత్యేక అలంకరణలో గణనాథుడు

రూ.కోట్లతో అత్యవసర అభివృద్ధి పనులు


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్..

షేక్‌పేట, న్యూస్‌టుడే: త్వరలో రూ.కోట్లతో నియోజకవర్గంలో అత్యవసర అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ తెలిపారు. షేక్‌పేట వినోబానగర్ కాలనీ సంక్షేమ సంఘం కొత్త కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవం ఆదివారం స్థానిక భగత్‌సింగ్ సామాజిక భవనంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. మూడో సారి తనపై విశ్వాసంతో ఎమ్మెల్యేగా గెలిపించడం పట్ల ఆయన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. షేక్‌పేట అభివృద్ధికి చర్యలు తీసుకుంటానని, ఎలాంటి సమస్యనైనా ప్రజలు తన దృష్టికి తీసుకురావాలన్నారు. స్థానిక చారిత్రక పోచమ్మ దేవాలయం అభివృద్ధికి సహకారం అందిస్తానని చెప్పారు. నలభై ఏళ్లుగా వినోబానగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా సిద్ధసదానంద్ ఎన్నికవడం అభినందనీయమని, ఆయనపై ప్రజలకు ఉన్న నమ్మకానికి ఇది నిదర్శనమన్నారు. డివిజన్ భారాస, భాజపా, కాంగ్రెస్ అధ్యక్షులు ప్రదీప్‌కుమార్, జి. శివకుమార్, డి. సత్యనారాయణ, షేక్‌పేట సంక్షేమ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చాట్లసదానంద్, సార వెంకటేశ్, ఎం. అశోక్‌కుమార్, పి. బాబురావు తదితరులు పాల్గొన్నారు.

చింతలబస్తీ నుంచి.. జాతీయ స్థాయికి

హైదరాబాద్ హాకీ జట్టులో రాణిస్తున్న సాయి

న్యూస్‌టుడే, జూబ్లీహిల్స్: ఎనిమిదేళ్ల వయసులో చింతలబస్తీలోని ఇంటి పక్కన మైదానంలో హాకీ కర్ర పట్టి వేసిన గోల్స్, అతడిని జాతీయ స్థాయికి తీసుకెళ్లాయి. రైట్ ఇన్, సెంటర్ ఫార్వర్డ్ ఆటతో గోల్స్ కొట్టే ఆ యువకుడు డిగ్రీ చదువుతూనే పోలీసు కానిస్టేబుల్‌గా ఎంపికయ్యాడు. అటు వృత్తిలోనూ, ఇటు క్రీడలోనూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నాడు.

విద్యాభ్యాసం..

ఖైరతాబాద్‌లోని చింతలబస్తీలో నివసించే సాయి ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు స్థానికంగా ఉన్న ఫాదర్ రాక్‌మెమోరియల్ పాఠశాలలో, ఇంటర్ వెస్లీ కళాశాలలో, క్రీడా కోటాలో ఏవీ డిగ్రీ కళాశాలలో డిగ్రీ పూర్తి చేశాడు. డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్నప్పుడు 2009లో పోలీసు ఉద్యోగానికి ఎంపికయ్యాడు. అప్పటి నుంచి నగరంలోని వివిధ ఠాణాల్లో విధులు నిర్వహిస్తున్నాడు.

రాంలీల మైదానంలో..

సాయి తన బావ, తెలంగాణ హాకీ అసోసియేషన్ కార్యదర్శి సీఆర్ భీంసింగ్ ఆటను చింతలబస్తీలోని రాంలీల మైదానంలో చిన్ననాటి నుంచి గమనించేవాడు. అతడి ఆసక్తిని గమనించిన భీంసింగ్ కొన్ని మెలకువలు నేర్పించాడు. అదే సమయంలో కోచ్ ఈశ్వర్ వద్ద మరింత శిక్షణ పొందాడు. స్థానికంగా ఉన్న నవ భారత్ హాకీ క్లబ్‌లో అడుగుపెట్టి, హైదరాబాద్ జట్టుకు ఎంపికయ్యాడు. అక్కడి నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయిని దాటి జాతీయ స్థాయిలో అడుగుపెట్టాడు. పోలీసు శాఖలో జరిగే పోటీల్లోనూ సత్తాను చాటాడు.


పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ చేతుల మీదుగా అవార్డు తీసుకుంటూ..

ఎన్నో అవార్డులు...

● హైదరాబాద్ జట్టు తరపున 2006లో గచ్చిబౌలిలో జరిగిన చీఫ్ మినిస్టర్స్ కప్ పోటీలో విజేతగా నిలిచి అప్పటి ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. అదే ఏడాది స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, ఏపీ ఒలింపిక్ అసోసియేషన్ నిర్వహించిన పోటీల్లో జట్టును విజేతగా నిలిపారు.

● 2008లో ఆంధ్రప్రదేశ్‌లోని 4వ అండర్-18 జూనియర్ హాకీ ఛాంపియన్‌షిప్ పోటీల్లో సాయి ఉన్న జట్టుకు మూడో స్థానంలో నిలిచింది.

● 2010 నుంచి 2023 వరకు ఆల్‌ఇండియా పోలీస్ హాకీ పోటీల్లో ప్రతి సంవత్సరం పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబర్చాడు. 2010లో జరిగిన రేంజ్ మీట్‌లో ఛాంపియన్‌గా నిలిచిన సాయితోపాటు బృందానికి నగర పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ అభినందించారు.

కీళ్ల నొప్పులుంటే నడవకూడదనేది ఆపోహే


వాకథాన్‌ను ప్రారంభిస్తున్న డా.పవన్ గోరుకంటి

ఖైరతాబాద్: ప్రపంచ ఆస్టియోపోరోసిస్ డే సందర్భంగా కీళ్ల మార్పిడి శస్త్రచికిత్సలు చేసుకున్న రోగులతో నెక్లెస్ రోడ్డులో ఆదివారం వాకథాన్ నిర్వహించారు. యశోద హాస్పిటల్స్ డైరెక్టర్ డా. పవన్ గోరుకంటి వాకథాన్‌ను ప్రారంభించారు. కీళ్లనొప్పులు ఉంటే నడవకూడదనే అపోహ తొలగించేందుకే ఈ అవగాహన నడక నిర్వహించామన్నారు. ఆసుపత్రి సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్.సునీల్ దాచేపల్లి పాల్గొన్నారు.

పోలీసు అమరవీరులకు జోహార్లు
కీ॥శే॥ K.S వ్యాస్ IPS కీ॥శే॥ ఉమేష్‌చంద్ర IPS కీ॥శే॥ పరదేశీనాయుడు IPS
శాంతి భద్రతల పరిరక్షణలో తమ ప్రాణాలను పణంగా పెట్టి అమరులైన పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా వారికి మా శ్రద్ధాంజలి
ఫిల్మ్ నగర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది
Committee Members
RAJASEKHAR REDDY NITHISH REDDY
ANTHONY REDDY PRABKAR REDDY
JAIPAL REDDY
ALHAMARA COLONY HOSTEL ASSOCIATION
Alhamra colony, Shaikpet, Hyderabad.


బంజారాహిల్స్‌లోని పోలీసు కమాండ్ కంట్రోల్ భవనం వద్ద ట్రాఫిక్ జామ్ నిత్య కృత్యమైపోతోంది. సమీపంలోని దుకాణాలకు వచ్చేవారు తమ వాహనాలను రోడ్లపైనే నిలపడంతో ఈ పరిస్థితి ఎదురవుతోంది.

ట్రాఫిక్ జామ్.. నిత్యకృత్యం

విద్యార్థుల్లో శాస్త్రీయ భావాలు పెంచేందుకు సైన్స్ సంబరాలు


గోడపత్రిక ఆవిష్కరించిన కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

గన్‌ఫౌండ్రీ, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో శాస్త్రీయ భావాలు పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కోరారు. జన విజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 'చెకుముకి' సైన్స్ సంబరాల గోడపత్రాలను ఆయన ఆవిష్కరించారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజా మాట్లాడుతూ.. 36 ఏళ్లుగా విద్యార్థుల్లో శాస్త్రీయ భావాలు పెంపొందించేందుకు చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. చెకుముకి పరీక్షను నాలుగు దశల్లో నిర్వహిస్తామని, పాఠశాల, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో జరుగుతుందన్నారు. 8, 9, 10వ తరగతి విద్యార్థులు పాల్గొనాలని కోరారు. విజేతలకు బహుమతులు అందజేస్తామన్నారు. హైదరాబాద్ నగరంలో 20 వేల మంది విద్యార్థులు ఏటా చెకుముకి సైన్స్ పరీక్షకు హాజరవుతున్నారన్నారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావుల వరప్రసాద్, సోషల్ మీడియా సబ్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ లింగస్వామి, నగర నేతలు రవీంద్రబాబు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పోలీసు అమరవీరులకు జోహార్లు
కీ॥శే॥ K.S వ్యాస్ IPS కీ॥శే॥ ఉమేష్‌చంద్ర IPS కీ॥శే॥ పరదేశీనాయుడు IPS
శాంతి భద్రతల పరిరక్షణలో తమ ప్రాణాలను పణంగా పెట్టి అమరులైన పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా వారికి మా శ్రద్ధాంజలి
మధురానగర్ పోలీస్‌స్టేషన్ సిబ్బంది
VR BUILDERS & CONTRACTORS
MAVC Madhura Nagar Arya Vysya Committe
Ramana N.V (President)
H.No. D-89, Sri Narahari Nilayam, Opp. D-Block Park, Madhuranagar, Hyd- 500038. Ph: 9848110125

మేమున్నాం.. ఉ. 10 నుంచి మ. 1 గంట మధ్య
మీకు తోడుగా..

ఖైరతాబాద్	80085 73345
జూబ్లీహిల్స్	80085 73352
బంజారాహిల్స్	80085 73348

బంజారాహిల్స్, ఖైరతాబాద్, న్యూస్‌టుడే:

? బంజారాహిల్స్ రోడ్డు నం.2 నవోదయ కాలనీలోని జువారి సిమెంట్ సమీపంలో నిర్మల రెసిడెన్సీ ప్రాంతంలో కొన్నాళ్లుగా వీధి దీపం వెలగడం లేదు.
– రజని, స్థానికురాలు, నవోదయ కాలనీ

✓ ఆ ప్రాంతంలో గతంలో సమస్య తలెత్తితే పరిష్కరించాం. మళ్లీ సమస్య వచ్చినట్లు మా దృష్టికి రాలేదు. సిబ్బందిని పంపి వీధి దీపం వెలిగేలా చర్యలు తీసుకుంటాం.
– సుష్మ, మున్సిపల్ ఏఈ (వీధిదీపాల విభాగం), సర్కిల్– 18.

? ప్రేమ్‌నగర్‌లో ఓ భవనానికి అనుమతికి మించి అంతస్తుల నిర్మిస్తున్నారు. అంతేకాకుండా వీధి స్థలాన్ని ఆక్రమించి నిర్మాణం చేపడుతున్నారు. ఏప్రిల్‌లో ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా స్పందన లేదు. ఉప కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినా చర్యలు లేవు.
– స్థానికురాలు, ప్రేమ్‌నగర్

✓ నిర్మాణదారుకి తాఖీదు జారీ చేశాం. తదుపరి చర్యలకు స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్‌టీఎఫ్)కు సిఫార్సు చేశాం.
– శ్రీనివాస్, ఏసీపీ, జీహెచ్‌ఎంసీ జూబ్లీహిల్స్ సర్కిల్

నేటి నుంచి ప్రైవేట్ ఎలక్ట్రీషియన్లకు అవగాహన

ఖైరతాబాద్, న్యూస్‌టుడే: విద్యుత్తు ప్రమాదాలు నిరోధించేందుకు ప్రైవేటు సెక్టార్‌లో పని చేస్తున్న ఎలక్ట్రీషియన్ల కోసం పోలీక్యాబ్ కంపెనీ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు ఉచిత టెక్నికల్ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ఎలక్ట్రికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నక్క యాదగిరి ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 21, 22వ తేదీల్లో మదీనాగూడలోని రావిలా బ్రాండ్ హాల్‌లో, 23న నాగోల్‌లోని వైట్ పెర్ల్ బంకెట్ హాల్‌లో ఉదయం 10:30 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఈ సదస్సులు ఉంటాయని తెలిపారు.

వడ్డెర్ల సమస్యల పరిష్కారానికి కృషి


మాట్లాడుతున్న కార్పొరేటర్ సి.ఎన్ రెడ్డి

బోరబండ, న్యూస్‌టుడే: వడ్డెర్ల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని రహ్మత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ సి.ఎన్.రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వడ్డెర ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఎస్పీఆర్ హిల్స్ క్రీడాప్రాంగణంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. సి.ఎన్.రెడ్డి మాట్లాడుతూ.. ఎస్పీఆర్ హిల్స్ క్వారీ స్థలంలో రాళ్లు కొట్టిన వడ్డెరలకు ప్రభుత్వం తరపున పక్కా ఇళ్లు దక్కేలా చూస్తానని హామీ ఇచ్చారు. సంబంధిత అధికారులతో చర్చించి ఇక్కడి స్థలం వడ్డెరలకు దక్కే విధంగా చూస్తానన్నారు. తెలంగాణ వడ్డెర ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు వేముల యాదయ్య మాట్లాడుతూ.. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ఎస్పీఆర్ హిల్స్ క్వారీకి చెందిన 9ఎకరాల 16గుంటల స్థలాన్ని వడ్డెరలకు కేటాయించారని గుర్తుచేశారు. క్వారీ ప్రాంతంలో మిగిలిన స్థలాన్ని వడ్డెరలకు కేటాయించాలని ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు. వడ్డెర ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొలుసుల ఎల్లయ్య, నగర అధ్యక్షుడు ముద్దంగుల శేఖర్ పాల్గొన్నారు.

నడకదారి పక్కన పూల సోయగం



కేబీఆర్ ఉద్యానం ముందు జీహెచ్‌ఎంసీ నడకదారి పక్కన జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో ఆదివారం పునరుజ్జీవ వేడుకలు నిర్వహించారు. ఈ క్రమంలో నడకదారిలోని ఓపెన్ జిమ్ ప్రాంతంలో దాదాపు 1200 పూల మొక్కలను ఇక్కడ ప్రత్యేకంగా ఏర్పాటుచేశారు. పెటోనస్, ఇంప్రెషన్స్, మేరిగోల్డ్, ఐరిసన్ రకాలకు చెందిన మొక్కలన్నీ రంగుల పూలతో ఆకట్టుకున్నాయి. – న్యూస్‌టుడే, జూబ్లీహిల్స్.

నిర్వహణ కరవై.. చెత్తకు నిలయమై

బసవ తారకం క్యాన్సర్ ఆసుపత్రి రోడ్డులో ఏర్పాటు చేసిన ఈ ఫౌంటేన్ నిర్వహణ కరవైంది. మంచి నీరు ఉండాల్సిన ప్రాంతంలో చెత్తా చెదారం, మురుగుతో నిడిపోయింది. పరిసరాలు కళావిహీనంగా మారాయి.



పోలీస్ అమరవీరులకు జోహార్లు
శాంతి భద్రతల పరిరక్షణలో తమ ప్రాణాలను పణంగా పెట్టి అమరులైన పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా వారికి మా శ్రద్ధాంజలి
ఫిల్మ్‌నగర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది
My Home Girls Hostel - 8121161647
Flamingo Girls Hostel - 9966697037
Rivi Reddy Deluxe Girls Hostel - 8978524132
Jyothi Reddy PG Girls Hostel - 9959551212
Sai Sudha Men's Hostel - 7095898885
Delite Homes Men's Hostel - 9618112203
FALCON VALLEY HOSTELS ASSOCIATION
Falcon Valley, Shaikpet, Hyderabad - 500 008

SIDDHARTHA
DEGREE & PG COLLEGES
(Co-Ed & Women's), Kukatpally
M.Sc. & M.Com
Organic Chemistry
Computer Science
Microbiology
Nutritions & Dietetics
Applied Nutrition
Clinical Nutrition
Ph: 9848517836, 9440385848, 9492748205

అంధుల మధ్య ఇంటర్నేషనల్ చెఫ్ డే

సోమాజిగూడలోని రూట్స్ కాలేజ్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్, కలినరీ విద్యార్థులు ఇంటర్నేషనల్ చెఫ్ డేను అంధుల మధ్య జరుపుకొన్నారు. ఆదివారం బేగంపేటలోని ఆశా బ్లైండ్ హోమ్స్‌కు వెళ్లిన విద్యార్థులు 'లంచ్ విత్ లవ్' పేరుతో అక్కడి అంధులకు మధ్యాహ్న భోజనం వడ్డించారు.

– న్యూస్‌టుడే, సోమాజిగూడ



తెలుగు రాష్ట్రాల్లో ఎస్పీని బలోపేతం చేస్తాం

జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: తెలుగు రాష్ట్రాల్లో సమాజ్‌వాదీ పార్టీ(ఎస్పీ)ని బలోపేతం చేస్తామని ఆ పార్టీ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు పాశం వెంకటేశ్ అన్నారు. ఆదివారం జూబ్లీహిల్స్‌కు విచ్చేసిన ఆయనను ఆ పార్టీ నేతలు దండుబోయిన కల్యాణ్ యాదవ్, తెలంగాణ మాదిగ దండోరా అధ్యక్షుడు మదిరె నర్సింగ్‌రావు సత్కరించారు. వెంకటేశ్ మాట్లాడుతూ.. త్వరలోనే పార్టీ జాతీయ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్‌ను కలిసి ఆయన సూచనల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ స్థాయిల్లో కమిటీలు వేయనున్నట్లు తెలిపారు.


పాశం వెంకటేష్‌ను సన్మానిస్తున్న కల్యాణ్‌యాదవ్, నర్సింగ్‌రావు

పోలీసు అమరవీరులకు జోహార్లు
కీ॥శే॥ K.S వ్యాస్ IPS కీ॥శే॥ ఉమేష్‌చంద్ర IPS కీ॥శే॥ పరదేశీనాయుడు IPS
శాంతి భద్రతల పరిరక్షణలో తమ ప్రాణాలను పణంగా పెట్టి అమరులైన పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా వారికి మా శ్రద్ధాంజలి
బోరబండ పోలీస్‌స్టేషన్ సిబ్బంది
HOTEL RELAX INN
8-3-167/D/136, Kalyan Nagar, Hyderabad-38
Ph: 9642202111
Email: hotelrelaxinn23@gmail.com

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం - అక్టోబరు 21
కీ॥శే॥ K.S.వ్యాస్ I.P.S. కీ॥శే॥ ఉమేష్‌చంద్ర I.P.S. కీ॥శే॥ పరదేశీనాయుడు I.P.S.
శాంతి భద్రతల పరిరక్షణలో తమ ప్రాణాలను పణంగా పెట్టి అమరవీరులైన పోలీస్‌లకు మా శ్రద్ధాంజలి
సైఫాబాద్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ సిబ్బంది
Shree Sai JAGDAMBA PEARLS & JEWELLERS Pvt. Ltd.
5-9-12, Samrat Complex, Opp. A.G. Office, RBI Bank, Saifabad, Hyd-04 Ph: 040- 66888848

కళ సమాజ హితానికి ఉపయోగపడాలి


ప్రదర్శన ప్రారంభించిన రజత్ కుమార్, చిత్రంలో హరి, వకుళాభరణం కృష్ణమోహన్

బంజారాహిల్స్, న్యూస్‌టుడే: లలిత కళలు అజరామరమని, కళ సమాజ హితానికి ఉపయోగపడాలని, కృత్రిమ మేధ (ఏఐ) దూసుకొస్తున్న తరుణంలో చిత్రకళ పట్ల మరింత ఆదరణ పెరగాల్సిన అవసరం ఉందని వక్తలు అభిప్రాయపడ్డారు. నగరానికి చెందిన వీఎస్ఎల్ విజువల్స్ ఇంటర్నేషనల్ ఆర్ట్ గ్యాలరీ ఆధ్వర్యంలో చిత్రకారుడు హరి గీసిన చిత్రాల ప్రదర్శన 'పెర్సెవరన్స్' పేరిట బంజారాహిల్స్‌లోని తాజ్ డెక్కన్‌లో ఆదివారం కొలువుదీరింది. ఈ ప్రదర్శన ద్వారా వచ్చిన మొత్తంలో కొంత భాగాన్ని క్యాన్సర్ వ్యాధిగ్రస్థులకు అందజేయనున్నారు. స్థిరాస్తి సంస్థ మైరాన్ హోమ్స్ ఈ ప్రదర్శన నిర్వహణకు సహకారం అందిస్తోంది. విశ్రాంత ఐఏఎస్ అధికారి రజత్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ఓ చిత్రాన్ని ఆవిష్కరించారు. పద్మశ్రీ డా.మంజుల అనగాని. వకుళాభరణం కృష్ణమోహన్, సినీ సంగీత దర్శకుడు కోటి, మైరాన్ హోమ్స్ వ్యవస్థాపకుడు యువరాజు, విభిన్న రంగాలకు చెందిన డా.ఆశిష్ చౌహాన్, సుధా జైన్, అభినవ్ సర్దార్, రౌనక్ యార్ ఖాన్, చైతన్య రెడ్డి, మాల్యాద్రి, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

'ముదిరాజ్ కుల మహనీయులు' పుస్తకావిష్కరణ


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

ఖైరతాబాద్, న్యూస్‌టుడే: ముదిరాజ్ సమాజంలోని మహనీయులను గుర్తుచేసుకునేలా వారి వివరాలతో రూపొందించిన 'ముదిరాజ్ కుల మహనీయులు' పుస్తకావిష్కరణ ఆదివారం సోమాజిగూడలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించారు. ముదిరాజ్ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డా. శివ ముదిరాజ్ రాసిన పుస్తకాన్ని ఆ సామాజిక వర్గానికి చెందిన పలువురు ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఫిషరీస్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ పిట్టల రవీందర్ మాట్లాడుతూ.. ఏదైనా సమస్య పరిష్కారం కావాలంటే ఆ సమస్య పార్టీల అవసరంగా మార్చాలన్నారు. పుస్తక రచయిత మాట్లాడుతూ.. ముదిరాజ్ సమాజం ఒకచోట కలుసుకోవాలంటే ఏదైనా సందర్భం ఉండాలని, అందుకోసం ముదిరాజ్ మహనీయుల జనన, మరణ తేదీలతో ఈ పుస్తకాన్ని రూపొందించినట్లు తెలిపారు. సమావేశంలో ముదిరాజ్‌కులాన్ని బీసీ-డీ నుంచి ఏ లోకి మార్చేందుకు అడ్డంకులు-పరిష్కార మార్గాలు, స్థానిక సంస్థల్లో ముదిరాజ్ సమాజానికి రావాల్సిన వాటా, తెలంగాణ ప్రభుత్వంలో వాటా, ముదిరాజ్‌లకు నామినేటెడ్ పదవులు, ప్రత్యేక నిధులు, సంక్షేమ పథకాలపై చర్చించారు. సమావేశంలో బీఎస్పీ రాష్ట్ర కోఆర్డినేటర్ చంద్రశేఖర్ ముదిరాజ్, జన సమితి ప్రధాన కార్యదర్శి నిజ్జన రమేష్, ముదిరాజ్ ప్రతినిధులు ఉప్పరి నారాయణ, శ్రీకాంత్, వెంకటేష్, ఆశాప్రియ, రమాదేవి, ఉదయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగడ్డ రైతుబజార్‌లో కూరగాయల ధరలు

అమీర్‌పేట, న్యూస్‌టుడే: (ఇవి ఆదివారం నాటివి.. కిలోకు రూపాయల్లో) టమాట 39, నల్ల వంకాయ 35, పొడుగు వంకాయ 28, బెండ 55, పచ్చిమిర్చి 40, బజ్జి మిర్చి 75, క్యాప్సికం 75, పచ్చకాకర 38, పందిరిబీర 55, క్యాబేజి 26, క్యారెట్ 41, దొండ 28, గుండుబీన్స్ 125, గింజ చిక్కుడు 70, గోకరకాయ 35, కీర 23, దోస 35, బీట్‌రూట్ 33, ఉల్లి 45, ఆలు 37, చామ 45, మొరంగడ్డ 28, కంద 65, గోబీ 23, సొర 17, పొట్లకాయ 18.

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం - అక్టోబరు 21
కీ॥శే॥ K.S.వ్యాస్ IPS కీ॥శే॥ ఉమేష్‌చంద్ర IPS కీ॥శే॥ పరదేశీనాయుడు IPS
ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, సమాజ శ్రేయస్సు కోసం, రాజ్యాంగ సంరక్షణలో భాగంగా అహర్నిశలు పోరాడుతూ, త్యాగాల బాటలో నడిచి, కర్తవ్య నిర్వహణే ధ్యేయంగా భావించి విధి నిర్వహణలో తమ ప్రాణాలను ఫణంగా పెట్టి అసువులు బాసిన పోలీసు అధికారులకు మరియు సిబ్బందికి ఇవే మా అశ్రునయన జోహార్లు.
పంజాగుట్ట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిబ్బంది
GRT JEWELLERS Since 1964
HYDERABAD:
SOMAJIGUDA: 040 - 2333 1515
KUKATPALLY : 040 - 4025 1515
CHANDA NAGAR : 040 - 4020 1515
DR. A S RAO NAGAR : 040 - 2714 1515
Telangana | Andhra Pradesh | Karnataka | Tamil Nadu | Puducherry | Singapore

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం - అక్టోబరు 21
కీ॥శే॥ K.S.వ్యాస్ IPS కీ॥శే॥ ఉమేష్‌చంద్ర IPS కీ॥శే॥ పరదేశీనాయుడు IPS
ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, సమాజ శ్రేయస్సు కోసం, రాజ్యాంగ సంరక్షణలో భాగంగా అహర్నిశలు పోరాడుతూ, త్యాగాల బాటలో నడిచి, కర్తవ్య నిర్వహణే ధ్యేయంగా భావించి విధి నిర్వహణలో తమ ప్రాణాలను ఫణంగా పెట్టి అసువులు బాసిన పోలీసు అధికారులకు మరియు సిబ్బందికి ఇవే మా అశ్రునయన జోహార్లు.

పంజాగుట్ట పోలీస్ స్టేషన్ సిబ్బంది

GRT JEWELLERS Since 1964
HYDERABAD:
SOMAJIGUDA: 040 - 2333 1515
KUKATPALLY : 040 - 4025 1515
CHANDA NAGAR : 040 - 4020 1515
DR. A S RAO NAGAR : 040 - 2714 1515
Telangana | Andhra Pradesh | Karnataka | Tamil Nadu | Puducherry | Singapore

(c) eenadu

చరవాణి వినియోగంలో జాగ్రత్తలు అవసరం

బంజారాహిల్స్, న్యూస్‌టుడే: చరవాణి వినియోగంలో జాగ్రత్త అవసరమని సైబర్ నిపుణుడు మురళి తలశిల సూచించారు. కీలకమైన సమాచారం చరవాణిలోనే భద్రపరచుకుంటున్న నేపథ్యంలో ప్రజలు సైబర్ మోసాలకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యార్థులతో ఏర్పాటైన టెక్నో ఫౌండేషన్ మొదటి వార్షికోత్సవ వేడుకలు 'ఇల్యుమినేట్ 20 24' పేరిట బంజారాహిల్స్‌లోని గతి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చరవాణిలో ఏపీకే యాప్ డౌన్‌లోడ్ చేయవద్దని సూచించారు. ఆన్‌లైను గేమ్స్‌కు దూరంగా ఉండాలని సూచించారు. షేక్‌పేట మండల డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ యాదగిరి మాట్లాడుతూ.. డిగ్రీ స్థాయి విద్యార్థులు సమాజ సేవకు నడుం బిగించటం ముదావహమన్నారు. ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సతీష్ సహ వ్యవస్థాపకుడు లోహిత్ పాల్గొన్నారు.

ఖైరతాబాద్

• ఖైరతాబాద్ • జూబ్లీహిల్స్

ఐఎండీ, సీఎస్ఐఆర్‌లకు ఉత్తమ స్టాల్ అవార్డు

ఈనాడు డిజిటల్,హైదరాబాద్: దిల్‌సుఖ్‌నగర్‌లోని జి.పుల్లారెడ్డి మెమోరియల్ పాఠశాలలో నిర్వహించిన భారత్ ప్రైడ్ ఎగ్జిబిషన్ ఎక్స్‌పోలో 2024 ఉత్తమ స్టాల్ అవార్డును ఐఎండీ, సీఎస్ఐఆర్‌లు గెలుచుకున్నట్లు ఆ పాఠశాల ప్రిన్సిపల్ హూలాల్సూర్ జయశ్రీ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. మూడు రోజుల పాటు జరిగిన జాతీయ సైన్స్ అండ్ టెక్నాలజీ ఎక్స్‌పోలో సీఎస్ఐఆర్, ఐఎండీ, ఇస్రో, ఎన్ఆర్ఎస్‌సీ-సీఎస్ఐఆర్, ఎన్‌జీఆర్ఐ, ఎన్ఏఎల్, నేషనల్ కౌన్సిల్ ఫర్ సైన్స్ మ్యూజియం, వంటి ప్రముఖ సైన్స్ విభాగాలకు చెందిన 100 స్టాల్స్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ ఎక్స్‌పోను 50వేలకు పైగా విద్యార్థులు, ప్రజలు సందర్శించినట్లు తెలిపారు. ఈనెల 18న ప్రారంభమైన ఎక్స్‌పో ఆదివారంతో ముగిసిందన్నారు. ఉత్తమ స్టాల్ అవార్డును హైదరాబాద్ ఐఎమ్‌డీ డైరెక్టర్ నాగరత్న కొప్పర్తికి పాఠశాల ప్రిన్సిపాల్ హూలాల్సూర్ అందించారు. జాగృతి యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు నరేష్, శాస్త్రవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ అమరవీరులకు జోహార్లు
కర్తవ్య నిర్వహణే ధ్యేయంగా భావించి ప్రజాస్వామ్య పరిరక్షణకై విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమర వీరులకు మా జోహార్లు
జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ సిబ్బంది
TMH HOTELS FLAVOURS OF TMH Lakshmi Mandapa
TAJ MAHAL HOTEL
570, Rd No.92, Jubileehills, Hyd.
www.tmhgroup.in

"గచ్చిబౌలి పబ్‌లో డ్రగ్స్ తీసుకొని దొరికిన ప్రబుద్ధులు. మాదాపూర్ పబ్‌లో నవ్వుతూ పలకరించి జేబులు గుల్లచేసే అందమైన అమ్మాయిలు. బంజారాహిల్స్ బార్‌లో విదేశీ యువతుల నగ్న.. అర్ధనగ్న నృత్యాలు. నగరంలోని పలు పబ్‌లు, బార్‌లు వినోదం ముసుగులో విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నాయి. కుర్రకారును ఆకట్టుకునేందుకు దేశ, విదేశాల నుంచి అందమైన మగువలను రప్పిస్తున్నాయి.. తమను తాము మరచిపోయే సింథటిక్ డ్రగ్స్‌ను రుచిచూపుతున్నాయి. పలుమార్లు టీజీన్యాబ్, పోలీసులు, ఆబ్కారీ యంత్రాంగం తరచూ దాడులు చేసి కేసులు నమోదుచేస్తున్నా.. నిర్వాహకులు తీరుమార్చుకోవట్లేదు. కాసులు ఎదజల్లి మళ్లీ అనుమతులు తెచ్చుకుంటున్నారు."

ఈనాడు, హైదరాబాద్, - న్యూస్‌టుడే, జూబ్లీహిల్స్

మత్తెక్కించే డ్రగ్స్...

• పబ్‌లలో అసాంఘిక కార్యకలాపాలు
• కేసులు నమోదు చేసినా మారని నిర్వాహకులు

మైమరిపించే మగువలు



వలపు వల.. జేబుగుల్ల: మాదాపూర్, బంజారాహిల్స్. గచ్చిబౌలి ఇలా ఖరీదైన ప్రాంతంలో పబ్‌కు ఒంటరిగా వెళ్లారా.. కాస్త 'రిలాక్స్' అవ్వాలనే సమయంలో పక్కనే కూర్చున్న అందమైన యువతి పలకరింపు వినిపిస్తుంది. చిరునవ్వుతో ఆరా తీస్తుంది. తన మిత్రుడు వస్తానని చెప్పి ఎక్కడో చిక్కాడంటూ నమ్మిస్తుంది. మాటలతో మాయచేసి సరదా సంభాషణ నుంచి వలపు వాకిట్లోకి తీసుకెళ్తుంది. ఛీర్స్.. డ్యాన్స్.. ఆపై రొమాన్స్ అంటూ ఊరించి.. తేరుకునేలోపు మాయమవుతుంది. పబ్ నిర్వాహకులు వేలల్లో బిల్లు చేతిలో పెట్టి అతని ముక్కు పిండి మరీ వసూలు చేస్తారు.. గత కొద్ది రోజులుగా నగరంలో కొనసాగుతున్న దందాపై పోలీసులు ఎప్పటిప్పుడు చర్యలు చేపడుతున్నా కొందరు యజమానులు తమ తీరు మార్చుకోవడం లేదు.. గోవా, ముంబయి తరహాలో నగరంలోని పలు పబ్‌లు ఇతర రాష్ట్రాల యువతులు, మహిళలకు ఉచిత ప్రవేశం కల్పించి. కమీషన్ ఆశచూపి ఒంటరిపక్షులను యథేచ్ఛగా దోచుకుంటున్నారు.

◆ తాజాగా టాస్ పబ్ వ్యవహారంలోనూ ఇదే చోటుచేసుకొంది. దాదాపు 42 మందిలో 22మంది యువతులు, 20 మంది వివాహితులు శనివారం రాత్రి నిర్వహించిన పోలీసుల దాడుల్లో దొరికారు. వీరిలో చాలామంది గృహిణులున్నారు.

◆ ఆర్థిక అవసరాలకు పబ్‌కు వెళ్లి కాసింత సమయం అక్కడున్న వారిని తమ నృత్యాలతో రంజింపచేస్తున్నారు. వారితో కలిసి మద్యం సేవించి బిల్లును రెట్టింపు చేసి కమీషన్ తీసుకుంటున్నామంటూ పోలీసుల ఎదుట వాపోయారు.

◆ లెస్బాబ్ పబ్‌లో ఇదే తరహాలో నిర్వాహకులే అమ్మాయిలను తీసుకొచ్చి కస్టమర్లతో అధికంగా మద్యం తాగి బిల్లు పెరిగేలా దందా చేశారు.

◆ బంజారాహిల్స్‌లోనూ ఒక పబ్‌లో అమ్మాయిలను తీసుకొచ్చి దందా చేస్తున్నట్లు బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు.

సామాజిక మాధ్యమాలకు దూరంగా..

గోవా, ముంబయి, దిల్లీ, పుణె, బెంగళూరు వంటి నగరాల్లో కొన్ని పబ్బులు, బార్లలో యువతులు ప్రత్యేకంగా నృత్యాలు చేయడానికి వస్తుంటారు. రూ. 2-3వేలు ఇచ్చే ఒప్పందంతో రప్పిస్తున్నారు. కొన్ని పబ్‌లు ముజ్రాపార్టీకి ముంబయినుంచి హిజ్రాలను రప్పిస్తున్నారు. విదేశీ యువతుల నృత్యాన్ని ఆస్వాదించేందుకు ప్రత్యేక రుసుం వసూలు చేస్తున్నారు.

నవ్వుకు చిక్కి కేసుల్లో ఇరుక్కోవద్దు:

పబ్‌కు వెళ్లే సమయంలో అక్కడి పరిస్థితులను ముందుగా తెలుసుకొని వెళ్లాలని పోలీసులు సూచిస్తున్నారు. పరిచయం లేని యువతులు, మహిళలు వచ్చి మాట, మందు కలిపితే ముందుగానే పోలీసులకు సమాచారం ఇవ్వాలంటున్నారు. గతంలో రాడిసన్ బ్లూ ప్లాజా హోటల్‌లో మాదకద్రవ్యాల పేరుతో పోలీసులు దాడి చేసి దాదాపు 200 మందిని బంజారాహిల్స్ ఠాణాకు తరలించారు. బంజారాహిల్స్‌లోని ఆఫ్టర్ 9 పబ్‌లోనూ ఇదే తరహాలో 175 మందిని, టాస్ పబ్‌లో 142 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. చీకటి కార్యకలాపాలకు పాల్పడే పబ్‌లు, బార్‌లను సీజ్ చేయమని నగర సీపీ సీవీ ఆనంద్ స్పష్టమైన ఆదేశాలిచ్చినట్టు తెలుస్తోంది.

CINDERELLA DESIGNER EXHIBITION
EXCLUSIVE COLLECTION
19 TO 23 October-2024
Event Timings 10:30 AM - 08:00 PM
Kalinga Cultural Trust Road No.12 Banjara Hills
Call: 707 544 6658

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం - అక్టోబరు 21
శ్రీ K.S.వ్యాస్ I.P.S. శ్రీ ఉమేష్‌చంద్ర I.P.S. శ్రీ పరదేశినాయుడు I.P.S.
ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, సమాజ శ్రేయస్సు కోసం, రాజ్యాంగ సంరక్షణలో భాగంగా అహర్నిశలు పోరాడుతూ, త్యాగాల బాటలో నడిచి, కర్తవ్య నిర్వహణ ధ్యేయంగా భావించి విధి నిర్వహణలో తమ ప్రాణాలను పణంగా పెట్టి అసువులు బాసిన పోలీసు అధికారులకు మరియు సిబ్బందికి ఇవే మా అశ్రునయన జోహార్లు.
పంజాగుట్ట పోలీస్ స్టేషన్ సిబ్బంది
BAJAJ ELECTRONICS

పోలీసు అమరవీరుల సంస్మరణ దినం, అక్టోబరు 21
ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, సమాజ శ్రేయస్సు కోసం, రాజ్యాంగ సంరక్షణలో భాగంగా అహర్నిశలు పోరాడుతూ, త్యాగాల బాటలో నడిచి, కర్తవ్య నిర్వహణ ధ్యేయంగా భావించి విధి నిర్వహణలో తమ ప్రాణాలను పణంగా పెట్టి అసువులు బాసిన పోలీసు అధికారులకు మరియు సిబ్బందికి ఇవే మా అశ్రునయన జోహార్లు...
పంజాగుట్ట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిబ్బంది
PRATUL HONDA # 6-3-899/1, Raj Bhavan Road, Somajiguda, Hyderabad. Ph: 040-66732233
Branch Offices
SOMAJIGUDA: Rajbhavan Road, Cell: 8499951323,
ERRAGADDA: Beside Gokul Theatre, Cell: 99595 32323
YOUSUFGUDA: Sri Krishna Nagar, Cell: 8498820323,
Jubilee Hills: Plot No. 1360, Road No.: 45, Cell, 70368 60323,
Lakdikapool: Ground Floor, Opp Fateh Maidan Club, Cell: 7660892223

కేబీఆర్ ఉద్యానంలో వాకర్స్ సమస్యలు పరిష్కరించండి



సమావేశంలో మాట్లాడుతున్న విజయ్ కుమార్

జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: కేబీఆర్ ఉద్యానవనం నడకదారులను పార్కింగ్ సమస్య తీవ్రంగా వేధిస్తుందని, ఈ సమస్యపై అధికారులు దృష్టి సారించాలని కేబీఆర్ నేచర్ పార్కు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు విజయకుమార్ కోరారు. జూబ్లీహిల్స్‌లోని జింఖానా క్లబ్‌లో ఆదివారం నేచర్ పార్కు వాకర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నడకదారులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను కమిటీ దృష్టికి తీసుకొచ్చారు. ఉద్యానవనం వద్ద వాణిజ్య కార్యకలాపాలు జరుగుతున్నాయని వాటిని అరికట్టాలని సూచించారు. నడకదారులకు నడిచే దారిలో ఏదైనా ప్రమాదం జరిగితే వెంటనే వారిని ప్రధాన గేటు వద్దకు తీసుకొచ్చే విధంగా ఓ బ్యాటరీ వాహనాన్ని అందుబాటులో ఉంచాలని, ఫస్ట్ ఎయిడ్ కిట్లు ఏర్పాటు చేయాలని కోరారు. వారు మాట్లాడుతూ.. నడకదారులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఉద్యానవనంలో వయోవృద్ధులకు కూర్చునేందుకు అవసరమైన ప్రాంతాల్లో బల్లలు ఏర్పాటు చేయిస్తామన్నారు. అసోసియేషన్ కార్యదర్శి లక్ష్మారెడ్డి, కోశాధికారి సురేష్ అగర్వాల్, సంయుక్త కార్యదర్శి వైఈపీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పునరుజ్జీవ వేడుకలు

జూబ్లీహిల్స్: జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో కేబీఆర్ ఉద్యానవనం వద్ద పునరుజ్జీవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు ఇక్కడ ఏర్పాటు చేసిన క్లైంబింగ్‌తో పాటు ఇతర క్రీడల్లో పోటీపడ్డారు. జూట్ సంచులు, మిద్దె తోటల పెంపకం, చేనేత స్టాల్స్ ఆకట్టుకున్నాయి. ఖైరతాబాద్ సర్కిల్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి, ఉప కమిషనర్ ప్రశాంతి కార్యక్రమాన్ని పరిశీలించారు. వెంకటేశ్వరకాలనీ కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి పాల్గొన్నారు.

చికెన్ ధరలు

ఫాంరేటు	120–00
రిటైల్	142–00
డ్రెస్డ్	206–00
స్కిన్‌లెస్	234–00

'పబ్‌ని డ్యాన్స్‌బార్‌గా మార్చారు'

జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: బంజారాహిల్స్‌లోని టాస్ పబ్‌లో రూ. 2.50లక్షల విలువైన మద్యాన్ని స్వాధీనం చేసుకున్నామని, పబ్‌ను డ్యాన్స్‌బార్‌గా మార్చిన నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని టాస్క్‌ఫోర్స్ డీసీపీ సుధీంద్ర ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. అశ్లీల నృత్యాలతో అధిక బిల్లులు వసూలు చేసేందుకు ప్రత్యేకంగా మహిళలను, యువతులను నియమించుకున్న పబ్‌పై శుక్రవారం అర్ధరాత్రి తరువాత బంజారాహిల్స్ పోలీసులు, పశ్చిమ మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేసిన విషయం విదితమే. ఈ దాడుల్లో 149 మందిని అదుపులోకి తీసుకున్నారు. పబ్ యాజమాన్యం ఏర్పాటు చేసిన 42 మంది మహిళలు, ఏడుగురు నిర్వాహకులు, 98 మంది కస్టమర్లతోపాటు ఇద్దరు యజమానులు వీరిలో ఉన్నారు. నిబంధనలకు విరుద్ధంగా డీజే శబ్దాలతో పాటు, డిస్కో లైటింగ్‌లు, మహిళలతో నృత్యాలు చేయించి, అధికంగా మద్యం సేవించేలా మహిళలతో ప్రోత్సహించడాన్ని గుర్తించామన్నారు. పబ్ నిర్వాహణకు అవసరమైన లైసెన్స్ లేదని, ప్రవేశ రుసుంతో పాటు రూ. 500 మద్యానికి ప్రత్యేకంగా వసూలు చేస్తున్నారని వెల్లడించారు. పబ్‌లో డీజే సిస్టం, నగదు, స్వైపింగ్ యంత్రాలు, చరవాణులు సైతం స్వాధీనం చేసుకున్నట్లు డీసీపీ పేర్కొన్నారు. టాస్క్‌ఫోర్స్, బంజారాహిల్స్ పోలీసులను ఆయన అభినందించారు.

పోలీసు అమరవీరుల సంస్మరణ దినం అక్టోబరు - 21
శ్రీ కె.ఎస్. వ్యాస్ I.P.S. శ్రీ ఉమేష్‌చంద్ర I.P.S. శ్రీ పరదేశినాయుడు I.P.S.
మా అశ్రునయన జోహార్లు...
పంజాగుట్ట పోలీస్ స్టేషన్ సిబ్బంది
ONE INDIA ONE GOLD RATE
MALABAR GOLD & DIAMONDS
బంగారాన్ని ఒకే ఉత్తమ ధరకే కొనండి, భారతదేశ వ్యాప్తంగా
Somajiguda Circle, Hyderabad. Tel: 040 23418916

పోలీసు అమరవీరులకు జోహార్లు
శ్రీశ్రీ K.S వ్యాస్ IPS శ్రీశ్రీ ఉమేష్‌చంద్ర IPS శ్రీశ్రీ పరదేశీనాయుడు IPS
1959 అక్టోబర్ 21వ తేదీన 10 మంది జవాన్లు చైనాతో వీరోచితముగా పోరాడి అమర వీరులయ్యారు. నాటి నుంచి నేటి వరకు దేశరక్షణలో, శాంతి భద్రతల పరిరక్షణలో, చట్టానికి, పౌరులకు రక్షణ కల్పించేందుకు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఎందరో పోలీసు వీరులు, ధీరులు అమరులయినారు.
వారికి "Police Commemoration Day" సందర్భంగా మా అశ్రునివాళులు.
బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పోలీస్ అధికారులు మరియు సిబ్బంది - బంజారాహిల్స్

వందేళ్ల పండగకు సిద్ధం



ఆంధ్రప్రదేశ్ కృష్ణాజిల్లా తాడంకి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు హైదరాబాదులోని బంజారాహిల్స్ తబలా హోటల్‌లో ఆదివారం సమావేశమయ్యారు. 2025 జనవరి 12న పాఠశాల శతాబ్ది ఉత్సవాల నిర్వహణపై చర్చించారు. అప్పట్లో సెవెంత్ ఫార్మ్, ఎస్ఎస్ఎల్‌సి చదివిన వారు తమ జ్ఞాపకాలను పంచుకున్నారు. ప్రముఖ క్యాన్సర్ వైద్యుడు నోరి దత్తాత్రేయుడు ఇదే పాఠశాలలో చదువుకున్నట్లు అనంతలక్ష్మి గుర్తు చేశారు. తిరుమలప్రసాద్ నిర్వహించిన ఈ సమావేశంలో పూర్వ విద్యార్థి ఏనుగు మస్తాన్రావు, ఎమ్మెస్ ప్రకాశరావు, ఎర్రబోతు ప్రభాకర్‌రావు, ఎస్. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించిన పోలీస్ అమరవీరులకు సెల్యూట్
శ్రీశ్రీ K.S వ్యాస్ IPS శ్రీశ్రీ ఉమేష్‌చంద్ర IPS శ్రీశ్రీ పరదేశీనాయుడు IPS
శాంతి భద్రతల పరిరక్షణలో తమ ప్రాణాలను పణంగా పెట్టి అమరులైన పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా వారికి మా శ్రద్ధాంజలి
K. VENKATESWR REDDY, CI
జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ సిబ్బంది
NATCO

ఊరంతా తిప్పి.. చరవాణితో ఉడాయించి

జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: రాపిడో బైక్ బుక్ చేసిన యువకుడు చోదకుడిని బురిడీ కొట్టించి ఊరంతా తిప్పి చివరికి అతడి చరవాణితో ఉడాయించిన ఘటన ఇది. జూబ్లీహిల్స్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొండాపూర్‌కు చెందిన చంద్రమహేష్‌బాబు రాపిడో చోదకుడు. ఈనెల 18న రాత్రి 11 గంటల ప్రాంతంలో నితిన్ అనే వ్యక్తి గచ్చిబౌలిలోని డెలాయిట్ కార్యాలయం నుంచి కొండాపూర్‌లోని ఏఎంబీ మాల్ వరకు రాపిడో బైక్ బుక్ చేసుకోవడంతో అతడిని తీసుకువెళ్లాడు. గమ్యం చేరుకున్నాక తాను డబ్బులు తీసుకురావడం మర్చిపోయానని, కూకట్‌పల్లికి తీసుకెళ్తే అక్కడ తన స్నేహితుడి నుంచి డబ్బులు తీసుకొని కొంత ఎక్కువ ఇస్తానని చెప్పడంతో అక్కడికి తీసుకెళ్లాడు. నితిన్ ఓ ఇంట్లోకి వెళ్లి తన స్నేహితుడు లేడని, శ్రీకృష్ణనగర్ ప్రాంతంలో విడిచిపెడితే అన్ని డబ్బులు కలిపి ఇస్తానని నమ్మించాడు. ఈ మేరకు జూబ్లీహిల్స్ రోడ్ నంబరు 10లోని అల్కజార్ మాల్ వద్దకు చేరుకున్నాక నితిన్ తన చరవాణి స్విచ్ఛాఫ్ అయ్యిందని చోదకుడి చరవాణి తీసుకొన్నాడు. ఫోన్ మాట్లాడుతున్నట్లు నటిస్తూ దూరంగా వెళ్లి తిరిగి రాలేదు. చోదకుడు చుట్టుపక్కల వెదికినా కనిపించలేదు. తర్వాత చరవాణి స్విచ్‌ఆఫ్ అయ్యింది. దీంతో చంద్రమహేష్ జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అనన్య ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ఎండీపై కేసు

జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: అనన్య ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీపై బంజారాహిల్స్ ఠాణాలో కేసు నమోదైంది. బంజారాహిల్స్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బంజారాహిల్స్ రోడ్ నంబరు 10లోని హెచ్ఎస్ఆర్ హోమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు అనన్య ఇన్‌ఫ్రా సంస్థ అబ్దుల్లాపూర్‌మెట్‌లోని దాదాపు 34 ఎకరాల స్థలాన్ని విక్రయించింది. ఇందుకు 2018లో హెచ్ఎస్ఆర్ సంస్థ రూ. 8,37,95,000 చెల్లించింది. అప్పటి నుంచి రిజిస్ట్రేషన్ చేయలేదు. ఈ వ్యవహారంలో అనన్య ఎండీ రాజ్‌కుమార్ రాయ్ ఉద్దేశపూర్వకంగా మరికొందరితో కలిసి మోసానికి పాల్పడ్డారని హెచ్ఎస్ఆర్ హోమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ డైరెక్టర్ దురెడ్డి ధీరజ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పోలీస్ అమరవీరులకు జోహార్లు
తమ జీవితాలలోని ప్రతిక్షణాన్ని ప్రజల కోసమే వినియోగించి విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరులకు భాష్పాంజలి
పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం (అక్టోబర్ 21)
పంజాగుట్ట పోలీస్‌స్టేషన్ & సిబ్బంది
Ad Space Donated by
లలితా జ్యువెల్లరీ మార్ట్ లిమిటెడ్
Lalithaa www.lalithaajewellery.com
లక్ష్మీ కటాక్ష దీపావళి
బంగారు నగలు తరుగులో (V.A.) 1% తగ్గింపు
వజ్రాభరణాలు క్యారెట్‌కు రూ.4000 తగ్గింపు

కూకట్‌పల్లి

కేసీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే



కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: మాజీ సీఎం కేసీఆర్‌ను ఆదివారం ఎర్రవెల్లిలోని ఆయన వ్యవసాయ క్షేత్రంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కలిశారు. నియోజకవర్గంలో తాజా పరిస్థితిని వివరించారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలు, వివిధ కార్యక్రమాలు, హైడ్రా కూల్చివేతల నేపథ్యంలో చెరువుల చెంత ప్రజల భయాందోళనలు తదితర అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలకు అండగా ఉండాలని కేసీఆర్ ఎమ్మెల్యేకు సూచిస్తూ చురుగ్గా వ్యవహరిస్తున్నందుకు అభినందించినట్లు తెలిపారు.

కూకట్‌పల్లి: మైత్రీనగర్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గసభ్యులు ఎమ్మెల్యే కృష్ణారావును శేషాద్రినగర్‌లో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. వారిని ఆయన అభినందిస్తూ ఎటువంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. కార్పొరేటర్ జూపల్లి, సంఘం అధ్యక్షుడు అర్జునరావు, ప్రధానకార్యదర్శి నవీన్ తదితరులున్నారు.

ఎత్తుగా మూత.. జనం వెత



కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: కూకట్‌పల్లి డివిజన్ శేషాద్రినగర్‌లో నల్లచెరువు పార్కు గేటు ఎదురుగా రోడ్డు మలుపులో భూగర్భ డ్రైనేజీ మ్యాన్‌హోల్ మూత ఎత్తుగా ఉంది. వాస్తవంగా మ్యాన్‌హోల్ గుంతను మూతతో సహా రోడ్డు స్థాయికి ఉండేలా చూసుకోవాల్సి ఉంటుంది. రోడ్డు కంటే ఎత్తుగా ఉన్నా.. తక్కువగా ఉన్నా.. ప్రమాదాలు జరిగే వీలుంటుంది. కానీ, ఇదేమీ పట్టించుకోకుండా రోడ్డు మలుపులో ఎత్తుగా ప్రమాదకరంగా మ్యాన్‌హోల్ ఏర్పాటుచేశారు. వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. ఇటుగా వాహనాలు రాకుండా మ్యాన్‌హోల్ మూత పక్కన రాళ్లు పెట్టారు. ఇప్పటికైనా ఎత్తు తగ్గించి రోడ్డు లెవల్‌కు మ్యాన్‌హోల్ మూత ఎత్తు కుదించాలని స్థానికులు కోరుతున్నారు.

మొత్తం కుటుంబాలు: 616
ప్రస్తుతం ఉన్నవి: 393

డిజిటల్ కుటుంబ కార్డు పైలట్ సర్వే సమాచారం



సంగీత్‌నగర్‌లో వివరాలు సేకరిస్తున్న సిబ్బంది

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా జారీ చేయాలనుకుంటున్న డిజిటల్ కుటుంబ కార్డు పైలట్ సర్వే ఎట్టకేలకు ముగిసింది. వివరాలను ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచగా.. తదుపరి చర్యలకు ఆదేశాల గురించి అధికారులు ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం వద్ద ఉన్న వివరాలకు సంబంధించి వాస్తవంలో చాలావరకు సమాచారం యథావిధిగా ఉండగా.. కొన్ని కుటుంబాల్లో కొత్తవారి చేరిక.. కొన్ని కుటుంబాలు చిరునామా మార్చడం.. మరికొన్ని కుటుంబాల వివరాలు లభ్యం కాకపోవడం గమనార్హం. ప్రస్తుతం ఉన్న ఆహారభద్రత కార్డుల ఆధారంగా.. ఒక రేషన్‌షాపు పరిధిలో ఈ పైలట్ సర్వే నిర్వహించగా.. వీటిని పరిశీలించి ప్రభుత్వం తదుపరి కార్యాచరణకు ఆదేశాలివ్వాల్సి ఉంది. కూకట్‌పల్లి పరిధిలో ముగిసిన డిజిటల్ కుటుంబకార్డు పైలట్ సర్వే సమాచారం తెలుసుకుందాం..

వివరాలు లభ్యం కాని కుటుంబాలు.. 190

రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ కుటుంబ కార్డుల జారీకి నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ప్రతి నియోజకవర్గం పరిధిలో కొన్ని కుటుంబాల పరిశీలన క్షేత్రస్థాయిలో పైలట్ సర్వే చేపట్టింది. కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలో కూకట్‌పల్లి డివిజన్ సంగీత్‌నగర్ ప్రాంతాన్ని పైలట్ సర్వేకు గుర్తించి.. అక్కడ పరిశీలన చేసేలా ఆదేశాలు ఇవ్వగా.. ఇటీవల అధికారులు పూర్తిచేశారు. మూసాపేట సర్కిల్ ఉప కమిషనర్ ఎ. రమేశ్ పర్యవేక్షణలో సర్కిల్, పౌర సరఫరా, రెవెన్యూ విభాగాల సిబ్బంది సంయుక్తగా పాల్గొన్నారు. సర్వేలో గుర్తించిన అంశాలను కంప్యూటర్‌లో నిక్షిప్తం చేయగా.. ఉన్నతాధికారులకు అందుబాటులోకి వెళ్లింది. మొత్తం సంగీత్‌నగర్‌లో ఒక రేషన్‌షాపు ప్రాతిపదికన జరిగిన ఈ సర్వేలో 190కుటుంబాల వివరాలు లభ్యం కాకపోవడం గమనార్హం.

కొత్తగా చేరినవి 3 మాత్రమే..

- సంగీత్‌నగర్‌లో ఒక రేషన్ షాపు పరిధిలో మొత్తం 920రేషన్‌కార్డులు ఉండగా.. 616 కుటుంబాలు ఉన్నట్లు ప్రభుత్వం వద్ద సమాచారం ఉంది. దీని ఆధారంగా అధికారులు సర్వే నిర్వహించారు.
- 190మంది ఆచూకీ పూర్తిగా లభ్యం కాలేదు. కేవలం 426కుటుంబాల సమాచారం మాత్రమే లభ్యమైంది. 338కుటుంబాల్లో ఎటువంటి మార్పులు జరగలేదు. కుటుంబసభ్యుల సంఖ్య పాతదాని ప్రకారం యథావిధిగా ఉంది. 426కుటుంబాల్లోనూ 36 కుటుంబాలు సంగీత్‌నగర్ నుంచి చిరునామా మార్చినట్లు లభ్యమయ్యాయి. వీరి వివరాలు ఈ రేషన్‌కార్డు పరిధిలో తొలగించారు. అంటే ఈ సంఖ్య 390కి చేరింది.
- 3కుటుంబాలు మాత్రం కొత్తగా ఈ ప్రాంతంలో అందుబాటులోకి వచ్చినట్లు తేలింది. వీరి వివరాలను నమోదు చేయగా 393కు చేరింది.
- ఈ మొత్తం కుటుంబాల్లో పాత లెక్కల ప్రకారం 2,207మంది కుటుంబసభ్యులు ఉండగా.. కొత్తగా పైలట్ సర్వేలో మరో 214మంది సభ్యులు చేరినట్లు గుర్తించారు. 70మంది అందుబాటులో లేకపోవడంతో వారి వివరాలు తొలగించారు. దీంతో ప్రస్తుతం 2,351మంది కుటుంబసభ్యులు ఉన్నట్లు లెక్కలు తేల్చారు.

పూడిక తీసి.. రోడ్డుపై వదిలేసి



కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: కేపీహెచ్‌బీకాలనీ వసంత్‌నగర్ డబుల్ రోడ్డులో వరద కాలువలో ఒకచోట పేరుకుపోయిన పూడికను నెల రోజుల క్రితం తీశారు. వర్షాల సమయంలో జామై నీరు నిలుస్తుండడంతో సిబ్బందితో శుభ్రం చేయించి పూడిక తీయించి రోడ్డుపై వేశారు. ఇప్పటికీ ఈ కుప్పలను తొలగించకపోవడంతో స్థానికంగా అపరిశుభ్రతతోపాటు రాకపోకలకు అంతరాయం కలుగుతుంది. వ్యర్థాలను తొలగించి శుభ్రం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

మూసీ ప్రక్షాళనలపై అఖిలపక్షం ఏర్పాటుచేయాలి

బాలానగర్, న్యూస్‌టుడే: మూసీ ప్రక్షాళనపై అఖిలపక్షం ఏర్పాటు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పి.సత్యం డిమాండ్ చేశారు. ఆదివారం శ్రీశ్రీనగర్‌లోని పార్టీ కార్యాలయంలో జరిగిన బాలానగర్ మండలం సీపీఎం 2వ మహాసభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలన్నారు. ప్రజా సమస్యలపై తమ పార్టీ పోరాటం కొనసాగుతుందని పేర్కొన్నారు. సీపీఎం జిల్లా కార్యవర్గసభ్యుడు కృష్ణారావు, మండల కార్యదర్శి రాజశేఖర్, బి.ఎన్.సుదర్శన్, కె.ఎస్.శర్మ, విజయ, శంకర్, మాధవి, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

భాజపా ఆధ్వర్యంలో సభ్యత్వ కార్యక్రమం

అల్లాపూర్: డివిజన్ శ్రీవివేకానందనగర్‌లో భాజపా ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటికి తిరిగి సభ్యత్వ కార్యక్రమం నిర్వహించారు. డివిజన్ మాజీ ప్రధాన కార్యదర్శి సి.హెచ్.వెంకటరామిరెడ్డి, మేడ్చల్ జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి సుదర్శన్‌ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

వివరాలు తెలపాల్సింది.. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకే

కూకట్‌పల్లి, బాలానగర్, ఓల్డ్‌బోయిన్‌పల్లి, బాలాజీనగర్: 8008573418
కేపీహెచ్‌బీకాలనీ:8008573195, మూసాపేట:8008573423, అల్లాపూర్:9491124918

రోడ్డుకు మరమ్మతులు



కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: కూకట్‌పల్లి సర్కిల్ పరిధి జాతీయ రహదారిపై భాగ్యనగర్‌కాలనీ వద్ద కాలిబాట పక్కన రోడ్డు కోసుకుపోయి ప్రమాదకరంగా మారింది. దీంతో రాకపోకలకు వాహనదారులు ఇబ్బందులు పడుతూ వస్తున్నారు. ఈ విషయాన్ని సర్కిల్ అధికారుల దృష్టికి 'ఈనాడు' తీసుకెళ్లగా సీఆర్‌ఎంపీ సిబ్బందితో మరమ్మతులు చేయించి సమస్యను పరిష్కరించారు.

పార్కు పరిసరాలు శుభ్రం



కేపీహెచ్‌బీకాలనీ, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ రోడ్డులో అపరిశుభ్రంగా మారిన రహదారిని జీహెచ్‌ఎంసీ సిబ్బంది శుభ్రం చేశారు. ఎంఐజీ నివాసాల సముదాయాల్లోని పార్కు ఆనుకుని రహదారిలో వ్యర్థాలు ఉండిపోవడంతో ఆ ప్రదేశం అధ్వానంగా మారింది. వీటిని తొలగించాలని 'ఈనాడు' జీహెచ్‌ఎంసీ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లడంతో ఆ ప్రదేశాన్ని శుభ్రం చేశారు.

నేడు ప్రజావాణి

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: కూకట్‌పల్లి జోన్, మూసాపేట, కూకట్‌పల్లి సర్కిళ్ల కార్యాలయాల్లో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఉదయం 10.30నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కార్యక్రమం జరుగుతుందన్నారు. అధికారులు ప్రజా ఫిర్యాదులను స్వీకరిస్తారు.

సీఐని కలిసిన నేతలు

బాలానగర్, న్యూస్‌టుడే: బాలానగర్ కొత్త సీఐ నరసింహరాజును ఆదివారం సీపీఎం, ఐద్వా బాలానగర్ మండల కమిటీల సభ్యులు కలిసి పుష్పగుచ్ఛంతో అభినందించారు. మండల కార్యదర్శి రాజశేఖర్, నర్సింహ, చైతన్యరెడ్డి, ఐద్వా సభ్యులు సుగుణ, భాగ్యలక్ష్మి తదితరులున్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు

మూసాపేట, న్యూస్‌టుడే: కూకట్‌పల్లి స్వాన్‌లేక్ అపార్ట్‌మెంట్స్ సముదాయంలో నూతనంగా నిర్మించిన సిద్ధి వినాయక ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు కొనసాగుతున్నాయి. రెండో రోజైన ఆదివారం జలాధివాసం, నవగ్రహాల పూజలు, హోమాలు, ధన్యాదివాసం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం ఉదయం 8 గంటల నుంచి స్వామి వారి ప్రతిష్ఠాపన జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

నూతన భూగర్భ డ్రైనేజీ లైను వేయాలి

అల్లాపూర్, న్యూస్‌టుడే: అల్లాపూర్ డివిజన్ పర్వత్‌నగర్‌లో కొత్తగా భూగర్భ డ్రైనేజీ లైను వేయించాలని స్థానికులు కోరారు. కార్పొరేటర్ సబిహాబేగంను ఆదివారం కలిసి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వెనుక ప్రాంతంలో దశాబ్దాల క్రితం వేసిన డ్రైనేజీ లైను దెబ్బతిని తరచూ మురుగు పొంగి పారుతుండటంతో ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. సమస్యకు పరిష్కారం చూపుతామని కార్పొరేటర్ హామీ ఇచ్చారు.

ఊరంతా తిప్పి.. చరవాణితో ఉడాయించి

జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: రాపిడో బైక్ బుక్ చేసిన యువకుడు చోదకుడిని బురిడీ కొట్టించి ఊరంతా తిప్పి చివరికి అతడి చరవాణితో ఉడాయించిన ఘటన ఇది. జూబ్లీహిల్స్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొండాపూర్‌కు చెందిన చంద్రమహేష్ బాబు రాపిడో చోదకుడు. ఈనెల 18న రాత్రి 11 గంటల ప్రాంతంలో నితిన్ అనే వ్యక్తి గచ్చిబౌలిలోని డెలాయిట్ కార్యాలయం నుంచి కొండాపూర్‌లోని ఏఎంబీ మాల్ వరకు రాపిడో బైక్ బుక్ చేసుకోవడంతో అతడిని తీసుకువెళ్లాడు. గమ్యం చేరుకున్నాక తాను డబ్బులు తీసుకురావడం మర్చిపోయానని, కూకట్‌పల్లికి తీసుకెళ్తే అక్కడ తన స్నేహితుడి నుంచి డబ్బులు తీసుకొని కొంత ఎక్కువ ఇస్తానని చెప్పడంతో అక్కడికి తీసుకెళ్లాడు. నితిన్ ఓ ఇంట్లోకి వెళ్లి తన స్నేహితుడు లేడని, శ్రీకృష్ణనగర్ ప్రాంతంలో విడిచిపెడితే అన్ని డబ్బులు కలిపి ఇస్తానని నమ్మించాడు. ఈ మేరకు జూబ్లీహిల్స్ రోడ్ నంబరు 10లోని అల్కాజార్ మాల్ వద్దకు చేరుకున్నాక నితిన్ తన చరవాణి స్విచ్ఛాఫ్ అయ్యిందని చోదకుడి చరవాణి తీసుకొన్నాడు. ఫోన్ మాట్లాడుతున్నట్లు నటిస్తూ దూరంగా వెళ్లి తిరిగి రాలేదు. చోదకుడు చుట్టుపక్కల వెదికినా కనిపించలేదు. తర్వాత చరవాణి స్విచ్ఛాఫ్ అయ్యింది. దీంతో చంద్రమహేష్ జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పోలీసు అమరవీరులకు జోహార్లు
విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమర వీరులకు ఇవే మా జోహార్లు
కీ.శే. K.S.వ్యాస్ IPS, కీ.శే. ఉమేష్‌చంద్ర IPS, కీ.శే. పరదేశినాయుడు IPS
Space Sponsored By
BLUE BIRDS GRAMMAR SCHOOL
NURSERY to X E/M
Rajeev Gandhi Nagar, Borabanda, Hyd. and # Safdar Nagar, Borabanda, Hyd.

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవము
కీ.శే. K.S.వ్యాస్ I.P.S, కీ.శే. ఉమేష్‌చంద్ర I.P.S, కీ.శే. పరదేశినాయుడు I.P.S
శాంతి భద్రతల పరిరక్షణలో తమ ప్రాణాలను పణంగా పెట్టి అమరులైన పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా వారికి మా శ్రద్ధాంజలి
Genesis THE WORLD OF KNOWLEDGE
GENESIS INTERNATIONAL SCHOOL
KUKATPALLY / MIYAPUR

పోలీసు అమరవీరులకు జోహార్లు
కీ.శే. K.S.వ్యాస్ IPS, కీ.శే. ఉమేష్‌చంద్ర IPS, కీ.శే. పరదేశినాయుడు IPS
అవినాష్ మహంతి కమిషనర్, సైబరాబాద్ | సురేష్‌కుమార్ DCP బాలానగర్ | శ్రీనివాసరావు ACP | M.వెంకటేశ్వర రావు SHO KPHB | రవికుమార్ DI KPHB
B. సుమన్ SI (Admin) | నజీర్ SI | శ్రీలత SI | రూప SI | మన్యం SI | లింగం SI | సమద్ SI (క్రైం)
మరియు KPHB పోలీసు స్టేషన్ సిబ్బంది
Space Sponsored by:
ANUPAMA HOSPITAL MULTISPECIALITY HOSPITALS
KPHB BRANCH: 6th Phase, JNTU- Hitech City Road, KPHB Colony, near Nexus Mall, Malaysian Township, Hyd- 85.
V.V. NAGAR BRANCH: Plot No.188, Road No.2, Saptagiri Colony, Vivekananda nagar, Kukatpally, Hyderabad- 72.
24/7 SERVICES CALL: 8100001919

పోలీసు అమరవీరులకు జోహార్లు!!
కీ.శే. K.S.వ్యాస్ I.P.S, కీ.శే. ఉమేష్‌చంద్ర I.P.S, కీ.శే. పరదేశినాయుడు I.P.S
కర్తవ్యమే ఊపిరిగా, విధి నిర్వహణలో అశువులుబాసిన పోలీస్ అమరవీరులకు జోహార్లు...! మా నివాళులు..!! అమరవీరులారా! మీకివే మా జోహార్లు...!!
ANANYA HOSPITAL One Hospital Many Promises
MULTI SPECIALITY HOSPITAL
5-1-97/B/NR, Ramalayam Road, Kukatpally, Hyd 24/7 Emergency Services

SIDDHARTHA DEGREE & PG COLLEGES (Co-Ed & Women's), Kukatpally
M.Sc. & M.Com: Organic Chemistry, Computer Science, Microbiology, Nutritions & Dietetics, Applied Nutrition, Clinical Nutrition
Ph: 9848517836, 9440385848, 9492748205

పోలీసు అమరవీరులకు జోహార్లు
కీ.శే. K.S.వ్యాస్ I.P.S, కీ.శే. ఉమేష్‌చంద్ర I.P.S, కీ.శే. పరదేశినాయుడు I.P.S
అవినాష్ మహంతి కమిషనర్, సైబరాబాద్ | సురేష్‌కుమార్ DCP బాలానగర్ | శ్రీనివాసరావు ACP | M. వెంకటేశ్వర్‌రావు SHO, KPHB | రవికుమార్ DI - KPHB
B.సుమన్, SI (Admin) | నజీర్, SI | శ్రీలత, SI | రూప, SI | మన్యం, SI | లింగం, SI | సమద్, SI (క్రైం)
మరియు KPHB పోలీస్‌స్టేషన్ సిబ్బంది
Space Sponsored By
సుబ్బయ్య గారి హోటల్ A/C ప్యూర్ వెజిటేరియన్ క్యాటరింగ్ మా ప్రత్యేకత సాంప్రదాయ ఆంధ్రా భోజనం
MIG: 295, Sri Devi Residency, Road No: 4, KPHB Colony, Hyd. Ph: 9010888842

పోలీసు అమరవీరులకు జోహార్లు
కీ.శే. K.S.వ్యాస్ I.P.S, కీ.శే. ఉమేష్‌చంద్ర I.P.S, కీ.శే. పరదేశినాయుడు I.P.S
అవినాష్ మహంతి కమిషనర్, సైబరాబాద్ | సురేష్‌కుమార్ DCP బాలానగర్ | శ్రీనివాసరావు ACP | వెంకటేశ్వర రావు SHO, KPHB | రవికుమార్ DI KPHB
B.సుమన్ SI (Admin) | నజీర్ SI | శ్రీలత SI | రూప SI | మన్యం SI | లింగం SI | సమత్ SI (క్రైం)
మరియు KPHB పోలీస్‌స్టేషన్ సిబ్బంది
Space Sponsored By
CHAITANYA Bringing Back Desi Spice
CHAITANYA FOOD COURT JNTU-HiTech City Road, Near Nexus Mall, KPHB.

పోలీసు అమరవీరులకు జోహార్లు
కీ.శే. K.S.వ్యాస్ I.P.S, కీ.శే. ఉమేష్‌చంద్ర I.P.S, కీ.శే. పరదేశినాయుడు I.P.S
విధినిర్వహణే ఊపిరిగా, కర్తవ్య నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ అమరవీరులకు ఇవే మా జోహార్లు
అవినాష్ మహంతి కమిషనర్, సైబరాబాద్ | సురేష్‌కుమార్ DCP బాలానగర్ | శ్రీనివాసరావు ACP | M.వెంకటేశ్వర్లురావు SHO, KPHB | రవికుమార్ DI KPHB
B. సుమన్ SI (Admin) | నజీర్ SI | శ్రీలత SI | రూప SI | మన్యం SI | లింగం SI | సమద్ SI (క్రైం)
మరియు KPHB పోలీస్‌స్టేషన్ సిబ్బంది
Space Sponsored By
సదా మీ సేవలో
My Health Hospital 24/7 Emergency Services
Road No.1, KPHB Colony, Hyderabad.
Ph: 9111674111
www.myhealthhospitals.com

పోలీసు అమరవీరులకు జోహార్లు
కీ.శే. K.S.వ్యాస్ I.P.S, కీ.శే. ఉమేష్‌చంద్ర I.P.S, కీ.శే. పరదేశినాయుడు I.P.S
విధినిర్వహణే ఊపిరిగా, కర్తవ్య నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ అమరవీరులకు ఇవే మా జోహార్లు
అవినాష్ మహంతి కమిషనర్, సైబరాబాద్ | సురేష్‌కుమార్ DCP బాలానగర్ | శ్రీనివాసరావు ACP | వెంకటేశ్వర్‌రావు SHO, KPHB | రవికుమార్ DI KPHB
B. సుమన్ SI (Admin) | నజీర్ SI | శ్రీలత SI | రూప SI | మన్యం SI | లింగం SI | సమత్ SI (క్రైం)
మరియు KPHB పోలీస్‌స్టేషన్ సిబ్బంది
Space Sponsored By
FIRST EVER FACTORY OUTLET
MUKUNDA JEWELLERS
DIAMONDS • GOLD • SILVER
V.A. 2-12% ONLY
Opening Shortly @ HANUMAKONDA
OUR BRANCHES: KUKATPALLY, KHAMMAM, KOTHAPET, SOMAJIGUDA

(c) eenadu

గ్రామాల్లో సామాజిక ఆర్థిక సర్వేకు ఏర్పాట్లు

పటాన్‌చెరు, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక ఆర్థిక సర్వే చేయడానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతి 150 ఇళ్లకు ఒక ఎన్యుమరేటర్‌ను నియమించేలా చర్యలు తీసుకుంటున్నారు. పదిమంది ఎన్యుమరేటర్లకు ఒక సూపర్‌వైజర్‌గా మండల స్థాయి అధికారిని నియమిస్తారు. పటాన్‌చెరు మండల వ్యాప్తంగా 14 వేల కుటుంబాలు ఉన్నట్టు గుర్తించారు. ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరించేందుకు వీలుగా 99 మంది ఎన్యుమరేటర్లను నియమిస్తారు. దీనికి గ్రామాల్లో పనిచేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, పంచాయతీ కార్యాలయాల్లో పనిచేసే బిల్ కలెక్టర్లు, కారోబార్లను వినియోగిస్తారు. దీని మండల స్థాయిలో ఎంపీడీఓ, ఎంపీఓలు పర్యవేక్షణ చేస్తారు. ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయగానే వీరు రంగంలోకి దిగుతారు.

శేరిలింగంపల్లి

•శేరిలింగంపల్లి • పటాన్‌చెరు

పిల్లల చదువుపై తల్లిదండ్రుల పర్యవేక్షణ అవసరం


దుప్పట్లు అందజేస్తున్న కార్పొరేటర్ పుష్ప

రామచంద్రాపురం రూరల్, న్యూస్‌టుడే: వసతి గృహాల్లో ఉంటూ చదువుకుంటున్న పిల్లల చదువులపై తల్లిదండ్రులు పర్యవేక్షణ చేయాల్సిన అవసరం ఉందని కార్పొరేటర్ పుష్ప అన్నారు. ఈ మేరకు ఆదివారం రామచంద్రాపురం బీసీ బాలికల వసతి గృహంలో బాలికలకు దుప్పట్లు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ చదువుతోపాటు వసతిగృహాల్లో సౌకర్యాలు ఎలా ఉన్నాయనేది తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు విచారణ చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో నగేష్ యాదవ్, ప్రకాష్, సురేష్ తదితరులు ఉన్నారు.

అసంపూర్తి పనులు పూర్తిచేస్తాం


వివేకానందనగర్‌కాలనీలో ఎమ్మెల్యేకు సమస్యలు నివేదిస్తున్న కాలనీవాసులు

వివేకానందనగర్‌కాలనీ, న్యూస్‌టుడే: అసంపూర్తి పనులన్నీ పూర్తిచేస్తామని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. ఆదివారం గచ్చిబౌలి డివిజన్ నవోదయకాలనీ సంక్షేమ సంఘం సభ్యులు ఆదివారం వివేకానందనగర్‌కాలనీలోని ఆయన నివాసంలో కలిసి సమస్యలను వివరించి వినతిపత్రం అందించారు. అసంపూర్తిగా ఉన్న రోడ్లు పూర్తిచేయాలని, వీధి దీపాలు వెలగడంలేదని, తాగునీరు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని కోరారు. కాలనీవాసులు మంత్రిప్రగడ సత్యనారాయణ, వాసు, శేఖర్, రవి, సత్యం తదితరులు పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE DISTRICT CONSUMER FORUM RANGA REDDY DISTRICT, AT RANGA REDDY
I.A. No. 350 OF 2024
in
C.C. No. 440 OF 2024
Between:
Mayank Rawat, ...Complainant
AND
M/s. NSR Estate,
Represented by its Managing Partner
Sri Narala Sreenivasula Reddy and others
...Opposite Parties

Please take notice that the complainant has filed consumer complaint against the opposite parties for deficiency of services and compensation for mental agony and harassment for delay in possession of the farm land vide Agricultural Land Unit No. 18, in the MYSTIC MEADOWS FARM HOUSE GATED COMMUNITY BY NSR ESTATES with all the amenities, admeasuring Ac. 00-6.07 Guntas or 7299-0" Sq ft or 811 Sq. yards or 678.07 Sq. metres in Sector B covered under Survey No. 45 & 46 situated at NSR Mystic Meadows, Kesaram Village and Grampanchayat, Mominpet Mandal, Vikarabad District, T.S. vide a registered Sale Deed vide Document No. 8284/2019, dated 28/08/2019 in Bk-1, CS No. 8742/2019 from Sheet 1 to 7 at SRO Vikarabad having paid entire sale consideration. On repeated service of notices and court summons the opposite party is avoiding service of notice at their correspondence addresses, as such this paper publication for intimation of legal proceedings to the opposite parties about the case posting date for appearance on 22-10-2024 at 10:30 A.M at Consumer Dispute Redressal Forum Building, Ranga Reddy Civil Court. As per the orders of the Hon'ble Forum you have to appear in person or through your Advocate before the Hon'ble Forum otherwise the matter will be decided in your absence setting you exparte.

(BY ORDER OF THE FORUM)
ADV. NEELAM NARANIA & ASSOCIATES
Off Add: 2-1-327/13/8/1/3, First Floor, Narania Estates, Opp. More Super Market, Nallakunta Hyd-44,TG
neelamgnarania_1002@yahoo.com
Cell: 7893322661/9989955246
Place: Hyderabad
Date: 21-10-2024

SIDDHARTHA DEGREE & PG COLLEGES
(Co-Ed & Women's), Kukatpally
M.Sc. & M.Com
Organic Chemistry
Computer Science
Microbiology
Nutritions & Dietetics
Applied Nutrition
Clinical Nutrition
Ph: 9848517836, 9440385848, 9492748205

పోలీసు అమరవీరుల సంస్మరణ దినం అక్టోబరు-21
దేశరక్షణ, శాంతి భద్రతల పరిరక్షణలో అసువులు బాసిన పోలీస్ అమరవీరులకు ఇవే మా అశ్రునయన భాష్పాంజలి
SHO మరియు పోలీస్ సిబ్బంది, మాదాపూర్ పోలీస్ స్టేషన్
Space Sponsored by
DATE CAFE & LAUNGE
Plot No.12, Behind Budget Cars, Kavurihills, Phase-1, Madhapur, Hyd-081, Cell: 8977880099

విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించిన పోలీస్ అమరవీరులకు జోహార్లు
AYYAPPA BIKE ZONE
All Bikes Service Centre
• Hero Honda • Yamaha • Suzuki • Activa
• Scooty pep+ • Access • TVS • XL Super Etc.
1-98/9/24, Hi-Tech Theatre Backside, Near Twenty Shutters Lane, Arunodaya Colony, Madhapur, Ranga Reddy District. Madhu Cell : 9700289051

పోలీసు అమరవీరులకు జోహార్లు
కీ॥శే॥ కె.ఎస్.వ్యాస్ I.P.S. కీ॥శే॥ ఉమేష్ చంద్ర I.P.S. కీ॥శే॥ పరదేశినాయుడు I.P.S. కీ॥శే॥ బాలసుబ్రమణ్యం
ప్రజల ధన మాన ప్రాణాలను కంటికి రెప్పలా కాపాడుతూ, విధి నిర్వహణలో అసువులు బాసి చరిత్ర పుటల్లో చిరస్థాయిగా నిలిచిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఇదే మా బాష్పాంజలి.
SHO మరియు పోలీసు సిబ్బంది, గచ్చిబౌలి మహిళా పోలీస్ స్టేషన్

జీహెచ్‌ఎంసీ జోన్‌లో డీజిల్ మాయాజాలం


శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయం వద్ద ట్రాన్స్‌పోర్ట్ వాహనం

శేరిలింగంపల్లి, న్యూస్‌టుడే: అంతా జరుగుతున్నట్లే దస్త్రాల్లో నమోదు చేస్తారు.. పెద్ద ఎత్తున ఖర్చు చేస్తున్నట్లు బిల్లులు తయారుచేసి జేబులు నింపుకొంటారు. ఈ ప్రక్రియను యథేచ్ఛగా కొనసాగిస్తున్నా.. ఉన్నతాధికారులు ఉదాసీనంగా వదిలేయడంతో క్షేత్రస్థాయిలో కొందరు అధికారులు, సిబ్బంది కుమ్మక్కై పెద్దఎత్తున డీజిల్ రూపంలో నిధుల గోల్‌మాల్ చేస్తున్నారు.

ఎలా జరుగుతుందంటే...

శేరిలింగంపల్లి జోన్ పరిధిలో జీహెచ్‌ఎంసీకి సంబంధించిన 18 వాహనాలు ఉన్నాయి. ఇందులో ఒక జేసీబీ, ఎలక్ట్రికల్ దీపాల మరమ్మతు కోసం ఉపయోగించే లేడర్, 25 టన్నుల సామర్థ్యం కలిగిన మూడు టిప్పర్లు, ఆరు టన్నుల సామర్థ్యం కలిగిన వాహనాలు, డీసీఎంలు ఉన్నాయి. వీటిని నిత్యం వినియోగిస్తున్నట్లు, దాదాపు నెలకు 10 వేల నుంచి 15 వేల లీటర్ల డీజిల్ ఖర్చు అవుతున్నట్లు రికార్డుల్లో చూపుతున్నారు. ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు, రోడ్ల వెడల్పు భవన వ్యర్థాల తరలింపు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో అదనంగా వాహనాల వినియోగం వంటి వ్యవహారాల ఖర్చు అధికం. క్షేత్రస్థాయిలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయి. చెట్ల కొమ్మల వ్యర్థాల తరలింపు కోసం ఒక పక్క, రాంకీ సంస్థ ఆధ్వర్యంలో వాహనాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెబుతున్నారు. మరోపక్క, ఇదే ప్రక్రియ కోసం జీవవైవిధ్య విభాగం అధికారులు 10 వాహనాలు కేటాయింపు జరిగినట్లు, ఈ వాహనాలకు నిత్యం వందలాది లీటర్ల డీజిల్ ఖర్చవుతున్నట్లు చూపుతున్నారు. వెటర్నరీ విభాగానికి సంబంధించిన రెండు వాహనాలు కుక్కలు పట్టుకోవడానికి, మరో వాహనం కోతులు, గేదెలు, ఆవుల తరలింపు కోసం నిత్యం వినియోగిస్తున్నట్లు భారీగా డీజిల్ ఖర్చు చూపుతున్నారు. ట్రాన్స్‌పోర్ట్ విభాగానికి చెందిన ఓ ఏఈ, పలు విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బందితో లోపాయికారీ ఒప్పందాలు చేసుకుని భారీగా డీజిల్ పక్కదోవ పట్టిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఎక్కడ వినియోగిస్తున్నట్లు?

ట్రాన్స్‌పోర్ట్ విభాగానికి చెందిన వాహనాలు వినియోగిస్తున్నట్లు దస్త్రాల్లో చూపుతున్నారు. వ్యర్థాల తరలింపు ప్రక్రియ, ఇతరత్రా వ్యవహారాలను పారిశుద్ధ్య విభాగం అధికారులు చేపడుతున్నారు. ఆయా పనుల కోసం ట్రాన్స్‌పోర్ట్ విభాగం వాహనాలు భారీగా వినియోగిస్తున్నట్లు డీజిల్ ఖర్చులు పెద్ద ఎత్తున చూపుతున్నారు. క్షేత్ర స్థాయిలో ఆ విభాగం పరిధిలో ఉన్న వాహనాలు ఎక్కడ వినియోగిస్తున్నారన్నది ప్రస్తుతం మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది.

ఆయా విభాగాలకు కేటాయించిన వాహనాలు
- చెట్ల కొమ్మలు, వ్యర్థాలకు సంబంధించి జీవ వైవిధ్య విభాగం- 10
- పారిశుద్ధ్యం విభాగం: 2 (ఒకటి జేసీబీ, బాబ్ కాట్)
- వెటర్నరీ విభాగం: 3 (రెండు కుక్కలు పట్టుకోవడానికి, మరొకటి కోతులు, ఆవులు, గేదెలు తరలించటానికి)
- ఎలక్ట్రికల్ విభాగం: ఒక లేడర్ (వీధి దీపాల రిపేరుకు)
- ఎన్‌ఫోర్స్‌మెంట్ వాహనాలు- 2 డీసీఎంలు

మేమున్నాం.. మీకు తోడుగా

శేరిలింగంపల్లి: 8008573411 మాదాపూర్: 8008573414 మియాపూర్- 7569067467 ఆల్విన్‌కాలనీ -9154945201 రాయదుర్గం - 9848990352, పటాన్‌చెరు(రూ) - 8008573228 చందానగర్ - 8008555322

న్యూస్‌టుడే, శేరిలింగంపల్లి, పటాన్‌చెరు అర్బన్

? చందానగర్ హుడా కాలనీ ప్రాంతంలో పలుచోట్ల చెత్త కుప్పలు పేరుకుపోయి ఉన్నాయి. – రాజేశ్వర్‌రెడ్డి, చందానగర్

✓ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చి చర్యలు తీసుకుంటాం. – మోహన్‌రెడ్డి, ఉప కమిషనర్, చందానగర్ సర్కిల్

? పటాన్‌చెరు నోవాపాన్ కూడలి నుంచి రహదారిపై గుంతలతో ఇబ్బందులు పడుతున్నాం. – సతీష్, పటాన్‌చెరు

✓ వాహనదారులకు ఇబ్బంది లేకుండా రహదారి మరమ్మతుకు చర్యలు తీసుకుంటాం. – సురేష్, ఉప కమిషనర్

స్పందనకు వందనం

చందానగర్, న్యూస్‌టుడే: చందానగర్ మంజీరా రోడ్డులో ఉన్న గుంతలతో అవస్థ పడుతున్నామంటూ స్థానికులు 'ఈనాడు' 'మేమున్నాం.. మీకు తోడుగా' దృష్టికి తెచ్చారు. చందానగర్ సర్కిల్ జీహెచ్‌ఎంసీ ఇంజినీరింగ్ విభాగం ఏఈ సంతోష్‌రెడ్డి సిబ్బందితో ఆ మార్గంలో కంకర కుప్పలు వేయించి చదును చేయించారు.

పోలీసు అమరవీరులకు జోహార్లు !!
కీ॥శే॥కె.యస్.వ్యాస్,IPS కీ॥శే॥ఉమేష్ చంద్ర,IPS కీ॥శే॥పరదేశినాయుడు,IPS
కర్తవ్యమే ఊపిరిగా విధినిర్వహణలో అశువులు బాసినపోలీస్ అమరవీరులకు జోహార్లు..! మా నివాళులు...!!
అమరవీరులారా ! మీకివే మా జోహార్లు...!!
SHO మరియు పోలీస్ సిబ్బంది రాయదుర్గం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్
Space Sponcerd by:
Pista House®
FINE DINING
ARABIAN MANDI & CAFE
Ground & First Floor Preston Prime Mall, Gachibowli, Hyd. Phone : 9989426786

ఆకట్టుకున్న కళాప్రదర్శనలు


సరోజ బృందం సంగీత కచేరి


కూచిపూడి నృత్యప్రదర్శన

మాదాపూర్, న్యూస్‌టుడే: శిల్పారామంలో ఆదివారం సాయంత్రం డా. టి.కె.సరోజ బృందం సంగీత కచేరితో శ్రోతలను అలరించారు. వినసొంపైన కీర్తనలు ఆలపించి అందరినీ భక్తిసాగరంలో ముంచెత్తారు. అనంతరం నాట్య గురువు కల్వచర్ల విజయలక్ష్మి శిష్యబృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్యం కనువిందుగా సాగింది. చక్కటి హావభావాలతో విద్యార్థులు లయాత్మకంగా నృత్యం చేశారు. ప్రదర్శించిన గణేశా పంచరత్న, వినాయకకౌతం, దశావతార శబ్దం, బ్రహ్మాంజలి తదితర అంశాలు ఆకట్టుకున్నాయి.

భారతీయ నృత్యాలకు ఆదరణ పెరగాలి


కూచిపూడి కళాకారులతో మిధాని కంపెనీ ఎండీ డాక్టర్.ఎస్.కె.ఝా

చందానగర్, న్యూస్‌టుడే: వెంపటి లక్ష్మీశ్రీనివాసశాస్త్రి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చందానగర్‌లో శాస్త్ర సంగీత సాహిత్య సమ్మేళనం జరిగింది. చందానగర్ అపర్ణా హిల్‌పార్క్ ఎవెన్యూ వేదికలో జరిగిన కార్యక్రమానికి మిధాని కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎస్.కె.ఝా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కూచిపూచి నృత్య గురువు వెంపటి బాలత్రిపుర సుందరి ఆధ్వర్యంలో జరిగిన కూచిపూడి నృత్య ప్రదర్శన అలరించింది. ఈ సందర్భంగా ఎస్.కె.ఝా మాట్లాడుతూ ఏటా భారతీయ సంస్కృతీ సంప్రదాయాలను శ్రీనివాసశాస్త్రి శాస్త్రవేత్తలతో కలిసి నేటి సమాజానికి పరిచయం చేయడం అభినందనీయమని అన్నారు. నృత్య కళలను ప్రోత్సహిస్తేనే ఆదరణ పెరుగుతుందన్నారు. గాయకులు వినోద్‌బాబు, చింతలపాటి సురేష్, సినీగాయని సురేఖామూర్తి, ఇస్రో శాస్త్రవేత్త పద్మశ్రీ జ్ఞానగాంధీ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో లక్ష్మీ గణపతి హోమం


హోమం నిర్వహిస్తున్న అర్చకులు

చందానగర్, న్యూస్‌టుడే: చందానగర్ శిల్పా ఎన్‌క్లేవ్ లక్ష్మీగణపతి దేవాలయంలో సంకటహర చతుర్థి పూజలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం ఆలయ ప్రాంగణంలో అర్చకుడు మురళీధరశర్మ ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృతాభిషేకం చేసి పుష్పాలంకరణ చేశారు. వేదమంత్రోచ్చారణలతో లక్ష్మీగణపతి హోమం జరిపారు. సాయంత్రం సిద్ధి, బుద్ధి సమేత వరసిద్ధి వినాయకస్వామి కల్యాణం కనులపండువగా సాగింది.

శంభుని కుంట.. వ్యర్థాలతో తంటా



అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధి బీరంగూడ రోడ్డు సంతకు పక్కనే ఆహ్లాదాన్ని పంచాల్సిన శంభునికుంట దుర్గంధ పూరితంగా మారింది. సోమవారం సంత జరిగిన తర్వాత మిగిలిన వ్యర్థాలను చెరువులో పారబోస్తున్నారు. చుట్టుపక్కల కాలనీలో నివాసం ఉంటున్న సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు కార్లు, మోటార్ సైకిళ్లపై వెళుతూ ఇళ్లలోని వ్యర్థాలను కవర్లలో తెచ్చి కుంటలోకి విసిరేస్తున్నారు. వీరిని నిలువరించాల్సిన మున్సిపల్ అధికారులు పట్టించుకోవటం లేదు. పర్యవసానంగా కుంటలో వ్యర్థాలు పెరిగి దుర్గంధపూరితంగా మారింది. – న్యూస్‌టుడే, పటాన్‌చెరు

ఐఎండీ, సీఎస్ఐఆర్‌లకు ఉత్తమ స్టాల్ అవార్డు


ఐఎండీ డైరెక్టర్ నాగరత్నకి అవార్డు అందిస్తున్న జయశ్రీ

ఈనాడు డిజిటల్,హైదరాబాద్: దిల్‌సుఖ్‌నగర్‌లోని జి.పుల్లారెడ్డి మెమోరియల్ పాఠశాలలో నిర్వహించిన భారత్ ప్రైడ్ ఎగ్జిబిషన్ ఎక్స్‌పోలో 2024 ఉత్తమ స్టాల్ అవార్డును ఐఎండీ, సీఎస్ఐఆర్‌లు గెలుచుకున్నట్లు ఆ పాఠశాల ప్రిన్సిపల్ హూల్సూర్ జయశ్రీ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. మూడు రోజుల పాటు జరిగిన జాతీయ సైన్స్ అండ్ టెక్నాలజీ ఎక్స్‌పోలో సీఎస్ఐఆర్, ఐఎండీ, ఇస్రో, ఎన్ఆర్ఎస్‌సీ-సీఎస్ఐఆర్, ఎన్‌జీఆర్ఐ, ఎన్ఏఎల్, ఎస్ఈఆర్‌సీ, ఐఎమ్ఎమ్‌టీ, ఐఎమ్‌డీ, యూఐడీఏఐ ఆధార్ డివిజన్, విశ్వేశ్వరయ్య ఇండస్ట్రియల్ అండ్ టెక్నలాజికల్ మ్యూజియం, నేషనల్ కౌన్సిల్ ఫర్ సైన్స్ మ్యూజియం, ఎన్ఐఐఎస్‌టీ, ఐటీఎమ్ వంటి ప్రముఖ సైన్స్ విభాగాలకు చెందిన 100 స్టాల్స్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ ఎక్స్‌పోను 50 వేలకు పైగా విద్యార్థులు, ప్రజలు సందర్శించినట్లు తెలిపారు. ఈ నెల 18న ప్రారంభమైన ఎక్స్‌పో ఆదివారంతో ముగిసిందన్నారు. ఉత్తమ స్టాల్ అవార్డును హైదరాబాద్ ఐఎమ్‌డీ డైరెక్టర్ నాగరత్న కొప్పర్తికి పాఠశాల ప్రిన్సిపాల్ హూల్సూర్ అందించారు. జాగృతి యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు నరేష్, శాస్త్రవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

కాలువ పనులతో తాగునీటి కష్టాలు


తొలగించిన తాగు నీటి పైపు

రామచంద్రాపురం రూరల్, న్యూస్‌టుడే: రామచంద్రాపురం డివిజన్ పరిధి మయూరినగర్ కాలనీలో వరద కాలువ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. సమాంతరంగా ఉన్న తాగునీటి పైపులను గుత్తేదారు తొలగించారు. 20 కుటుంబాలకు తాగునీటి సరఫరా నిలిచిపోయింది. 30 రోజులుగా ట్యాంకర్లతో నీటిని కొనుగోలు చేసుకుంటున్నారు. ఇకనైనా పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఊరంతా తిప్పి.. చరవాణితో ఉడాయింపు

జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: రాపిడో బైక్ బుక్ చేసిన యువకుడు చోదకుడిని బురిడీ కొట్టించి ఊరంతా తిప్పి చివరికి అతడి చరవాణితో ఉడాయించిన ఘటన ఇది. జూబ్లీహిల్స్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొండాపూర్‌కు చెందిన చంద్రమహేష్‌బాబు రాపిడో చోదకుడు. ఈనెల 18న రాత్రి 11 గంటల ప్రాంతంలో నితిన్ అనే వ్యక్తి గచ్చిబౌలిలోని డెలాయిట్ కార్యాలయం నుంచి కొండాపూర్‌లోని ఏఎంబీ మాల్ వరకు రాపిడో బైక్ బుక్ చేసుకోవడంతో అతడిని తీసుకు వెళ్లాడు. గమ్యం చేరుకున్నాక తాను డబ్బులు తీసుకురావడం మర్చిపోయానని, కూకట్‌పల్లికి తీసుకెళ్తే అక్కడ తన స్నేహితుడి నంచి డబ్బులు తీసుకొని కొంత ఎక్కువ ఇస్తానని చెప్పడంతో అక్కడికి తీసుకెళ్లాడు. నితిన్ ఓ ఇంట్లోకి వెళ్లి తన స్నేహితుడు లేడని, శ్రీకృష్ణనగర్ ప్రాంతంలో విడిచిపెడితే అన్ని డబ్బులు కలిపి ఇస్తానని నమ్మించాడు. ఈ మేరకు జూబ్లీహిల్స్ రోడ్ నంబరు 10 లోని అల్కాజార్ మాల్ వద్దకు చేరుకున్నాక నితిన్ తన చరవాణి స్విచ్ఛాఫ్ అయ్యిందని చోదకుడి చరవాణి తీసుకొన్నాడు. ఫోన్ మాట్లాడుతున్నట్లు నటిస్తూ దూరంగా వెళ్లి తిరిగి రాలేదు. చోదకుడు చుట్టుపక్కల వెదికినా కనిపించలేదు. తర్వాత చరవాణి స్విచ్‌ఆఫ్ అయ్యింది. దీంతో చంద్రమహేష్ జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆరుగురు జూదరుల అరెస్టు

పటాన్‌చెరు అర్బన్, న్యూస్‌టుడే: జూద స్థావరంపై ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ సిబ్బంది దాడులు జరిపి ప్లేయింగ్ కార్డ్స్ ఆడుతున్నవారిని అదుపులోకి తీసుకున్న ఘటన పటాన్‌చెరు ఠాణా పరిధిలో జరిగింది. పటాన్‌చెరు మండలం ఇంద్రేశం గ్రామంలో జూదం ఆడుతున్నారన్న సమాచారంతో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ సిబ్బంది దాడిచేశారు. ఇందులో నిషేధిత మూడు ముక్కలాట ఆడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.91,270 స్వాధీనం చేసుకున్నారు. నిందితులను పటాన్‌చెరు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

కబ్జాదారుల బెదిరింపులపై ప్లాట్ల యజమానుల ఫిర్యాదు


కొల్లూరు స్థలాల్లో లక్ష్మీపురం ప్లాట్ ఓనర్స్

రామచంద్రాపురం రూరల్, న్యూస్‌టుడే: చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుంటూ 45 ఏళ్ల క్రితం కొనుగోలు చేసిన ఇళ్ల స్థలాలు ఆక్రమించడానికి కబ్జాదారులు తమను భయభ్రాంతులను చేస్తున్నారని తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధి కొల్లూరు గ్రామం లక్ష్మీపురం ప్లాట్ ఓనర్స్ సంక్షేమ సంఘం ప్రతినిధులు చెప్పారు. ఈ మేరకు ఆదివారం కొల్లూరు సీఐ రవీందర్‌కు కబ్జాదారులపై ఫిర్యాదు చేశారు. అనంతరం మాట్లాడుతూ తాము ఉద్యోగాలు చేయలేక ఇంటికి పరిమితమయ్యామనీ.. పిల్లలకు పెళ్లిళ్లు చేద్దామని కొనుగోలు చేసిన ఇంటి స్థలాన్ని వివాదాస్పదంగా మార్చారని వాపోయారు. అమ్ముకుందామంటే కోర్టు పరిధిలో ఉందంటూ కొనుగోలుదారులు ముందుకు రావడం లేదన్నారు. 1984లో 172 నుంచి 13 రకాల సర్వే నెంబర్లలో 140 ఎకరాల విస్తీర్ణంలో వేసిన లేఔట్‌లో 13 వందల మంది ప్లాట్లుగా కొనుగోలు చేశారని లక్ష్మీపురం ప్లాట్ ఓనర్స్ సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు సుబ్రహ్మణ్యం, శ్రీకాంత్ రెడ్డి, మల్లేష్, నిరంజన్ మూర్తి, బసవయ్య, సత్తయ్య, యూనస్, సురేందర్, అనురాధ, గిరిజలు చెప్పారు. తమ స్థలాల్లోకి వెళ్తున్న సమయంలో ఆక్రమణదారులు బెదిరింపులకు పాల్పడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. స్థలాల్లోకి వెళ్లేందుకు పోలీసులు రక్షణ కల్పించాలని కోరారు.

పోలీసు అమరవీరుల సంస్మరణ దినం అక్టోబరు-21
కీ॥శే॥ KS. వ్యాస్ IPS కీ॥శే॥ ఉమేష్‌చంద్ర IPS కీ॥శే॥ పరదేశినాయుడు IPS
ప్రజల ధన మాన ప్రాణాలను కంటికి రెప్పలా కాపాడుతూ విధి నిర్వహణలో అసువులు బాసి చరిత్ర పుటలో చిరస్థాయిగా నిలిచిన పోలీసు అమరవీరులకు సంస్మరణ దినోత్సవ సందర్భంగా ఇవే మా ఘన నివాళులు.
SHO & ఆఫీసర్స్, సిబ్బంది రాయదుర్గం పోలీస్ స్టేషన్
Space Sponsored by:
S. గణేష్, SPS కన్‌స్ట్రక్షన్స్
దర్గా, రాయదుర్గం, HYD.

అక్టోబరు - 21 పోలీసు అమరవీరుల దినోత్సవం
కీ॥శే॥ వ్యాస్ IPS కీ॥శే॥ ఉమేష్ చంద్ర IPS కీ॥శే॥ పరదేశినాయుడు, IPS
ప్రజారక్షణే పరమావధిగా, సమాజశ్రేయస్సుకై ఊపిరిగా, ప్రజలకొరకు విశిష్ట సేవలు అందిస్తూ.. ప్రజల కొరకు మీ ప్రాణాలను పణంగా పెట్టిన పోలీస్ యోధులారా, వెలకట్టలేని మీ త్యాగాలకు ఇవి మా బాష్పాంజలి ఘటిస్తూ...
SHO మరియు పోలీస్ సిబ్బంది.
రాయదుర్గం పోలీస్ స్టేషన్
Space Sponsored By:
VAMSIRAM BUILDERS HYDERABAD.

(c) eenadu



పొంచి ఉన్న ప్రమాదం

ఖాజాగూడ యూనియన్ బ్యాంకు వద్ద రోడ్డుపై మూతలేని మ్యాన్‌హోల్ ప్రమాదకరంగా మారింది. ఇటీవల ఆ వరదనీటి మ్యాన్‌హోల్ మూత పగిలిపోయింది. దీంతో స్థానికులు కర్ర ఉంచి ప్రజలు అప్రమత్తమయ్యేలా చర్యలు తీసుకున్నారు. మూత పునరుద్ధరణకు జీహెచ్ఎంసీ అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. నిత్యం రాకపోకలు సాగించే దారిలోనే మూత లేని మ్యాన్‌హోల్ ఉండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఏ మాత్రం ఏమరుపాటుగా ఉన్నా అందులో పడిపోయే ప్రమాదం పొంచి ఉంది. – న్యూస్‌టుడే, రాయదుర్గం


శేరిలింగంపల్లి

• శేరిలింగంపల్లి • పటాన్‌చెరు

సీఎంను కలిసిన ఎంబీసీ కార్పొరేషన్ ఛైర్మన్



చందానగర్, న్యూస్‌టుడే: చందానగర్‌కు చెందిన ఎంబీసీ కార్పొరేషన్ డెవలప్‌మెంట్ ఛైర్మన్ జెరిపేటి జైపాల్ సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. ఆదివారం జెరిపేటి జైపాల్ జన్మదినం సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. జెరిపేటి రామచందర్‌రాజు సీఎంను కలిసిన వారిలో ఉన్నారు.



పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు కృషి చేయాలి

రాయదుర్గం, న్యూస్‌టుడే: యువత సరికొత్త ఆలోచనలు, ఆవిష్కరణలతో పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు కృషి చేయాలని ప్రధాన మంత్రి ఆర్థిక సలహా మండలి సభ్యురాలు, కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి శమిక రవి అన్నారు. గచ్చిబౌలి ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ)లో నిర్వహిస్తున్న ఐఎస్‌బీ లీడర్‌షిప్ సమ్మిట్‌లో భాగంగా 'వ్యూహం ద వ్యాన్‌గార్డ్: పాలసీ పాత్‌వేస్ ఫర్ ఇండియాస్ ఎకనామిక్ గ్రోత్' అనే అంశంపై నిర్వహించిన చర్చాగోష్ఠిలో ఆమె మాట్లాడారు. యువతరం సవాళ్లను స్వీకరించేందుకు సిద్ధంగా ఉండాలని, అప్పుడే ముందుకు సాగగలుగుతారన్నారు. కేంద్ర ప్రభుత్వం తయారీకి ప్రాధాన్యమిస్తూ ప్రోత్సహిస్తోందని చెప్పారు. బాలీవుడ్ నటుడు అభిషేక్ బెనర్జీ 'బియాండ్ ద స్పాట్‌లైట్: అథెంటిసిటీ, అడాప్టేషన్, అండ్ సోషల్ ఛేంజ్ ఇన్ సినిమా' అంశంపై సాగిన చర్చలో మాట్లాడారు. ప్రతిభ ఉంటే అవకాశాలు తప్పకుండా తలుపు తడతాయని, నిరాశ చెందకుండా శ్రమిస్తుండాలని సూచించారు. అవకాశం కోసం తనకు ఎనిమిదేళ్లు పట్టిందన్నారు. సాయంత్రం వరకు వివిధ అంశాలపై నెస్లే సీఎండీ సురేష్ నారాయణన్, భారత వాయుసేన మాజీ చీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్, విశ్రాంత ఎయిర్ చీఫ్ మార్షల్ వివేక్ రామ్ చౌదరి, పారిశ్రామికవేత్త భరత్ సేథి తదితరులు ప్రసంగించారు. లీడర్‌షిప్ సమ్మిట్‌కు ఐఎస్‌బీ విద్యార్థులే కాకుండా గచ్చిబౌలి ట్రిపుల్ ఐటీ, బిట్స్ పిలాని హైదరాబాద్, నగరంలోని వివిధ విద్యా సంస్థలు, వర్సిటీల నుంచి విద్యార్థులు తరలివచ్చారు. ఐఎస్‌బీ విద్యార్థులే సదస్సు నిర్వహణను పర్యవేక్షించారు. పీజీపీ విద్యార్థిని అనన్య గాబ బృందం పర్యవేక్షించారు. సదస్సులో ఆటవిడుపుగా సాగిన సంగీత కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.



ప్రసంగిస్తున్న ప్రధాన మంత్రి ఆర్థిక సలహామండలి సభ్యురాలు శమిక రవి

నాయకత్వ పరిజ్ఞానం పెంపొందేలా..



– అనన్య గాబ, పీజీపీ విద్యార్థిని

ఐఎస్‌బీలో లీడర్‌షిప్ సమ్మిట్‌లో విభిన్న రంగాలకు చెందిన నిపుణులు, నేతలు పాల్గొని తమ ప్రస్థానంతో పాటు నాయకత్వాన్ని పెంపొందించుకోవడంపై పరిజ్ఞానాన్ని అందిస్తారు. దీనికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రావడం ఎంతో స్ఫూర్తినిచ్చింది. ఐఎస్‌బీలో ఉత్సాహకర వాతావరణంలో చదువులు సాగుతాయి. వివిధ రంగాల విద్యార్థులు చదువుతుండటం వల్ల అనేక కొత్త విషయాలు తెలుసుకోగలుగుతాం. మాకు కుటుంబ వ్యాపారం ఉంది. కోర్సు పూర్తి చేశాక ఆ వ్యాపారాన్ని మరింత వృద్ధిలోకి తీసుకెళ్లాలనుకుంటున్నాను.

యువత లక్ష్యసాధనకు ఉపయుక్తం




– ధీరజ్ శన్ముఖ మిత్ర, ట్రిపుల్ ఐటీ, ఎంఎస్

ఐఎస్‌బీలో తొలిసారి సదస్సుకు హాజరయ్యాను. కార్యక్రమంలో పలువురు పారిశ్రామికవేత్తలు, నిపుణుల ప్రసంగాలతో కొత్త విషయాలు తెలుసుకోగలిగాం. కొత్తవారితో పరిచయాలయ్యాయి. ఈ తరహా సదస్సులు యువతకు తమ లక్ష్య సాధనలో ఉపయుక్తంగా నిలుస్తాయి. అంకుర సంస్థను స్థాపించాలనుకుంటున్నాను. రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్కిల్ వర్సిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి చెప్పారు. అవి దేశానికే ఆదర్శంగా నిలుస్తాయి.







విగ్రహ ధ్వంసం కేసులో ఇద్దరి అరెస్టు

ఈనాడు, హైదరాబాద్ రెజిమెంటల్‌బజార్, న్యూస్‌టుడే: సికింద్రాబాద్ బంద్ సందర్భంగా పోలీసులపై రాళ్లదాడి, ఆర్టీసీ బస్సులకు నష్టం జరగడానికి కారకులైన వారిని గుర్తిస్తున్నారు. ఈ ఘటనలపై మార్కెట్, గోపాలపురం పోలీసులు 4 కేసులు నమోదు చేసి 8మందిని అదుపులోకి తీసుకున్నారు. ఈనెల 14న కుమ్మరిగూడలోని ఆలయంలో విగ్రహాన్ని ముంబయికి చెందిన సల్మాన్ ధ్వంసం చేసిన సంగతి తెలిసిందే. సల్మాన్ ఈనెల ఒకటిన సికింద్రాబాద్ మెట్రో పోలిస్ హోటల్‌లో ఇంగ్లిష్ హౌస్ ఆఫ్ అకాడమీ పేరిట ముంబయికి చెందిన మున్వర్‌జామా నిర్వహిస్తున్న వ్యక్తిత్వవికాస శిక్షణలో పాల్గొనేందుకు వచ్చాడు. అక్కడి తరగతుల్లో విద్వేషపూరిత ప్రసంగాలతో ప్రభావితమైన సల్మాన్ 14న విగ్రహం ధ్వంసం చేసినట్టు గుర్తించిన గోపాలపురం పోలీసులు వ్యక్తిత్వ వికాస నిపుణుడు మున్వర్‌జామా, హోటల్ యజమాని రషీద్, మేనేజర్ రహ్మాన్ అహ్మద్‌పై కేసు నమోదు చేశారు. రషీద్, రహ్మాన్‌లను అరెస్టు చేశారు. ప్రధాన నిందితుడు మున్వర్‌జామాను పట్టుకునేందుకు పోలీసు ప్రత్యేక బృందాలు గాలింపు చేపట్టాయి. పలు నగరాలు, పట్టణాల్లో ఐదేళ్లుగా ఇతడు తరగతులు నిర్వహిస్తున్నట్టు పోలీసులు గుర్తించారు.

బయటివ్యక్తులెవరు.. అనుమతి లేకుండానే బంద్ నిర్వహించినట్టు ఉత్తరమండలం డీసీపీ సాధన రష్మిపెరుమాళ్ తెలిపారు. రాళ్లదాడిలో మూడు ఆర్టీసీ బస్సుల అద్దాలు పగిలినట్టు డ్రైవర్లు ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసులు నమోదు చేశారు. బయటి నుంచి వచ్చినవారే రెచ్చగొట్టి దాడులకు పురిగొల్పినట్టు భావిస్తున్నారు.

వదంతులను నమ్మొద్దు: సీపీ

పోలీసులపై చేసిన దాడికి ప్రతిగానే పోలీసులు లాఠీకి పని చెప్పాల్సి వచ్చిందని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ ఆదివారం ఎక్స్‌లో వెల్లడించారు. గుడిలో విగ్రహం ధ్వంసం అంశంలో శాంతియుతంగా నిరసన చేస్తున్నవారిపై పోలీసులు లాఠీ ఛార్జీ చేశారంటూ వస్తున్న వదంతులను నమ్మొద్దంటూ.. సంబంధిత వీడియోలను ఆయన పోస్ట్ చేశారు. నిజ నిర్ధారణ చేసుకోకుండా పుకార్లను నమ్మొద్దన్నారు.

టీహబ్ రోడ్లపై బైకులతో విన్యాసాలు

పది మంది ద్విచక్రవాహనదారులపై కేసు

రాయదుర్గం, న్యూస్‌టుడే: రాయదుర్గం హైదరాబాద్ నాలెడ్జ్ సిటీ, టీహబ్ రోడ్లపై ద్విచక్రవాహనాలతో విన్యాసాలు చేస్తూ హడలెత్తించిన పది మంది ద్విచక్రవాహనదారులను రాయదుర్గం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేశారు. శనివారం అర్ధరాత్రి నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన యువకులు బైక్‌లపై చేరుకున్నారు. అక్కడి విశాలమైన రోడ్లపై బైకులను గిరగిరా తిప్పడం, వేగంగా నడిపిస్తూ చక్రాలను ఎత్తడం, వేగంగా వెళ్తూ స్టాండ్‌లను నేలకు రాస్తూ నిప్పురవ్వలు సృష్టించడం వంటివి చేశారు. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు చేరుకుని వారిని వెంబడించి పట్టుకున్నారు. రెండు నెలల క్రితం కూడా ఇదే విధంగా అక్కడి రహదారులపై విన్యాసాలు చేయటంతో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాశ్ మహంతి తీవ్రంగా పరిగణించారు. వెంటనే పోకిరీలను నిలువరించాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. పోలీసులు పటిష్ఠ చర్యలు తీసుకోవడంతో కొంత కాలం వీటికి అడ్డుకట్టపడింది. శనివారం రాత్రి తిరిగి స్టంట్స్ మొదలు కావడంతో పోలీసులు చర్యలకు ఉపక్రమించారు. విన్యాసాలు చేస్తే చర్యలు తప్పవని, వాహనాలను సీజ్ చేయడమే కాకుండా కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని రాయదుర్గం ఇన్‌స్పెక్టర్ వెంకన్న స్పష్టం చేశారు.

చికెన్ బిర్యానీలో కప్ప.. కంగుతిన్న విద్యార్థులు

గచ్చిబౌలిలోని ట్రిపుల్‌ఐటీ హైదరాబాద్ మెస్‌లో ఘటన



గచ్చిబౌలి, న్యూస్‌టుడే: గచ్చిబౌలిలోని ట్రిపుల్ ఐటీ హైదరాబాద్ క్యాంపస్‌లోని ఓ మెస్‌లో వడ్డించిన చికెన్ బిర్యానీలో కప్ప కనిపించడంతో విద్యార్థులు కంగుతిన్నారు. దీనికి సంబంధించిన ఫొటోలను విద్యార్థులు ఎక్స్ వేదికగా మరుసటి రోజున పంచుకోగా.. అది నెట్టింట వైరల్‌గా మారింది. ఆలస్యంగా వెలుగు చూసిన ఈ ఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. గచ్చిబౌలిలోని ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ హైదరాబాద్ (ట్రిపుల్‌ఐటీ-హైదరాబాద్) క్యాంపస్‌లో విద్యార్థులకు కోసం వేర్వేరు మెస్‌లు ఉన్నాయి. ఈ నెల 16న మధ్యాహ్నం కదంబ మెస్‌లో భోజనం చేస్తుండగా ఓ విద్యార్థికి వడ్డించిన చికెన్ బిర్యానీలో కప్ప కనిపించింది. దీంతో విద్యార్థులు ఒక్కసారిగా కంగుతిన్నారు. వెంటనే విషయాన్ని మెస్ సిబ్బందికి, ఇన్‌ఛార్జికి ఫిర్యాదు చేశారు. అప్రమత్తమైన సిబ్బంది వెంటనే వండిన బిర్యానీతోపాటు ఇతర ఆహార పదార్థాలను బయటపడేశారు. మెస్‌లో శుభ్రత పాటించడం లేదనీ. . ఆహారంలో పురుగులు, కప్పలు వస్తున్నాయని, సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. చికెన్ బిర్యానీలో కప్పకు సంబంధించిన ఫొటోలను విద్యార్థులు ఎక్స్ వేదికగా పంచుకోగా అది నెట్టింట వైరల్‌గా మారింది. దీనికి సంబంధించి ట్రిపుల్ ఐటీ వర్గాలను వివరణ కోరగా.. 'విద్యార్థులు తింటున్న భోజనంలో చనిపోయిన కప్ప కనిపించింది. ఈ ఘటనపై విచారణ కొనసాగుతోంది. తప్పు ఎక్కడో జరిగిందో తెలుసుకుని తగిన చర్యలు తీసుకుంటాం' అన్నారు. ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా నిరంతర పర్యవేక్షణ చేస్తామన్నారు. దీని కోసం ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.

పార్టీలకు అతీతంగా హక్కుల సాధనకు కృషి

పటాన్‌చెరు అర్బన్, న్యూస్‌టుడే: హక్కుల సాధనకు, సామాజిక న్యాయానికి పార్టీలకు అతీతంగా ముదిరాజ్‌లు అందరూ కలసికట్టుగా కృషి చేయాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆదివారం మల్కాజిగిరి జిల్లా ఉప్పల్ నియోజకవర్గం చక్రిపురం క్రాస్ రోడ్డులోని ఓ ఫంక్షన్ హాలులో కుషాయిగూడ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో అలయ్.. బలయ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి తెలంగాణ శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ బండ ప్రకాష్, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, మెదక్ పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు నీలం మధు ముదిరాజ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ.. కాంగ్రెస్ హయాంలోనే కార్పొరేషన్ ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. త్వరలోనే బీసీ కులగణన పూర్తవుతుందని, అనంతరం బీసీ-డి నుంచి బీసీ-ఏకు మార్చే ప్రక్రియకు కృషి చేస్తానన్నారు. ముదిరాజ్ ఆత్మగౌరవ భవనాలకు నిధులు కేటాయించేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళతానని చెప్పారు. ముదిరాజ్ మహాసభ రాష్ట్ర యువత అధ్యక్షుడు పండగ బాలు, పిట్టల నాగరాజ్, గడ్డల పాండు తదితరులు పాల్గొన్నారు.








(c) eenadu

కుత్బుల్లాపూర్

ఈ తప్పు సరిదిద్దరా?



సూరారం ఠాణా రిసెప్షన్ బోర్డులో ఆంగ్ల పి స్థానంలో టి, టి స్థానంలో పి ఉన్నాయి. ఈ ఠాణా ఏర్పాటై మూడేళ్లు కావస్తున్నా సరి చేయడం లేదు. – షాపూర్‌నగర్, న్యూస్‌టుడే



బాధిత కుటుంబానికి నష్టపరిహారం

మెదక్ జిల్లా చేగుంట మండలానికి చెందిన పాండ్యాల రాజుగౌడ్ తన కుటుంబంతో కలిసి బతుకుదెరువు నిమిత్తం పద్మానగర్ ఫేజ్2కు వచ్చి నివసిస్తున్నాడు. ఇంటి యజమానురాలు సురేఖ.. ఇంటి గోడలు షాక్ కొడుతున్నాయని చెప్పడంతో రాజుగౌడ్ వచ్చి పరిశీలిస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై మృతిచెందాడు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వివేకానంద్ విద్యుత్తు అధికారులతో మాట్లాడి రూ.5 లక్షలు మంజూరు చేయించారు. ఆ చెక్కును ఎమ్మెల్యే ఆదివారం రాజు భార్య నవ్యకు అందజేశారు. – పేట్‌బషీరాబాద్, న్యూస్‌టుడే



పెద్దచెరువులో గుర్రపు డెక్క

దుండిగల్: డ్రైనేజీ లేదా ఇతర కారణాలతో చెరువులు కలుషితమవుతున్నాయి. అయితే దుండిగల్‌లోని పెద్దచెరువు మాత్రం స్వచ్ఛమైన నీళ్లతో కళకళలాడుతుంది. ఇప్పటికీ వందల ఎకరాల భూమికి ఆ చెరువు సాగునీరందిస్తోంది. అయితే ప్రస్తుతం చెరువుకు ఒకవైపు గుర్రపు డెక్క ఏపుగా పెరిగింది. అంతకంతకూ విస్తరించి చెరువు ఉనికికి ప్రమాదకరంగా మారింది. గుర్రపు డెక్కతో దోమల వ్యాప్తి అధికంగా ఉంది.



నియంత్రికను కమ్మేసిన మొక్కలు

షాపూర్‌నగర్, న్యూస్‌టుడే: నర్సాపూర్ ప్రధాన రహదారిలోని ఆంజనేయస్వామి దేవాలయం వద్ద నియంత్రికను విద్యుత్‌స్తంభాన్ని పూర్తిగా చెట్లకొమ్మలు అల్లుకుని కమ్మేశాయి. జీడిమెట్ల పారిశ్రామికవాడకు సంబంధించిన ఈ నియంత్రికను కొమ్మల కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది. అధికారులూ స్పందించండి మరి.



రిజర్వు ఫారెస్టు దారిలో వ్యర్థాలు

కుత్బుల్లాపూర్, న్యూస్‌టుడే: చెత్తకుప్పల రహిత కాలనీల అభివృద్ధికి అధికారులు వివిధ బస్తీలు, కాలనీల్లో ప్రజలను జాగృతం చేయడానికి విస్తృతంగా అవగహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అయినా చాల మందిలో ఇంకా మార్పు రావడంలేదు. తమ ఇళ్లలో వెలువడే తడిపొడి చెత్తను స్వచ్ఛ ఆటో టిప్పర్ల నిర్వాహకులకు ఇవ్వకుండా రహదారుల పక్కన పారబోస్తూ లక్ష్యాన్ని నీరు గారుస్తున్నారనడానికి విశ్వకర్మకాలనీ నుంచి బౌరంపేటకు వెళ్లే రిజర్వుడ్ ఫారెస్టు రహదారి పక్కన వ్యర్థాలే ఇందుకు నిదర్శనం.

ఉరేసుకుని వ్యక్తి బలవన్మరణం

నిజాంపేట, న్యూస్‌టుడే: కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ వ్యక్తి బలవన్మరణానికి పాల్పడ్డాడు. బాచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. సీఐ జె.ఉపేందర్ వివరాల ప్రకారం.. బాచుపల్లి ఎస్సీ కాలనీలోని నివాసం ఉండే శేఖర్ (27) వాటర్ ట్యాంకు డ్రైవర్. భూ విక్రయ విషయంలో వచ్చిన డబ్బుల పంపిణీ విషయంలో కుటుంబ సభ్యులతో తగాదాలున్నాయి. దీంతో మనస్తాపం చెందిన ఇతను ఆదివారం రాత్రి ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.

ఘనంగా గ్యార్వీ ఉత్సవం

నిజాంపేట, న్యూస్‌టుడే: బాచుపల్లి రాజీవ్‌గాంధీనగర్‌లో గ్యార్వీ ఉత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ దర్గాపై ఛాదర్ పరిచి పూలు చల్లారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఆగం రాజు తదితరులు పాల్గొన్నారు.



దర్గాపై పూలు చల్లుతున్న ఎమ్మెల్యే వివేకానంద్

దుండిగల్, న్యూస్‌టుడే: దుండిగల్ పురపాలిక బహదూర్‌పల్లి జేఎన్ఎన్‌యుఆర్ఎం గృహ సముదాయంలో ఆదివారం కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి హన్మంత్‌రెడ్డి హాజరై ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. బి బ్లాక్ ప్రెసిడెంట్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యేకు వినతులు



షాపూర్‌నగర్, న్యూస్‌టుడే: కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలు, సంక్షేమసంఘాల ప్రతినిధులు ఆదివారం మాజీ ఎమ్మెల్యేను ఆయన నివాసం వద్ద కలిసి పలు సమస్యలపై వినతిపత్రాలు సమర్పించారు. తెలంగాణ విద్యాకమిషన్ సభ్యురాలిగా నియమితురాలైన కందాడి జ్యోష్న.. శ్రీశైలంగౌడ్‌ను ఆయన నివాసంలో కలిసిన సందర్భంగా శ్రీశైలంగౌడ్ ఆమెను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన సుదర్శన్‌రెడ్డికి శ్రీశైలంగౌడ్ శుభాకాంక్షలు తెలిపారు.

SIDDHARTHA DEGREE & PG COLLEGES (Co-Ed & Women's), Kukatpally
M.Sc. & M.Com Organic Chemistry, Computer Science, Microbiology, Nutritions & Dietetics, Applied Nutrition, Clinical Nutrition
Ph: 9848517836, 9440385848, 9492748205

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం 21-అక్టోబరు-2024
దేశ సమగ్రతకు, సమాజ శ్రేయస్సుకు, త్యాగాల బాటలో నడిచి కార్య నిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమర వీరులకు ఇవే మా జోహార్లు...
SPACE SPONSORED BY
పాలూరి కేశవరెడ్డి
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం 21-అక్టోబర్ - 2024
BASUPALLY NAGADEEP GOUD Builder Manush Nervana Constructions
PALLAP SUDHARSHAN International Gold Medalist (Karate)
TEA TIME QUTHBULLAPUR S.S. TRADERS

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం 21-అక్టోబరు-2024
దేశ సమగ్రతకు, సమైక్యతకు మరియు ప్రజల ప్రాణాలను కాపాడుటకై విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమర వీరులకు ఇవే.. మా జోహార్లు.. జోహార్లు..
Space Sponsored by
RAMAKRISHNA ASSOCIATES (BUS CONTRACTORS) A/c, Non A/c, Buses available Suraram Main Road, IDA, Jeedimetla, Hyd. Ph: 7207268899

జనహృదయ నేత, సేవాతత్పరులు శ్రీ కె.పి. వివేకానంద్ గారికి జన్మదిన శుభాకాంక్షలు
BHAVANI ENTERPRISES Ganesh Nagar, Chintal

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం
దేశ సమగ్రతకు, సమాజ శ్రేయస్సుకు, త్యాగాల బాటలో నడిచి కార్యనిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమరవీరులకు ఇవే మా జోహార్లు.
Space Sponsored by
PRIYADARSHINI - VEG A/c DELUXE RESTAURANT SURARAM 'X' ROADS, HYD-055, PH: 9912951332

పోలీసు అమరవీరుల సంస్మరణ దినం అక్టోబరు 21
Dr M R S Raju BJP Parliament Co-Convenor
Racha Chakradhar BJP District Spokesperson Medchal Malkajgiri

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం అక్టోబరు-21, 2024
దేశ సమగ్రతకు, సమాజ శ్రేయస్సుకు త్యాగాలబాటలో నడిచి కార్యనిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమరవీరులకు ఇవే మా జోహార్లు
Space Sponsored by:
UNIQUE HIGH SCHOOL (Recognised by the Govt of T.S) Suryanagar, Beside IDPL Colony, Chintal. Ph: 83338 49361

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం అక్టోబరు 21-2024
దేశ సమగ్రతకు, సమైక్యతకు మరియు ప్రజల ప్రాణాలను కాపాడుటకై విధి నిర్వహణలో అసువులుబాసిన పోలీసు అమరవీరులకు ఇవే మా జోహార్లు! జోహార్లు!!
Space Sponsored by:
IN PURSUIT OF PERFECTION
HARSHA HOSPITALS Behind D-Mart, Ganga Enclave, Petbasheerabad, Medchal Road, Sec'bad-67. Ph: 040-27165110, Cell: 9949073049. www.harshahospital.in

(c) eenadu

కుత్బుల్లాపూర్



భక్తిశ్రద్ధలతో అష్టోత్తర కలశాభిషేకం

పేట్‌బషీరాబాద్, న్యూస్‌టుడే: జీడిమెట్ల డివిజన్ శ్రీదుర్గాఎస్టేట్స్ కాలనీలోని దుర్గామాత దేవాలయంలో ఆదివారం అష్టోత్తర 108 కలశాలతో, పాలతో అభిషేకం నిర్వహించారు.

హమ్మయ్య.. మట్టి తొలగించారు

స్పందనకు వందనం

కుత్బుల్లాపూర్, న్యూస్‌టుడే: జీడిమెట్ల డివిజన్ వెంకటేశ్వరనగర్‌లో నాయకి స్కూల్‌కు వెళ్లే దారిలో రోడ్డుపై పోసిన మట్టిని ఎట్టకేలకు అధికారులు తొలగించారు. మురుగు సమస్యను పరిష్కరించడం కోసం ఇటీవల జలమండలి అధికారులు ఈ రహదారిపై తవ్వకాలు నిర్వహించి మట్టి రోడ్డుపైనే పోసి వదిలేశారు. రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నా పట్టించుకోవడంలేదు. దీనిపై 'తవ్వారు.. వదిలేశారు' శీర్షికన ఈనెల 20న ప్రచురితమైన చిత్ర కథనానికి అధికారులు స్పందించి మట్టి కుప్పలను తొలగించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

కుత్బుల్లాపూర్ -80085 73403,	పేట్‌బషీరాబాద్: 8008573405
దుండిగల్ - 80085 73410	నిజాంపేట: 8008573423,
షాపూర్‌నగర్: 8008573404,	జీడిమెట్ల: 8008574405

రహదారికి మరమ్మతులు

విశ్వకర్మకాలనీ నుంచి రిజర్వు ఫారెస్టు మీదుగా బౌరంపేటకు రెండున్నరేళ్ల క్రితం రూ.1.6 కోట్లతో తారు రోడ్డు విస్తరించారు. స్థానికుడు నాగేశ్వరరావు సమస్యను 'మేమున్నాం.. మీకు తోడుగా'కు నివేదించగా గాజులరామారం సర్కిల్ ఈఈ కిష్టప్ప స్పందించి గుంతలను తారుతో చదును చేయించారు.

కుత్బుల్లాపూర్, న్యూస్‌టుడే

? సూరారం సీఆర్‌ఎంపీ రహదారి మీదుగా రాత్రివేళ రాజీవ్‌గాంధీ ముస్లిం శ్మశాన వాటికలోకి టిప్పర్లతో మట్టి తోలుతున్నారు. ఆ సమయంలో రహదారిపై పడిన మట్టిని తొలగించకపోవడంతో ద్విచక్రవాహనదారులు అసౌకర్యానికి గురవుతున్నారు.
– శివకుమార్, సూరారం కాలనీ.

✓ గుత్తేదారుతో సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.
– కిష్టప్ప, ఈఈ గాజులరామారం సర్కిల్



జీడిమెట్ల పోలీస్ క్వార్టర్స్ వద్ద ఇలా..

మొరాయిస్తున్న 108 వాహనాలు

షాపూర్‌నగర్, న్యూస్‌టుడే: అనారోగ్యంతో ఉన్నవారిని సకాలంలో ఆసుపత్రికి తరలించి ప్రాణాలను కాపాడే 108 వాహనాలు నిర్వహణ లోపంతో మూలన పడుతున్నాయి. నియోజకవర్గం పరిధిలో జీడిమెట్ల, జగద్గిరిగుట్ట, బాలానగర్, దుండిగల్, పేట్‌బషీరాబద్ పోలీస్‌స్టేషన్ పరిధుల్లో 108 వాహనాలున్నాయి. ఆదివారం సంజయ్‌గాంధీనగర్‌కు చెందిన ఓ గృహిణి మృతిచెందడంతో ఆమె అంత్యక్రియలకు నెహ్రూనగర్‌లోని శ్మశానవాటికకు హాజరైన సంజయ్‌గాంధీనగర్ వాసి రమేష్(70) అకస్మాత్తుగా గుండెపోటుకు గురయ్యాడు. వెంటనే స్థానికులు 108కు సమాచారం ఇచ్చారు. అయితే జీడిమెట్ల, బాలానగర్, కూకట్‌పల్లికి చెందిన అంబులెన్స్‌లకు ఫోన్ చేయగా సకాలంలో ఎవరూ స్పందించలేదు. దీంతో ఆయనను ఇతర వాహనంలో గంట తర్వాత సూరారంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా ఆయన మృతిచెందినట్లు డాక్టర్లు ధ్రువీకరించారు. నెలరోజులుగా 108 వాహనాలకు ఫోన్ చేస్తే వెంటనే ఎవరూ రావడం లేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



రోడ్డు పనులకు శంకుస్థాపన

షాపూర్‌నగర్, న్యూస్‌టుడే: గాజులరామారం డివిజన్ మిథిలానగర్‌లో సీసీ రోడ్డు పనులను ఆదివారం కాంగ్రెస్ నియోజకవర్గ బాధ్యుడు కొలను హనుమంత్‌రెడ్డి ప్రారంభించారు. పార్టీ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి శ్రీధర్‌బాబుతో మాట్లాడి రూ.25 లక్షలు మంజూరు చేయించిన ఆయన పనులకు శంకుస్థాపన చేశారు.































ముప్పేట దాడితో మాయగాళ్ల కట్టడి

◆ వ్యూహాత్మకంగా సైబర్ పోలీసుల అడుగులు ◆ 9 నెలల్లో 215 మంది అరెస్టు



ఇటీవల సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టుచేసిన అంతర్రాష్ట్ర నిందితులు

ఈనాడు, హైదరాబాద్: సామాన్యుల అవసరాలు.. ఆశలు.. భయాలను సొమ్ముచేసుకుంటున్న ఆన్‌లైన్ మోసగాళ్లను కట్టడి చేసేందుకు నగర సైబర్‌క్రైమ్ పోలీసులు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. మారుమూల దాగిన అంతర్రాష్ట్ర కేటుగాళ్లను పసిగట్టి జైలు ఊచలు లెక్కపెట్టిస్తున్నారు. పలుమార్లు అరెస్టుచేసినా తీరు మార్చుకోని నిందితులపై పీడీ చట్టం ప్రయోగించే యోచనలో ఉన్నారు. కేసు నమోదుకాగానే బ్యాంకు ఖాతాల లావాదేవీలను స్తంభింపజేయడం, సాంకేతిక పరిజ్ఞానం సాయంతో నిందితులను గుర్తించి త్వరితగతిన అరెస్టుచేయాలని నగర సీపీ సీవీ ఆనంద్ స్పష్టమైన ఆదేశాలిచ్చారు. ఆయా రాష్ట్రాలకు వెళ్లేందుకు ఏర్పాట్లు, అక్కడి అధికారులతో సమన్వయం చేసుకునేలా దిశానిర్దేశం చేస్తున్నారు. ఈ ఏడాది 9నెలల్లో 250 కేసుల్లో 215 మందిని అరెస్టుచేశారు.

ఎవరి మాయలు వారివే

నగరంలో ప్రతి రోజూ సగటున బాధితులు రూ.కోటి మాయగాళ్ల చేతిలో నష్టపోతున్నారు. 9 నెలల్లోనే రూ.300 కోట్లమేర కోల్పోయినట్టు అంచనా. గుజరాత్ ముఠాలు షేర్ మార్కెట్, ఇన్వెస్ట్‌మెంట్, పార్ట్‌టైమ్ జాబ్ ఫ్రాడ్, రాజస్థాన్‌వారు నకిలీ సీబీఐ, సైబర్‌క్రైమ్, ఈడీపేరిట ఫెడెక్స్ మోసాలకు తెగిస్తున్నారు. ఇక్కడపల్లెలు, పట్టణాల్లో వేలాది మంది యువకులు మోసాలే వృత్తిగా మలచుకున్నారు. బిహార్, జార్ఖండ్ మాయగాళ్లు వాట్సాప్ లింకులు, ఓటీపీ మోసాలకు తెగిస్తున్నారు. బాధితుల ఫిర్యాదు ఆధారంగా ఏ ముఠా చేతిలో మోసపోయారనేది పోలీసులు గుర్తిస్తున్నారు.

సైబర్ నేరస్థుల అరెస్టులిలా..

సంవత్సరం	కేసులు	అరెస్టులు
2022	2249	274
2023	2735	169
2024	2500	215 (సెప్టెంబరు)

ఇప్పుడేం చేస్తున్నారంటే..

గతంలో నిందితుల ఆనవాళ్లను గుర్తించాక ఒక్కో బృందం ఆయా రాష్ట్రాలకు వెళ్లి అరెస్టు చేసేవారు. ఇప్పుడు పంథా మార్చారు. ఒక రాష్ట్రంలోని నిందితులను గుర్తించి ఒకేసమయంలో వారందరినీ అరెస్టు చేసేందుకు వీలుగా ప్రణాళిక రూపొందించారు. ఇటీవల గుజరాత్‌లో 9 బృందాలు, రాజస్థాన్‌లో 4 బృందాలు ఏకకాలంలో తనిఖీలు నిర్వహించి పదుల సంఖ్యలో నిందితులను అదుపులోకి తీసుకున్నాయి. ముప్పేట దాడితో మాయగాళ్లలో కలవరం రేకెత్తించారు. ఈ పద్ధతిలో సైబర్‌క్రైమ్ పోలీసులు సానుకూల ఫలితాలను సాధించడంతో పాటు కేసుల పరిష్కారం, బాధితుల నగదు రీఫండ్ చేయగలుగుతున్నారు. సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలూ నిర్వహిస్తున్నారు.

"గచ్చిబౌలి పబ్‌లో డ్రగ్స్ తీసుకొని దొరికిన ప్రబుద్ధులు. మాదాపూర్ పబ్‌లో నవ్వుతూ పలకరించి జేబులు గుల్లచేసే అందమైన అమ్మాయిలు. బంజారాహిల్స్ బార్‌లో విదేశీ యువతుల నగ్న.. అర్ధనగ్న నృత్యాలు. నగరంలోని పలు పబ్‌లు, బార్‌లు వినోదం ముసుగులో విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నాయి. కుర్రకారును ఆకట్టుకునేందుకు దేశ, విదేశాల నుంచి అందమైన మగువలను రప్పిస్తున్నాయి.. తమను తాము మరచిపోయే సింథటిక్ డ్రగ్స్‌ను రుచిచూపుతున్నాయి. పలుమార్లు టీజీన్యాబ్, పోలీసులు, ఆబ్కారీ యంత్రాంగం తరచూ దాడులు చేసి కేసులు నమోదుచేస్తున్నా.. నిర్వాహకులు తీరుమార్చుకోవట్లేదు. కాసులు ఎదజల్లి మళ్లీ అనుమతులు తెచ్చుకుంటున్నారు."

ఈనాడు, హైదరాబాద్, - న్యూస్‌టుడే, జూబ్లీహిల్స్

మత్తెక్కించే డ్రగ్స్... మైమరిపించే మగువలు

● పబ్‌లలో అసాంఘిక కార్యకలాపాలు
● కేసులు నమోదు చేసినా మారని నిర్వాహకులు



వలపు వల.. జేబుగుల్ల: మాదాపూర్, బంజారాహిల్స్.. గచ్చిబౌలి ఇలా ఖరీదైన ప్రాంతంలో పబ్‌కు ఒంటరిగా వెళ్లారా.. కాస్త 'రిలాక్స్' అవ్వాలనే సమయంలో పక్కనే కూర్చున్న అందమైన యువతి పలకరింపు వినిపిస్తుంది. చిరునవ్వుతో ఆరా తీస్తుంది. తన మిత్రుడు వస్తానని చెప్పి ఎక్కడో చిక్కాడంటూ నమ్మిస్తుంది. మాటలతో మాయచేసి సరదా సంభాషణ నుంచి వలపు వాకిట్లోకి తీసుకెళ్తుంది. ఛీర్స్.. డ్యాన్స్.. అపై రొమాన్స్ అంటూ ఊరించి.. తేరుకునేలోపు మాయమవుతుంది. పబ్ నిర్వాహకులు వేలల్లో బిల్లు చేతిలో పెట్టి అతని ముక్కు పిండి మరీ వసూలు చేస్తారు.. గత కొద్ది రోజులుగా నగరంలో కొనసాగుతున్న దందాపై పోలీసులు ఎప్పటిప్పుడు చర్యలు చేపడుతున్నా కొందరు యజమానులు తమ తీరు మార్చుకోవడం లేదు.. గోవా, ముంబయి తరహాలో నగరంలోని పలు పబ్‌లు ఇతర రాష్ట్రాల యువతులు, మహిళలకు ఉచిత ప్రవేశం కల్పించి. కమీషన్ ఆశచూపి ఒంటరిపక్షులను యథేచ్ఛగా దోచుకుంటున్నారు.

◆ తాజాగా టాస్ పబ్ వ్యవహారంలోనూ ఇదే చోటుచేసుకొంది. దాదాపు 42 మందిలో 22మంది యువతులు, 20 మంది వివాహితులు శనివారం రాత్రి నిర్వహించిన పోలీసుల దాడుల్లో దొరికారు. వీరిలో చాలామంది గృహిణులున్నారు.

◆ ఆర్థిక అవసరాలకు పబ్‌కు వెళ్లి కాసేంత సమయం అక్కడున్న వారిని తమ నృత్యాలతో రంజింపచేస్తున్నారు. వారితో కలిసి మద్యం సేవించి బిల్లును రెట్టింపు చేసి కమీషన్ తీసుకుంటున్నామంటూ పోలీసుల ఎదుట వాపోయారు.

◆ లెస్బాబ్ పబ్‌లో ఇదే తరహాలో నిర్వాహకులే అమ్మాయిలను తీసుకొచ్చి కస్టమర్లతో అధికంగా మద్యం తాగి బిల్లు పెరిగేలా దందా చేశారు.

◆ బంజారాహిల్స్‌లోనూ ఒక పబ్‌లో అమ్మాయిలను తీసుకొచ్చి దందా చేస్తున్నట్లు బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు.

సామాజిక మాధ్యమాలకు దూరంగా..

గోవా, ముంబయి, దిల్లీ, పుణె, బెంగళూరు వంటి నగరాల్లో కొన్ని పబ్బులు, బార్లలో యువతులు ప్రత్యేకంగా నృత్యాలు చేయడానికి వస్తుంటారు. రూ.2-3వేలు ఇచ్చే ఒప్పందంతో రప్పిస్తున్నారు. కొన్ని పబ్‌లు ముజ్రా పార్టీకి ముంబయినుంచి హిజ్రాలను రప్పిస్తున్నారు. విదేశీ యువతుల నృత్యాన్ని ఆస్వాదించేందుకు ప్రత్యేక రుసుం వసూలు చేస్తున్నారు.

నవ్వుకు చిక్కి కేసుల్లో ఇరుక్కోవద్దు:

పబ్‌కు వెళ్లే సమయంలో అక్కడి పరిస్థితులను ముందుగా తెలుసుకొని వెళ్లాలని పోలీసులు సూచిస్తున్నారు. పరిచయం లేని యువతులు, మహిళలు వచ్చి మాట, మందు కలిపితే ముందుగానే పోలీసులకు సమాచారం ఇవ్వాలంటున్నారు. గతంలో రాడిసన్ బ్లూ ప్లాజా హోటల్‌లో మాదకద్రవ్యాల పేరుతో పోలీసులు దాడి చేసి దాదాపు 200 మందిని బంజారాహిల్స్ ఠాణాకు తరలించారు. బంజారాహిల్స్‌లోని ఆఫ్టర్ 9 పబ్‌లోనూ ఇదే తరహాలో 175 మందిని, టాస్ పబ్‌లో 142 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. చీకటి కార్యకలాపాలకు పాల్పడే పబ్‌లు, బార్‌లను సీజ్ చేయమని నగర సీపీ సీవీ ఆనంద్ స్పష్టమైన ఆదేశాలిచ్చినట్టు తెలుస్తోంది.



చికెన్ బిర్యానీలో కప్ప

ట్రిపుల్‌ఐటీ హైదరాబాద్ మెస్‌లో ఘటన

గచ్చిబౌలి, న్యూస్‌టుడే: గచ్చిబౌలిలోని ట్రిపుల్ ఐటీ హైదరాబాద్ క్యాంపస్‌లోని ఓ మెస్‌లో వడ్డించిన చికెన్ బిర్యానీలో కప్ప కనిపించడంతో విద్యార్థులు కంగుతిన్నారు. గచ్చిబౌలిలోని ట్రిపుల్‌ఐటీ హైదరాబాద్ క్యాంపస్‌లో విద్యార్థులకు వేర్వేరు మెస్‌లున్నాయి. ఈనెల 16న మధ్యాహ్నం కదంబ మెస్‌లో భోజనం చేస్తుండగా ఓ విద్యార్థికి వడ్డించిన చికెన్ బిర్యానీలో కప్ప కనిపించింది. విద్యార్థులు ఒక్కసారిగా కంగుతిన్నారు. వెంటనే మెస్ సిబ్బందికి, ఇన్‌ఛార్జికి ఫిర్యాదుచేశారు. అప్రమత్తమైన సిబ్బంది ఆ బిర్యానీతోపాటు ఇతర ఆహార పదార్థాలను బయటపడేశారు. మెస్‌లో శుభ్రత పాటించడం లేదని, ఆహారంలో పురుగులు, కప్పలు వస్తున్నాయని, సంబంధితులపై చర్యలు తీసుకోవాలని విద్యార్థులు డిమాండ్‌చేశారు. చికెన్ బిర్యానీలో కప్ప ఫోటోలను విద్యార్థులు ఎక్స్ వేదికగా పంచుకోగా అది నెట్టింట వైరల్‌గా మారింది. ట్రిపుల్ ఐటీ వర్గాలు వివరణకోరగా.. 'విద్యార్థుల భోజనంలో చనిపోయిన కప్ప కనిపించిన ఘటనపై విచారణ కొనసాగుతోంది. తప్పు ఎక్కడో జరిగిందో తెలుసుకుని తగిన చర్యలు తీసుకుంటాం' అన్నారు. ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా నిరంతర పర్యవేక్షణ చేస్తామన్నారు. దీని కోసం ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.

'పబ్‌ని డ్యాన్స్‌బార్‌గా మార్చారు'

జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: బంజారాహిల్స్‌లోని టాస్ పబ్‌లో రూ.2.50లక్షల విలువైన మద్యం స్వాధీనంచేసుకున్నామని, డ్యాన్స్ బార్‌గా మార్చిన నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని టాస్క్‌ఫోర్స్ డీసీపీ సుధీంద్ర ఓ ప్రకటనలో తెలిపారు. అశ్లీల నృత్యాలతో అధిక బిల్లుల వసూలుకు ప్రత్యేకంగా మహిళలను, యువతులను నియమించుకున్న పబ్‌పై శుక్రవారం అర్ధరాత్రి తరువాత బంజారాహిల్స్ పోలీసులు, పశ్చిమ మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడిచేసిన విషయం విదితమే. ఈ దాడుల్లో 149 మందిని అదుపులోకి తీసుకున్నారు. పబ్ యాజమాన్యం ఏర్పాటు చేసిన 42 మంది మహిళలు, ఏడుగురు నిర్వాహకులు, 98 మంది కస్టమర్లతోపాటు ఇద్దరు యజమానులు వీరిలో ఉన్నారు. నిబంధనలకు విరుద్ధంగా డీజే శబ్దాలతోపాటు, డిస్కో లైటింగ్‌లు, మహిళలతో నృత్యాలు చేయించి, అధికంగా మద్యం సేవించేలా మహిళలతో ప్రోత్సహించడాన్ని గుర్తించామన్నారు. పబ్ నిర్వాహణకు అవసరమైన లైసెన్స్ లేదని, ప్రవేశ రుసుంతో పాటు రూ.500 మద్యానికి ప్రత్యేకంగా వసూలు చేస్తున్నారని వెల్లడించారు. పబ్‌లో డీజే సిస్టం, నగదు, స్వైపింగ్ యంత్రాలు, చరవాణులు సైతం స్వాధీనం చేసుకున్నట్లు డీసీపీ పేర్కొన్నారు. టాస్క్‌ఫోర్స్, బంజారాహిల్స్ పోలీసులను ఆయన అభినందించారు.

దీప స్తంభాలు.. సప్త స్వరాలు!



ఒకవైపు నుంచి చూసి ఏదో లైటు స్తంభం అనుకునేలా ఉన్నా, మరోవైపు నుంచి చూస్తే సంగీత పరికరాలు వాయిస్తున్న మనుషుల మాదిరిగా కనిపించేలా జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వద్ద ట్రాఫిక్ ఐలాండ్‌లో జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో సుందరీకరణ చేశారిలా. ఈ స్తంభాలు చూపరులను ఆకట్టుకుంటున్నాయి.

తవ్వేశారు.. నిత్యం తిప్పలేనా!



టోలీచౌకి నదీంకాలనీలో నాలా విస్తరణకు రోడ్డు తవ్వేసి రేకులు అడ్డుపెట్టాడు గుత్తేదారు. ఈ దారిలో వెళ్లే పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలో ఇదే మలుపులో తవ్వి ఏడాది పాటు ఉంచారని, అది పూర్తికాగానే ఇలా పక్కనే తవ్వేశారని కాలనీవాసులు వాపోతున్నారు.

మెట్రో స్టేషన్లలోనూ నాసిరకం ఆహారమే

తనిఖీల్లో గుర్తించిన టాస్క్‌ఫోర్స్ అధికారులు

ఈనాడు, హైదరాబాద్: మెట్రో రైలుస్టేషన్లలోనూ పలు హోటళ్లు నాసిరకం ఆహారాన్ని విక్రయిస్తున్నాయి. తాజాగా నిర్వహించిన తనిఖీల్లో లోపాలను గుర్తించామంటూ రాష్ట్ర టాస్క్‌ఫోర్స్ బృందం ఆదివారం 'ఎక్స్' వేదికగా ప్రకటించింది. ప్యారడైజ్ స్టేషన్‌లోని శాషా శాందార్ షవర్మ కేంద్రాన్ని లైసెన్సులేకుండా నిర్వహిస్తున్నారని అధికారులు తెలిపారు. సికింద్రాబాద్ ఈస్ట్ మెట్రో స్టేషన్‌లోని సింక్ షవర్మ, సికింద్రాబాద్ ఏసియన్ చౌ హోటళ్లలోనూ నాసిరకం పదార్థాలను గుర్తించామన్నారు. ఈస్ట్ మారేడుపల్లిలోని ముజ్తబగ్రిల్స్ హోటల్ వంటగదిలో క్యాన్సర్ కారక సింథటిక్ రంగులు కనిపించాయని, వాటిని మాంసాహారంలో ఉపయోగిస్తుండటంతో సిబ్బందిని హెచ్చరించామన్నారు. ఆయా కేంద్రాల్లో అపరిశుభ్రత, శాఖాహార, మాంసాహార వంటలను కలిపి నిల్వచేయడం, ఇతర లోపాలు వెలుగులోకివచ్చినట్లు టాస్క్‌ఫోర్స్ బృందం వెల్లడించింది.

అనన్య ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ఎండీపై కేసు

జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: అనన్య ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రై. లిమిటెడ్ ఎండీపై బంజారాహిల్స్ ఠాణాలో కేసు నమోదైంది. పోలీసుల వివరాల ప్రకారం.. బంజారాహిల్స్ రోడ్ నం.10లోని హెచ్ఎస్ఆర్ హోమ్స్‌కు అనన్య సంస్థ అబ్దుల్లాపూర్‌మెట్‌లో 34 ఎకరాల స్థలాన్ని విక్రయించింది. 2018లో హెచ్ఎస్ఆర్‌సంస్థ రూ.8,37,95,000 చెల్లించింది. అప్పటినుంచి రిజిస్ట్రేషన్ చేయలేదు. ఈ వ్యవహారంలో అనన్య ఎండీ రాజ్‌కుమార్‌రాయ్ మరికొందరితో కలిసి మోసానికి పాల్పడ్డారని హెచ్ఎస్ఆర్ డైరక్టర్ ధీరజ్ ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తున్నారు.

హిందువులపై లాఠీఛార్జి అమానుషం: వీహెచ్‌పీ



మాట్లాడుతున్న పి.బాలస్వామి, చిత్రంలో సునీత, భానుప్రసాద్, సుభాష్‌చందర్

సుల్తాన్‌బజార్, న్యూస్‌టుడే: శాంతియుతంగా నిరసన తెలుపుతున్నవారిపై పోలీసులు లాఠీఛార్జి చేయడం అమానుషమని విశ్వహిందూ పరిషత్(వీహెచ్‌పీ) మండిపడింది. లాఠీఛార్జికి పాల్పడిన పోలీసు అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్‌చేసింది. ఆదివారం కోఠిలోని వీహెచ్‌పీ రాష్ట్రకార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పరిషత్ రాష్ట్ర ప్రచార ప్రముఖ్ పగిడాకుల బాలస్వామి, ఉపాధ్యక్షురాలు సునీత, సహ కార్యదర్శి భానుప్రసాద్, ధర్మ ప్రసార్ రాష్ట్ర ప్రముఖ్ సుభాష్‌చందర్‌లు మాట్లాడుతూ.. ఆలయంలో విగ్రహాన్ని ధ్వంసం చేసిన నిందితుడితో పాటు ఓహోటల్‌లో ఉగ్రవాద శిక్షణపొందిన 150 మందిని గుర్తించి శిక్షించాలని డిమాండ్ చేశారు. సోమవారం గవర్నర్, మంత్రి సురేఖతో పాటు డీజీపీకి వినతిపత్రం ఇస్తామన్నారు.

విగ్రహం ధ్వంసం కేసులో ఇద్దరి అరెస్ట్

◆ సికింద్రాబాద్ బంద్‌లో విధ్వంసంపై ఐదు కేసులు ◆ పోలీసుల అదుపులో ఎనిమిది మంది

ఈనాడు, హైదరాబాద్ రెజిమెంటల్‌బజార్, న్యూస్‌టుడే: సికింద్రాబాద్ బంద్ సందర్భంగా పోలీసులపై రాళ్లదాడి, ఆర్టీసీ బస్సులకు నష్టం జరగడానికి కారకులైన వారిని గుర్తిస్తున్నారు. ఈ ఘటనలపై మార్కెట్, గోపాలపురం పోలీసులు 4 కేసులు నమోదు చేసి 8మందిని అదుపులోకి తీసుకున్నారు. ఈనెల 14న కుమ్మరిగూడలోని ఆలయంలో విగ్రహాన్ని ముంబయికి చెందిన సల్మాన్ ధ్వంసం చేసిన సంగతి తెలిసిందే. సల్మాన్ ఈనెల ఒకటిన సికింద్రాబాద్ మెట్రో పోలిస్ హోటల్‌లో ఇంగ్లిష్ హౌస్ ఆఫ్ అకాడమీ పేరిట ముంబయికి చెందిన మున్వర్‌జామా నిర్వహిస్తున్న వ్యక్తిత్వవికాస శిక్షణలో పాల్గొనేందుకు వచ్చాడు. అక్కడి తరగతుల్లో విద్వేషపూరిత ప్రసంగాలతో ప్రభావితమైన సల్మాన్ 14న విగ్రహం ధ్వంసం చేసినట్టు గుర్తించిన గోపాలపురం పోలీసులు వ్యక్తిత్వ వికాస నిపుణుడు మున్వర్‌జామా, హోటల్ యజమాని రషీద్, మేనేజర్ రహ్మాన్ అహ్మద్‌పై కేసు నమోదు చేశారు. రషీద్, రహ్మాన్‌లను అరెస్టు చేశారు. ప్రధాన నిందితుడు మున్వర్‌జామాను పట్టుకునేందుకు పోలీసు ప్రత్యేక బృందాలు గాలింపు చేపట్టాయి. పలు నగరాలు, పట్టణాల్లో ఐదేళ్లుగా ఇతడు తరగతులు నిర్వహిస్తున్నట్టు పోలీసులు గుర్తించారు.

బయటివ్యక్తులెవరు.. అనుమతి లేకుండానే బంద్ నిర్వహించినట్టు ఉత్తరమండలం డీసీపీ సాధన రష్మి పెరుమాళ్ తెలిపారు. రాళ్లదాడిలో మూడు ఆర్టీసీ బస్సుల అద్దాలు పగిలినట్టు డ్రైవర్లు ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసులు నమోదు చేశారు. రాళ్లు రువ్వినవారి వివరాలను సేకరిస్తున్నారు. బయటి నుంచి వచ్చినవారే రెచ్చగొట్టి దాడులకు పురిగొల్పినట్టు భావిస్తున్నారు.

వదంతులను నమ్మొద్దు: సీపీ

పోలీసులపై చేసిన దాడికి ప్రతిగానే పోలీసులు లాఠీకి పని చెప్పాల్సి వచ్చిందని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ ఆదివారం ఎక్స్‌లో వెల్లడించారు. గుడిలో విగ్రహం ధ్వంసం అంశంలో శాంతియుతంగా నిరసన చేస్తున్నవారిపై పోలీసులు లాఠీ ఛార్జీ చేశారంటూ వస్తున్న వదంతులను నమ్మొద్దంటూ.. సంబంధిత వీడియోలను ఆయన పోస్ట్ చేశారు. నిజ నిర్ధారణ చేసుకోకుండా పుకార్లను నమ్మొద్దన్నారు.

వరద బాధితులకు మైత్రీ మూవీస్ రూ.25 లక్షల విరాళం



సీఎం చంద్రబాబుకు చెక్కు అందజేస్తున్న మైత్రీ మూవీస్ నిర్మాణ సంస్థ అధినేత ఎర్నేని నవీన్

ఈనాడు డిజిటల్, అమరావతి: వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి చంద్రబాబుకు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మైత్రీ మూవీస్ నిర్మాణ సంస్థ అధినేత ఎర్నేని నవీన్ రూ.25 లక్షల చెక్కుని ఆదివారం అందజేశారు. డాక్టర్ సోమరాజు రూ.5 లక్షల విరాళం చెక్కుని చంద్రబాబుకు ఇచ్చారు. ఈ సందర్భంగా వారికి చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు.

తపాలా సిబ్బంది అంకిత భావంతో పని చేయాలి



మాట్లాడుతున్న విద్యాసాగర్‌రెడ్డి

బాగ్‌లింగంపల్లి, న్యూస్‌టుడే: తపాలా సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని చీఫ్ పోస్ట్ మాస్టర్ డా. పి.విద్యాసాగర్‌రెడ్డి అన్నారు. ఆదివారం సుందరయ్య కళానిలయంలో నేషనల్ యూనియన్ ఆఫ్ పోస్టల్ ఎంప్లాయిస్ పోస్ట్‌మెన్ అండ్ ఎంటీఎస్ జీఆర్-సీ నాలుగో ద్వైవార్షిక సభ జరిగింది. ముఖ్యఅతిథిగా ఆయన మాట్లాడుతూ..పోస్ట్‌మెన్‌లు రథసారథులని కొనియాడారు. సీనియర్ అధికారులు శివాజీ, రామకృష్ణ, హైమవతి, తపాలా తెలంగాణ సర్కిల్ అధ్యక్షుడు ఖలీల్, సర్కిల్ సెక్రటరీ ఎం.కృష్ణ, ఛైర్మన్ సీహెచ్ నర్సింహారెడ్డి, ఉప ఛైర్మన్ హనుమంతరావు, కార్యదర్శి ఎన్.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

టీహబ్ రోడ్లపై బైకులతో విన్యాసాలు

పది మంది ద్విచక్రవాహనదారులపై కేసు

రాయదుర్గం, న్యూస్‌టుడే: రాయదుర్గం హైదరాబాద్ నాలెడ్జ్ సిటీ, టీహబ్ రోడ్లపై ద్విచక్రవాహనాలతో విన్యాసాలు చేస్తూ హడలెత్తించిన పది మంది ద్విచక్రవాహనదారులను రాయదుర్గం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేశారు. శనివారం అర్ధరాత్రి వివిధ ప్రాంతాలకు చెందిన యువకులు బైక్‌లపై చేరుకున్నారు. అక్కడి రోడ్లపై బైకులను గిరగిరా తిప్పడం, వేగంగా నడిపిస్తూ చక్రాలను ఎత్తడం, వేగంగా వెళ్తూ స్టాండ్‌లను నేలకు రాస్తూ నిప్పురవ్వలు సృష్టించడం వంటివి చేశారు. పోలీసులు వారిని వెంబడించి పట్టుకున్నారు. రెండు నెలల క్రితం కూడా ఇలానే విన్యాసాలు చేయటంతో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాశ్ మహంతి తీవ్రంగా పరిగణించారు. పోకిరీలను నిలువరించాలని ఆదేశించారు. పోలీసులు పటిష్ఠ చర్యలు తీసుకోవడంతో కొంతకాలం వీటికి అడ్డుకట్టపడింది. శనివారం రాత్రి తిరిగి స్టంట్స్ మొదలుకావడంతో చర్యలకు ఉపక్రమించారు. విన్యాసాలు చేస్తే చర్యలు తప్పవని, కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని ఇన్‌స్పెక్టర్ వెంకన్న స్పష్టం చేశారు.

రివర్స్ స్కేటింగ్‌లో రికార్డు

ఆకట్టుకున్న బాలిక కూచిపూడి ప్రదర్శన



నారాయణగూడ, న్యూస్‌టుడే: ఇరవై అయిదు దేశభక్తి గీతాలు.. నడుముకు 20 కిలోల బరువుతో 25 నిమిషాల పాటు 'రివర్స్‌లో స్కేటింగ్' చేస్తూ.. కూచిపూడి నాట్య ప్రదర్శనిచ్చి 10 ప్రపంచ రికార్డులు సొంతం చేసుకుంది పన్నెండేళ్ల కట్ట **సమన్వితరెడ్డి.** ఆదివారం రాత్రి పొట్టి శ్రీరాములు తెలుగు వర్సిటీలో స్పందన నృత్యకేళి స్కూల్ ఆఫ్ డ్యాన్స్ వ్యవస్థాపకుడు డా. నామని రవికుమార్ ఆధ్వర్యంలో పది ప్రపంచ రికార్డుల ప్రతినిధి డా.లయన్.కె.వి. రమణారావు పర్యవేక్షణలో ఈ ప్రయత్నం విజయవంతమైంది. సమన్వితరెడ్డి చేతిలో దీపాలు పట్టుకొని, 25 నిమిషాల పాటు నిర్విఘ్నంగా ప్రదర్శనిచ్చింది. ఈ సందర్భంగా కె.వి.రమణారావు, విశ్వగురు వరల్డ్ వ్యవస్థాపకుడు డా.ఎస్.రాంబాబులతో కలిసి రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ కోలేటి దామోదర్‌గుప్తా పది రికార్డుల ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో విద్యావేత్త డా.అస్మా షాహెదా, స్పందన ఛారిటబుల్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి డా.కుప్ప శ్రీకాంత్‌గౌడ్, దైవజ్ఞశర్మ, మాతృదేవోభవ అన్నదానాశ్రమం వ్యవస్థాపకుడు గట్టు గిరి అభినందించారు. దర్శకుడు అడ్డ సతీష్‌కుమార్ వ్యాఖ్యానం చేశారు.

సైక్లింగ్‌లో రాష్ట్ర స్థాయికి క్రీడాకారుల ఎంపిక



క్రీడాకారులను అభినందిస్తున్న ఎస్సై లక్ష్మణ్, వీఎం హోం పాఠశాల సూపరింటెండెంట్ లక్ష్మీపార్వతి

సరూర్‌నగర్, న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం సరూర్‌నగర్ వీఎం హోం పాఠశాలలో బాలబాలికలకు జిల్లా స్థాయి రోడ్ సైక్లింగ్ పోటీలు జరిగాయి. వివిధ ప్రాంతాల నుంచి సుమారు 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయికి ఎంపిక చేశారు. ముగింపు కార్యక్రమానికి సరూర్‌నగర్ ఎస్సై లక్ష్మణ్, పాఠశాల సూపరింటెండెంట్ లక్ష్మీపార్వతి పాల్గొని క్రీడాకారులను అభినందించారు. కార్యక్రమంలో సైక్లింగ్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్, వ్యాయామ ఉపాధ్యాయులు రవి, వైస్ ప్రిన్సిపల్ శివ ప్రసాద్ పాల్గొన్నారు.

ముగిసిన సీఎం కప్ 2024 ర్యాలీ



ర్యాలీని ప్రారంభిస్తున్న శివసేనారెడ్డి, చిత్రంలో మధుయాస్కీ గౌడ్, మల్‌రెడ్డి రాంరెడ్డి

సరూర్‌నగర్, న్యూస్‌టుడే: క్రీడలతోనే అంతర్జాతీయ గుర్తింపు వస్తుందని స్పోర్ట్స్ అండ్ వెల్ఫేర్ ఐజీ రమేష్‌రెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం సీఎం కప్ - 2024 టార్చ్ ర్యాలీ ముగింపు కార్యక్రమం సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగింది. అంతకుముందు ర్యాలీలో పాల్గొన్న క్రీడాకారులకు గాయత్రినగర్, టీకేఆర్ కాలేజీ కమాన్ వద్ద రంగారెడ్డి జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ఛైర్మన్ కె.శివసేనారెడ్డి, టీపీసీసీ ప్రచార కమిటీ ఛైర్మన్ మధు యాస్కీగౌడ్, రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి స్వాగతం పలికారు. అనంతరం స్టేడియం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామీణ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ చల్లా నరసింహారెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో తల్లీకుమారుడి దుర్మరణం



నాగలక్ష్మి



శ్రీకాంత్

జగ్గయ్యపేట గ్రామీణం, కేపీహెచ్‌బీకాలనీ, న్యూస్‌టుడే : రోడ్డు ప్రమాదంలో తల్లీకుమారుడు దుర్మరణం చెందిన ఘటన ఎన్టీఆర్ జిల్లా సరిహద్దు జగ్గయ్యపేట మండలం గరికపాడు వద్ద పైవంతెనపై ఆదివారం ఉదయం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో మరో ఇద్దరికి గాయాలయ్యాయి. చిల్లకల్లు ఎస్సై సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కృష్ణా జిల్లా గుడివాడ సమీపంలోని బిళ్లపాడుకు చెందిన నిల్లా వెంకట నాగ మల్లికార్జునరావు, భార్య నిల్లా నాగలక్ష్మి, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లయిన కుమారులు శ్రీకాంత్, చైతన్య ఫణికాంత్ రెండేళ్లుగా హైదరాబాద్‌లోని కేపీహెచ్‌బీలో నివసిస్తున్నారు. కుటుంబ సభ్యులందరూ కలిసి విశాఖపట్నంలోని బంధువుల ఇంటికి కారులో వెళ్లారు. తిరుగు ప్రయాణంలో వారు ఆదివారం విజయవాడ ఇంద్రకీలాద్రిపై కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం హైదరాబాద్ ప్రయాణమయ్యారు. ఉదయం 9 గంటల ప్రాంతంలో జగ్గయ్యపేట మండలం గరికపాడు వద్ద జాతీయ రహదారిపై వారు ప్రయాణిస్తున్న కారును ఎదురుగా వచ్చిన మరో కారు వేగంగా ఢీకొంది. ప్రమాదంలో నాగలక్ష్మి(56), పెద్దకుమారుడు శ్రీకాంత్(32) అక్కడికక్కడే మృతి చెందారు. చిన్నకుమారుడు చైతన్య ఫణికాంత్, వెంకట నాగ మల్లికార్జునరావులకు స్వల్ప గాయాలయ్యాయి. కారు నడుపుతున్న శ్రీకాంత్ అందులోనే ఇరుక్కుపోయారు. ఆయన్ను బయటకు తీయడానికి పోలీసులు, స్థానికులు తీవ్రంగా శ్రమించారు. కారులో వెనుక సీటులో కూర్చున్న తల్లి కూడా మృతి చెందింది. ఎదురుగా వచ్చిన కారు వేగంగా ఢీకొట్టడంతో వీరి కారు ఫ్లైఓవర్‌పై రైయిలింగ్‌పైకి ఎక్కిందంటే ప్రమాద తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. ఎదురుగా వచ్చిన కారులో ఎయిర్ బ్యాగ్స్ తెరచుకోవడంతో వారు సురక్షితంగా బయటపడ్డారు.

రాగిపాత్రలతో మోసాల జాతర

● నగరంలో నాలుగైదు రైస్‌పుల్లింగ్ ముఠాల హల్‌చల్

ఈనాడు, హైదరాబాద్: "ఇది మీ ఇంట్లో ఉంటే చాలు.. అదృష్టం వరిస్తుంది.. కష్టాలు దూరమై రాత్రికి రాత్రే కోటీశ్వరులుగా మార్చుతుంది. అనుమానముంటే దీని శక్తులు ప్రదర్శిస్తాం. మీరు తెలిసినవారనే అభిమానంతో తక్కువ ధరకు ఇప్పించేందుకు సిద్ధమయ్యా"నంటూ ఆశ చూపి అందినంత దోచుకునే కేడీగాళ్లు నగరంలో హల్‌చల్ చేస్తున్నారు. ఆర్థిక ఇబ్బందులు, ఆరోగ్య సమస్యలున్న ఎంతోమంది.. మాయగాళ్ల బారినపడి భారీగా నష్టపోతున్నారు. ఇటీవల ఉత్తరమండలం టాస్క్‌ఫోర్స్ పోలీసులు రైస్‌పుల్లింగ్ ముసుగులో మోసాలకు పాల్పడుతున్న ముగ్గురిని అరెస్టుచేశారు. ఇదే తరహాలో మరో 10 ముఠాలు ఏపీ, తెలంగాణ, కర్ణాటక తదితర రాష్ట్రాల్లో తిరుగుతూ జనాన్ని మోగిస్తున్నట్టు దర్యాప్తులో గుర్తించారు. మేడ్చల్, శామీర్‌పేట్ ప్రాంతాల్లో మకాంవేసిన రెండు ముఠాల ఆగడాలకు కళ్లెం వేసేందుకు సిద్ధమయ్యారు.

ఏం జరుగుతోందంటే..?.. రాగిపాత్రలకు ఉండే సహజ అయస్కాంత గుణాన్ని అతీంద్రియ శక్తిగా ఊదరగొడుతూ మాయగాళ్లు ఆడే డ్రామానే రైస్‌పుల్లింగ్. గుప్తనిధుల తవ్వకాల్లో బయటపడిన వస్తువులు, హిమాలయాల్లో మునుల నుంచి సేకరించిన సామగ్రి, విదేశాల్లోని ప్రయోగశాలలో రూపొందించిన పరికరాలు.. ఇలా మోసానికో పేరు పెట్టి అవతలివారికి ఆశల వల విసురుతారు. బార్లు, మద్యం దుకాణాలు, ప్రైవేటు పార్టీల్లోకి చేరిన ముఠా సభ్యులు హంగూ ఆర్భాటంతో ఉన్నవారిని పరిచయంచేసుకుంటారు. ఫోన్ నంబర్లు తీసుకొని కొన్నాళ్ల తరువాత వారి ఆర్థిక, ఆరోగ్య, కుటుంబ సమస్యలను తెలుసుకొని మోసాల వల విసురుతారు. సూత్రధారులు తెరవెనుక ఉండి దళారులను రంగంలోకి దింపుతారు. వీరు నగరాలు, పట్టణ ప్రాంతాల్లో ఏజెంట్లను ఏర్పాటుచేసుకుంటారు. పిడుగుపడిన ప్రాంతంలో లభించిన శిల ఖరీదైందని, ఇస్రో, నాసా వంటి పరిశోధన సంస్థలు ఆయుధాల తయారీ, చంద్రయాన్ ప్రయోగాల్లో వినియోగిస్తారంటూ.. ఐదుగురు సభ్యుల ముఠా 20మంది నుంచి రూ.3కోట్లు కొట్టేసింది. తాజా కేసులో ముగ్గురు నిందితులు తమవద్ద ఉన్న రాగిపాత్ర పురాతనమైందని.. దాని మహిమలతో ఇంట్లో ప్రతికూలతలు దూరమై బంగారమయమవుతుదంటూ 25మందిని మోసగించారు. వీరిని అరెస్టుచేసి రూ.25లక్షలను స్వాధీనం చేసుకున్నారు.

నోరు మెదపని బాధితులు.. సికింద్రాబాద్‌కు చెందిన బంగారం వ్యాపారి ఆస్తులు మూడురెట్లు పెరుగుతాయని ఆశచూపిన రైస్‌పుల్లింగ్ ముఠా రూ.1.5కోట్లు కొట్టేసింది. విజయవాడకు చెందిన ఫైనాన్సర్ నుంచి రూ.2కోట్లు కాజేశారు. ఖమ్మం జిల్లాకు చెందిన ఓ నేతకు పదవీయోగం పడుతుందంటూ రూ.50లక్షలు గుంజారు. కేటుగాళ్ల చేతిలో మోసపోయిన బాధితుల్లో ఎక్కువ మంది ఫిర్యాదు చేసేందుకు ముందుకురావట్లేదని పోలీసులు చెబుతున్నారు. మేడ్చల్‌కు చెందిన స్థిరాస్తి వ్యాపారి విలువైన స్థలం విక్రయించి రాగిపాత్ర కోసం ఏడు నెలలుగా ఎదురుచూస్తున్నాడు. అదృష్టం వరిస్తుందని ఆశపడి అప్పుచేసి రూ.40 లక్షలు కట్టిన ప్రభుత్వ ఉద్యోగి అనారోగ్యంతో ఆసుపత్రి పాలైనట్టు ఆయన తెలిపారు.

చికెన్ ధరలు

ఫాంరేటు	120-00	డ్రెస్డ్	206-00
రిటైల్	142-00	స్కిన్‌లెస్	234-00

(c) eenadu

కార్మికుల సంక్షేమానికి చర్యలు చేపట్టాలి



మాట్లాడుతున్న అలిక్‌చక్రవర్తి

బాగ్‌లింగంపల్లి, న్యూస్‌టుడే: కార్మిక సంఘాలన్నీ ఏకమై కేంద్రంలోని భాజపా సర్కారు అవలంబిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని టీయూసీఐ జాతీయ ఉపాధ్యక్షుడు అలిక్ చక్రవర్తి అన్నారు. ఆదివారం సుందరయ్య కాలనీలోని ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్(ఐఎఫ్‌టీయూ) టీయూసీఐలో విలీన సభ జరిగింది. ఈ సందర్భంగా అలిక్ చక్రవర్తి మాట్లాడుతూ.. కార్మికుల సామాజిక భద్రతకు నెలకు రూ.26వేల వేతనం చెల్లించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. టీయూసీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యం మాట్లాడుతూ.. కార్మికుల హక్కుల సాధనకు పోరాటాలే శరణ్యమన్నారు. టీయూసీఐ జాతీయ ఉపాధ్యక్షుడు ఉమాకాంత్, మహారాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్‌నట్కర్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్ఎల్ పద్మ, నేతలు హన్మేష్, రాజన్న, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి: కేంద్ర మంత్రి



ప్రారంభిస్తున్న కిషన్‌రెడ్డి, లావణ్య, శ్రీనివాస్‌ముదిరాజ్ గౌతంరావు తదితరులు

గోల్నాక, న్యూస్‌టుడే: మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి తెలిపారు. కాలనీలు, బస్తీల్లో రహదారులు, తాగునీరు, డ్రైనేజీ, వీధిదీపాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఆదివారం జైస్వాల్ గార్డెన్ కాలనీ ముఖ ద్వారాన్ని గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య, కాలనీ అధ్యక్షుడు చింతల శ్రీనివాస్ ముదిరాజ్, భాజపా జిల్లా అధ్యక్షుడు గౌతంరావు తదితరులతో కలిసి ప్రారంభించారు. అజయ్, రవీందర్‌గౌడ్, రమేష్‌గౌడ్, మధుసూదన్‌చారి పాల్గొన్నారు.

త్వరలోనే కాగిత రహిత న్యాయసేవలు

ఈనాడు, హైదరాబాద్

నాంపల్లి కోర్టులో మొదలైన దస్త్రాల డిజిటలైజేషన్



నాంపల్లి క్రిమినల్ కోర్టుల సముదాయం

నగరంలో కాగిత రహిత న్యాయ సేవలు అందుబాటులోకి రానున్నాయి. డిజిటల్ పద్ధతిలో వేగంగా కేసులు విచారించే దిశగా వడివడిగా అడుగులు పడుతున్నాయి. తొలిదశలో కేసు దస్త్రాల డిజిటలైజేషన్ ప్రక్రియను చేపట్టారు. నల్గొండ, వరంగల్ జిల్లాలతో పాటు నగరంలోని నాంపల్లి క్రిమినల్ కోర్టులు ఎంపికయ్యాయి. అందుకు సంబంధించిన టెండర్లు, ఇతర ప్రక్రియ పూర్తవ్వడంతో ఆరు నుంచి ఎనిమిది నెలల్లో డిజిటలైజేషన్ పూర్తి చేసేలా ప్రణాళికలు రచిస్తున్నారు. డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తయిన వెంటనే కాగిత రహిత సేవల అందించే ప్రక్రియకు శ్రీకారం చుట్టనున్నారు. డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తయిన వెంటనే నగరంలోని మిగిలిన కోర్టులతో పాటు రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల న్యాయస్థానాల్లో దశల వారీగా ప్రక్రియ మొదలు పెట్టనున్నారు.

సేవలు ఇలా... కాగితరహిత న్యాయ సేవల్లో భాగంగా.. కోర్టు ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (సీఐఎస్) ద్వారా డిజిటల్ పద్ధతిలో సేవలు అందించనున్నారు. కేసు నమోదు నుంచి తీర్పు (డిస్పోజ్) అయ్యే వరకు పూర్తి వివరాలను అందించే కేంద్రీకృత వ్యవస్థ ఇది. న్యాయమూర్తుల కోసం 'ఈ డైరీ', కేసు విచారణకు సంబంధించిన 'బీ డైరీ' పూర్తి వివరాలన్నీ ఇక్కడ నమోదు చేస్తారు. కక్షిదారులు కేసు నమోదు సమయంలో ఇచ్చిన స్కాన్ కాపీలు, రోజువారీ విచారణ అంశాలు, తీర్పులు అన్నీ ఇక్కడి సర్వర్‌లోనే ఉంటాయి. ఫలానా కేసుకు సంబంధించిన ఫైల్ తీసుకురమ్మని ఆదేశిస్తే ఇక నుంచి పాత దస్త్రాలన్నీ తిరగేయాల్సిన పని ఉండదు. 'కే వర్డ్, అడ్వకేట్ వైజ్ బుక్‌మార్కింగ్, సెర్చ్' విధానం ఆధారంగా కేసుల వివరాలు వస్తాయి.

లక్షలాది దస్త్రాలు.. జంట నగరాలతో పాటు రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో మొత్తం 20 కోర్టు సముదాయాలున్నాయి. రాజధాని పరిధిలోని అన్ని న్యాయస్థానాల్లో లక్షలాది ఫైళ్లను డిజిటలైజ్ చేసి కాగితరహిత సేవలు అందించేందుకు మరికొంత సమయం వేచి చూడాల్సిందే అని న్యాయ నిపుణులు చెబుతున్నారు.

కుటుంబ న్యాయస్థానంలో అవగాహన

పాత నగరంలో కుటుంబ న్యాయస్థానాల సముదాయాన్ని ప్రారంభించిన సమయంలోనే కాగిత రహిత సేవలు ప్రారంభించేందుకు అధికారులు ప్రయత్నాలు సాగించారు. వివాదాల పరిష్కారానికి వచ్చేవారికి పూర్తి స్థాయిలో అవగాహన వచ్చే వరకు తొలుత హైబ్రీడ్ పద్ధతిలో సేవలు అందించి అనంతరం పూర్తిస్థాయిలో సేవలు విస్తరించేందుకు ప్రయత్నిస్తున్నారు.

పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాలి: ఎంపీ



ప్రసంగిస్తున్న ఈటల రాజేందర్

ఎల్బీనగర్, న్యూస్‌టుడే: పద్మశాలీలు ఐక్యంగా ఉండి, అన్నిరంగాల్లో రాణించాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ సూచించారు. ఆటోనగర్ హరిణి వనస్థలి అనన్య ఎకో పార్కులో ఆదివారం ఎల్బీనగర్ సర్కిల్ పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో దసరా మేళా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ రాజేందర్ మాట్లాడుతూ.. సమాజంలో పద్మశాలీల పాత్ర కీలకమైందన్నారు. టీపీసీసీ ప్రచార కమిటీ ఛైర్మన్ మధు యాస్కీ గౌడ్ మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాలు ఏకమైనప్పుడే రాజ్యాధికారం సాధ్యమన్నారు. ఎమ్మెల్సీ ఎల్.రమణ, మాజీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్, వరంగల్ పూర్వ మేయర్ గుండు సుధారాణి, అఖిల భారత పద్మశాలీ సంఘం అధ్యక్షుడు కందగట్ల స్వామి, తెలంగాణ అధ్యక్షుడు కె.మురళి, బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం, ఎల్బీనగర్ పద్మశాలీ సంఘం అధ్యక్షుడు పున్న గణేశ్ నేత, మేళా కమిటీ ఛైర్మన్ రవితేజ నేత పాల్గొన్నారు.

దేవాలయాలపై దాడులు... విచారణకు కమిటీ వేయాలి



నినాదాలు చేస్తున్న పుట్టి యాదగిరి ముదిరాజ్, యమన్‌సింగ్, బాబూరావు, రాంచందర్ తదితరులు

అంబర్‌పేట, న్యూస్‌టుడే: నగరంలోని దేవాలయాలపై జరుగుతున్న దాడులపై విచారణ కమిటీ ఏర్పాటు చేయాలని సనాతన హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి డిమాండ్ చేసింది. వరుస దాడులను ఖండిస్తూ ఆదివారం అంబర్‌పేటలో ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో సమితి రాష్ట్ర ఛైర్మన్ పుట్టి యాదగిరి ముదిరాజ్, అధ్యక్షుడు ఠాకూర్ యమన్‌సింగ్ తదితరులు మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆలయాలపై దాడులు జరుగుతున్నాయని విమర్శించారు. కోశాధికారి కాశీబుగ్గ బాబూరావు, నగర కన్వీనర్ తూర్పు రాంచందర్, రాష్ట్ర కార్యదర్శులు సదానంద్, జీకే రాయుడు, చంద్రశేఖర్, కృష్ణగౌడ్ పాల్గొన్నారు.

బండి సంజయ్ వ్యాఖ్యలు హాస్యాస్పదం: మాజీ ఎంపీ

గన్‌ఫౌండ్రీ: భారాస, కాంగ్రెస్ ఒక్కటేనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదమని మాజీ ఎంపీ రవీంద్రనాయక్ ఒక ప్రకటనలో విమర్శించారు. ఎన్నో ఆశలతో ప్రజలు ఎనిమిది మంది ఎంపీలను గెలిపిస్తే భారాస హయాంలో జరిగిన అవినీతిపై చర్యలు తీసుకోవాలని నరేంద్రమోదీ ప్రభుత్వంపై ఎందుకు ఒత్తిడి తీసుకురావడం లేదని ప్రశ్నించారు. భారాసతో భాజపా కుమ్మక్కై ఆ పార్టీ చేసిన అవినీతిపై మౌనం వహిస్తూ కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేయడం సిగ్గు చేటన్నారు.

ప్రజా సమస్యలపై పోరాటాలే సీపీఎం ఎజెండా

వెంగళ్‌రావునగర్, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలపై పోరాటాలే సీపీఎం ఎజెండాని ఆపార్టీ నగర కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు అన్నారు. వెంగళరావునగర్ డివిజన్ బ్రహ్మం టాలెంట్ పాఠశాలలో హైదరాబాద్ నగర మహాసభల ముందస్తు ప్రణాళిక సంఘం సమావేశం ఆదివారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. సీపీఎం పార్టీ హైదరాబాద్ నగర 23వ మహాసభలు నవంబరు 30, డిసెంబరు 1వ తేదీల్లో నిర్వహించనున్నామని తెలిపారు. పార్టీ కార్యవర్గ సభ్యులు ఎం.వెంకటేష్, దశరథ్ ఆహ్వానం సంఘం కమిటీని ప్రకటించారు. సి.హెచ్.చంద్రశేఖర్‌రావు, పోసాని సుబ్బారావు, రాజేష్, శ్యామల రాజన్‌బాబు, టి.సాయిశేషగిరిరావు పాల్గొన్నారు.

సగరుల అభివృద్ధే ధ్యేయం



అభివాదం చేస్తున్న నేతలు హరికిషన్‌సగర, ప్రకాశ్‌రావు తదితరులు

బాగ్‌లింగంపల్లి, న్యూస్‌టుడే: సగరులు ఐక్యంగా ఉంటూ అందరి సహకారంతో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని అఖిల భారత సగర మహాసభ జాతీయ అధ్యక్షుడు హరికిషన్ సగర పిలుపునిచ్చారు. ఆదివారం సుందరయ్య కళానిలయంలో సగర క్షత్రియ వెల్ఫేర్ ఛారిటబుల్ ట్రస్ట్, సగర మహాసభ సంయుక్త ఆధ్వర్యంలో దసరా సమ్మేళనం పేరిట సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా హరికిషన్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సగరుల జనాభా ప్రకారం అన్ని రంగాల్లో సమాన వాటా కల్పించాలని కోరారు. చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ గణపతి ప్రకాశ్‌రావు సగర, ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్, కోశాధికారి వేణుగోపాల్, గౌరవ అధ్యక్షుడు శ్రీరాములు సగర, రాష్ట్ర అధ్యక్షుడు శేఖర్‌సగర, ప్రధాన కార్యదర్శి సత్యం, మహిళా అధ్యక్షురాలు స్రవంతి, సురేశ్ పాల్గొన్నారు.



ఉత్తేజంగా యమహా ట్రాక్ డే

శామీర్‌పేట: బొమ్మరాశిపేట లియోనియా రిసార్ట్స్ చికెన్ సర్క్యూట్‌లో ఇండియా యమహా మోటార్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ట్రాక్ డే ఈవెంట్‌కు వివిధ రాష్ట్రాల నుంచి 120 మంది బైక్ రైడర్లు వచ్చారు.

వసతి గృహంలో ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

మూసాపేట, న్యూస్‌టుడే: కళాశాల వసతి గృహంలో కుమార్తెను దించి ఇంటికి బయలుదేరిన ఆ కుటుంబికులు ఇల్లు చేరకముందే పిడుగులాంటి వార్త అందింది. దీంతో దారి మధ్యలోంచే తిరిగి వచ్చి కుమార్తె మృతదేహాన్ని చూసి హతాశులయ్యారు. బాచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం సాయంత్రం ఈ ఘటన జరిగింది. సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలం నాగిరెడ్డిపల్లికి చెందిన దంపతులకు ముగ్గురు కుమార్తెలు. రెండో కుమార్తె (16) బాచుపల్లి చౌరస్తాలోని నారాయణ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతోంది. వసతి గృహంలో ఉండటంపై అనాసక్తితో ఉంటున్నట్లు తెలుస్తోంది. కొద్ది రోజులుగా ఇంట్లో ఉంటున్న ఆమెను ఆదివారం సాయంత్రం కారులో తీసుకొచ్చి కుటుంబ సభ్యులు వసతి గృహం వద్ద దించి వెళ్లారు. ఆ సమయంలో ఇంటికి బయలుదేరిన వారిని ఆమె ఆనందంగా సాగనంపింది. దీంతో వారు వచ్చిన కారులోనే తిరిగి ప్రయాణమయ్యారు. అయితే సగం దూరం వెళ్లగానే హాస్టల్ నిర్వాహకులు ఆ విద్యార్థిని ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఫోన్ చేసి చెప్పారు. దీంతో కంగారుగా తిరిగి వసతిగృహం వద్దకు వచ్చి కూతురు శవాన్ని చూసి కుప్పకూలిపోయారు. వారి రోదనలు మిన్నంటాయి. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



సాహసం.. కొండచిలువకు ప్రాణం

ఆదివారం సాయంత్రం.. హిమాయత్‌సాగర్ గేట్ల మధ్య ఓ కొండ చిలువ చిక్కుకుని విలవిలలాడుతూ అక్కడి సిబ్బందికి కనిపించింది. వెంటనే స్నేక్ సొసైటీ సభ్యులకు సమాచారాన్ని అందించారు. వారు వచ్చి సాహసోపేతంగా తాడు సహాయంతో గేట్ల వద్దకు చేరుకుని దానిని రక్షించారు.

నిర్యాణం

శ్రద్ధాంజలి



శ్రీ మేదరమెట్ల గోపాలకృష్ణయ్య గారు పరమపదించినారని తెలుపుటకు చింతిస్తున్నాము. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ..
శోకతప్త హృదయాలతో..
కుమారుడు- కోడలు: మేదరమెట్ల మురళీధర్- మేదరమెట్ల పద్మావతి
కుమార్తె- అల్లుడు: చిడిపోతు శశికళ- చిడిపోతు గాంధీ చౌధరి
మనుమళ్లు, మనుమరాళ్లు.
కీ॥శే॥ మేదరమెట్ల గోపాలకృష్ణయ్య గారు
జననం: 29/6/1937, మరణం: 11/10/2024
Ex. GM of Andhra Bank,
Former Executive Director: Bank of Maharashtra
కార్యస్థలం: తేది: 23/10/24, బుధవారం మ॥ 12 గం॥ to 3 PM విల్లా నెం.20, రాయల్ ఫామ్స్, 7 టూమ్స్ రోడ్, టోలిచౌకి, హైదరాబాద్. Ph: 8498880594, 8885520648

37వ వర్థంతి



మంచికి మారుపేరుగా, అందరి ప్రేమానురాగాలు పంచిన మహనీయులు, మీరు మమ్మల్ని వీడి నేటికి 37 సం॥లు గడిచినను మీ జ్ఞాపకాలు మరువలేకున్నాము. భౌతికంగా మీరు మా మధ్య లేకున్నా మమ్మల్ని నడిపించేది మీరే...
ఇట్లు: భార్య: మర్రి లలిత, తల్లిదండ్రులు: కీ॥శే॥ మర్రి కిష్టమ్మ - కీ॥శే॥ ... రెడ్డి
కుమారులు - కోడళ్ళు: మర్రి రవీందర్‌రెడ్డి - సౌజన్య, మర్రి సంజీవరెడ్డి - రాధిక, మర్రి జీవన్‌రెడ్డి - హర్షిణి
కూతుళ్ళు - అల్లుళ్ళు: యస్. ప్రభావతి - కీ॥శే॥ వెంకటరెడ్డి, కె.నీరజ - వేణుగోపాల్‌రెడ్డి, మరియు కుటుంబసభ్యులు
కీ॥శే॥ మర్రి లక్ష్మారెడ్డి
మరణం: 21-10-1987
నాదర్‌గుల్ గ్రామం.
MARRI LAXMA REDDY TOWERS - Vinay Nagar
M L REDDY COMPLEX - Hasthina Puram
MARRI LAXMA REDDY GODOWNS - Nadergul
MARRI LALITHA LAXMA REDDY EDUCATIONAL SOCIETY

ఆరవ వర్థంతి



కీ॥శే॥ శ్రీ దొంతుల బస్వరెడ్డి గారి (DBR) 6వ వర్థంతి
ఆ భగవంతుని దివ్య సన్నిధి నుండి మమ్మల్ని సదా ఆశీర్వదించాలని ప్రార్థిస్తూ...
భార్య: దొంతుల కౌసల్య మరియు కుటుంబసభ్యులు
దిల్‌సుఖ్‌నగర్
జననం: 1-7-1942 మరణం: 21-10-2018
కీ॥శే॥ శ్రీ దొంతుల బస్వరెడ్డి

అంత్యక్రియలు, వర్థంతి, జయంతి
పై సమాచారం సంబంధీకులందరికి చేరాలి ఎలా?
మీ ప్రయత్నానికి ఒక సులభ మార్గం
ఈనాడు లో ప్రకటన ఇవ్వడం ద్వారా మీ సమస్యకు పరిష్కారం లభించును.
GST 5% అదనం
ఈనాడు హైదరాబాద్ సిటీలో కలర్ ప్రకటన రేటు చాలా తక్కువ
99635 22257
L.B.Nagar & Uppal: 90000 15736
Ameerpet, Oldcity & Sec-bad : 80085 97633
Kukatpally : 8008515142

EENADU e Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

Income with/ without invstmnt. Small/ Medium/ Big & Homebased Opportunities. We provide best income ways. Ph:6371797847

HEALTH & CARE

మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరుగుటకు, జాయింట్ పెయిన్స్, షుగర్‌కు. హైదరాబాద్:- హోటల్ శ్రీకృష్ణల్స్, కామత్ హోటల్ ఎదురుగా, నాంపల్లి స్టేషన్‌రోడ్, ప్రతినెల 7, 14, 21 తేదీల్లో మందులు.

PEOPLE CARE

OLD AGE HOME

త్రినేత్ర హోంకేర్: వృద్ధులను, పేషంట్లను, చంటి పిల్లలను, వంట / ఇంటిపని 24 గంటలు చూసుకోవడానికి మీ ఇంటి వద్దకే కేర్‌టేకర్స్‌ని పంపబడును. హైదరాబాద్. ✆ 73968 57799, 73967 53377.

ఒమేగా హోంకేర్ వంట / ఇంటిపని, వృద్ధులను, పేషెంట్లని, చిన్నపిల్లలను 24 గం॥ చూసుకొనుటకు మీ ఇంటి వద్దకే కేర్‌టేకర్స్‌ని పంపబడును. హైదరాబాద్. ✆ 89776 39664, 89776 39665.

REAL ESTATE

FLAT FOR SALE

UPPAL

HMDA Uppal Bus depo Nr. Medypally D-Mart B/S 24 Flats & Plots 200, 300, 60 Sq.y Houses, 180 Sq.y House G+3 Pent, 16 yrs Old. 9985191111.

PLOT FOR SALE

CHARMINAR

Prime Land for sale. 460 Sq.yd. Plot with Complete Tin Shed at Shamsheer gunj, Hyd. Ph: 9848912749, 11.00 AM to 7.00 PM only.

HAYATHNAGAR

గజము 2500/-విజయవాడ హైవే, నార్కట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్ స్విమ్మింగ్ పూల్, కాటేజ్ 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలు 1210 గ. (10 గుంటలు) ప్లాట్ అమ్మకం. Ph:9390261598.

SHADNAGAR

Shadnagar Town Diwali Offer. Rs.16,500/- Offer Rs.14,500 Sq.yd. DTCP/ RERA, Bank Loan, 2km Bustand, Well Devp, G.Comty. Ph: 9177385251

TUKKUGUDA

334 sq.yds North East Plot for sale in HMDA approved Layout at Tukkuguda Junction. Rate 65k per Sq.Yd. Contact: 9059525336, 9652899143

GENERAL

Farm Plots @ 2250/- Per Yd. @ Near Balanagar, Bangalore highway, DTCP Norms, Fruit Plantation, Red Soil, Gtd Community. ✆ 9652860980.

VJA, రాజధాని అమరావతి, మంగళగిరి, గన్నవరం, బందరు రోడ్డు, బెంజిసర్కిల్ కి 5 కి.మీ॥ నున్న నూజివీడు రోడ్డు, కంచికచర్లలో DTCP & APCRDA ప్లాట్స్ చ॥గ॥1,900 /- నుండి 12,900/- సంప్ర: ✆ 90328 90357.

COMMERCIAL SPACE FOR SALE

1800 sft Real Estate office for sale with furniture @B.N Reddy nagar, Sagar Highway facing, Ready to occupy. 9848475375, 9989391957.

LEASE/ RENT

LB.Nagar 'X' Roads towards Sagar Ring Road 200' Main Road & 30' Backside Road, G+4 Floors, 14000Sft With Cellar, new Complete building, OC received & Ready to occupy suitable for Corporate Office, Hospitals, Institutions Restaurants & Hotel, ect,. Ph: 9391428899, 9059415299, 9849822085

LEASE/ SALE

Lease/ Rent 10,000 sq feet High end Industrial Shed / Warehouse. Power, water, compound wall available. Location: Pashamylaram, Export Promotion Industrial Park. Contact: 9505776801

JOBS

Pragyan IIT/ NEET Academy & Junior College, ECIL 'X' Roads, Hyd. Required Residential Staff Junior Lecturers for all Subjects, Wardens, Tele Callers, Physical Directors. Candidates should stay in Hostel along with Students (Girls & Boys seperate Hostels) ✆ 8309824771, 9398184178, 8522912552.

Wanted 'Female Tele Calling BDE & Male LED Machin Operator' Exp. 1 Yr @ Empire Metals India, Ranigunj, Sec'bad. ✆ 9182188796, 9246804752.

Need retired Bank Employees and Home Makers please contact: 9248303929, 6304994315. Good salary + incentives.

Wanted Legal officers 2 nos for Listed company. Minimum 5 years experience in lower courts, high courts, Revenue and commercial diputes, drafting of agreements etc.. Salary commensurate with experience. Please Contact Us Ph No: 9704333414 email: krrailengg@gmail.com

Job Vacancy: Marketing/ Technical Executive for Cement Company. Qualification: Graduate/ Civil Diploma. Experience: Minimum 3-5 Years in Marketing. Contact: 83418 64333/ 70326 21757.

Wanted manager for Naveen Dreamcraft event management company male/ female sal: 25,000/- & Audio visual person sal: 15,000-18000. Ph: 9908551324.

Wanted Boys Age below 35 Yr with 2 Wheeler for Delivery of Orthopedic Implants to Hospitals (Hyd) @ Trinity Agency, Karkhana ✆ 9100920955, 9000399033.

Wanted Female & Male. Durga Associates Telecallers Experience, DRA Freshers & Collection Executive. Goutham Nagar, Malkajgiri. Hyd. Ph: 8142051234.

Wanted 4 to 5 Years Experienced CNC Turners for an AeroSpace Industry at Balanagar. Salary: 30 to 35,000/- Double OT, P.F, Bonus, Gratuity, Health Card after one year Service, Uniforms, Shoes shall be provided. Contact: 9848883220/ 7306005050

కస్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్లని చూసుకోవడానికి స్త్రీ/పు॥ ఆయా, నర్సులు, వంటవారు, RMP & డ్రైవర్స్ కావలెను. జీ॥ 15-40 వేలు. ఫ్రీ రూమ్ + భో॥ Hyd. ✆ 7995984445.

ఘట్‌కేసర్, జోడిమెట్ల లేడీస్ హాస్టల్‌లో వంటమనుషులు స్త్రీ/పు భార్యభర్తలైనా & హౌస్‌కీపింగ్‌కు ఒంటరి మహిళ కావలెను. మంచి జీతము+ ఉచిత వసతి+ భోజనం. ✆ 9949338350.

వైష్ణవి లాండ్రి సర్వీసెస్‌కు Steam ఐరన్ & పావని ఫుడ్స్ బూంది, మిక్చర్ కొరకు M/F వర్కర్స్ కావలెను. 20 సం॥ - 30 లోపు సంప్ర॥ 9100007188 బాలనగర్.

oasis - FERTILITY -
WALK IN INTERVIEWS - 21st Oct 24 to 30th Oct'24
Opening's:
Sales Manager - Fertility
Sales Executive/ Associate - Fertility
Centre/ Operations Manager
Patient Counsellor/ Co-ordinator
Front Office Executive
Nurse-Fertility/ IVF/ Reproductive Medicine.
Scan the QR code to apply
For details Call:
8977555476/ 8978556048
8712605625/ 9154170749
Job Locations: Hyderabad, Bengaluru, Chennai, Pune, Ranchi, Raipur, Vijayawada, Karimnagar, Kakinada, Vizag, Baroda, Warangal, Kurnool, Guntur, Ongole.

MARKETING/ SALES

రియల్ ఎస్టేట్ రంగంలో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న ప్రముఖ కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు ఉత్సాహవంతులైన యువతి / యువకులు కావలెను. శాలరీ + కమీషన్, ఫ్రీ ట్రైనింగ్ (freshers only) Ph: 8008292829

రియల్‌ఎస్టేట్ కం.కి మార్కెటింగ్ డైరెక్టర్స్ కావాలి. ఫాంల్యాండ్ ప్లాట్స్ మెగా ప్రాజెక్ట్స్ @ ₹80K మాత్రమే. Exp & టీం ఉన్నవారికి ప్రాధాన్యం. స్పా.రిజి. జీ+INC=₹40K. Ph: 6304804450

FACULTY/ TEACHERS

Wanted efficient admin/ floor incharges, counsellors, vice principals Comp. operators, accountants for college/ schools. Ph: 7680006828

Wanted Primary & Middle school and English Language Teachers & Middle school Social Teachers with at least 2 years of Experience and good comm and on the Language. (For Immediate Appointment) Salary Negotiable, Little Scholar School Affiliated to CBSC. Behind D-Mart, Sanathnagar, Hyd. Ph: 8885577227 / 040-23700415. Email ID: principal@littlescholarschool.in

DRIVERS

EVZIP Mobility, Wanted Drivers (50) at Gachibowli, Hyderabad. 12 Hours Duty. Free Food During Duty Hours. Good Salary. Call: 9390051628, 9390373549.

పర్సనల్ డ్రైవర్స్ కావలెను: BMW & BENZ కార్స్ నడుపుటలో 5 సం॥ల అనుభవం (సిటీ & హైవే) జీతం 25k. బంజారాహిల్స్ ఫో: 9848172914.

BPO/ CALL CENTER

మధురానగర్ శారదా శారీస్ నందు కస్టమర్లకు ఫోన్‌లు చేయడం కొరకు అనుభవం కల్గిన Tele Callers కావలెను. ✆ 9912641658, 7981582891.

TOURS AND TRAVELS

కార్తీకమాసం జ్యోతిర్లింగాలు భీమశంకర్, త్రయంబకేశ్వర్, ఘృష్ణేశ్వర్, ఔండ నాగనాద్, పర్లీ వైద్యనాద్, షిరిడి, కొల్హాపూర్, పండరీపూర్, తుల్జాపూర్ + 20 క్షేత్రములు 8 రోజులు మహారాష్ట్ర ఏసీ బస్సు Nov. 4 & 26. లక్ష్మీ టూర్స్. ✆ 98662 46466.

రామేశ్వరం, కన్యాకుమారి, మధురై, కంచి 10,500/- 8 రో॥ 25-11 * కాశీ, ప్రయాగ, అయోధ్య, నైమిషారణ్యం 12,500/- 9 రో॥ 1-12 అన్ని టూర్స్ మా స్వంత భోజనం & రూమ్స్ సత్యసాయి. 9618933189.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

'దళితుల హామీల అమలులో ప్రభుత్వం విఫలం'



లాల్‌సింగ్ ఆర్యను సన్మానిస్తున్న రమేష్‌యాదవ్ తదితరులు

కాచిగూడ, న్యూస్‌టుడే: దళితుల హక్కుల సాధనకు ఉద్యమించాలని భాజపా ఎస్సీ మోర్చా జాతీయ అధ్యక్షుడు లాల్‌సింగ్ ఆర్య అన్నారు. ఆదివారం నగరానికి వచ్చిన ఆయన్ను కాచిగూడ రైల్వేస్టేషన్లో భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్‌యాదవ్ సన్మానించారు. ఎన్నికల్లో ఎస్సీలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్రం ప్రభుత్వం విఫలమైందని లాల్‌సింగ్ ఆర్య విమర్శించారు. ఎన్నికల హామీల అమలు కోరుతూ రాష్ట్రవ్యాప్త ఆందోళనలను చేపట్టాలని పిలుపునిచ్చారు. ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్, జాతీయ కార్యదర్శి కుమార్, కార్యవర్గ సభ్యుడు అశోక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి క్రాంతికుమార్, అజయ్‌కుమార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

హర్ష కార్తీకకు టైటిల్



ఈనాడు, హైదరాబాద్: ఐటీఎఫ్ జూనియర్ ప్రపంచ టూర్ టెన్నిస్ టోర్నీలో హైదరాబాద్ అమ్మాయి ఓరుగంటి హర్ష కార్తీక సత్తాచాటింది. ఈనెల 14 నుంచి 20 వరకు ఇథియోపియాలో జరిగిన టోర్నీలో హర్ష కార్తీక టైటిల్ సాధించింది. బాలికల సింగిల్స్ ఫైనల్లో హర్ష కార్తీక 6-4, 7-6 (7-4)తో బ్రూనా (బ్రెజిల్)పై గెలుపొందింది. 13 ఏళ్ల హర్ష కార్తీక టోర్నీ ఆసాంతం ఒక్క సెట్ కూడా కోల్పోకుండా విజేతగా నిలిచింది.



విజేతలకు బహుమతులు అందించిన ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి

అగ్రస్థానంలో ధ్రువ: వారాస్ ర్యాపిడ్ ఓపెన్ రేటింగ్ చెస్ టోర్నమెంట్లో ధ్రువ్ తోట విజేతగా నిలిచాడు. 9 రౌండ్లలో అతడు 8.5 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచాడు. విజేతలకు ఎంపీ విశ్వేశ్వరరెడ్డి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్ (ఐపీఎస్), అశోక్ (రిటైర్డ్ ఎస్‌బీఐ ఏజీఎం) పాల్గొన్నారు.

మాదిగలు ఐక్యంగా హక్కులు సాధించుకోవాలి



మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు కేపీ నర్సింగరావు

కాచిగూడ, న్యూస్‌టుడే: మాదిగలు ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలని అరుంధతీయ బంధు సేవా మండలి రాష్ట్ర అధ్యక్షుడు కేపీ నర్సింగరావు అన్నారు. మండలిని దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు విస్తరించనున్నట్లు ప్రకటించారు. ఆదివారం కాచిగూడలోని మున్నూరు కాపు సంఘం మ్యాడం అంజయ్య హాలులో అరుంధతీయ బంధుసేవా మండలి 42వ వార్షిక దసరా మిలాప్-2024 వేడుకల్లో ఆయన మాట్లాడారు. త్వరలోనే ఏపీ రాష్ట్ర నూతన కమిటీని ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు మేకల నారాయణ, సెక్రటరీ జనరల్ సత్యేంద్ర కృష్ణ, గ్రేటర్ అధ్యక్షుడు బి.నర్సింగ్‌రావు, ప్రధాన కార్యదర్శి పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆచార్య నిత్యానందరావు బాధ్యతల స్వీకరణ



నారాయణగూడ, న్యూస్‌టుడే: నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 12వ ఉపాధ్యక్షుడి(వీసీ)గా వెలుదండ నిత్యానందరావు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. రిజిస్ట్రార్ ఆచార్య భట్టు రమేష్ స్వాగతం పలికారు. మహిళా వర్సిటీ ఇన్‌ఛార్జి ఉపాధ్యక్షులు ఆచార్య సూర్య, తెలుగువర్సిటీ పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య టి.గౌరీశంకర్, ఆచార్య చెన్నకేశవరెడ్డి, పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా.జుర్రు చెన్నయ్య అభినందించారు.

మహిళా ఠాణా సీఐ శ్రీనివాస్‌రావుకు పతకాలు



గోషామహల్, న్యూస్‌టుడే: తెలంగాణ స్టేట్ పోలీస్ డ్యూటీ మీట్ పోటీల్లో సౌత్/ వెస్ట్ జోన్ మహిళా పోలీసుస్టేషన్ ఇన్‌స్పెక్టర్ వెన్నమల్ల శ్రీనివాస్‌రావు ప్రతిభ కనబరిచారు. సైంటిఫిక్ ఇన్వెస్టిగేషన్ విభాగంలో మూడు బంగారు పతకాలు, ఒక వెండి పతకం సాధించారు. అతని ప్రతిభకు 'స్టార్ ఆఫ్ ఇయర్' అవార్డు సైతం పొందారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వాటిని అందజేసి అభినందించారు.

వీసీల నియామకాల్లో బీసీలకు అన్యాయం



మాట్లాడుతున్న జిల్లపల్లి అంజి

కాచిగూడ, న్యూస్‌టుడే: రాష్ట్రంలో విశ్వవిద్యాలయాల వీసీల నియామకాల్లో బీసీలకు అన్యాయం జరిగిందని బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జిల్లపల్లి అంజి విమర్శించారు. ఆదివారం కాచిగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 54 శాతం ఉన్న 120 బీసీ కులాలకు అన్ని రంగాల్లో అన్యాయం జరుగుతోందన్నారు. తొమ్మిది యూనివర్సిటీలకు వీసీలను నియమిస్తే అందులో కేవలం ముగ్గురు బీసీలకు మాత్రమే అవకాశం ఇచ్చారని పేర్కొన్నారు. రిజర్వేషన్లకు తూట్లు పొడుస్తున్న జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

ఎల్.బి.నగర్

•ఎల్.బి.నగర్ • మలక్‌పేట

రక్తదాన శిబిరం

ఎల్బీనగర్: రక్తదానంతో ఆపదలో ఉన్నవారి ప్రాణాలు కాపాడొచ్చని భాజపా రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షుడు సామ రంగారెడ్డి, కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి అన్నారు. మన్సూరాబాద్ వాసవి క్లబ్ అధ్యక్షుడు మొరిశెట్టి సంతోశ్ కుమార్ ఆధ్వర్యంలో సహారా రోడ్డులో ఆదివారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. పలువురు యువకులు రక్తదానం చేశారు. రంగారెడ్డి, నర్సింహారెడ్డిలు మాట్లాడుతూ.. యువత సేవా కార్యక్రమాల్లో ముందుండాలని పిలుపునిచ్చారు. వాసవిక్లబ్ ప్రతినిధులు అంజిబాబు, భాస్కర్, శిరీష, స్వప్న, రాణి పాల్గొన్నారు.



పూర్వవిద్యార్థుల సమ్మేళనం



అక్బర్‌బాగ్, న్యూస్‌టుడే: మలక్‌పేట ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం సందడిగా కొనసాగింది. 2009-10 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన మలక్‌పేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆదివారం స్థానిక పాఠశాల ఆవరణలో సమావేశం అయ్యారు. పాఠశాలలో చేసిన అల్లరి, నాటి మధుర ఘటనలను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. ఆడిపాడారు. యోగక్షేమాలను తెలుసుకున్నారు. అనంతరం అప్పట్లో పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించారు. హిమాయత్‌నగర్ విద్యాధికారి విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు రమ, విజయ, లక్ష్మి, అమరావతి, తిరుపతిరెడ్డి, పాల్గొన్నారు.

అనుమతుల్లో జాప్యం.. అవస్థలు అనంతం

పైవంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు • నిలిచిన జాతీయ రహదారి విస్తరణ

ఎల్బీనగర్, న్యూస్‌టుడే: ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలో చేపట్టిన జాతీయ రహదారి పనులు ప్రారంభమై ఏడాది దాటుతోంది. చింతల్‌కుంట నుంచి హయత్‌నగర్ వరకు కొనసాగుతున్న పనులకు తరచూ అవాంతరాలు ఎదురవుతున్నాయి. రహదారి పనులు పూర్తయి.. అక్కడక్కడ బాక్స్ డ్రైన్లు నిర్మించారు. పనామా, హయత్‌నగర్ వద్ద పై వంతెనలు నిర్మించాల్సి ఉంది. అయితే మట్టి వంతెనల స్థానంలో పిల్లర్లతో కూడిన పైవంతెనలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేశారు. ఈ మేరకు అధికారులు పలుమార్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి, వనస్థలిపురం నుంచి హయత్‌నగర్ వరకు దాదాపు ఐదు కిలోమీటర్ల మేర పైవంతెన నిర్మించేలా ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపారు. పనామా వద్ద పైవంతెన ఎక్కితే నేరుగా హయత్‌నగర్‌లో దిగేలా నిర్మించేందుకు ప్రతిపాదనలు రూపొందించారు. అయితే ఉన్నతాధికారుల అనుమతుల్లో జాప్యం కారణంగా పనులు నిలిచిపోయాయి.



హరిణి వనస్థలి ఎదుట నిలిచిన కల్వర్టు పనులు

వాహనదారులకు ఇబ్బందులు..

పైవంతెన నిర్మాణ విషయంలో ఉన్నతాధికారుల నుంచి అనుమతులు రావాల్సి ఉండటంతో, చింతల్‌కుంట నుంచి హయత్‌నగర్ వరకు కొన్ని రోజులుగా పనులు నిలిచిపోయాయి. దీంతో వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. హయత్‌నగర్ వైపు వెళ్లే మార్గంలో పల్లవి గార్డెన్ ముందు నుంచి సర్వీస్ రోడ్డును పూర్తి చేయాల్సి ఉంది. సుష్మా చౌరస్తా నుంచి ఆటోనగర్ వరకు సైతం సర్వీస్ రహదారి లేదు. హరిణి వనస్థలి ముందు కల్వర్టు పునర్నిర్మాణ పనులు మధ్యలోనే నిలిచి పోవడంతో వాహనదారులకు అవస్థలు తప్పడం లేదు.



పనామా వద్ద అసంపూర్తిగా పైవంతెన..

అనుమతులు రాగానే ప్రారంభిస్తాం..: శరత్, ఏఈ, ఆర్‌అండ్‌బీ

వనస్థలిపురం పనామా నుంచి హయత్‌నగర్ వరకు 5 కిమీల మేర పిల్లర్లతో కూడిన పై వంతెన నిర్మించాలని ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించాం. ఆటోనగర్ వద్ద పెద్ద జంక్షన్ నిర్మించాల్సి ఉంది. హరిణి వనస్థలి ఎదుట కల్వర్టు పనులను త్వరలోనే పూర్తి చేస్తాం. గ్రిల్స్ ఏర్పాటు పనులు కొనసాగుతున్నాయి. సుష్మా నుంచి ఆటోనగర్ వరకు సర్వీస్ రోడ్డు నిర్మించాల్సి ఉంది. పైవంతెనకు అనుమతులు వచ్చేవరకు.. ఈ పనులన్నీ పూర్తి చేస్తాం. అనుమతులు రాగానే పై వంతెన పనులు ప్రారంభిస్తాం.

భాజపా శ్రేణుల నిరసన

హయత్‌నగర్, న్యూస్‌టుడే: దేవాలయాల జోలికొస్తే ఊరుకునేది లేదని హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి హెచ్చరించారు. ఆదివారం హయత్‌నగర్ అంబేడ్కర్ చౌరస్తాలో ఆయన ఆధ్వర్యంలో భాజపా శ్రేణులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఉద్దేశపూర్వక దాడులు జరుగుతున్నా పట్టించుకోని పోలీసులు.. శాంతియుతంగా నిరసన తెలియజేస్తుంటే లాఠీ ఛార్జి చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్, రంగారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పొరంద మహేశ్, డివిజన్ అధ్యక్షుడు ఉగాది ఎల్లప్ప, ప్రధాన కార్యదర్శులు అశోక్, గోవిందాచారి పాల్గొన్నారు.



హయత్‌నగర్ అంబేడ్కర్ చౌరస్తాలో..



ఆనంద్‌నగర్‌లో..

ఆర్‌ఎస్‌ఎస్ జనజాగరణ ఆధ్వర్యంలో.. బండ్లగూడ: ఆలయాలపై దాడులకు నిరసనగా ఆర్‌ఎస్‌ఎస్ జనజాగరణ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి భాజపా నాయకులు, బండ్లగూడ పరిసర కాలనీవాసులు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఇంద్రప్రస్థ కాలనీ అభయ ఆంజనేయ స్వామి ఆలయం నుంచి ఆనంద్ నగర్, బండ్లగూడ ప్రధాన రేడియల్ రోడ్డు మీదుగా నిర్వహించిన ర్యాలీలో చరణ్‌రెడ్డి, కాలంశెట్టి లయ, చంద్రశేఖర్ గుప్తా, ప్రేమ్‌బాబు, నరేశ్ పాల్గొన్నారు.

రెవెన్యూ బోర్డు కాలనీ నూతన కార్యవర్గం ఎన్నిక



సైదాబాద్, న్యూస్‌టుడే: సైదాబాద్ రెవెన్యూ బోర్డు కాలనీ వాసుల సంక్షేమ సంఘం కొత్త కమిటీ ఏర్పాటైంది. రెండేళ్ల పాటు ఈ కమిటీ కొనసాగనుంది. ఆదివారం కాలనీ ఉద్యానంలోని సామాజిక భవనంలో సర్వసభ్య సమావేశం జరిగింది. అనంతరం ఏకగ్రీవంగా నూతన కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎస్.హనుమంతరెడ్డి, ఉపాధ్యక్షుడిగా ఎం.పాండు, కార్యదర్శిగా జి.భక్తవత్సలం, సంయుక్త కార్యదర్శిగా ఇంద్రసేనారెడ్డి, కోశాధికారిగా బీహెచ్ఎస్ వరప్రసాద్, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా అచ్యుతరామయ్య, ఎన్.సుధీర్, డీఎస్ శాస్త్రి ఎన్నికయ్యారు. ఎన్నికల నిర్వాహకులుగా వి.శ్రీనివాసరావు, పి.శ్రీనివాసమూర్తి వ్యవహరించారు. కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నూతన కమిటీ ఈ సందర్భంగా పేర్కొంది.

'శివారు' అభివృద్ధికి సహకారం: మధుయాస్కీ



వనస్థలిపురం, న్యూస్‌టుడే: శివారు కాలనీల అభివృద్ధికి అన్నివిధాలా సహాయసహకారాలు అందజేస్తామని టీపీసీసీ ప్రచార కమిటీ ఛైర్మన్ మధు యాస్కీ గౌడ్ తెలిపారు. బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ సౌభాగ్యనగర్ కాలనీ అధ్యక్షుడిగా ఎన్నికైన రాము, ఇతర సభ్యులు ఆదివారం మధుయాస్కీని కలిసి సత్కరించారు. సౌభాగ్య నగర్ కాలనీ సమస్యలను వివరించారు. ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. విద్యారెడ్డి, రజనీకాంత్, అశోక్‌కుమార్, విక్కి, పాండురాజు, సుధీర్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

సదర్ అధికారికంగా నిర్వహించాలి



బహిరంగ లేఖ చూపుతున్న మహేందర్

సైదాబాద్, న్యూస్‌టుడే: తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించి అధికారికంగా నిర్వహిస్తున్న బతుకమ్మ, బోనాల తరహాలో సదర్ ఉత్సవాలను నిర్వహించాలని అఖిల భారత యాదవ మహాసభ గ్రేటర్ హైదరాబాద్ డిమాండ్ చేసింది. సైదాబాద్‌లోని గ్రేటర్ హైదరాబాద్ కార్యాలయంలో ఆదివారం గ్రేటర్ అధ్యక్షుడు మైల్కోల్ మహేందర్ యాదవ్, కమిటీ సభ్యులతో కలిసి విలేకర్లతో మాట్లాడారు. ఈ విషయమై సీఎం రేవంత్‌రెడ్డి అధికారిక ప్రకటన చేయాలని కోరుతూ బహిరంగ లేఖ విడుదల చేశారు. రాష్ట్రంలో 20 శాతం జనాభా ఉన్న యాదవులతో పాటు కులమతాలకు అతీతంగా భక్తిశ్రద్ధలతో ఏటా ఉత్సవం నిర్వహిస్తామని గుర్తుచేశారు. కోశాధికారి నేతుల శ్రీశైలం యాదవ్, ఉపాధ్యక్షుడు బత్తుల మహేందర్ యాదవ్, కార్యదర్శి మన్నె మాణిక్ యాదవ్, సంయుక్త కార్యదర్శి వెంకటేశ్ యాదవ్, కార్యనిర్వాహక కార్యదర్శి నవీన్ యాదవ్ పాల్గొన్నారు.

పోలీసు అమరవీరులకు జోహార్లు
G.SUDHEER BABU IPS, PRAVEEN REDDY DCP, KRISHNAIAH ACP, SURYA NAIK SHO, P.SHIVANAGA PRASAD SI, V.RAMESH SI మరియు పోలీస్ సిబ్బంది నాగోల్ పోలీస్ స్టేషన్, రాచకొండ కమిషనరేట్
Space Sponsored by PRINCE MOTORS
MULTI BRAND TWO WHEELER SHOWROOM, SALES - SPARES - SERVICE. GSI ROAD ANANDNAGAR BANDLAGUDA, NAGOLE.

పోలీసు అమరవీరులకు జోహార్లు
G.SUDHEER BABU IPS, PRAVEEN REDDY DCP, KRISHNAIAH ACP, SURYA NAIK SHO, P.SHIVANAGA PRASAD SI, V.RAMESH SI మరియు పోలీస్ సిబ్బంది నాగోల్ పోలీస్ స్టేషన్, రాచకొండ కమిషనరేట్
Space Sponsored by VIVEKANANDA HOME CARE SERVICES BANDLAGUDA. 9701888334

పోలీస్ అమరవీరులకు జోహార్లు
G.SUDHER BABU - IPS, PRAVEEN REDDY - DCP, KRISHNAIAH - ACP, K. VINOD KUMAR - SHO, K. SHEKAR REDDY - SIP, R. NARENDER - SIP, M. PRASAD - SIP, M. MALLAIAH - SIP, J. SATHISH - SIP, SRI SANJAY SAWANTH - SIP మరియు పోలీస్ సిబ్బంది
LB నగర్ పోలీస్ స్టేషన్ రాచకొండ కమిషనరేట్
Space Sponsored by: శ్రీ మెదన సాయి ఆటో ఫైనాన్స్ Prop: K.వంశీ, LB నగర్

పోలీసు అమరవీరులకు జోహార్లు
రాచకొండ కమిషనరేట్
V. SRINIVASULU - DCP, G.SRINIVASA KUMAR- Adl. DCP, B.NAVEEN REDDY - ACP, D. VENKATESWARLU - SHO, S. NAGARAJU - Adl. SI, SARVAR AHMED - RI, D. KRISHNAIAH - SI, L. SHANKAR - SI, K. MADHU SUDHAN - SI, K. RAVI - R.SI
LB నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిబ్బంది
DUNDIGALLA RAGHAVENDRA Founder & CEO DR Group
DR GROUP, URBAN MONK FINE DINE & BAKING

పోలీస్ అమరవీరులకు జోహార్లు
విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమరవీరులకు ఇవే మా అశ్రునివాళులు
ACP, CI, SIలు మరియు పోలీస్ సిబ్బంది. చైతన్యపురి పోలీస్‌స్టేషన్, రాచకొండ
Space Sponsored By G.B.R. MULTI SPECIALITY HOSPITAL & FERTILITY CENTRE
Pillar No.1571, Chaitanyapuri Metro Station, Beside Old Fruit Market, Prabhath Nagar, Dilsukhnagar, Hyderabad 500060
Ph:9248009789, 7416702345

పోలీస్ అమరవీరులకు జోహార్లు
ACP, CI, SIలు మరియు పోలీస్ సిబ్బంది. సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్, రాచకొండ.
Space Sponsored By SRI GANESH COMFORTS Pvt. Ltd. (LODGE)
9-23, Lalitha Nagar Main Road, Opp. Bus Depot, Metro Railway Station, Dilsukhnagar, Hyd- 500 060.
Ph: 040-66886599, 9705145192

పోలీసు అమరవీరులకు జోహార్లు
సైదాబాద్ పోలీస్ స్టేషన్ స్టాఫ్ & సిబ్బంది
Space Sponsored By: బద్దం సమరసింహారెడ్డి
సాయిబాబా ఫిల్లింగ్ స్టేషన్ - సైదాబాద్
శ్రీ వెంకటేశ్వర పౌల్ట్రీ ఫామ్స్

పోలీస్ అమరవీరులకు జోహార్లు
అక్టోబర్ 21 ACP, CI, SIలు మరియు పోలీస్ సిబ్బంది. చైతన్యపురి పోలీస్‌స్టేషన్, రాచకొండ
Space Sponsored By లింగాల రాహుల్ గౌడ్ కొత్తపేట్ డివిజన్ BRS పార్టీ అధ్యక్షులు

పోలీస్ అమరవీరులకు జోహార్లు
ACP, CI, SIలు మరియు పోలీస్ సిబ్బంది. సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్, రాచకొండ.
Space Sponsored By Sai Teja Hospital CENTRE FOR MULTI SPECIALITY HEALTH SERVICES
A UNIT OF SAVITHA HEALTH CARE PVT.LTD
Huda Colony, Kothapet, Saroornagar, Hyderabad- 500035. Ph: 040-4006 27 25, +91 84840 19791
Center for Ortho, Trauma and Pain Relief. All Surgical & ICU Services Available.
Dr. SAI PRANITH KUNTA M.B.B.S., D-Ortho.

పోలీస్ అమరవీరులకు జోహార్లు
అక్టోబర్ 21 ACP, CI, SIలు మరియు పోలీస్ సిబ్బంది. చైతన్యపురి పోలీస్‌స్టేషన్, రాచకొండ
Space Sponsored By: MAHALAXMI THEATRES Kothapet 'X' Road, Hyd.

పోలీసు అమరవీరులకు జోహార్లు
G. సుధీర్ బాబు CP - రాచకొండ, CH.ప్రవీణ్ కుమార్ DCP - LB నగర్, P. కాశిరెడ్డి ACP - వనస్థలిపురం
పల్స నాగరాజు గౌడ్ Inspector - హయత్‌నగర్, K.వెంకట్ రెడ్డి SI
Y.లింగారెడ్డి SI, K.లక్ష్మీ నారాయణ SI, K.సైదులు SI, B.నేహ SI
హయత్‌నగర్ పోలీసు స్టేషన్ మరియు సిబ్బంది
Courtesy By సిద్దంకి క్రిష్ణారెడ్డి కౌన్సిలర్, మాజీవైస్ చైర్మన్ పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీ

ఎల్.బి.నగర్

•ఎల్.బి.నగర్ • మలక్‌పేట

ఆనంద్‌నగర్‌లో ట్రాఫిక్ సమస్య



గోపాలకృష్ణపురం కాలనీ వద్ద వాహనాల రాకపోకలు

బండ్లగూడ, న్యూస్‌టుడే: ఓ పక్క రెడీ యల్ రోడ్డులో నిర్మాణ పనులు.. మరో పక్క ఆదివారం అంగడి కారణంగా ఆనంద్ నగర్ చౌరస్తాలో తీవ్ర ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి. నిర్మాణ పనుల్లో భాగంగా రేడియల్ రోడ్డుకు ఒక వైపు సీసీ వేసి, క్యూరింగ్ చేస్తున్నారు. గత మూడు రోజులుగా ఆనంద్‌నగర్ చౌరస్తాలో వాహన రద్దీని తగ్గించేందుకు గోపాలకృష్ణపురం మీదుగా వాహన రాకపోకలను మళ్లించారు. దీంతో ఒకవైపు మాత్రమే రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి. ఆదివారం సాయంత్రం నుంచి రాత్రి వరకు అక్కడే కూరగాయల దుకాణాలు ఏర్పాటు చేయడంతో వాహనదారులు ఇబ్బందులు వర్ణనాతీతం. రోడ్డు నిర్మాణ పనులు పూర్తయ్యే వరకు అంగడి నిర్వహించకుండా చర్యలు తీసుకుంటామని గురువారం అధికారులు వెల్లడించారు. దుకాణాలు ఏర్పాటు చేయకుండా సాయంత్రం 5 వరకు ట్రాఫిక్ పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం వ్యాపారులు ఇష్టారాజ్యంగా దుకాణాలు ఏర్పాటు చేయడంతో గంటల తరబడి వాహనదారులు సమస్యలు తప్పడం లేదు.

భాజపా బలోపేతానికి కృషి చేయాలి

వనస్థలిపురం, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా భాజపా కార్యకర్తలు చర్యలు చేపట్టాలని బీఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ లచ్చిరెడ్డి సూచించారు. బీఎన్‌రెడ్డి నగర్‌లో ఆదివారం భాజపా కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ప్రధాని మోదీ చేస్తున్న అభివృద్ధిని, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించాలని సూచించారు. పార్టీ సభ్యత్వ నమోదులో వేగం పెంచాలన్నారు. పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పేదలను ఇబ్బందులు పెట్టొద్దు



సమావేశంలో పార్టీ నాయకులు

హయత్‌నగర్, న్యూస్‌టుడే: కష్టపడి కట్టుకున్న ఇళ్లు కూల్చి, నిరుపేదలను ఇబ్బందులు పెట్టొద్దని సీపీఐ (ఎం) కార్యదర్శి కీసరి నర్సిరెడ్డి అన్నారు. హయత్‌నగర్ లెక్చరర్స్ కాలనీలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పేదలకు నష్టం కలిగిస్తున్న హైడ్రా చర్యలను ఆపేయాలని డిమాండ్ చేశారు. మత తత్వ విధానాలతో ఉపయోగించుకుని భాజపా లబ్ధి పొందాలని ప్రయత్నిస్తుందని ఆరోపించారు. పార్టీ నాయకులు కనకయ్య, కృష్ణారెడ్డి, నర్సిరెడ్డి, శ్రీనివాస్, యాదయ్య, వెంకటేశ్, శైలజ పాల్గొన్నారు.

పెరిగిన ఓటర్లు 1,918

ముగిసిన ఇంటింటి సర్వే

సైదాబాద్, న్యూస్‌టుడే: మలక్‌పేట నియోజకవర్గ పరిధిలో చేపట్టిన ఓటరు జాబితా సవరణ ప్రక్రియ ఈ నెల 18తో ముగిసింది. సెప్టెంబరు మొదటి వారంలో బూత్ స్థాయి అధికారుల ఆధ్వర్యంలో చేపట్టిన ఇంటింటి సర్వే వివరాలను ప్రత్యేక యాప్‌లో నమోదు చేశారు. ఈ సందర్భంగా రెండుసార్లు పేర్లు నమోదైన, నివాసాలు మారిన, మృతి చెందిన, గుర్తింపు సక్రమంగా లేని ఓటర్లను గుర్తించారు. ఇలాంటి వారు దాదాపు ఏడు వేల మంది ఉన్నట్లు, వారి పేర్లను జాబితా నుంచి తొలగించేందుకు సిఫార్సు చేసినట్లు సమాచారం. ఆగస్టులో ఎన్నికల సంఘం ఆదేశానుసారం ఇంటింటి సర్వేతో పాటు నూతన ఓటర్ల నమోదుకు అవకాశం కల్పించింది. 2025 జనవరి ఒకటో తేదీ నాటికి 18 ఏళ్లు నిండిన వారు కొత్త ఓటర్లుగా నమోదుకు అర్హులని అధికారులు స్పష్టం చేశారు. గతేడాది నవంబరు అసెంబ్లీ ఎన్నికలు, ఈ ఏడాది మేలో లోక్‌సభ ఎన్నికలను నిర్వహించగా పలు పోలింగ్ కేంద్రాలు మార్చాలని పరిశీలకులు సూచనలు చేశారు. ఈ నేపథ్యంలో 11 పోలింగ్ కేంద్రాల్లో మార్పులు చేశారు.



ఓటర్లు	2024 మే	18 అక్టోబరు వరకు
మొత్తం	3,17,636	3,19,554
పురుషులు	1,60,146	1,60,990
మహిళలు	1,57,475	1,58,552
ఇతరులు	15	12

29న ముసాయిదా జాబితా..

ఈ సంవత్సరం మే నెలలో నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల వరకు 3,17,636 మంది ఓటర్లు ఉండగా, తాజాగా ఈ సంఖ్య 3,19,554 మంది చేరింది. కొత్త ఓటర్ల సంఖ్య 1,918గా నమోదైంది. పురుషుల ఓట్లు 844, మహిళల ఓట్లు 1,077 పెరగగా, ఇతరుల ఓట్లు మూడు తగ్గాయి. ఈ నెల 29న ముసాయిదా జాబితా ప్రచురించనున్నట్లు అధికారులు తెలిపారు. వచ్చే ఏడాది జనవరి 6న తుది ఓటరు జాబితా విడుదలవుతుందని అధికారులు తెలిపారు.

11 కేంద్రాల్లో మార్పులు..

నియోజకవర్గంలో 125 భవనాల్లో 300 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుచేశారు. గత ఎన్నికల సందర్భంగా ఓటర్ల ఇబ్బందులు గమనించిన ఎన్నికల పరిశీలకుల సూచనల మేరకు 11 పోలింగ్ కేంద్రాల్లో మార్పులు చేశారు. సైదాబాద్ పరిధిలో పోలింగ్ కేంద్రం 12, చంచల్‌గూడలో 112, చాదర్‌ఘాట్‌లో 152, ఓల్డ్ మలక్‌పేటలో 157, 169, 183, మూసారాంబాగ్‌లో 230, 245, 246, 247, గడ్డి అన్నారంలో 261 పోలింగ్ కేంద్రంలో మార్పులు చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

ఉ.10 నుంచి మ.1 గంట మధ్య

మలక్‌పేట: 80085 73284	హయత్‌నగర్: 98336 64897
కర్మన్‌ఘాట్: 94400 32872	బండ్లగూడ: 96034 78579
ఎల్బీనగర్: 76759 19030	మూసారాంబాగ్: 79933 00559

న్యూస్‌టుడే, సైదాబాద్

? కొవిడ్ మహమ్మారి సమయంలో రద్దు చేసిన ఎల్బీనగర్- చార్మినార్ మార్గంలో బస్సును పునరుద్ధరించాలి. బస్సులను తిరిగి నడిపేందుకు ఆర్టీసీ తగిన చర్యలు తీసుకోవాలి. - ఎంకే అఖిల్, సైదాబాద్

✓ క్షేత్రస్థాయిలో పరిశీలించి, అవసరమైతే బస్సులు నడిపేందుకు అధికారులకు నివేదిక ఇస్తాం.-విజయకుమార్, మేనేజర్, మిధాని డిపో

లాఠీఛార్జి అమానుషం: వీహెచ్‌పీ

సుల్తాన్‌బజార్, న్యూస్‌టుడే: శాంతియుతంగా నిరసన తెలుపుతున్న వారిపై పోలీసులు లాఠీఛార్జి చేయడం అమానుషమని విశ్వహిందూ పరిషత్ (వీహెచ్‌పీ) మండిపడింది. లాఠీఛార్జి చేసిన పోలీసులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసింది. ఆదివారం కోఠిలోని వీహెచ్‌పీ రాష్ట్ర కార్యాలయంలో విలేకరుల సమావేశంలో పరిషత్ రాష్ట్ర ప్రచార ప్రముఖ్ పగిడాకుల బాలస్వామి, ఉపాధ్యక్షురాలు సునీత, సహ కార్యదర్శి భానుప్రసాద్, ధర్మ ప్రసార్ రాష్ట్ర ప్రముఖ్ సుబాష్‌చందర్‌లు మాట్లాడారు.

ముప్పేట దాడితో మాయగాళ్ల కట్టడి

◆ వ్యూహాత్మకంగా సైబర్ పోలీసుల అడుగులు
◆ 9 నెలల్లో 215 మంది అరెస్టు



ఇటీవల సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టుచేసిన అంతర్రాష్ట్ర నిందితులు

ఈనాడు, హైదరాబాద్: సామాన్యుల అవసరాలు.. ఆశలు.. భయాలను సొమ్ముచేసుకుంటున్న ఆన్‌లైన్ మోసగాళ్లను కట్టడి చేసేందుకు నగర సైబర్‌క్రైమ్ పోలీసులు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. మారుమూల దాగిన అంతర్రాష్ట్ర కేటుగాళ్లను పసిగట్టి జైలు ఊచలు లెక్కపెట్టిస్తున్నారు. పలుమార్లు అరెస్టుచేసినా తీరు మార్చుకోని నిందితులపై పీడీ చట్టం ప్రయోగించే యోచనలో ఉన్నారు. కేసు నమోదుకాగానే బ్యాంకు ఖాతాల లావాదేవీలను స్తంభింపజేయడం, సాంకేతిక పరిజ్ఞానం సాయంతో నిందితులను గుర్తించి త్వరితగతిన అరెస్టుచేయాలని నగర సీపీ సీవీ ఆనంద్ స్పష్టమైన ఆదేశాలిచ్చారు. ఆయా రాష్ట్రాలకు వెళ్లేందుకు ఏర్పాట్లు, అక్కడి అధికారులతో సమన్వయం చేసుకునేలా దిశానిర్దేశం చేస్తున్నారు. ఈ ఏడాది 9నెలల్లో 250 కేసుల్లో 215 మందిని అరెస్టుచేశారు.

ఎవరి మాయలు వారివే

నగరంలో ప్రతి రోజూ సగటున బాధితులు రూ.కోటి మాయగాళ్ల చేతిలో నష్టపోతున్నారు. 9 నెలల్లోనే రూ.300 కోట్లమేర కోల్పోయినట్లు అంచనా. గుజరాత్ ముఠాలు షేర్ మార్కెట్, ఇన్వెస్ట్‌మెంట్, పార్ట్‌టైమ్ జాబ్ ఫ్రాడ్, రాజస్థాన్‌వారు నకిలీ సీబీఐ, సైబర్‌క్రైమ్, ఈడీపేరిట ఫెడెక్స్ మోసాలకు తెగిస్తున్నారు. ఇక్కడపల్లెలు, పట్టణాల్లో వేలాది మంది యువకులు మోసాలే వృత్తిగా మలచుకున్నారు. బిహార్, ఝార్ఖండ్ మాయగాళ్లు వాట్సాప్ లింకులు, ఓటీపీ మోసాలకు తెగిస్తున్నారు. బాధితుల ఫిర్యాదు ఆధారంగా ఏ ముఠా చేతిలో మోసపోయారనేది పోలీసులు గుర్తిస్తున్నారు.

సైబర్ నేరస్థుల అరెస్టులిలా..

సంవత్సరం	కేసులు	అరెస్టులు
2022	2249	274
2023	2735	169
2024	2500	215 (సెప్టెంబరు)

ఇప్పుడేం చేస్తున్నారంటే..

గతంలో నిందితుల ఆనవాళ్లను గుర్తించాక ఒక్కో బృందం ఆయా రాష్ట్రాలకు వెళ్లి అరెస్టు చేసేవారు. ఇప్పుడు పంథా మార్చారు. ఒక రాష్ట్రంలోని నిందితులను గుర్తించి ఒకేసమయంలో వారందరినీ అరెస్టు చేసేందుకు వీలుగా ప్రణాళిక రూపొందించారు. ఇటీవల గుజరాత్‌లో 9 బృందాలు, రాజస్థాన్‌లో 4 బృందాలు ఏకకాలంలో తనిఖీలు నిర్వహించి పదుల సంఖ్యలో నిందితులను అదుపులోకి తీసుకున్నాయి. ముప్పేట దాడితో మాయగాళ్లలో కలవరం రేకెత్తించారు. ఈ పద్ధతిలో సైబర్‌క్రైమ్ పోలీసులు సానుకూల ఫలితాలను సాధించడంతో పాటు కేసుల పరిష్కారం, బాధితుల నగదు రీఫండ్ చేయగలుగుతున్నారు. సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలూ నిర్వహిస్తున్నారు.

"గచ్చిబౌలి పబ్‌లో డ్రగ్స్ తీసుకొని దొరికిన ప్రబుద్ధులు. మాదాపూర్ పబ్‌లో నవ్వుతూ పలకరించి జేబులు గుల్లచేసే అందమైన అమ్మాయిలు. బంజారాహిల్స్ బార్‌లో విదేశీ యువతుల నగ్న.. అర్ధనగ్న నృత్యాలు. నగరంలోని పలు పబ్‌లు, బార్‌లు వినోదం ముసుగులో విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నాయి. కుర్రకారును ఆకట్టుకునేందుకు దేశ, విదేశాల నుంచి అందమైన మగువలను రప్పిస్తున్నాయి.. తమను తాము మరచిపోయే సింథటిక్ డ్రగ్స్‌ను రుచిచూపుతున్నాయి. పలుమార్లు టీజీన్యాబ్, పోలీసులు, ఆబ్కారీ యంత్రాంగం తరచూ దాడులు చేసి కేసులు నమోదుచేస్తున్నా.. నిర్వాహకులు తీరుమార్చుకోవట్లేదు. కాసులు ఎదజల్లి మళ్లీ అనుమతులు తెచ్చుకుంటున్నారు."

ఈనాడు, హైదరాబాద్, - న్యూస్‌టుడే, జూబ్లీహిల్స్

మత్తెక్కించే డ్రగ్స్... మైమరిపించే మగువలు

● పబ్‌లలో అసాంఘిక కార్యకలాపాలు
● కేసులు నమోదు చేసినా మారని నిర్వాహకులు

వలపు వల.. జేబుగుల్ల: మాదాపూర్, బంజారాహిల్స్.. గచ్చిబౌలి ఇలా ఖరీదైన ప్రాంతంలో పబ్‌కు ఒంటరిగా వెళ్లారా.. కాస్త 'రిలాక్స్' అవ్వాలనే సమయంలో పక్కనే కూర్చున్న అందమైన యువతి పలకరింపు వినిపిస్తుంది. చిరునవ్వుతో ఆరా తీస్తుంది. తన మిత్రుడు వస్తానని చెప్పి ఎక్కడో చిక్కాడంటూ నమ్మిస్తుంది. మాటలతో మాయచేసి సరదా సంభాషణ నుంచి వలపు వాకిట్లోకి తీసుకెళ్తుంది. ఛీర్స్.. డ్యాన్స్.. అపై రొమాన్స్ అంటూ ఊరించి.. తేరుకునేలోపు మాయమవుతుంది. పబ్ నిర్వాహకులు వేలల్లో బిల్లు చేతిలో పెట్టి అతని ముక్కు పిండి మరీ వసూలు చేస్తారు.. గత కొద్ది రోజులుగా నగరంలో కొనసాగుతున్న దందాపై పోలీసులు ఎప్పటిప్పుడు చర్యలు చేపడుతున్నా కొందరు యజమానులు తమ తీరు మార్చుకోవడం లేదు.. గోవా, ముంబయి తరహాలో నగరంలోని పలు పబ్‌లు ఇతర రాష్ట్రాల యువతులు, మహిళలకు ఉచిత ప్రవేశం కల్పించి. కమీషన్ ఆశచూపి ఒంటరిపక్షులను యథేచ్ఛగా దోచుకుంటున్నారు.

◆ తాజాగా టాస్ పబ్ వ్యవహారంలోనూ ఇదే చోటుచేసుకొంది. దాదాపు 42 మందిలో 22మంది యువతులు, 20 మంది వివాహితులు శనివారం రాత్రి నిర్వహించిన పోలీసుల దాడుల్లో దొరికారు. వీరిలో చాలామంది గృహిణులున్నారు.

◆ ఆర్థిక అవసరాలకు పబ్‌కు వెళ్లి కాసింత సమయం అక్కడున్న వారిని తమ నృత్యాలతో రంజింపచేస్తున్నారు. వారితో కలిసి మద్యం సేవించి బిల్లును రెట్టింపు చేసి కమీషన్ తీసుకుంటున్నామంటూ పోలీసుల ఎదుట వాపోయారు.



◆ లెస్పాట్ పబ్‌లో ఇదే తరహాలో నిర్వాహకులే అమ్మాయిలను తీసుకొచ్చి కస్టమర్లతో అధికంగా మద్యం తాగి బిల్లు పెరిగేలా దందా చేశారు.

◆ బంజారాహిల్స్‌లోనూ ఒక పబ్‌లో అమ్మాయిలను తీసుకొచ్చి దందా చేస్తున్నట్లు బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు.

సామాజిక మాధ్యమాలకు దూరంగా..

గోవా, ముంబయి, దిల్లీ, పుణె, బెంగళూరు వంటి నగరాల్లో కొన్ని పబ్బులు, బార్లలో యువతులు ప్రత్యేకంగా నృత్యాలు చేయడానికి వస్తుంటారు. రూ.2-3వేలు ఇచ్చే ఒప్పందంతో రప్పిస్తున్నారు. కొన్ని పబ్‌లు ముజ్రా పార్టీకి ముంబయినుంచి హిజ్రాలను రప్పిస్తున్నారు. విదేశీ యువతుల నృత్యాన్ని ఆస్వాదించేందుకు ప్రత్యేక రుసుం వసూలు చేస్తున్నారు.

నవ్వుకు చిక్కి కేసుల్లో ఇరుక్కోవద్దు:

పబ్‌కు వెళ్లే సమయంలో అక్కడి పరిస్థితులను ముందుగా తెలుసుకొని వెళ్లాలని పోలీసులు సూచిస్తున్నారు. పరిచయం లేని యువతులు, మహిళలు వచ్చి మాట, మందు కలిపితే ముందుగానే పోలీసులకు సమాచారం ఇవ్వాలంటున్నారు. గతంలో రాడిసన్ బ్లూ ప్లాజా హోటల్‌లో మాదకద్రవ్యాల పేరుతో పోలీసులు దాడి చేసి దాదాపు 200 మందిని బంజారాహిల్స్ ఠాణాకు తరలించారు. బంజారాహిల్స్‌లోని ఆఫ్టర్ 9 పబ్‌లోనూ ఇదే తరహాలో 175 మందిని, టాస్ పబ్‌లో 142 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. చీకటి కార్యకలాపాలకు పాల్పడే పబ్‌లు, బార్‌లను సీజ్ చేయమని నగర సీపీ సీవీ ఆనంద్ స్పష్టమైన ఆదేశాలిచ్చినట్టు తెలుస్తోంది.



చికెన్ బిర్యానీలో కప్ప

ట్రిపుల్‌ఐటీ హైదరాబాద్ మెస్‌లో ఘటన

గచ్చిబౌలి, న్యూస్‌టుడే: గచ్చిబౌలిలోని ట్రిపుల్ ఐటీ హైదరాబాద్ క్యాంపస్‌లోని ఓ మెస్‌లో వడ్డించిన చికెన్ బిర్యానీలో కప్ప కనిపించడంతో విద్యార్థులు కంగుతిన్నారు. గచ్చిబౌలిలోని ట్రిపుల్‌ఐటీ-హైదరాబాద్ క్యాంపస్‌లో విద్యార్థులకు వేర్వేరు మెస్‌లున్నాయి. ఈనెల 16న మధ్యాహ్నం కదంబ మెస్‌లో భోజనం చేస్తుండగా ఓ విద్యార్థికి వడ్డించిన చికెన్ బిర్యానీలో కప్ప కనిపించింది. విద్యార్థులు ఒక్కసారిగా కంగుతిన్నారు. వెంటనే మెస్ సిబ్బందికి, ఇన్‌ఛార్జికి ఫిర్యాదుచేశారు. అప్రమత్తమైన సిబ్బంది ఆ బిర్యానీతోపాటు ఇతర ఆహార పదార్థాలను బయటపడేశారు. మెస్‌లో శుభ్రత పాటించడం లేదనీ.. ఆహారంలో పురుగులు, కప్పలు వస్తున్నాయని, సంబంధితులపై చర్యలు తీసుకోవాలని విద్యార్థులు డిమాండ్‌చేశారు. చికెన్ బిర్యానీలో కప్ప ఫోటోలను విద్యార్థులు ఎక్స్ వేదికగా పంచుకోగా అది నెట్టింట వైరల్‌గా మారింది. ట్రిపుల్ ఐటీ వర్గాలను వివరణకోరగా.. 'విద్యార్థుల భోజనంలో చనిపోయిన కప్ప కనిపించిన ఘటనపై విచారణ కొనసాగుతోంది. తప్పు ఎక్కడో జరిగిందో తెలుసుకుని తగిన చర్యలు తీసుకుంటాం' అన్నారు. ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా నిరంతర పర్యవేక్షణ చేస్తామన్నారు. దీని కోసం ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.

అనన్య ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ఎండీపై కేసు

జూబ్లీహిల్స్: అనన్య ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీపై బంజారాహిల్స్ ఠాణాలో కేసు నమోదైంది. బంజారాహిల్స్ రోడ్ నంబరు 10లోని హెచ్‌ఎస్‌ఆర్ హోమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు అనన్య సంస్థ అబ్దుల్లాపూర్‌మెట్‌లోని 34 ఎకరాల స్థలాన్ని విక్రయించింది. ఇందుకు 2018లో హెచ్‌ఎస్‌ఆర్ సంస్థ రూ.8,37,95,000 చెల్లించింది. అప్పటి నుంచి రిజిస్ట్రేషన్ చేయలేదు. ఈ వ్యవహారంలో అనన్య ఎండీ రాజ్‌కుమార్‌రాయ్ ఉద్దేశపూర్వకంగా మోసానికి పాల్పడ్డారని హెచ్‌ఎస్‌ఆర్ హోమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ డైరెక్టర్ ధీరజ్ ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



మురుగు పరుగు ఆగేదెలా?

మలక్‌పేట పరిధిలోని దివ్యాంగుల సహకార సంస్థ కార్యాలయ ప్రాంగణంలో డ్రైనేజీ మ్యాన్‌హోల్ ధ్వంసం కావడంతో మురుగు బయటకు పారుతోంది. వివిధ అవసరాల నిమిత్తం కార్యాలయానికి వచ్చే దివ్యాంగులు.. ఆ మురుగులోంచే రాకపోకలు సాగిస్తూ ఇబ్బందులు పడుతున్నారు.

- న్యూస్‌టుడే, అక్బర్‌బాగ్

క్రీడలతో అంతర్జాతీయ గుర్తింపు

ముగిసిన సీఎం కప్ 2024 ర్యాలీ



ప్రదర్శనలో శివసేనారెడ్డి, మధుయాస్కీ గౌడ్, మల్‌రెడ్డి రాంరెడ్డి, అధికారులు, క్రీడాకారులు

సరూర్‌నగర్, న్యూస్‌టుడే: క్రీడలతో అంతర్జాతీయ గుర్తింపు వస్తుందని స్పోర్ట్స్ అండ్ వెల్ఫేర్ ఐజీ రమేశ్‌రెడ్డి అన్నారు. సీఎం కప్-2024 టార్చ్ ర్యాలీ ముగింపు కార్యక్రమం ఆదివారం సాయంత్రం సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగింది. అంతకుముందు ర్యాలీలో పాల్గొన్న క్రీడాకారులకు గాయత్రీనగర్, టీకేఆర్ కాలేజీ కమాన్ వద్ద రంగారెడ్డి జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ఛైర్మన్ కె.శివసేనారెడ్డి, టీపీసీసీ ప్రచార కమిటీ ఛైర్మన్ మధు యాస్కీ గౌడ్, రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి స్వాగతం పలికారు. స్టేడియం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రమేశ్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రతిభ గల క్రీడాకారులను వెలికితీసేందుకు సీఎం కప్ చక్కటి వేదిక అవుతుందన్నారు. శివసేనారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు, క్రీడాకారులకు అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. గ్రామీణ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ చల్లా నరసింహారెడ్డి, పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ భవన నిర్మాణానికి చర్యలు



ప్రభుత్వ పాఠశాల వద్ద స్థలాన్ని పరిశీలిస్తున్న కృష్ణారెడ్డి, సిబ్బంది

బండ్లగూడ, న్యూస్‌టుడే: బండ్లగూడ అంగన్‌వాడీ కేంద్రం పక్కా భవన నిర్మాణానికి కలెక్టర్‌కు ప్రతిపాదనలు పంపిస్తామని జిల్లా సంక్షేమ అధికారి (డీడబ్ల్యూవో) ఎం.కృష్ణారెడ్డి తెలిపారు. ప్రస్తుతం బండ్లగూడలో అద్దె ప్రాతిపాదిక రేకుల ఇంటిలో అసౌకర్యాల నడుమ అంగన్‌వాడీ కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సమస్యను వివరిస్తూ ఈ నెల 20న 'ఈనాడు'లో 'అద్దె భవనం.. అవస్థలమయం' అనే శీర్షిక కథనం ప్రచురితమైంది. ఇందుకు స్పందించిన జిల్లా సంక్షేమ అధికారి కృష్ణారెడ్డి ఆదివారం కేంద్రాన్ని స్వయంగా వచ్చి పరిశీలించారు. సమీపంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వద్ద ఉన్న స్థలాన్ని పరిశీలించారు. అక్కడ ఖాళీగా ఉన్న స్థల కొలతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంగన్‌వాడీ నూతన భవన నిర్మాణాలకు నిధులు సిద్ధంగా ఉన్నాయన్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాకు సంబంధించి 20 నుంచి 30 కొత్త భవనాలు నిర్మించాలనే ప్రతిపాదనలు ఉన్నట్లు తెలిపారు. వాటిలో భాగంగానే స్థానికంగా శాశ్వత భవన నిర్మాణానికి కలెక్టర్‌కు వెంటనే ప్రతిపాదనలు పంపుతామని చెప్పారు. భాజపా నాయకులు సురేందర్ యాదవ్, అంగన్‌వాడీ టీచర్ కె.పద్మ పాల్గొన్నారు.


ఈనాడు కథనానికి స్పందన

సర్వే చేసి.. ఫత్తుల్లాగూడలోనూ..

ఫత్తుల్లాగూడ గ్రామంతో పాటు సర్వే నంబర్-58 బస్తీలో సుమారు 1,400 నివాసాల్లో పేదలు నివసిస్తున్నారు. కానీ అంగన్‌వాడీ కేంద్రం లేదు. ఈ విషయాన్ని 'న్యూస్‌టుడే'.. జిల్లా సంక్షేమ అధికారి దృష్టికి తీసుకెళ్లింది. అందుకు ఆయన స్పందిస్తూ.. సమీప అంగన్‌వాడీ కేంద్రానికి చెందిన సిబ్బందితో సర్వే చేయించి, దాని ఆధారంగా నూతన కేంద్రం ఏర్పాటుకు చర్యలు చేపడతామన్నారు.

ఐఎండీ, సీఎస్ఐఆర్‌లకు ఉత్తమ స్టాల్ అవార్డు

ఈనాడు డిజిటల్, హైదరాబాద్: దిల్‌సుఖ్‌నగర్‌లోని జి.పుల్లారెడ్డి మెమోరియల్ పాఠశాలలో నిర్వహించిన భారత్ ప్రైడ్ ఎగ్జిబిషన్ ఎక్స్‌పోలో 2024 ఉత్తమ స్టాల్ అవార్డును ఐఎండీ, సీఎస్ఐఆర్‌లు గెలుచుకున్నట్లు ఆ పాఠశాల ప్రిన్సిపల్ హూలూర్ జయశ్రీ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. మూడు రోజుల పాటు జరిగిన జాతీయ సైన్స్ అండ్ టెక్నాలజీ ఎక్స్‌పోలో సీఎస్ఐఆర్, ఐఎండీ, ఇస్రో, ఎన్ఆర్ఎస్‌సీ- సీఎస్ఐఆర్, ఎన్‌జీఆర్ఐ, ఎన్ఏఎల్, ఎస్ఈఆర్‌సీ, ఐఎమ్ఎమ్‌టీ, ఐఎమ్‌డీ, యూఐడీఏఐ ఆధార్ డివిజన్, విశ్వేశ్వరయ్య ఇండస్ట్రియల్ అండ్ టెక్నలాజికల్ మ్యూజియం, నేషనల్ కౌన్సిల్ ఫర్ సైన్స్ మ్యూజియం, ఎన్ఐఐఎస్‌టీ, ఐఐటీఎమ్ వంటి ప్రముఖ సైన్స్ విభాగాలకు చెందిన 100 స్టాల్స్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ ఎక్స్‌పోను 50వేలకు పైగా విద్యార్థులు, ప్రజలు సందర్శించినట్లు తెలిపారు. ఈ నెల 18న ప్రారంభమైన ఎక్స్‌పో ఆదివారంతో ముగిసిందన్నారు. ఉత్తమ స్టాల్ అవార్డును హైదరాబాద్ ఐఎమ్‌డీ డైరెక్టర్ నాగరత్న కొప్పర్తికి పాఠశాల ప్రిన్సిపాల్ హూలూర్ అందించారు. జాగృతి యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు నరేశ్, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.





(c) eenadu



రక్తదాన శిబిరం నేడు

గోల్కొండ: పోలీసు అమరవీరుల సంస్మరణ దినాన్ని పురస్కరించుకొని సోమవారం ఉదయం 9 గంటలకు రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు గోల్కొండ ఇన్‌స్పెక్టర్ సైదులు తెలిపారు. బంజారాదర్వాజాలోని క్లాసిక్ బంజారా ఫంక్షన్‌హాల్‌లో శిబిరం ఉంటుందన్నారు.

చార్మినార్

• చార్మినార్ • కార్వాన్ • నాంపల్లి • గోషామహల్
• చాంద్రాయణగుట్ట • యాకుత్‌పుర • బహదూర్‌పుర

రాజీవ్‌గాంధీ విగ్రహం ఏర్పాటు చేయాలి

చార్మినార్: చార్మినార్ వద్ద మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలని రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర స్మారక కమిటీ ప్రధాన కార్యదర్శి ఆనంద్ కోరారు. గతంలో ఉమ్మడి ఏపీ మాజీ సీఎం రాజశేఖర్‌రెడ్డి సుముఖత వ్యక్తం చేశారని గుర్తుచేశారు. ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డికి వినతిపత్రం అందజేశామన్నారు.





'చెకుముకి' సైన్స్ సంబరాల గోడపత్రిక ఆవిష్కరణ


గోడపత్రిక ఆవిష్కరిస్తున్న కలెక్టర్, తదితరులు

గన్‌ఫౌండ్రి: విద్యార్థుల్లో శాస్త్రీయ భావాలు పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కోరారు. జన విజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 'చెకుముకి' సైన్స్ సంబరాల గోడపత్రాలను ఆయన ఆవిష్కరించారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజా మాట్లాడుతూ.. 36 ఏళ్లుగా విద్యార్థుల్లో శాస్త్రీయ భావాలు పెంపొందించేందుకు చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. చెకుముకి పరీక్షను నాలుగు దశల్లో నిర్వహిస్తామని, పాఠశాల, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో జరుగుతుందన్నారు. 8, 9, 10వ తరగతి విద్యార్థులు పాల్గొనాలని కోరారు. హైదరాబాద్ నగరంలో 20 వేల మంది విద్యార్థులు ఏటా చెకుముకి సైన్స్ పరీక్షకు హాజరవుతున్నారన్నారు. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావుల వరప్రసాద్, సోషల్ మీడియా సబ్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ లింగస్వామి, నగర నేతలు రవీంద్రబాబు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రభుత్వ ఐటీఐలో అప్రెంటిస్‌షిప్ మేళా నేడు

కార్వాన్: శాంతినగర్ ప్రభుత్వ ఐటీఐలో సోమవారం జాతీయ అప్రెంటిస్‌షిప్ మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ పసుపులేటి శ్రీనివాసరావు తెలిపారు. ఐటీఐ ఉత్తీర్ణులైన విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆధార్, పాన్‌కార్డు, డ్రైవింగ్ లైసెన్స్‌లతోపాటు తగిన విద్యార్హత ధ్రువపత్రాలతో నేరుగా మేళాకు హాజరుకావొచ్చన్నారు. దరఖాస్తు చేసుకునేందుకు విజయనగర్‌కాలనీలోని జిల్లా ఉపాధికల్పనా కార్యాలయ ప్రాంగణంలోని ఐటీఐలో, www.apprenticeshipindia.gov.in వెబ్‌సైట్‌లో తెలుసుకోవచ్చని వివరించారు.

బేగంబజార్ మార్కెట్లకు దీపావళి కళ

బేగంబజార్: ప్రముఖ వ్యాపార, వాణిజ్య కేంద్రమైన బేగంబజార్ మార్కెట్లకు దీపావళి కళ సంతరించుకుంది. గృహాలంకరణ వస్తువులు, నిత్యావసర సరకులు, ఎండు ఫలాలు, బంగారు, వెండి ఆభరణాలు హోల్‌సేల్ ధరలకే లభ్యమవుతుంటాయి. ఆదివారం సెలవైనా మార్కెట్లలో కొనుగోలుదారుల రద్దీ నెలకొంది. బేగంబజార్‌ఛత్రి, బర్తన్‌బజార్, సిద్దిఅంబర్‌బజార్, ఫీల్‌ఖానా, కోల్సావాడీ, రంగాచారి లేన్, అజీజ్‌ప్లాజా తదితర ప్రాంతాల్లో రిటైల్ కొనుగోలుదారులు, సాధారణ ప్రజలు కొనుగోళ్లలో నిమగ్నమయ్యారు.





పేదలను ఇబ్బందులకు గురిచేయడం తగదు: సీపీఎం


బాలునాయక్

మాదన్నపేట: 'హైడ్రా'తో పేదలు ఇబ్బందులకు గురవుతున్నారని.. మూసీ సుందరీకరణ పేరుతో వారిని నగరం వెలుపలికి తరలించడం తగదని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ అబ్బాస్ పేర్కొన్నారు. సంతోష్‌నగర్ చౌరస్తాలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం పార్టీ మహాసభ నిర్వహించారు. ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. కాంగ్రెస్ సర్కారు ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమిస్తామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమల్లో కాంగ్రెస్ విఫలమైందని విమర్శించారు. మహాసభలో మలక్‌పేట, యాకుత్‌పుర జోన్ సీపీఎం కార్యదర్శిగా బాలునాయక్‌ను ఎన్నుకున్నారు.

నాంపల్లి నియోజకవర్గ సమస్యలపై చర్చ

ఆసిఫ్‌నగర్: దారుస్సలాంలోని మజ్లిస్ కార్యాలయంలో ఎంపీ అసదుద్దీన్ ఒవైసీతో నాంపల్లి నియోజకవర్గ సమస్యలపై ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ ఆదివారం చర్చించారు. ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు.

డీఆర్డీవో సెంట్రల్ జోన్ క్రికెట్ టోర్నీ నేటి నుంచి

కంచన్‌బాగ్, న్యూస్‌టుడే: డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ(డీఆర్డీవో) సెంట్రల్ జోన్ క్రికెట్ టోర్నీ సోమవారం నుంచి కొనసాగనుంది. ఈ నెల 25 వరకు డీఆర్‌డీఎల్ వర్క్స్ కమిటీ ఆధ్వర్యంలో జరగనుంది. కంచన్‌బాగ్ డీఆర్డీవో టౌన్‌షిప్ మైదానంలో జరిగే టోర్నీని డీఆర్‌డీఎల్ డైరెక్టర్ జీఏ శ్రీనివాసమూర్తి ప్రారంభిస్తారని నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 21 నుంచి 23 వరకు లీగ్ మ్యాచ్‌లు, 24న సెమీ ఫైనల్, 25న ఫైనల్ ఉంటుందన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల్లో ఉన్న కేంద్ర ప్రభుత్వ, రక్షణ మంత్రిత్వ శాఖ ఆధీనంలోని తొమ్మిది పరిశోధన సంస్థలకు చెందిన క్రీడాకారులు హాజరుకానున్నారు.










































(c) eenadu

చార్మినార్

• చార్మినార్ • కార్వాన్ • నాంపల్లి • గోషామహల్
• చాంద్రాయణగుట్ట • యాకుత్‌పుర • బహదూర్‌పుర

కాకరకాయ కిలో రూ.38

మెహిదీపట్నం: **రైతుబజార్‌లో (ఆదివారం నాటి ధరలు, కిలో రూ.లో)** టమాటా 39, వంకాయ 35, బెండకాయ 55, పచ్చిమిర్చి 40, కాకరకాయ 38, బీరకాయ 55, క్యాబేజీ 26, బీన్స్ 125, క్యారెట్ 41, దొండ 28, చిక్కుడుకాయ 70, గోకరకాయ 35, బీట్‌రూట్ 33, క్యాప్సికం 70, ఆలుగడ్డ 37, కీర 23, దోసకాయ 35, సొరకాయ 17, పొట్లకాయ 18, ఉల్లిగడ్డ 50, చామగడ్డ 45.

పంచ వృత్తుల వారిని విశ్వకర్మలుగా నమోదు చేయాలి



మాట్లాడుతున్న జగన్నాథం

బషీర్‌బాగ్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం త్వరలో చేపట్టనున్న బీసీ జనగణనలో కమ్మరి, వడ్రంగి, కంచరి, శిల్పి, స్వర్ణకార పని చేసే వారిని విశ్వకర్మ, విశ్వ బ్రాహ్మణులుగా నమోదు చేయాలని అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఆదివారం బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంస్థ అధ్యక్షుడు కౌలె జగన్నాథం, ప్రధాన కార్యదర్శి లింగాచారి తదితరులు మాట్లాడారు. బీసీ కులగణన ప్రక్రియ ప్రారంభించేందుకు ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకోవడం సంతోషకరమన్నారు. నేతలు గంగాధర్, లక్ష్మణాచారి, రామాచారి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

'భాజపా హయాంలో రాజ్యాంగానికి ముప్పు'



ఐక్యత ప్రదర్శిస్తున్న తంపన్ థామస్, తదితరులు

గన్‌ఫౌండ్రి, న్యూస్‌టుడే: "కేంద్రంలోని భాజపా ప్రభుత్వ హయాంలో నియంతృత్వం రాజ్యమేలుతుంది. నరేంద్రమోదీ ప్రభుత్వంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగానికి ముప్పు పొంచి ఉందని, దీన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజలు సంఘటితంగా భాజపాను నిలువరించాల్సిన అవసరముందని" సోషలిస్టు పార్టీ (ఇండియా) జాతీయ అధ్యక్షుడు, మాజీ ఎంపీ తంపన్ థామస్ కోరారు. ఆదివారం గన్‌ఫౌండ్రిలోని మీడియా ప్లస్ ఆడిటోరియంలో సోషలిస్టు పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలిగా రచ్చ సుభద్రారెడ్డి రెండో సారి అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు. అనంతరం ఏర్పాటైన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర సర్కారు కార్మికుల హక్కులను కాలరాస్తోందని.. కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా మార్చడమే అందుకు నిదర్శనమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏకపక్ష నిర్ణయాల వల్ల ఇటీవలి పార్లమెంటు, హరియాణా ఎన్నికల్లో ఘోర పరాజయం పాలైందని విమర్శించారు. పార్టీ కర్ణాటక రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ మంత్రి లలితానాయక్ మాట్లాడుతూ దేశంలోని ప్రధాన రాజకీయ పార్టీలు రాజకీయాలను ధనమయం చేశాయని, దీని వల్ల సామాన్యులు రాజకీయాలకు దూరమయ్యే పరిస్థితులు నెలకొన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నూరుల్ అమీన్, జాతీయ ఉపాధ్యక్షుడు తహీసీన్ అహ్మద్, లోహియా విచార్ మంచ్ జాతీయ అధ్యక్షుడు గోపాల్‌సింగ్ ఠాకూర్ పాల్గొన్నారు.

భాగ్యలక్ష్మి మాతకు మొక్కులు



చార్మినార్: చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయాన్ని బ్రెజిల్ మహిళలు లూహిజా, దున్నాయి డిసైన్ సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. నగరానికి చెందిన నవజీవన్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి వారు చార్మినార్‌కు వచ్చారు.

టీపీసీసీ అధ్యక్షుడికి సన్మానం



చాంద్రాయణగుట్ట: టీపీసీసీ అధ్యక్షుడు బి.మహేశ్‌కుమార్ గౌడ్‌ను పాతనగర సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కె.వెంకటేశ్ ఆదివారం హిమాయత్‌నగర్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

గంజాయి విక్రేతల అరెస్టు

ధూల్‌పేట: పురానాపూల్ ప్రాంతంలోని శివమందిర్ చెంత గంజాయి విక్రయిస్తున్నారని ఆబ్కారీ పోలీసులకు సమాచారం అందింది. ఎస్‌టీఎఫ్ ఆబ్కారీ శాఖ సూపరింటెండెంట్ నంద్యాల అంజిరెడ్డి బృందం ఆదివారం దాడులు నిర్వహించింది. దేవరాజ్‌సింగ్, అజయ్‌సింగ్, దీపక్, ప్రవీణ్‌సింగ్‌లను అరెస్టు చేశారు. రెండు ద్విచక్ర వాహనాలు, చరవాణులు స్వాధీనం చేసుకున్నారు. వారి వద్ద 3.693 కిలోల గంజాయి పట్టుకున్నారు. నితీష్ అనే వ్యక్తి పరారీలో ఉన్నాడు. సీఐ మధుబాబు, ఎస్సైలు మధుభాస్కర్, విష్ణుగౌడ్, హెడ్ కానిస్టేబుల్ భాస్కర్‌రెడ్డి, శ్రీధర్, అజీమ్ పాల్గొన్నారు.

శ్మశానవాటికకు విద్యుత్తు స్తంభాలు మంజూరు



పనుల ప్రారంభోత్సవంలో సాయినాథ్, శ్యాంరావు

కేశవగిరి, న్యూస్‌టుడే: చాంద్రాయణగుట్టలోని నల్లవాగు హిందూ శ్మశానవాటికలో వీధిదీపాల ఏర్పాటుకు 10 స్తంభాలు మంజూరయ్యాయి. భాగ్యనగర్ బ్యాగరి సంఘం అధ్యక్షుడు పేరోజి సాయినాథ్, కాంగ్రెస్ నగర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షుడు కాశమోని శ్యాంరావు ముదిరాజ్ ఆదివారం ప్రత్యేక పూజలు చేసి పనులను ప్రారంభించారు. సంఘం ప్రతినిధులు రాకూరి సాయిలు, రొడ్డ జయలక్ష్మి, రాకూరి సత్తెమ్మ, పి.సురేందర్, పి.వీరేందర్, రొడ్డ భగీరత్‌బాబు పాల్గొన్నారు.

జూలో రైలు ప్రారంభం



చార్మినార్, న్యూస్‌టుడే: నగర నెహ్రూ జూ పార్కులో టాయ్ ట్రైన్‌ను క్యూరేటర్ డా.సునీల్ ఎస్. హిరేమత్ ఆదివారం ప్రారంభించారు. నాలుగు నెలల క్రితం మరమ్మతులకు గురైంది.

ఆ కుటుంబాలను బహిష్కరించడం దేనికి సంకేతం..?

మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఒవైసీ

అబిడ్స్, న్యూస్‌టుడే: దేశంలో ముస్లింలను అంటరానివారుగా చూస్తున్నారని, ఉత్తరాఖండ్‌లోని చమోలిలో 15 ముస్లిం కుటుంబాలపై సామూహిక బహిష్కరణ చేసి.. డిసెంబర్ 31లోపు చమోలీని వదిలి వెళ్లాల్సిందేనని అక్కడి వ్యాపారులు బెదిరింపులకు పాల్పడడంపై మజ్లిస్ అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తీవ్రంగా మండిపడ్డారు. ఆదివారం ఆయన 'ఎక్స్' వేదికగా స్పందించారు. భూస్వాములు.. ముస్లింలకు ఇళ్లు అద్దెకిస్తే.. రూ.10 వేలు జరిమానా చెల్లించాల్సి ఉంటుందని.. నిబంధనలు పెట్టడం ఎక్కడి న్యాయమని ప్రశ్నించారు. ఉత్తరాఖండ్ ప్రభుత్వం సమానత్వం పేరుతో యూనిఫాం సివిల్ కోడ్‌ను అమలు చేస్తోందని, చమోలిలోని ముస్లింలకు సమానత్వంతో గౌరవంగా జీవించే హక్కు లేదా అని అన్నారు. ప్రధాని మోదీ అరబ్ షేక్‌లను కౌగిలించుకుంటున్నారని.. చమోలిలో మాత్రం అక్కడి ప్రజలు ముస్లింలను అంటరాని వారిగా చూడడం తగునా అన్నారు.

విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించిన పోలీస్ అమరవీరులకు సెల్యూట్
అక్టోబర్ 21
IPS IPS IPS
ప్రజాసేవయే ధ్యేయంగా పనిచేస్తూ ఎందరో పోలీసులు తమ విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు సోదరులకు ఇవే మా నివాళులు.
T. KIRANKUMAR C.I
NAMPALLY TRAFFIC POLICE STATION & STAFF
Sponsored By
rayalaseema ruchulu
AUTHENTIC TELUGU CUISINE SINCE 2003
Redhills Road, Lakdikapool & 86886 86886, 92462 06475

పోలీసు అమరవీరులకు జోహార్లు
IPS IPS IPS
ప్రజాసేవయే ధ్యేయంగా పనిచేస్తూ ఎందరో పోలీసులు తమ విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు సోదరులకు ఇవే మా నివాళులు..
ఎన్. సంపత్‌కుమార్ ACP, సుల్తాన్‌బజార్
ఎన్. రాంబాబు CI, సుల్తాన్‌బజార్ ట్రాఫిక్
SI-I SI-II SI-III RSI
మరియు
సుల్తాన్‌బజార్ ట్రాఫిక్ పోలీసు స్టేషన్ సిబ్బంది
Space Sponsored by:
PRAHALAD TIFFIN POINT
Mahaboob Gunj

విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించిన పోలీస్ అమరవీరులకు సెల్యూట్
అక్టోబర్ 21
K.S.వ్యాస్ I.P.S పరదేశినాయుడు I.P.S ఉమేష్‌చంద్ర I.P.S
ప్రజాసేవయే ధ్యేయంగా పనిచేస్తూ ఎందరో పోలీసులు తమ విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు సోదరులకు ఇవే మా నివాళులు
ఆసిఫ్‌నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిబ్బంది
Space Sponsored by:
MADHUR SWEETS
Since 1995
Masabtank. Ph: 90525 88898
Kompally. Ph: 90524 88898
A.S.Raonagar. Ph: 90523 88898

పోలీసు అమరవీరులకు జోహార్లు
శ్రీశ్రీ K.S వ్యాస్ శ్రీశ్రీ ఉమేష్‌చంద్ర శ్రీశ్రీ పరదేశినాయుడు
IPS IPS IPS
సమాజ సంక్షేమం కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలను పణంగాపెట్టి అమరులైన పోలీసు అమర వీరులకు జోహార్లు...
L. RAVIKUMAR C.I
ABIDS TRAFFIC POLICE STATION & STAFF
Metro FOOTWEAR & LEATHER STORES
ONLY at ABIDS, STATION ROAD, Hyd
WE HAVE NO BRANCH

విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించిన పోలీస్ అమరవీరులకు సెల్యూట్
K.S.వ్యాస్ ఉమేష్‌చంద్ర పరదేశినాయుడు
ప్రజాసేవయే ధ్యేయంగా పనిచేస్తూ ఎందరో పోలీసులు తమ విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు సోదరులకు ఇవే మా నివాళులు
ఆసిఫ్‌నగర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది
Space Sponsored by
Dr. Akbar
SUPER SPECIALITY EYE HOSPITALS
12-2-831/86, Opp: Canarabank Asif Nagar Road, MIG Colony, Mehdipatnam, Hyd-28

పోలీసు అమరవీరుల సంస్మరణ దినం అక్టోబరు - 21
విధి నిర్వహణలో భాగంగా అహర్నిశలు దుష్టశక్తులతో పోరాడుతూ, త్యాగాల బాటలో నడచి, కర్తవ్య నిర్వహణే ధ్యేయంగా భావించి విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమరవీరులకు ఇవే మా అశ్రునయన శ్రద్ధాంజలి!!
శ్రీశ్రీ K.S వ్యాస్ IPS శ్రీశ్రీ పరదేశినాయుడు IPS శ్రీశ్రీ ఉమేష్‌చంద్ర IPS
Space Sponsored by:
olive HOSPITAL
COMMITTED TO WELLNESS
గుడిమల్కాపూర్ పోలీస్‌స్టేషన్ సిబ్బంది
EMERGENCY: 64 64 40 40
AMBULANCE: 09912 108 111
HEALTHLINE: 09951 108 100
Nanalnagar 'X' Roads, Mehdipatnam, Hyderabad - 500028.
AP India T: +91 40 3049 9500/99. F: +91 40 2351 1320
E: info@olivehospitals.com

పోలీసు అమరవీరుల సంస్మరణ దినం
ప్రజాస్వామ్య పరిరక్షణకై ప్రజల ప్రాణాలు కాపాడుటకై విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించిన పోలీసు అమరవీరులకు నివాళులర్పిస్తూ..
Dr. జితేందర్ D.G.P. తెలంగాణ
C.V. ఆనంద్ కమిషనర్, హైదరాబాద్
పాటిల్ కాంతిలాల్ సుభాష్ DCP సౌత్ ఈస్ట్
K. మనోజ్ కుమార్ ACP
D.I. B.శ్రీనివాస రావు
S.I.లు B. పోచయ్య G. నరేశ్ R. పవన్ Ch. రవి
K. సత్యనారాయణ S.H.O. బండ్లగూడ P.S
K.N. ప్రసాద్ వర్మ Inspector South East Taskforce
Space Sponsored by
AL-ARIF GENERAL HOSPITAL & UNANI RESEARCH INSTITUTE
Noorinagar, Bandlaguda, Hyd.
Contact Nos. 8555086667, 9848430017
24Hrs Services
Maternity • Surgical • Gen. Medicine • Cardiology • Pediatrics • Unani & Other Medical Services.
24 Hrs Allopathy & Unani Pharmacy.
24Hrs Lab • 24Hrs Ambulance

విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించిన పోలీస్ అమర వీరులకు సెల్యూట్
అక్టోబర్ 21
ప్రజా సేవయే ధ్యేయంగా పనిచేస్తూ ఎందరో పోలీసులు తమ విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు సోదరులకు ఇవే మా నివాళులు
ఆసిఫ్‌నగర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది
Space Sponsored by:
SHINY SCHOLAR SCHOOL
MEHDIPATNAM, HYDERABAD
7396968051
SHINY KIDS PLAY SCHOOL
MEHDIPATNAM, HYDERABAD
72071 48484

విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించిన పోలీస్ అమరవీరులకు సెల్యూట్
K.S వ్యాస్ I.P.S ఉమేష్‌చంద్ర I.P.S పరదేశినాయుడు I.P.S
ప్రజాసేవయే ధ్యేయంగా పనిచేస్తూ ఎందరో పోలీసులు తమ విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు సోదరులకు ఇవే మా నివాళులు
టప్పచ బుత్ర పోలీస్ స్టేషన్ సిబ్బంది
Space Sponsored by
NEWGEN GROUP OF SCHOOLS
Rk's Newgen School of Excellence
13-6-458/1, Shivbagh, Talagadda, Hyd., Ph: 80190 98696/ 80190 97696.
Rk's Newgen The Delight School
Pillar No: 88 Moghulkanala, Near Attapur, Hyd., Ph: 90590 07233/ 040-35180233

పోలీసు అమరవీరుల సంస్మరణ దినం
శ్రీశ్రీ K.S వ్యాస్ IPS శ్రీశ్రీ ఉమేష్‌చంద్ర IPS శ్రీశ్రీ పరదేశినాయుడు IPS
ప్రజాస్వామ్య పరిరక్షణకై, ప్రజల ప్రాణాలు కాపాడుటకై విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించిన పోలీసు అమరవీరులకు నివాళులర్పిస్తూ....
మాసబ్ ట్యాంకు పోలీస్ స్టేషన్ సిబ్బంది
Space Sponsored by:
Sri. Sushil Sancheti - Trustee Treasurer
Sri. Sushil Kapadia - Vice Chairman
Sri. Sunil Pahade - Managing Trustee
Sri. MAHENDER KUMAR RANKA Chairman
MAHAVIR HOSPITAL & RESEARCH CENTER
Address: #10-1-1, Bhagwan Mahavir Marg, AC Gaurds, Hyderabad, Telangana, India- 500004

పోలీస్ అమరవీరులకు జోహార్లు
ప్రజాసంక్షేమం శాంతిభద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమరవీరులకు జోహార్లు
శ్రీ డా॥ జితేందర్ DGP తెలంగాణ రాష్ట్రం
శ్రీ CV ఆనంద్ CP హైదరాబాద్
శ్రీ పాటిల్ కాంతిలాల్ DCP సౌత్ ఈస్ట్ జోన్
శ్రీ మనోజ్ కుమార్ ACP చాంద్రాయణగుట్ట డివిజన్
శ్రీ జి.శేఖర్ రెడ్డి Inspector of Police కంచన్‌బాగ్
శ్రీ ఆర్.పద్మయ్య S.I. శ్రీ జి.లింగరాజు S.I. శ్రీ కె.సుదర్శన్ రెడ్డి S.I.
మరియు పోలీసు సిబ్బంది
కంచన్‌బాగ్ పోలీస్ స్టేషన్
South East Zone- Hyd.
SPACE SPONSORED BY
PRIDE INDIA BUILDERS
PRIDE INDIA (M) PVT. LTD.
18-14-6, Kanchan Bagh, GM Nagar, Near Santhosh Nagar X Roads, Hyderabad, Telangana - 500059

చార్మినార్

• చార్మినార్ • కార్వాన్ • నాంపల్లి • గోషామహల్ • చాంద్రాయణగుట్ట • యాకుత్‌పుర • బహదూర్‌పుర

సంతోషం, బాధల వ్యక్తికరణే 'వగరు జ్ఞాపకాల నవ్వు'


పుస్తకావిష్కరణలో సీనియర్ పాత్రికేయులు కె.శ్రీనివాస్, రచయితలు కాత్యాయని, ఊర్మిళ, సుధాకిరణ్

బషీర్‌బాగ్: ప్రతి ఒక్కరి జీవితంలో సంతోషంతో పాటు బాధలు ఉంటాయి. సంతోషం, బాధల వ్యక్తీకరణే 'వగరు జ్ఞాపకాల నవ్వు' కవిత్వమని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆదివారం రాత్రి బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో కవయిత్రి విమల రచించిన 'వగరు జ్ఞాపకాల నవ్వు' పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమానికి హాజరైన సీనియర్ పాత్రికేయులు కె.శ్రీనివాస్ మాట్లాడుతూ.. తెలుగు సాహిత్య లోకంలో కవిత్వం, కథ ప్రక్రియలో తనదైన గొంతుక వినిపిస్తూ విమల ప్రత్యేకతను చాటుకుంటున్నారని తెలిపారు. వగరు జ్ఞాపకాల నవ్వు పుస్తకం చదువుతుంటే ధ్యానంలోకి వెళ్లినట్లు ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో జరిగిన ఘట్టాలు ఈ పుస్తకంలో కనిపిస్తాయని చెప్పారు. రచయిత్రులు కాత్యాయని, ఊర్మిళ, సుధాకిరణ్ పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్య స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన నేడు



ఆసిఫ్‌నగర్, న్యూస్‌టుడే: గుడిమల్కాపూర్ మందు లగూడలోని సంకట విమోచన ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో దత్తాత్రేయ భజన మండలి ఆధ్వర్యంలో సుబ్రహ్మణ్యస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన పూజలు వైభవంగా సాగుతున్నాయి. ఆదివారం గణపతి హోమం నిర్వహించారు. గుడిమల్కాపూర్ పరిసరాల్లో భక్తులు గ్రామ సేవ చేశారు. అనంతరం విగ్రహానికి క్షీరాభిషేకం, జలాధివాసం, పుష్పాధివాసం, ధాన్యాధివాసం చేశారు. సోమవారం ఉదయం 8.50 గంటలకు సీతాపతి ఆచార్యుల పర్యవేక్షణలో విగ్రహ ప్రతిష్ఠాపన ఉంటుందని, మధ్యాహ్నం అన్నదానం చేస్తామని ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు.

ముమ్మరంగా భాజపా సభ్యత్వ నమోదు


సభ్యత్వ నమోదులో జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి

ఐఎస్ సదన్, న్యూస్‌టుడే: భాజపా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి సూచించారు. ఆదివారం డివిజన్ పరిధిలోని చింతల్ బస్తీలో పార్టీ యాకుత్‌పుర నియోజకవర్గ ఇన్‌ఛార్జి వీరేందర్‌బాబుయాదవ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు చేపట్టారు.

బీసీ విదేశీ విద్యానిధి పథకానికి నిధులు విడుదల చేయండి


మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న జాజుల లింగంగౌడ్ తదితరులు

గన్‌ఫౌండ్రి, న్యూస్‌టుడే: మహాత్మా జ్యోతిబా ఫులె బీసీ విదేశీ విద్యా నిధి పథకానికి నిధులు విడుదల చేయాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఆదివారం వినతిపత్రం అందజేశారు. ఒక్కో విద్యార్థికి రూ.20 లక్షలు విదేశీ విద్యా నిధి పథకం ద్వారా ఆర్థిక సహాయం చేస్తుందనే ఆశతో విదేశాలకు వెళ్లారని గుర్తు చేశారు. దరఖాస్తుదారులను పట్టించుకునే వారే కరువయ్యారని తెలిపారు. ప్రభుత్వం నిధులు విడుదల చేసి అర్హుల జాబితాను ప్రకటించాలని డిమాండ్ చేశారు. పథకం కింద 300 మందిని ఎంపిక చేస్తున్నారని, ఈ సంఖ్యను మూడు వేలకు పెంచాలని కోరారు. ఎంబీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బడేసాబ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక భవనం ఆధునికీకరణకు రూ.5 కోట్లు


ఆగాపురలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే

ఆసిఫ్‌నగర్: ఆగాపురలోని జాకీర్ హుస్సేన్ సామాజిక భవనాన్ని రూ.5 కోట్లతో ఆధునికీకరిస్తున్నట్లు ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ తెలిపారు. ప్రైవేటు వేడుకల మందిరాలకు దీటుగా అన్ని వసతులతో తీర్చిదిద్దుతామన్నారు. సోమవారం నుంచి కూల్చివేతలు చేపట్టి.. ఎనిమిది నెలల్లో నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. ఆదివారం అధికారులతో కలిసి పాత భవనాన్ని ఆయన పరిశీలించారు. వెంట మజ్లిస్ నేత జఫర్‌ఖాన్ తదితరులు ఉన్నారు.























(c) eenadu

రాజేంద్రనగర్

• రాజేంద్రనగర్ • షాద్‌నగర్ • చేవెళ్ల

సర్వీసు రోడ్లను ఆక్రమిస్తే చర్యలు


ఉప్పర్‌పల్లిలో సర్వీసు రోడ్డుపై దిమ్మెలు ఏర్పాటు చేయిస్తున్న రాజేందర్‌గౌడ్

రాజేంద్రనగర్: అత్తాపూర్ నుంచి ఆరాంఘర్ వరకున్న సర్వీసు రోడ్లను ఆక్రమించే వారిపై చర్యలు తీసుకుంటామని రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేందర్‌గౌడ్ అన్నారు. శనివారం అత్తాపూర్, ఉప్పర్‌పల్లితదితర ప్రాంతాల్లోని రహదారులను ఆయన పరిశీలించారు. ఉప్పర్‌పల్లి 192 పిల్లర్ వద్ద నిర్మించిన నాలాపై వాహనదారులు పడకుండా ఉండేలా దిమ్మెలను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా అత్తాపూర్‌నుంచి ఆరాంఘర్ వరకు సర్వీసురోడ్లను ఆక్రమించిన వ్యాపారులకు అవగాహన కల్పించారు. సర్వీసు రోడ్డును పార్కింగ్‌గా వాడుకుంటున్న పలు సంస్థల నిర్వాహకులతోనూ మాట్లాడారు.

రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌గా రాజేందర్‌గౌడ్

కాటేదాన్, న్యూస్‌టుడే: రాజేంద్రనగర్ ఠాణా ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌గా రాజేందర్ గౌడ్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో మైలార్‌దేవుపల్లి ఠాణాలో డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించిన విషయం తెలిసిందే. ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించకుండా వాహనదారులు నడుచుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

దేశ రక్షణకు కంకణబద్ధులు కావాలి


చేవెళ్లలో స్వయంసేవకుల పథ్‌సంచాలన్

చేవెళ్ల: దేశ రక్షణ కోసం ప్రతి ఒక్కరూ కంకణబద్ధులు కావాలని ఆరెస్సెస్ ప్రచారక్, తెలంగాణ ప్రాంత ఉద్యోగి శాఖల ప్రముఖ్ రామ్‌ప్రసాద్‌జీ అన్నారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ఆదివారం చేవెళ్లలో స్వయం సేవకులు హనుమాన్ దేవాలయం నుంచి పురవీధుల గుండా పథ్‌సంచాలన్ చేశారు. అనంతరం వివేకానంద కళాశాలల ప్రాంగణంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన మాట్లాడుతూ.. దేశ రక్షణ, హిందూ ధర్మ పరిరక్షణ కోసం ఆరెస్సెస్ పని చేస్తుందని తెలిపారు. యువత ఛత్రపతి శివాజీ, స్వామి వివేకానంద వంటి మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాలమూర్ విభాగ్ సహ కార్యవహ అనంతరెడ్డి, చేవెళ్ల ఖండ సంఘచాలక్ కృష్ణారెడ్డి, గోపాల్‌రెడ్డి, మల్లేషం, మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపకమిషనర్ రవికుమార్‌కు సత్కారం



రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ సర్కిల్ ఉపకమిషనర్ రవికుమార్‌ను 'ఆక్ట్‌నౌ' సామాజిక సేవా సంస్థ శనివారం నగరంలోని హైటెక్స్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో సన్మానించింది. సామాజిక సేవా కార్యక్రమాల్లో సేవలందించే పలు రంగాలకు చెందినవారిని గుర్తించి సత్కరించడం సంస్థ ధ్యేయమని సంస్థ సభ్యుడొకరు తెలిపారు. ఇందులో భాగంగా ప్రభుత్వ అధికారుల్లో ఉత్తమ సేవలందించడంతో పాటు సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తున్న విభాగంలో ఉపకమిషనర్ రవికుమార్‌ను సన్మానించి జ్ఞాపికను అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

'అభివృద్ధి చెందిన భారత్ భాజపా లక్ష్యం'

నార్సింగి: వికసిత్ భారత్ లక్ష్యంగా పనిచేస్తున్న భాజపా పాలన దేశానికి కొండంత అండ అని ఆ పార్టీ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు డి.లక్ష్మీనారాయణ అన్నారు. ఆదివారం గండిపేట, కోకాపేట గ్రామాల్లో చేపట్టిన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కౌన్సిలర్ ఆదిత్యరెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నగేష్, బిక్షపతి, భాస్కర్, శ్రీకాంత్, అభిలాష్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి

కాటేదాన్: పార్టీ సభ్యత్వ నమోదులో భాగంగా భారీగా సభ్యత్వాలు చేర్పించాలని మైలార్‌దేవుపల్లి డివిజన్ భాజపా కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. ఆదివారం కాటేదాన్ పార్టీ కార్యాలయంలో అడికె జనార్దన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ సభ్యత్వాలను పెంచే బాధ్యత ప్రతీ కార్యకర్త తీసుకోవాలని కోరారు. సమావేశంలో రావుల భాస్కర్, సంతుగౌడ్, జనార్దన్‌రెడ్డి, రామారావు తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ నిర్మాణానికి రూ.2 లక్షల విరాళం

షాద్‌నగర్ న్యూటౌన్: ఫరూఖ్‌నగర్ మండలంలోని మొగలిగిద్దలో నిర్మిస్తున్న ఆంజనేయస్వామి దేవాలయ నిర్మాణానికి షాద్‌నగర్‌కు చెందిన వ్యాపారి కక్కునూరి పెంటయ్య రూ.2 లక్షలు విరాళం ఇచ్చారు. పట్టణంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో మణెమ్మనారాయణ జ్ఞాపకార్థం దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులకు నగదును అందించారు. ఈ సందర్భంగా దాతను ఆలయకమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వెంకటేష్‌గుప్తా, వెంకటయ్య, యాదయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కోట మైసమ్మ ఆలయానికి..

జిల్లేడు చౌదరిగూడెం: మండల పరిధిలోని చెగిరెడ్డి ఘనపూర్‌లో నూతనంగా నిర్మిస్తున్న కోట మైసమ్మ దేవాలయానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రూ.లక్ష విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థులందరూ ఐకమత్యంతో గుడి నిర్మించుకోవడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో రాజు, చంద్రశేఖర్, శివమౌళి తదితరులు పాల్గొన్నారు.

మద్యం విక్రయిస్తున్న కిరాణా వ్యాపారిపై కేసు

శంషాబాద్: కిరాణా దుకాణం మాటున మద్యం విక్రయిస్తున్న వ్యక్తిపై శంషాబాద్ పోలీసులు ఆదివారం కేసు నమోదు చేశారు. పెద్దగోల్కొండకు చెందిన శివ కొంతకాలంగా కిరాణా వ్యాపారం చేస్తున్నాడు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలన్న దురాశతో రహస్యంగా మద్యాన్ని అధిక ధరలకు విక్రయిస్తున్నాడు. స్థానికుల సమాచారంతో పోలీసులు దుకాణంలో ఆకస్మిక తనిఖీలు చేసి 12 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.

ఏడున్నర తులాల స్వర్ణాభరణాలు మాయం

శంషాబాద్, న్యూస్‌టుడే: బీరువాలో దాచిన 7.5 తులాల బంగారు ఆభరణాలు మాయమైన సంఘటన శంషాబాద్‌లో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆర్జీఐఏ పోలీసుల వివరాల ప్రకారం.. అహ్మద్‌నగర్‌కు చెందిన ఫకీర్ రోజువారీ కార్మికుడు. వారం క్రితం తన నివాసంలో ఓ శుభకార్యం నిర్వహించాడు. కుటుంబసభ్యులు బీరువాలో పరిశీలించగా రూ.5 లక్షల విలువైన స్వర్ణాభరణాలు కనిపించలేదు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు ఆదివారం కేసు నమోదు చేశారు.

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

శంషాబాద్, న్యూస్‌టుడే: అనుమానాస్పద స్థితిలో ఓ మహిళ మృతి చెందిన సంఘటన శంషాబాద్ మున్సిపల్ పరిధి సాతంరాయిలో ఆదివారం చోటు చేసుకుంది. ఆర్జీఐఏ పోలీసుల వివరాల ప్రకారం.. గుర్తు తెలియని మహిళ(35-45) ఓ వ్యవసాయ బావిలో విగతజీవిగా పడిఉంది. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులకు మృతురాలి వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదు. మృతదేహాన్ని ఉస్మానియా శవాగారానికి తరలించారు.

బహిరంగ ప్రకటన

డొడ్డె వెంకటేశ్ తండ్రి D. సత్తయ్య, నివాసం ఇం.నం. 3-16, శ్రీరామ్ నగర్(గ్రా.), మొయినాబాద్ (మం.), R.R.జిల్లా, తెలంగాణ-501504 వారు తెలంగాణ, R.R. జిల్లా, శంషాబాద్(మం.), రామానుజపూర్(గ్రా.) వద్ద సరిహద్దులు: ఉత్తరం: శంషాబాద్ నుండి షాబాద్ రోడ్; దక్షిణం: పొరుగువారి భూమి; తూర్పు: సత్యనారాయణ రెడ్డి మరియు ఇతరుల భూమి మరియు సర్వే నం. 291 భాగం, పశ్చిమం: సర్వే నం. 291/భాగం గల సర్వే నం. 291/ఇ1/అ/1/2/1(ఎ. 0-10 గుంటలు), 291/ఇ1/అ/1/2/2(ఎ. 0-10 గుంటలు), 291/ఇ1/అ/1/1/2/1/2(ఎ. 0-29 గుంటలు), 291/ఇ1/అ/1/1/2/1/3(ఎ. 0-29 గుంటలు), 291/ఇ1/అ/1/1/2/1/1/2(ఎ. 0-0350 గుంటలు) లలో మొత్తం ఎ. 2-0150 గుంటలు కలిగిన అతని వ్యవసాయ భూమిని నా క్లయింట్లకు విక్రయించుటకు ఒప్పందం చేసుకున్నారని ఇందుమూలంగా సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది. ఎవరేని వ్యక్తి, ఆర్థిక సంస్థలు, మొ॥వారు సదరు భూములలో లేదా దాని ఏదేని భాగంలో ఏదేని హక్కు, టైటిల్ మరియు ప్రయోజనం కలిగి ఉన్నట్లయితే, సదరు తేదీ నుండి ఏడు రోజులలోగా అతని/ఆమె/వారి క్లెయిమ్‌లకు మద్దతుగా అన్ని డాక్యుమెంట్లతో పాటు దిగువ సంతకందారుని సంప్రదించగలరు లేనిచో, నా క్లయింట్ మిగతా విక్రయ లాంఛనాలు పూర్తి చేయుటలో తదుపరిగా ముందుకు కొనసాగుతారు మరియు దాని నుండి స్వీకరించబడిన అభ్యంతరాలు, ఉద్దేశాలు మరియు ప్రయోజనాల కోసం మాఫీ చేయబడినట్లు పరిగణించబడతాయి.

సురేష్ ఉపాధ్యాయ్, B.Com., LL.B.
1-1-651/8-12, 2వ అంతస్తు, గాంధీనగర్
హైదరాబాద్-500080,
మొబైల్ నం. 9441256464, 9246174077

ట్రాక్టర్ చోరీ

కేశంపేట: కేశంపేట మండలం నిర్దవెల్లి శివారులో ఓ వ్యవసాయ పొలం వద్ద నిలిపి ఉంచిన ట్రాక్టర్ చోరీకి గురైంది. గ్రామానికి చెందిన రైతు బండ బాలయ్య రోజూమాదిరిగా పనులు ముగించుకొని శనివారం సాయంత్రం ట్రాక్టర్‌ను పొలం వద్ద నిలిపి ఇంటికెళ్లాడు. ఆదివారం ఉదయం పొలం వద్దకు వెళ్లిన ఆయనకు ట్రాక్టర్ కనిపించకపోవడంతో ఆందోళనకు గురయ్యాడు. రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ట్రాక్టర్‌తోపాటు ట్రాలీని తీసుకెళ్లినట్లు గుర్తించాడు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాలయ్య తెలిపాడు.

సత్యసాయి ఆశయసాధనకు కలిసి నడుద్దాం

షాద్‌నగర్ న్యూటౌన్, న్యూస్‌టుడే: మానవ సేవే మాధవ సేవ అని చెప్పిన సత్యసాయి ఆశయసాధనకు కలిసి నడుద్దామని సత్యసాయి సేవాసమితి షాద్‌నగర్ కన్వీనర్ శ్రీనివాస్‌రెడ్డి సేవాదళ్ సభ్యులకు పిలుపునిచ్చారు. సత్యసాయి అవతార ప్రకటన దినోత్సవం, సత్యసాయి సేవా కేంద్రం షాద్‌నగర్ మూడో వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని పరిగిరోడ్డులో ఉన్న సత్యసాయి సేవాకేంద్రంలో ఆదివారం ఆధ్యాత్మిక కార్యక్రమాలను సేవాదళ్ సభ్యులు నిర్వహించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో సమాజంలో శాంతి సౌఖ్యాలు పెంపొందుతాయని సేవాదళ్ సభ్యులు అన్నారు. సమాజాభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు.

మాలల ఆత్మ గౌరవసభ కరపత్రాల ఆవిష్కరణ

చేవెళ్ల: నాగర్‌కర్నూల్‌లో 27న జరిగే మాలల ఆత్మగౌరవసభను జయప్రదం చేయాలని విశ్రాంత ఏఎస్పీ యాదయ్య, జిల్లా ఇన్‌ఛార్జి రవీందర్ పిలుపునిచ్చారు. సభకు సంబంధించిన కరపత్రాలను ఆదివారం చేవెళ్లలో ఆవిష్కరించారు.


























(c) eenadu

ముప్పేట దాడితో మాయగాళ్ల కట్టడి

◆ వ్యూహాత్మకంగా సైబర్ పోలీసుల అడుగులు
◆ 9 నెలల్లో 215 మంది అరెస్టు



ఇటీవల సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టుచేసిన అంతర్రాష్ట్ర నిందితులు

ఈనాడు, హైదరాబాద్: సామాన్యుల అవసరాలు.. ఆశలు.. భయాలను సొమ్ముచేసుకుంటున్న ఆన్‌లైన్ మోసగాళ్లను కట్టడి చేసేందుకు నగర సైబర్‌క్రైమ్ పోలీసులు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. మారుమూల దాగిన అంతర్రాష్ట్ర కేటుగాళ్లను పసిగట్టి జైలు ఊచలు లెక్కపెట్టిస్తున్నారు. పలుమార్లు అరెస్టుచేసినా తీరు మార్చుకోని నిందితులపై పీడీ చట్టం ప్రయోగించే యోచనలో ఉన్నారు. కేసు నమోదుకాగానే బ్యాంకు ఖాతాల లావాదేవీలను స్తంభింపజేయడం, సాంకేతిక పరిజ్ఞానం సాయంతో నిందితులను గుర్తించి త్వరితగతిన అరెస్టుచేయాలని నగర సీపీ సీవీ ఆనంద్ స్పష్టమైన ఆదేశాలిచ్చారు. ఆయా రాష్ట్రాలకు వెళ్లేందుకు ఏర్పాట్లు, అక్కడి అధికారులతో సమన్వయం చేసుకునేలా దిశానిర్దేశం చేస్తున్నారు. ఈ ఏడాది 9నెలల్లో 250 కేసుల్లో 215 మందిని అరెస్టుచేశారు.

ఎవరి మాయలు వారివే

నగరంలో ప్రతి రోజూ సగటున బాధితులు రూ.కోటి మాయగాళ్ల చేతిలో నష్టపోతున్నారు. 9 నెలల్లోనే రూ.300 కోట్లమేర కోల్పోయినట్టు అంచనా. గుజరాత్ ముఠాలు షేర్ మార్కెట్, ఇన్వెస్ట్‌మెంట్, పార్ట్‌టైమ్ జాబ్ ఫ్రాడ్, రాజస్థాన్‌వారు నకిలీ సీబీఐ, సైబర్‌క్రైమ్, ఈడీపేరిట ఫెడెక్స్ మోసాలకు తెగిస్తున్నారు. ఇక్కడపల్లెలు, పట్టణాల్లో వేలాది మంది యువకులు మోసాలే వృత్తిగా మలచుకున్నారు. బిహార్, జార్ఖండ్ మాయగాళ్లు వాట్సాప్ లింకులు, ఓటీపీ మోసాలకు తెగిస్తున్నారు. బాధితుల ఫిర్యాదు ఆధారంగా ఏ ముఠా చేతిలో మోసపోయారనేది పోలీసులు గుర్తిస్తున్నారు.

సైబర్ నేరస్థుల అరెస్టులిలా..

సంవత్సరం	కేసులు	అరెస్టులు
2022	2249	274
2023	2735	169
2024 (సెప్టెంబరు)	2500	215

ఇప్పుడేం చేస్తున్నారంటే..

గతంలో నిందితుల ఆనవాళ్లను గుర్తించాక ఒక్కో బృందం ఆయా రాష్ట్రాలకు వెళ్లి అరెస్టు చేసేవారు. ఇప్పుడు పంథా మార్చారు. ఒక రాష్ట్రంలోని నిందితులను గుర్తించి ఒకేసమయంలో వారందరినీ అరెస్టు చేసేందుకు వీలుగా ప్రణాళిక రూపొందించారు. ఇటీవల గుజరాత్‌లో 9 బృందాలు, రాజస్థాన్‌లో 4 బృందాలు ఏకకాలంలో తనిఖీలు నిర్వహించి పదుల సంఖ్యలో నిందితులను అదుపులోకి తీసుకున్నాయి. ముప్పేట దాడితో మాయగాళ్లలో కలవరం రేకెత్తించారు. ఈ పద్ధతిలో సైబర్‌క్రైమ్ పోలీసులు సానుకూల ఫలితాలను సాధించడంతో పాటు కేసుల పరిష్కారం, బాధితుల నగదు రీఫండ్ చేయగలుగుతున్నారు. సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలూ నిర్వహిస్తున్నారు.

గచ్చిబౌలి పబ్‌లో డ్రగ్స్ తీసుకొని దొరికిన ప్రబుద్ధులు. మాదాపూర్ పబ్‌లో నవ్వుతూ పలకరించి జేబులు గుల్లచేసే అందమైన అమ్మాయిలు. బంజారాహిల్స్ బార్‌లో విదేశీ యువతుల నగ్న.. అర్ధనగ్న నృత్యాలు. నగరంలోని పలు పబ్‌లు, బార్‌లు వినోదం ముసుగులో విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నాయి. కుర్రకారును ఆకట్టుకునేందుకు దేశ, విదేశాల నుంచి అందమైన మగువలను రప్పిస్తున్నాయి.. తమను తాము మరచిపోయే సింథటిక్ డ్రగ్స్‌ను రుచిచూపుతున్నాయి. పలుమార్లు టీజీన్యాబ్, పోలీసులు, ఆబ్కారీ యంత్రాంగం తరచూ దాడులు చేసి కేసులు నమోదుచేస్తున్నా.. నిర్వాహకులు తీరుమార్చుకోవట్లేదు. కాసులు ఎదజల్లి మళ్లీ అనుమతులు తెచ్చుకుంటున్నారు.

ఈనాడు, హైదరాబాద్, - న్యూస్‌టుడే, జూబ్లీహిల్స్

మత్తెక్కించే డ్రగ్స్... మైమరిపించే మగువలు

● పబ్‌లలో అసాంఘిక కార్యకలాపాలు
● కేసులు నమోదు చేసినా మారని నిర్వాహకులు



వలపు వల.. జేబుగుల్ల: మాదాపూర్, బంజారాహిల్స్.. గచ్చిబౌలి ఇలా ఖరీదైన ప్రాంతంలో పబ్‌కు ఒంటరిగా వెళ్లారా.. కాస్త 'రిలాక్స్' అవ్వాలనే సమయంలో పక్కనే కూర్చున్న అందమైన యువతి పలకరింపు వినిపిస్తుంది. చిరునవ్వుతో ఆరా తీస్తుంది. తన మిత్రుడు వస్తానని చెప్పి ఎక్కడో చిక్కాడంటూ నమ్మిస్తుంది. మాటలతో మాయచేసి సరదా సంభాషణ నుంచి వలపు వాకిట్లోకి తీసుకెళ్తుంది. ఛీర్స్.. డ్యాన్స్.. ఆపై రొమాన్స్ అంటూ ఊరించి.. తేరుకునేలోపు మాయమవుతుంది. పబ్ నిర్వాహకులు వేలల్లో బిల్లు చేతిలో పెట్టి అతని ముక్కు పిండి మరీ వసూలు చేస్తారు.. గత కొద్ది రోజులుగా నగరంలో కొనసాగుతున్న దందాపై పోలీసులు ఎప్పటిప్పుడు చర్యలు చేపడుతున్నా కొందరు యజమానులు తమ తీరు మార్చుకోవడం లేదు.. గోవా, ముంబయి తరహాలో నగరంలోని పలు పబ్‌లు ఇతర రాష్ట్రాల యువతులు, మహిళలకు ఉచిత ప్రవేశం కల్పించి.. కమీషన్ ఆశచూపి ఒంటరిపక్షులను యథేచ్ఛగా దోచుకుంటున్నారు.

◆ తాజాగా టాస్ పబ్ వ్యవహారంలోనూ ఇదే చోటుచేసుకొంది. దాదాపు 42 మందిలో 22మంది యువతులు, 20 మంది వివాహితులు శనివారం రాత్రి నిర్వహించిన పోలీసుల దాడుల్లో దొరికారు. వీరిలో చాలామంది గృహిణులున్నారు.

◆ ఆర్థిక అవసరాలకు పబ్‌కు వెళ్లి కాసింత సమయం అక్కడున్న వారిని తమ నృత్యాలతో రంజింపచేస్తున్నారు. వారితో కలిసి మద్యం సేవించి బిల్లును రెట్టింపు చేసి కమీషన్ తీసుకుంటున్నామంటూ పోలీసుల ఎదుట వాపోయారు.

◆ లెస్పాబ్ పబ్‌లో ఇదే తరహాలో నిర్వాహకులే అమ్మాయిలను తీసుకొచ్చి కస్టమర్లతో అధికంగా మద్యం తాగి బిల్లు పెరిగేలా దందా చేశారు.

◆ బంజారాహిల్స్‌లోనూ ఒక పబ్‌లో అమ్మాయిలను తీసుకొచ్చి దందా చేస్తున్నట్లు బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు.

సామాజిక మాధ్యమాలకు దూరంగా..

గోవా, ముంబయి, దిల్లీ, పుణె, బెంగళూరు వంటి నగరాల్లో కొన్ని పబ్బులు, బార్లలో యువతులు ప్రత్యేకంగా నృత్యాలు చేయడానికి వస్తుంటారు. రూ.2-3వేలు ఇచ్చే ఒప్పందంతో రప్పిస్తున్నారు. కొన్ని పబ్‌లు ముజ్రా పార్టీకి ముంబయినుంచి హిజ్రాలను రప్పిస్తున్నారు. విదేశీ యువతుల నృత్యాన్ని ఆస్వాదించేందుకు ప్రత్యేక రుసుం వసూలు చేస్తున్నారు.

నవ్వుకు చిక్కి కేసుల్లో ఇరుక్కోవద్దు:

పబ్‌కు వెళ్లే సమయంలో అక్కడి పరిస్థితులను ముందుగా తెలుసుకొని వెళ్లాలని పోలీసులు సూచిస్తున్నారు. పరిచయం లేని యువతులు, మహిళలు వచ్చి మాట, మందు కలిపితే ముందుగానే పోలీసులకు సమాచారం ఇవ్వాలంటున్నారు. గతంలో రాడిసన్ బ్లూ ప్లాజా హోటల్‌లో మాదకద్రవ్యాల పేరుతో పోలీసులు దాడి చేసి దాదాపు 200 మందిని బంజారాహిల్స్ ఠాణాకు తరలించారు. బంజారాహిల్స్‌లోని ఆఫ్టర్ 9 పబ్‌లోనూ ఇదే తరహాలో 175 మందిని, టాస్ పబ్‌లో 142 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. చీకటి కార్యకలాపాలకు పాల్పడే పబ్‌లు, బార్‌లను సీజ్ చేయమని నగర సీపీ సీవీ ఆనంద్ స్పష్టమైన ఆదేశాలిచ్చినట్టు తెలుస్తోంది.



చికెన్ బిర్యానీలో కప్ప

ట్రిపుల్‌ఐటీ హైదరాబాద్ మెస్‌లో ఘటన

గచ్చిబౌలి, న్యూస్‌టుడే: గచ్చిబౌలిలోని ట్రిపుల్ ఐటీ హైదరాబాద్ క్యాంపస్‌లోని ఓ మెస్‌లో వడ్డించిన చికెన్ బిర్యానీలో కప్ప కనిపించడంతో విద్యార్థులు కంగుతిన్నారు. గచ్చిబౌలిలోని ట్రిపుల్‌ఐటీ-హైదరాబాద్ క్యాంపస్‌లో విద్యార్థులకు వేర్వేరు మెస్‌లున్నాయి. ఈనెల 16న మధ్యాహ్నం కదంబ మెస్‌లో భోజనం చేస్తుండగా ఓ విద్యార్థికి వడ్డించిన చికెన్ బిర్యానీలో కప్ప కనిపించింది. విద్యార్థులు ఒక్కసారిగా కంగుతిన్నారు. వెంటనే మెస్ సిబ్బందికి, ఇన్‌ఛార్జికి ఫిర్యాదుచేశారు. అప్రమత్తమైన సిబ్బంది ఆ బిర్యానీతోపాటు ఇతర ఆహార పదార్థాలను బయటపడేశారు. మెస్‌లో శుభ్రత పాటించడం లేదనీ.. ఆహారంలో పురుగులు, కప్పలు వస్తున్నాయని, సంబంధితులపై చర్యలు తీసుకోవాలని విద్యార్థులు డిమాండ్‌చేశారు. చికెన్ బిర్యానీలో కప్ప ఫొటోలను విద్యార్థులు ఎక్స్ వేదికగా పంచుకోగా అది నెట్టింట వైరల్‌గా మారింది. ట్రిపుల్ ఐటీ వర్గాలను వివరణకోరగా.. 'విద్యార్థుల భోజనంలో చనిపోయిన కప్ప కనిపించిన ఘటనపై విచారణ కొనసాగుతోంది. తప్పు ఎక్కడో జరిగిందో తెలుసుకుని తగిన చర్యలు తీసుకుంటాం' అన్నారు. ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా నిరంతర పర్యవేక్షణ చేస్తామన్నారు. దీని కోసం ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.

'పబ్‌ని డ్యాన్స్‌బార్‌గా మార్చారు'

జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: బంజారాహిల్స్‌లోని టాస్ పబ్‌లో రూ.2.50లక్షల విలువైన మద్యం స్వాధీనంచేసుకున్నామని, డ్యాన్స్ బార్‌గా మార్చిన నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని టాస్క్‌ఫోర్స్ డీసీపీ సుధీంద్ర ఓ ప్రకటనలో తెలిపారు. అశ్లీల నృత్యాలతో అధిక బిల్లుల వసూలు ప్రత్యేకంగా మహిళలను, యువతులను నియమించుకున్న పబ్‌పై శుక్రవారం అర్ధరాత్రి తర్వాత బంజారాహిల్స్ పోలీసులు, పశ్చిమ మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడిచేసిన విషయం విదితమే. ఈ దాడుల్లో 149 మందిని అదుపులోకి తీసుకున్నారు. పబ్ యాజమాన్యం ఏర్పాటు చేసిన 42 మంది మహిళలు, ఏడుగురు నిర్వాహకులు, 98 మంది కస్టమర్లతోపాటు ఇద్దరు యజమానులు వీరిలో ఉన్నారు. నిబంధనలకు విరుద్ధంగా డీజే శబ్దాలతోపాటు, డిస్కో లైటింగ్‌లు, మహిళలతో నృత్యాలు చేయించి, అధికంగా మద్యం సేవించేలా మహిళలతో ప్రోత్సహించినట్లు గుర్తించామన్నారు. పబ్ నిర్వాహకులకు అవసరమైన లైసెన్స్ లేదని, ప్రవేశ రుసుంతో పాటు రూ.500 మద్యానికి ప్రత్యేకంగా వసూలు చేస్తున్నారని వెల్లడించారు. పబ్‌లో డీజే సిస్టం, నగదు, స్వైపింగ్ యంత్రాలు, చరవాణులు సైతం స్వాధీనం చేసుకున్నట్టు డీసీపీ పేర్కొన్నారు. టాస్క్‌ఫోర్స్, బంజారాహిల్స్ పోలీసులను ఆయన అభినందించారు.

దీప స్తంభాలు.. సప్త స్వరాలు!



ఒకవైపు నుంచి చూస్తే ఏదో లైటు స్తంభం అనుకునేలా ఉన్నా, మరోవైపు నుంచి చూస్తే సంగీత పరికరాలను వాయిస్తున్న మనుషుల మాదిరిగా కనిపించేలా జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వద్ద ట్రాఫిక్ ఐలాండ్‌లో జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో సుందరీకరణ చేశారిలా. ఈ స్తంభాలు చూపరులను ఆకట్టుకుంటున్నాయి.

తవ్వేశారు.. నిత్యం తిప్పలేనా!



టోలీచౌకి నదీంకాలనీలో నాలా విస్తరణకు రోడ్డు తవ్వేసి రేకులు అడ్డుపెట్టారు గుత్తేదారు. ఈ దారిలో వెళ్లే పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలో ఇదే మలుపులో తవ్వి ఏడాది పాటు ఉంచారని, అది పూర్తికాగానే ఇలా పక్కనే తవ్వేశారని కాలనీవాసులు వాపోతున్నారు.

మెట్రో స్టేషన్లలోనూ నాసిరకం ఆహారమే

తనిఖీల్లో గుర్తించిన టాస్క్‌ఫోర్స్ అధికారులు

ఈనాడు, హైదరాబాద్: మెట్రో రైలుస్టేషన్లలోనూ పలు హోటళ్లు నాసిరకం ఆహారాన్ని విక్రయిస్తున్నాయి. తాజాగా నిర్వహించిన తనిఖీల్లో లోపాలను గుర్తించామంటూ రాష్ట్ర టాస్క్‌ఫోర్స్ బృందం ఆదివారం 'ఎక్స్' వేదికగా ప్రకటించింది. ప్యారడైజ్ స్టేషన్‌లోని శావా శాందార్ షవర్మ కేంద్రాన్ని లైసెన్సు లేకుండా నిర్వహిస్తున్నారని అధికారులు తెలిపారు. సికింద్రాబాద్ ఈస్ట్ మెట్రో స్టేషన్‌లోని సింక్ షవర్స్, సికింద్రాబాద్ వెస్ట్ ఏరియాలోని హాట్ బజార్‌లోనూ నాసిరకం పదార్థాలను గుర్తించామన్నారు. [illegible] కింద సింథటిక్ రంగులు కలిపినట్లు గుర్తించారు. ఆయా కేంద్రాల్లో అపరిశుభ్రత, శాకాహార, మాంసాహార వంటలను కలిపి నిల్వచేయడం, ఇతర లోపాలను వెలుగులోకివచ్చినట్లు టాస్క్‌ఫోర్స్ బృందం వెల్లడించింది.

అన్నయ్య ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ఎండీపై కేసు

జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: అన్నయ్య ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రై. లిమిటెడ్ ఎండీపై బంజారాహిల్స్ ఠాణాలో కేసు నమోదైంది. పోలీసుల వివరాల ప్రకారం.. బంజారాహిల్స్ రోడ్ నం.10లోని హెచ్‌ఎస్ఆర్ హోమ్స్ అనే సంస్థ అబ్దుల్లాపూర్‌మెట్‌లో 34 ఎకరాల స్థలాన్ని విక్రయించింది. 2018లో హెచ్ఎస్ఆర్‌సంస్థ రూ.8,37,95,000 చెల్లించింది. అప్పటినుంచి రిజిస్ట్రేషన్ చేయలేదు. ఈ వ్యవహారంలో అన్నయ్య ఎండీ రాజేశ్వర్‌రావు మరికొందరితో కలిసి మోసానికి పాల్పడ్డారని హెచ్ఎస్ఆర్ డైరెక్టర్ ధీరజ్ ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తున్నారు.

హిందువులపై లాఠీఛార్జి అమానుషం: వీహెచ్‌పీ



మాట్లాడుతున్న పి.బాలస్వామి, చిత్రంలో సునీత, భానుప్రసాద్, సుభాష్‌చందర్

సుల్తాన్‌బజార్, న్యూస్‌టుడే: శాంతియుతంగా నిరసన తెలుపుతున్నవారిపై పోలీసులు లాఠీఛార్జి చేయడం అమానుషమని విశ్వహిందూ పరిషత్(వీహెచ్‌పీ) మండిపడింది. లాఠీఛార్జికి పాల్పడిన పోలీసు అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్‌చేసింది. ఆదివారం కోఠిలోని వీహెచ్‌పీ రాష్ట్రకార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పరిషత్ రాష్ట్ర ప్రచార ప్రముఖ్ పగిడాకుల బాలస్వామి, ఉపాధ్యక్షురాలు సునీత, సహ కార్యదర్శి భానుప్రసాద్, ధర్మ ప్రసార్ రాష్ట్ర ప్రముఖ్ సుభాష్‌చందర్‌లు మాట్లాడుతూ.. ఆలయంలో విగ్రహాన్ని ధ్వంసం చేసిన నిందితుడితో పాటు ఓహోటల్‌లో ఉగ్రవాద శిక్షణపొందిన 150 మందిని గుర్తించి శిక్షించాలని డిమాండ్ చేశారు. సోమవారం గవర్నర్, మంత్రి సురేఖతో పాటు డీజీపీకి వినతిపత్రం ఇస్తామన్నారు.

విగ్రహం ధ్వంసం కేసులో ఇద్దరి అరెస్ట్

◆ సికింద్రాబాద్ బంద్‌లో విధ్వంసంపై ఐదు కేసులు ◆ పోలీసుల అదుపులో ఎనిమిది మంది


ఈనాడు, హైదరాబాద్ రెజిమెంటల్‌బజార్, న్యూస్‌టుడే: సికింద్రాబాద్ బంద్ సందర్భంగా పోలీసులపై రాళ్లదాడి, ఆర్టీసీ బస్సులకు నష్టం జరగడానికి కారకులైన వారిని గుర్తిస్తున్నారు. ఈ ఘటనలపై మార్కెట్, గోపాలపురం పోలీసులు 4 కేసులు నమోదు చేసి 8మందిని అదుపులోకి తీసుకున్నారు. ఈనెల 14న కుమ్మరిగూడలోని ఆలయంలో విగ్రహాన్ని ముంబయికి చెందిన సల్మాన్ ధ్వంసం చేసిన సంగతి తెలిసిందే. సల్మాన్ ఈనెల 6న సికింద్రాబాద్ మెట్రో పోలీస్ హోటల్‌లో ఇంగ్లిష్ హౌస్ అకాడమీ పేరిట ముంబయికి చెందిన మున్వర్‌జామా నిర్వహిస్తున్న వ్యక్తిత్వవికాస శిక్షణలో పాల్గొనేందుకు వచ్చాడు. అక్కడి తరగతుల్లో విద్వేషపూరిత ప్రసంగాలతో ప్రభావితమైన సల్మాన్ 14న విగ్రహం ధ్వంసం చేసినట్టు గుర్తించిన గోపాలపురం పోలీసులు వ్యక్తిత్వ వికాస నిపుణుడు మున్వర్‌జామా, హోటల్ యజమాని రషీద్, మేనేజర్ రహ్మాన్ అహ్మద్‌పై కేసు నమోదు చేశారు. రషీద్, రహ్మాన్‌లను అరెస్టు చేశారు. ప్రధాన నిందితుడు మున్వర్‌జామాను పట్టుకునేందుకు పోలీసు ప్రత్యేక బృందాలు గాలింపు చేపట్టాయి. పలు నగరాలు, పట్టణాల్లో ఐదేళ్లుగా ఇతడు తరగతులు నిర్వహిస్తున్నట్టు పోలీసులు గుర్తించారు.

బయటివ్యక్తులెవరు.. అనుమతి లేకుండానే బంద్ నిర్వహించినట్టు ఉత్తరమండలం డీసీపీ సాధన రష్మిపెరుమాళ్ తెలిపారు. రాళ్లదాడిలో మూడు ఆర్టీసీ బస్సుల అద్దాలు పగిలినట్టు డ్రైవర్లు ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసులు నమోదు చేశారు. రాళ్లు రువ్వినవారి వివరాలను సేకరిస్తున్నారు. బయటి నుంచి వచ్చినవారే రెచ్చగొట్టి దాడులకు పురిగొల్పినట్టు భావిస్తున్నారు.

వదంతులను నమ్మొద్దు: సీపీ

పోలీసులపై చేసిన దాడికి ప్రతిగానే పోలీసులు లాఠీకి పని చెప్పాల్సి వచ్చిందని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ ఆదివారం ఎక్స్‌లో వెల్లడించారు. గుడిలో విగ్రహం ధ్వంసం అంశంలో శాంతియుతంగా నిరసన చేస్తున్నవారిపై పోలీసులు లాఠీ ఛార్జీ చేశారంటూ వస్తున్న వదంతులను నమ్మొద్దంటూ.. సంబంధిత వీడియోలను ఆయన పోస్ట్ చేశారు. నిజ నిర్ధారణ చేసుకోకుండా పుకార్లను నమ్మొద్దన్నారు.

వరద బాధితులకు మైత్రీ మూవీస్ రూ.25 లక్షల విరాళం



సీఎం చంద్రబాబుకు చెక్కు అందజేస్తున్న మైత్రీ మూవీస్ నిర్మాణ సంస్థ అధినేత ఎర్నేని నవీన్

ఈనాడు డిజిటల్, అమరావతి: వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి చంద్రబాబుకు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మైత్రీ మూవీస్ నిర్మాణ సంస్థ అధినేత ఎర్నేని నవీన్ రూ.25 లక్షల చెక్కుని ఆదివారం అందజేశారు. డాక్టర్ సోమరాజు రూ.5 లక్షల విరాళం చెక్కుని చంద్రబాబుకు ఇచ్చారు. ఈ సందర్భంగా వారికి చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు.

తపాలా సిబ్బంది అంకిత భావంతో పని చేయాలి



మాట్లాడుతున్న విద్యాసాగర్‌రెడ్డి

బాగ్‌లింగంపల్లి, న్యూస్‌టుడే: తపాలా సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ పి.విద్యాసాగర్‌రెడ్డి అన్నారు. ఆదివారం సుందరయ్య కళానిలయంలో నేషనల్ యూనియన్ ఆఫ్ పోస్టల్ ఎంప్లాయిస్ పోస్ట్‌మెన్ అండ్ ఎంటీఎస్ జీడీఎస్ నాలుగో ద్వైవార్షిక సభ జరిగింది. ముఖ్యఅతిథిగా ఆయన మాట్లాడుతూ.. పోస్ట్‌మెన్‌ల సేవలను కొనియాడారు. సీనియర్ అధికారులు శివాజీ, రామకృష్ణ, హైమవతి, తపాలా తెలంగాణ సర్కిల్ అధ్యక్షుడు ఖలీల్, సర్కిల్ సెక్రటరీ ఎం.కృష్ణ, చైర్మన్ సీహెచ్ నర్సింహారెడ్డి, ఉప చైర్మన్ హనుమంతరావు, కార్యదర్శి ఎస్.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

టీహబ్ రోడ్లపై బైకులతో విన్యాసాలు

పది మంది ద్విచక్రవాహనదారులపై కేసు

రాయదుర్గం, న్యూస్‌టుడే: రాయదుర్గం హైదరాబాద్ నాలెడ్జ్ సిటీ, టీహబ్ రోడ్లపై ద్విచక్రవాహనాలతో విన్యాసాలు చేస్తూ హడలెత్తించిన పది మంది ద్విచక్రవాహనదారులను రాయదుర్గం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేశారు. శనివారం అర్ధరాత్రి వివిధ ప్రాంతాలకు చెందిన యువకులు బైక్‌లపై చేరుకున్నారు. అక్కడి రోడ్లపై బైకులను గిరగిరా తిప్పడం, వేగంగా నడిపిస్తూ చక్రాలను ఎత్తడం, వేగంగా వెళ్తూ స్టాండ్‌లను నేలకు రాస్తూ నిప్పురవ్వలు సృష్టించడం వంటివి చేశారు. పోలీసులు వారిని వెంబడించి పట్టుకున్నారు. రెండు నెలల క్రితం కూడా ఇలానే విన్యాసాలు చేయటంతో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాశ్ మహంతి తీవ్రంగా పరిగణించారు. పోకిరీలను నిలువరించాలని ఆదేశించారు. పోలీసులు పటిష్ఠ చర్యలు తీసుకోవడంతో కొంతకాలం వీటికి అడ్డుకట్టపడింది. శనివారం రాత్రి తిరిగి స్టంట్స్ మొదలుకావడంతో చర్యలకు ఉపక్రమించారు. విన్యాసాలు చేస్తే చర్యలు తప్పవని, కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని ఇన్‌స్పెక్టర్ వెంకన్న స్పష్టం చేశారు.

సైక్లింగ్‌లో రాష్ట్ర స్థాయికి క్రీడాకారుల ఎంపిక



క్రీడాకారులను అభినందిస్తున్న ఎస్సై లక్ష్మణ్, వీఏం హోం పాఠశాల సూపరింటెండెంట్ లక్ష్మీపార్వతి

సరూర్‌నగర్, న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం సరూర్‌నగర్ వీఎం హోం పాఠశాలలో బాలబాలికలకు జిల్లా స్థాయి రోడ్ సైక్లింగ్ పోటీలు జరిగాయి. వివిధ ప్రాంతాల నుంచి సుమారు 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయికి ఎంపిక చేశారు. ముగింపు కార్యక్రమానికి సరూర్‌నగర్ ఎస్సై లక్ష్మణ్, పాఠశాల సూపరింటెండెంట్ లక్ష్మీపార్వతి పాల్గొని క్రీడాకారులను అభినందించారు. కార్యక్రమంలో సైక్లింగ్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్, వ్యాయామ ఉపాధ్యాయులు రవి, వైస్ ప్రిన్సిపల్ శివ ప్రసాద్ పాల్గొన్నారు.

ముగిసిన సీఎం కప్ 2024 ర్యాలీ



ర్యాలీని ప్రారంభిస్తున్న శివసేనారెడ్డి, చిత్రంలో మధుయాస్కీ గౌడ్, మల్‌రెడ్డి రాంరెడ్డి

సరూర్‌నగర్, న్యూస్‌టుడే: క్రీడలతోనే అంతర్జాతీయ గుర్తింపు వస్తుందని స్పోర్ట్స్ అండ్ వెల్ఫేర్ ఐజీ రమేష్‌రెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం సీఎం కప్ - 2024 టార్చ్ ర్యాలీ ముగింపు కార్యక్రమం సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగింది. అంతకుముందు ర్యాలీలో పాల్గొన్న క్రీడాకారులకు గాయత్రినగర్, టీకేఆర్ కాలేజీ కమాన్ వద్ద రంగారెడ్డి జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ఛైర్మన్ కె.శివసేనారెడ్డి, టీపీసీసీ ప్రచార కమిటీ ఛైర్మన్ మధు యాస్కీగౌడ్, రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి స్వాగతం పలికారు. అనంతరం స్టేడియం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామీణ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ చల్లా నరసింహారెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.


రివర్స్ స్కేటింగ్‌లో రికార్డు

ఆకట్టుకున్న బాలిక కూచిపూడి ప్రదర్శన



నారాయణగూడ, న్యూస్‌టుడే: ఇరవై అయిదు దేశభక్తి గీతాలు.. నడుముకు 20 కిలోల బరువుతో 25 నిమిషాల పాటు 'రివర్స్‌లో స్కేటింగ్' చేస్తూ.. కూచిపూడి నాట్య ప్రదర్శనిచ్చి 10 ప్రపంచ రికార్డులు సొంతం చేసుకుంది పన్నెండేళ్ల కట్ట **సమన్వితరెడ్డి.** ఆదివారం రాత్రి పొట్టి శ్రీరాములు తెలుగు వర్సిటీలో స్పందన నృత్య కేళి స్కూల్ ఆఫ్ డ్యాన్స్ వ్యవస్థాపకుడు డా.నామని రవికుమార్ ఆధ్వర్యంలో పది ప్రపంచ రికార్డుల ప్రతినిధి డా.లయన్.కె.వి.రమణారావు పర్యవేక్షణలో ఈ ప్రయత్నం విజయవంతమైంది. సమన్వితరెడ్డి చేతిలో దీపాలు పట్టుకొని, 25 నిమిషాల పాటు నిర్విఘ్నంగా ప్రదర్శనిచ్చింది. ఈ సందర్భంగా కె.వి.రమణారావు, విశ్వగురు వరల్డ్ వ్యవస్థాపకుడు డా.ఎస్.రాంబాబులతో కలిసి రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ కోలేటి దామోదర్‌గుప్తా పది రికార్డుల ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో విద్యావేత్త డా.అస్మా షాహెదా, స్పందన ఛారిటబుల్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి డా.కుప్ప శ్రీకాంత్‌గౌడ్, దైవజ్ఞశర్మ, మాతృదేవోభవ అన్నదానాశ్రమం వ్యవస్థాపకుడు గట్టు గిరి అభినందించారు. దర్శకుడు ఆడ్ల సతీష్‌కుమార్ వ్యాఖ్యానం చేశారు.

రైతులను నిండా ముంచిన కాంగ్రెస్ సర్కారు: భారాస



షాద్‌నగర్ ధర్నాలో మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

షాద్‌నగర్, చేవెళ్ల, మొయినాబాద్, షాబాద్, కొత్తూరు, కేశంపేట, కొందుర్గు, జిల్లేడుచౌదరిగూడెం: ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నమ్మి ఓటు వేసిన ప్రజలను, రైతులను కాంగ్రెస్ పార్టీ నిండా ముంచిందని భారాస నాయకులు అన్నారు. ఖరీఫ్ సీజన్ ముగుస్తున్నా రైతు భరోసా ఇవ్వకపోవడాన్ని నిరసిస్తూ భారాస రాష్ట్ర పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు ఆదివారం షాద్‌నగర్, చేవెళ్ల నియోజకవర్గాల్లోని పలుచోట్ల నిరసన, ధర్నా, రాస్తారోకో కార్యక్రమాలు చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమచేసే వరకు భారాస పోరాడుతోందన్నారు. ఆయా చోట్ల భారాస నాయకులను పోలీసులు అరెస్టు చేసి ఠాణాలకు తరలించారు. షాద్‌నగర్‌లో నిర్వహించిన ఆందోళనలో మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్సీ ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, మున్సిపల్ ఛైర్మన్ నరేందర్, చేవెళ్లలో చేపట్టిన నిరసనలో రంగారెడ్డి జిల్లా డీసీఎంఎస్ ఛైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, దేశమళ్ల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. షాబాద్‌లో చేపట్టిన ఆందోళనలో పార్టీ సీనియర్ నాయకుడు కార్తీక్‌రెడ్డి, అవినాష్, మొయినాబాద్‌లో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో కొంపల్లి అనంతరెడ్డి, కె.నర్సింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



షాబాద్‌లో కార్తీక్ రెడ్డిని అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు



కొత్తూరు ఠాణా వద్ద నిరసన తెలుపుతున్న నేతలు



చేవెళ్లలో బీజాపూర్ రహదారిపై బైఠాయించిన భారాస శ్రేణులు



చౌదరిగూడెంలో రోడ్డుపై ఆందోళన చేస్తున్న నాయకులు

విద్యార్థుల హక్కుల సాధనకు పీడీఎస్‌యూ కృషి



మాట్లాడుతున్న పీవోడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి గీత

చేవెళ్ల: విద్యార్థుల హక్కుల కోసం పీడీఎస్‌యూ పోరాడుతుందని పీవోడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి గీత తెలిపారు. పీడీఎస్‌యూ విద్యార్థి సంఘం ఏర్పడి 50 వసంతాలు పూర్తవుతున్న సందర్భంగా ఈ నెల 24న ఉస్మానియా యూనివర్సిటీలోని ఠాగూర్ ఆడిటోరియంలో అర్ధ శతాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆదివారం చేవెళ్లలో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సన్నాహక సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థుల పక్షాన ఉంటూనే విద్య ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుతున్నట్లు గుర్తు చేశారు. పీడీఎస్‌యూ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లవుతున్నా అసమానతలు తొలగిపోలేదన్నారు. పేదలకు విద్య, వైద్యం, ఉపాధి వంటి హక్కులు కల్పించడంలో పాలకులు విఫలమయ్యారని దుయ్యబట్టారు. కార్యక్రమంలో శ్రీకాంత్, జైపాల్, అశోక్, సురేష్, ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.

మురుడేశ్వర్ రైలును షాద్‌నగర్‌లో ఆపాలని విజ్ఞప్తి

షాద్‌నగర్: కాచిగూడ నుంచి కర్ణాటకలోని మురుడేశ్వర్‌కు బుధ, శుక్రవారాల్లో వెళ్లే రైలును షాద్‌నగర్‌లో ఆపాలని కౌన్సిలర్ రెటికల్ నందీశ్వర్, మళనాడు అసోసియేషన్ సభ్యులు కేంద్ర రైల్వేబోర్డు సభ్యుడు డా.చంద్రశేఖర్‌ను కోరారు. ఈ మేరకు వారు ఆదివారం ఆయన్ను పట్టణంలో కలిసి వినతిపత్రం అందజేశారు. పారిశ్రామిక ప్రాంతం కావడంతో వివిధ రాష్ట్రాల ఉద్యోగులు ఇక్కడున్నారని, యాత్రికులకు కూడా ఇది ఎంతో సౌలభ్యంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు సీమకుట్టి, కార్యదర్శి జాన్‌జాకబ్, ఛైర్మన్ రజన్ అబ్రహం, రవినాయర్, జగదీష్, శశినందన్, కుషన్, రాజేష్ పాల్గొన్నారు.

చికెన్ ధరలు

ఫాంరేటు	120-00	డ్రెస్డ్	206-00
రిటైల్	142-00	స్కిన్‌లెస్	234-00

(c) eenadu

మహేశ్వరం

•మహేశ్వరం •ఇబ్రహీంపట్నం •కల్వకుర్తి

చికెన్ ధరలు

ఫారంకు	120–00
రిటైల్	142–00
డ్రెస్డ్	206–00
స్కిన్‌లెస్	234–00

కన్యకాపరమేశ్వరి విగ్రహ ప్రతిష్ఠ

యాచారం, న్యూస్‌టుడే: నందివనపర్తిలో కన్యకాపరమేశ్వరి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం మహర్షి రమణానంద స్వామి నిర్వహించారు. అనంతరం హోమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్ ఎం.కోదండరెడ్డి, సావిత్రమ్మ దంపతులు, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, బీఎన్‌రెడ్డి ట్రస్టు ఛైర్మన్ బిల్ల కంటి చంద్రశేఖర్‌రెడ్డి, సంఘం నాయకులు కొండూరి రామనాథం, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.


నందివనపర్తిలో అమ్మవారు



సభలో ఎం.కోదండరెడ్డి సావిత్రమ్మ దంపతులు, రాచర్ల వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు

గోదాంను ఉపయోగంలోకి తీసుకురండి

మంచాల, న్యూస్‌టుడే: మంచాల మండల కేంద్రంలో రూ.1.50 కోట్లతో నిర్మించిన గోదాంను వాడుకోవాలని భారతీయ కిసాన్ సంఘ్ అధ్యక్షుడు ఎడువ రాంరెడ్డి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రైతులు, నాయకులు పాల్గొన్నారు.

కాలినడకన శబరిమలకు స్వాముల పయనం

ఇబ్రహీంపట్నం: ఆదివారం ఇబ్రహీంపట్నం నుంచి ముగ్గురు అయ్యప్ప భక్తులు శబరిమలకు కాలినడకన బయలుదేరారు. ఇబ్రహీంపట్నంలో అయ్యప్పస్వామి దేవాలయంలో పూజలు చేసి గురుస్వామి అజయ్ ఆధ్వర్యంలో శ్రీనివాస్, శివసాగర్, యాదగిరి శబరిమల వెళ్లారు.

విద్యుత్ సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి

చీదేడ్(మంచాల): చీదేడ్ గ్రామంలో విద్యుత్తు సమస్యలు తీర్చాలని కోరుతూ జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి మొర చరణ్ ఆధ్వర్యంలో రైతులు ఆదివారం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్, వెంకటేష్, వెంకయ్య, బాలయ్య, శంకరయ్య, నర్సింహ్మ, రామకృష్ణ పాల్గొన్నారు.

సుస్థిర అభివృద్ధికి మహాత్ముడి మార్గమే శరణ్యం

పెద్దఅంబర్‌పేట్, న్యూస్‌టుడే: గాంధీ గ్లోబల్ ఫ్యామిలీలో కోటి సభ్యత్వాలతో రాష్ట్ర సుస్థిర అభివృద్ధికి కృషి చేస్తామని సంస్థ ఛైర్మన్ గున్నా రాజేందర్‌రెడ్డి అన్నారు. కుంట్లూరులోని గాంధీ గ్లోబల్ కళాశాల ప్రాంగణంలో ముఖ్యప్రతినిధుల సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని 12వేల మంది ప్రతినిధులతో స్వచ్ఛందంగా సేవలందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్‌రెడ్డి, పొట్లపల్లి గిరిధర్‌గౌడ్, ఎంవీ. గోనారెడ్డి, కేబీవీ కృష్ణారావు, మెరుగు మధు, నాగమణి పాల్గొన్నారు.

ముమ్మరంగా భాజపా సభ్యత్వ నమోదు

అబ్దుల్లాపూర్‌మెట్, న్యూస్‌టుడే: గ్రామాల్లో ముమ్మరంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొత్త అశోక్‌గౌడ్ పేర్కొన్నారు. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం చిన్నరావిరాల గ్రామంలో ఆదివారం పార్టీ మండల అధ్యక్షుడు బండిగారి విష్ణుగౌడ్, నాయకులు గోమారపు కొండల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని అశోక్‌గౌడ్ ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు పాపయ్యగౌడ్, నర్సింహారెడ్డి, సత్యనారాయణగౌడ్, శ్రవణ్, సురేష్, యాదగిరి, సాయి, మధు, అనంతరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, ప్రేమ్ పాల్గొన్నారు.


చిన్నరావిరాలలో సభ్యత్వ నమోదును ప్రారంభిస్తున్న పార్టీ నేత కొత్త అశోక్‌గౌడ్

గ్రూప్-1 పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే: సోమవారం జరిగే గ్రూప్-1 పరీక్షలకు అన్ని ఏర్పాటు చేసినట్లు ఎస్‌ఓటీ డీసీపీ మురళీధర్, అదనపు డీసీపీ సత్యనారాయణ చెప్పారు. ఆదివారం ఇబ్రహీంపట్నంలో పలు కళాశాలల్లో పరీక్షలు జరిగే కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఏర్పాట్లను ఆరా తీశారు. సీవీఆర్, శ్రీఇందు, శ్రీదత్త, గురునానక్ కళాశాలల్లో మొత్తం 4024 మంది పరీక్షలు ఇక్కడ రాయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఏసీపీ రాజు, సీఐ సత్యనారాయణ, ఎస్ఐ రామకృష్ణ పాల్గొన్నారు.


ఇబ్రహీంపట్నంలో వీసీ కోహ్లీతో మాట్లాడుతున్న ఎస్‌ఓటీ డీసీపీ మురళీధర్, అదనపు డీసీపీ సత్యనారాయణ, ఏసీపీ రాజు తదితరులు

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



యాచారం, న్యూస్‌టుడే: మేడిపల్లి నక్కర్త జడ్పీ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం యాచారంలో జరిగింది. 1996-97లో పదో తరగతి పూర్తి చేసిన వీరంతా ఆదివారం ఆటపాటలతో ఆనందంగా గడిపారు. నాటి ఉపాధ్యాయులు జంగయ్య, జనార్దన్‌రెడ్డి, మాధవీలత తదితరులను సన్మానించారు.

భాజపా మత రాజకీయాలు చేస్తోంది: సీపీఎం

యాచారం: భాజపా మత రాజకీయం చేస్తూ దేశంలో ప్రజల మధ్య చిచ్చు పెడుతోందని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మధుసూదన్‌రెడ్డి ఆరోపించారు. యాచారం మండలం మంతన్‌గౌరెల్లిలో ఆదివారం నిర్వహించిన సీపీఎం సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఎం మండల కార్యదర్శి ఆలంపల్లి నర్సింహ, నాయకులు చందునాయక్, తావూనాయక్, జంగయ్య, రవికుమార్ తదితరులు మాట్లాడారు.


సమావేశంలో పాల్గొన్న నాయకులు

తుర్కయంజాల్ పురపాలిక, న్యూస్‌టుడే: రాగన్నగూడలోని జిల్లా కార్యాలయంలో సీపీఎం సమావేశం నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై సీపీఎం నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పోరాడాలని పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పగడాల యాదయ్య అన్నారు. తుర్కయంజాల్ శాఖ కార్యదర్శిగా అరుణ్ కుమార్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు డి.కిషన్, సత్యనారాయణ, శంకర్, ఆశీర్వాదం, వెంకట కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం కందుకూరు గ్రామ కార్యదర్శిగా బాల్‌రాజ్



కందుకూరు, న్యూస్‌టుడే: సీపీఎం కందుకూరు గ్రామ శాఖ కార్యదర్శిగా బుట్టి బాల్‌రాజ్ ఎన్నికయ్యారు. ఆదివారం కందుకూరులో పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో బాల్‌రాజ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నేదునూరు గ్రామ కార్యదర్శిగా మిద్దె యాదయ్య ఎన్నికయ్యారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు రాంచందర్, కృష్ణమూర్తి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.


















(c) eenadu

మహేశ్వరం

• మహేశ్వరం • ఇబ్రహీంపట్నం • కల్వకుర్తి

గ్రామాభివృద్ధికి నిధులు ఇవ్వండి

తలకొండపల్లి, న్యూస్‌టుడే: తలకొండపల్లి మండలం చుక్కాపూర్ గ్రామాభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతూ ఆదివారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి కాంగ్రెస్ నాయకులు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ యాదయ్య, వెంకట్‌రెడ్డి, రాజలింగం, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.


కసిరెడ్డికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

మహేశ్వరం, న్యూస్‌టుడే: విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ చాటాలని వ్యాయామ ఉపాధ్యాయ రాష్ట్ర అధ్యక్షుడు రాఘవరెడ్డి అన్నారు. తుక్కుగూడ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో అండర్-14, అండర్-17 జిల్లా స్థాయి ఖోఖో ఎంపిక పోటీలను ఆదివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడాకారులను రాఘవరెడ్డి పరిచయం చేసుకుని పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంఈవో కస్నానాయక్, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి దిల్లీ రవి, ప్రధానోపాధ్యాయుడు రాములు, ఛైర్‌పర్సన్ బరిగెల హేమలత, కౌన్సిలర్లు రాజు, నాయకులు పాల్గొన్నారు.

విజేతలు వీరే... అండర్-17 ఖోఖో బాలుర విభాగంలో కడ్తాల్, ఇబ్రహీంపట్నం, బాలికల విభాగంలో సరూర్‌నగర్, శంకర్‌పల్లి. ◆ అండర్-14 ఖోఖో బాలుర విభాగంలో కడ్తాల్, ఇబ్రహీంపట్నం, బాలికల విభాగంలో కడ్తాల్, సరూర్‌నగర్‌లకు చెందిన బాలబాలికలు ఎంపికయ్యారు. వీరికి బహుమతులు అందజేసినట్లు జోనల్ కార్యదర్శి రవి తెలిపారు.


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న రాఘవరెడ్డి తదితరులు

సైక్లింగ్‌లో రాష్ట్ర స్థాయికి పలువురి ఎంపిక

సరూర్‌నగర్, న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం సరూర్‌నగర్ వీఎం హోం పాఠశాలలో బాలబాలికలకు జిల్లాస్థాయి రోడ్ సైక్లింగ్ పోటీలు జరిగాయి. వివిధ ప్రాంతాల నుంచి సుమారు 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయికి ఎంపిక చేశారు. ముగింపు కార్యక్రమానికి సరూర్‌నగర్ ఎస్సై లక్ష్మణ్, పాఠశాల సూపరింటెండెంట్ లక్ష్మీపార్వతి పాల్గొని క్రీడాకారులను అభినందించారు. కార్యక్రమంలో సైక్లింగ్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్, వ్యాయామ ఉపాధ్యాయులు రవి, వైస్ ప్రిన్సిపల్ శివ ప్రసాద్ పాల్గొన్నారు.


క్రీడాకారులను అభినందిస్తున్న ఎస్సై లక్ష్మణ్, వీఎం హోం పాఠశాల సూపరింటెండెంట్ లక్ష్మీపార్వతి

క్రీడలతో అంతర్జాతీయ గుర్తింపు

ముగిసిన సీఎం కప్ 2024 టార్చ్ ర్యాలీ

సరూర్‌నగర్: క్రీడలతోనే అంతర్జాతీయ గుర్తింపు వస్తుందని స్పోర్ట్స్ అండ్ వెల్ఫేర్ ఐజీ రమేష్‌రెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం సీఎం కప్ - 2024 టార్చ్ ర్యాలీ ముగింపు కార్యక్రమం సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగింది. అంతకుముందు ర్యాలీలో పాల్గొన్న క్రీడాకారులకు గాయత్రినగర్, టీకేఆర్ కాలేజీ కమాన్ వద్ద రంగారెడ్డి జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ఛైర్మన్ కె.శివసేనారెడ్డి, టీపీసీసీ ప్రచార కమిటీ ఛైర్మన్ మధు యాష్కీగౌడ్, రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి స్వాగతం పలికారు. అనంతరం స్టేడియం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రతిభ గల క్రీడాకారులను వెలికి తీసేందుకు సీఎం కప్పు చక్కటి వేదిక అవుతుందన్నారు. శివసేనారెడ్డి మాట్లాడుతూ.. ఒలంపిక్ క్రీడా పోటీలలో తెలంగాణ నుంచి పథకం తెచ్చేందుకు ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. గ్రామీణ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ చల్లా నరసింహారెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.



ర్యాలీలో శివసేనారెడ్డి, మధుయాష్కి, మల్‌రెడ్డి రాంరెడ్డి

వీధి దీపాలకు విరాళం

తలకొండపల్లి, న్యూస్‌టుడే: దేవునిపడకల్ గ్రామంలో వాలీబాల్ యూత్ అధ్యక్షుడు కె.మల్లేశ్ సాయంతో ఆదివారం వీధి దీపాలను ఏర్పాటు చేశారు. 50 స్తంభాలకు లైట్లు లేకపోవడంతో కె.మల్లేశ్.. రూ.60 వేలు అందజేశారు. యువకుడిని గ్రామస్థులు అభినందించారు.

రహదారికి మరమ్మతులు చేయండి

బాలాపూర్, న్యూస్‌టుడే: అల్మాస్‌గూడ 24వ డివిజన్ విశాఖనగర్ కాలనీ నుంచి 26వ డివిజన్ శివాలయం వరకు ఉన్న రోడ్డు అధ్వానంగా ఉంది. దీనిని బాగు చేయాలని కాంగ్రెస్ నాయకుడు నవారు మల్లారెడ్డి.. మేయర్ పారిజాతకు వివరించారు. ఈ మేరకు ఆదివారం ఆయన కాలనీ వాసులతో కలిసి ఆమెకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మోహన్‌నాయక్, వెంకటేశ్వరచారి, ఈరులాల్ నాయక్, శశికాంత్, పాండుగనాయక్, బల్వంత్‌రెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.


బాలాపూర్‌లో మేయర్ పారిజాతకు వినతి పత్రం అందజేస్తున్న మల్లారెడ్డి తదితరులు

ఎంఎల్ఆర్‌కాలనీ కార్యవర్గం ఎన్నిక

మీర్‌పేట: మీర్‌పేట కార్పొరేషన్‌లోని ఎంఎల్ఆర్ కాలనీ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా ఆర్.నరేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జి.శ్రీకాంత్‌రెడ్డి, కోశాధికారిగా పి.సుకుమార్‌ను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. కార్యవర్గ సభ్యులుగా ఎన్.పరమేష్, బి.కె.శ్రీనివాస్, రాజుగౌడ్, హనుమేష్, సురేష్, రమా, నీలిమ, హారికను ఎన్నుకున్నట్లు స్థానిక కార్పొరేటర్ ఎడ్ల మల్లేష్ ముదిరాజ్ తెలిపారు.


నూతన కమిటీ ప్రతినిధులు


ఇబ్రహీంపట్నంలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న భారాస నాయకులు


మహేశ్వరంలో నిరసన

రైతులను మోసం చేసిన కాంగ్రెస్: భారాస

మహేశ్వరం, న్యూస్‌టుడే: అన్నదాతలను మోసం చేసిన ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని భారాస నాయకులు లక్ష్మయ్య యాదవ్, పాండు యాదవ్, అంబయ్య యాదవ్ పేర్కొన్నారు. తుక్కుగూడలో నిరసన తెలిపారు. సీఎం దిష్టిబొమ్మ దహనం చేయకుండా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో కార్యకర్తలకు పోలీసులకు తోపులాట చోటు చేసుకుంది. రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే: రైతుబంధు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. . రైతులను మోసం చేశారని భారాస జిల్లా అధ్యక్షుడు, ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. భారాస నాయకులు ఆదివారం ఇబ్రహీంపట్నం సాగర్ రహదారిపై సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు.

ఆమనగల్లు, కడ్తాల్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలు చేయటంలో పూర్తిగా విఫలమైందని కడ్తాల్ మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రైతుబంధు డబ్బులు ఇవ్వాలని, పూర్తిస్థాయిలో రైతు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. భారాస ఆధ్వర్యంలో ఆదివారం ఆమనగల్లు, కడ్తాల్‌ల్లో భారాస నాయకులు ధర్నా చేపట్టారు. సీఎం దిష్టిబొమ్మ దహనం చేసి, అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆమనగల్లు మాజీ జడ్పీటీసీ అనురాధ, భారాస నాయకులు పాల్గొన్నారు.

తలకొండపల్లి, న్యూస్‌టుడే: తలకొండపల్లి మండల కేంద్రంలో ఆదివారం భారాస నాయకులు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని నాయకులు ఆందోళన చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో భారాస మండల అధ్యక్షుడు కె.శంకర్, మాజీ జడ్పీటీసీ నర్సింహ, సింగిల్‌విండో డైరెక్టర్ శేఖర్‌యాదవ్, ముజ్జుబుర్ రెహమన్, పాండు, శ్రీశైలం, శేఖర్, చంద్రయ్య, యాదయ్య, రవి, వెంకటేశ్ పాల్గొన్నారు.

కందుకూరు, న్యూస్‌టుడే: భారాస మండలాధ్యక్షుడు జయేందర్ ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు కందుకూరులో నిరసన తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ సురేందర్‌రెడ్డి, లక్ష్మినర్సింహరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భారాస నేత కుటుంబానికి పార్టీ నేతల వితరణ

తలకొండపల్లి, న్యూస్‌టుడే: తలకొండపల్లి మండలం జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన భారాస నాయకుడు పసుల శివ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. మృతుని కుటుంబాన్ని ఆదివారం మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలంగౌడ్, భారాస నాయకులు పరామర్శించారు. పార్టీ తరఫున రూ.84 వేలు మృతుని కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో మోహన్‌రెడ్డి, అంజిరెడ్డి, అంజయ్‌గౌడ్, తిరుపతి, శేఖర్‌గౌడ్, జైపాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, యాదయ్య, తిరుపతయ్య, మహేశ్, శంకర్ పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి సాయం

మీర్‌పేట, న్యూస్‌టుడే: టీకేఆర్ ఇంజినీరింగ్ కళాశాల సెక్యూరిటీ గార్డు శ్రావణ్‌కుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ నేపథ్యంలో అతని కుటుంబానికి టీకేఆర్ భారతీయ యోగా సంస్థాన్, టీకేఆర్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రూ.44 వేలు, బియ్యం అందజేశారు. కార్యక్రమంలో యోగా శిక్షకులు ధ్యాసాని సుధాకర్‌రెడ్డి, వాకర్ అసోసియేషన్ అధ్యక్షులు నాగేశ్వరరావు, శ్రీనివాస్, కమలాకర్ రావు, నవాజీ, అర్జున్‌రావు, రమేష్, ఇంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

మహేశ్వరం 80085 73290
ఇబ్రహీంపట్నం 80085 73295
ఆమన్‌గల్, కడ్తాల్ 98481 98888
ఉ.10 నుంచి మధ్యాహ్నం 1 గంట మధ్య మాత్రమే

ఆర్కేపురం, న్యూస్‌టుడే: ? టెలిఫోన్ కాలనీలోని బాలల ఆటస్థలం సమీపంలో వ్యర్థాలు వేస్తున్నారు. – **రోజా, టెలిఫోన్ కాలనీ**

✓ పరిశీలించి సమస్య పరిష్కరిస్తాం – సుజాత, సరూర్‌నగర్ డీసీ

భాజపా నేత మృతికి సంతాపం

తుర్కయంజాల్ పురపాలిక, న్యూస్‌టుడే: తుర్కయంజాల్ మున్సిపాలిటీ రాగన్నగూడకు చెందిన భాజపా సీనియర్ నాయకుడు సామ అల్వాల్‌రెడ్డి(51) ఆదివారం మధ్యాహ్నం గుండెపోటుతో మృతి చెందారు. సాయంత్రం జరిగిన అంత్యక్రియల్లో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు. మృతుడి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

పహాడీషరీఫ్, న్యూస్‌టుడే: పహాడీషరీఫ్ ఉమర్ కాలనీలో ఉండే పోస్టల్ ఉద్యోగి హైదర్‌బిన్ అక్బర్(31).. కుటుంబసభ్యులతో ఈనెల 17న బీదర్ వెళ్లారు. ఈనెల 19న తిరిగి రాగా ఇంటి తలుపులు తెరిచి ఉన్నాయి. 7తులాల బంగారు, 35 తులాల వెండి వస్తువులు చోరీకి గురైనట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మత్తు పదార్థాలు విక్రయిస్తున్న ముగ్గురి అరెస్టు

యాచారం: మత్తు పదార్థాలు విక్రయిస్తున్న ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. సీఐ కృష్ణంరాజు కథనం ప్రకారం.. రాజస్థాన్‌కు చెందిన ముగ్గురు వ్యక్తులు రాజేశ్‌కుమార్, దినేష్‌కుమార్, సునీల్‌కుమార్.. నాదర్‌గుల్‌లో నివాసం ఉంటున్నారు. వీరు మీర్‌కాన్‌పేట సమీపంలో కూలీలకు మత్తు పదార్థాలు అమ్ముతుంటే ఎస్సై తేజంరెడ్డి పట్టుకున్నారు. వారి నుంచి 240 గ్రాముల మత్తు పదార్థం(నల్లమందు) స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురిని రిమాండ్‌కు తరలించారు.











(c) eenadu

ఎర్రగడ్డ రైతుబజార్‌లో కూరగాయల ధరలు

అమీర్‌పేట, న్యూస్‌టుడే: **(ఇవి ఆదివారం నాటివి.. కిలోకు రూపాయల్లో)** టమాట 39, నల్ల వంకాయ 35, పొడుగు వంకాయ 28, బెండ 55, పచ్చిమిర్చి 40, బజ్జి మిర్చి 75, క్యాప్సికం 75, పచ్చ కాకర 38, పందిరి బీర 55, క్యాబేజి 26, క్యారెట్ 41, దొండ 28, గుండుబీన్స్ 125, గింజ చిక్కుడు 70, గోకరకాయ 35, కీర 23, దోస 35, బీట్‌రూట్ 33.

పోలీసు అమరవీరులకు జోహార్లు
కీ.శే. K.S.వ్యాస్ I.P.S. కీ.శే. ఉమేష్‌చంద్ర I.P.S. కీ.శే. పరదేశీనాయుడు I.P.S.
ప్రజాస్వామ్య పరిరక్షణ, సమాజ శ్రేయస్సుకై అహర్నిశలు పోరాడి అమరులైన పోలీసు వీరులకివే మా జోహార్లు
RASHMI PERUMAL DCP | V.SHIVA SHANKAR S.I
P.GOPALA KRISHNA MURTHI ACP | A.NAGENDRA BABU S.I
B.LAKSHMI NARAYANA REDDY SHO | D. TULJARAM S.I
SARDAR NAYAK D.I | N.GIRIDHAR S.I
BOWENPALLY POLICE STATION & STAFF
Bowenpally, Secbad 040-27853593
Space Sponsored By
Fusion HYUNDAI
Ravan Ventures Pvt Ltd, Survey No: 33, Opp: MMR Gardens, Bowenpally, Secunderabad
Contact: 80870 04488 www.fusionhyundai.com

సికింద్రాబాద్

• సికింద్రాబాద్ • కంటోన్మెంట్ • సనత్‌నగర్

అల్వాల్ రైతు బజార్‌లో ధరలు..

అల్వాల్: **(ఆదివారం నాటివి..కిలో రూ.లో)** టమాట 39, వంగ 28, బెండ 55, పచ్చిమిర్చి 40, కాలీఫ్లవర్ 23, క్యాబేజీ 35, క్యారెట్ 41, దొండ 28, ఆలు 37, ఉల్లి 44, బీన్స్ 125, గోరుచిక్కుడు 35, చిక్కుడు 70, దోస 35, బీర 55, కాకర 38, చామగడ్డ 45, కీర 45, క్యాప్సికం 75, బీట్‌రూట్ 33, చిలకడదుంప 28, మునగ 75.ఉల్లి 45, ఆలు 37, చామ 45.

పోలీసు అమరవీరుల సంస్మరణ దినం
కీ.శే. K.S వ్యాస్ IPS కీ.శే. ఉమేష్‌చంద్ర IPS కీ.శే. పరదేశీనాయుడు IPS
శాంతి భద్రతల పరిరక్షణలో జీవితాన్ని ఆవిరి చేశారు దేశానికి ఊపిరి పోశారు. విధి నిర్వహణలో వీర మరణం పొందిన పోలీసు ఉన్నతాధికారులకు, సిబ్బందికి ఇవే మా జోహార్లు
సంజీవరెడ్డి నగర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది
పి. వెంకటరమణ ACP S.R.Nagar Division | SRINATH REDDY CI S.R.Nagar Police Station | యం. గోపాల్ DI
సూరజ్ DSI | అజయ్ SI | SRAVANKUMAR Admin | NARSING RAO SI Sector- 4
JAI BRINDA HANUMAN INTEGRATED MARKETING PRIVATE LIMITED
(All financial services available)
3rd floor, Flat No.301, M.H.R.Complex Opp: Himalaya Book House, Near S.R.Nagar Commmunity Hall, Hyderabad- 500038
jbhimmarketing@gmail.com
Contact: 73311 61999, 73311 62999.
BRANCHES
HYDERABAD, VIJAYAWADA, BANGLORE

విగ్రహం ధ్వంసం కేసులో ఇద్దరి అరెస్టు

• సికింద్రాబాద్ బంద్‌లో విధ్వంసంపై ఐదు కేసులు • పోలీసుల అదుపులో ఎనిమిది మంది

ఈనాడు, హైదరాబాద్ రెజిమెంటల్‌బజార్, న్యూస్‌టుడే: సికింద్రాబాద్ కుమ్మరిగూడలోని ముత్యాలమ్మ ఆలయంలో అమ్మవారి విగ్రహం ధ్వంసం కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. శనివారం సికింద్రాబాద్ బంద్ సందర్భంగా పోలీసులపై రాళ్లదాడి, ఆర్టీసీ బస్సులకు నష్టం జరగడానికి కారకులైన వారిని గుర్తిస్తున్నారు. ఈ ఘటనలపై మార్కెట్, గోపాలపురం పోలీసులు 4 కేసులు నమోదు చేసి ఇప్పటివరకు 8 మందిని అదుపులోకి తీసుకున్నారు. ఆందోళనకు సంబంధించి సీసీ టీవీ కెమెరాల ఫుటేజ్, ఫొటోలు, వీడియోల ద్వారా వివరాలు సేకరిస్తున్నారు. ఈ నెల 14న కుమ్మరిగూడలోని ఆలయంలోకి ముంబయికి చెందిన సల్మాన్ అక్రమంగా చొరబడి విగ్రహాన్ని ధ్వంసం చేసిన సంగతి తెలిసిందే. సల్మాన్ ఈ నెల ఒకటిన సికింద్రాబాద్ మెట్రో పోలిస్ హోటల్‌లో ఇంగ్లిష్ హౌస్ ఆఫ్ అకాడమీ పేరిట ముంబయికి


మున్వర్‌జామా

చెందిన మున్వర్‌జామా నిర్వహిస్తున్న వ్యక్తిత్వ వికాస శిక్షణలో పాల్గొనేందుకు వచ్చాడు. అక్కడ విద్వేషపూరిత ప్రసంగాలతో ప్రభావితమై 14న విగ్రహం ధ్వంసం చేసినట్టు గుర్తించిన గోపాలపురం పోలీసులు.. మున్వర్‌జామా, హోటల్ యజమాని రషీద్, మేనేజర్ రహ్మాన్ అహ్మద్‌పై కేసు నమోదు చేశారు. రషీద్, రహ్మాన్ అహ్మద్‌లను అరెస్టు చేశారు. మున్వర్‌జామాను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు గాలింపు చేపట్టాయి.

బయటి వ్యక్తులెవరు: అనుమతిలేకుండానే సికింద్రాబాద్ బంద్ నిర్వహించినట్లు ఉత్తరమండలం డీసీపీ సాధన రష్మి పెరుమాళ్ తెలిపారు. విధ్వంసం సృష్టించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టంచేశారు. శనివారం సాయంత్రం ఆందోళనకారులు చేసిన రాళ్లదాడిలో మియాపూర్, పటాన్‌చెరు, హకీంపేట్‌కు చెందిన మూడు బస్సుల అద్దాలు పగిలినట్టు డ్రైవర్లు ఇచ్చిన ఫిర్యాదుతో మార్కెట్, గోపాలపురం పోలీసులు కేసులు నమోదు చేశారు. రాళ్లు రువ్విన వారి వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు.

ఐదేళ్లుగా తరగతులు: దేశవ్యాప్తంగా పలు నగరాలు, పట్టణాల్లో మున్వర్‌జామా తరగతులు నిర్వహిస్తున్నట్టు పోలీసులు గుర్తించారు. సికింద్రాబాద్ మెట్రోపోలిస్ హోటల్‌లో 2019 నుంచి ఇంగ్లిషు, వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహిస్తున్నాడు. బయటి వ్యక్తులు పెద్దఎత్తున హాజరవుతున్నట్టు హోటల్ మేనేజర్ తమ యజమాని దృష్టికి తీసుకెళ్లినా అద్దె ఎక్కువగా వస్తుందనే ఆశతో విషయాన్ని ఉద్దేశపూర్వకంగానే గోప్యంగా ఉంచినట్లు పోలీసులు నిర్ధారించారు.

బ్రహ్మకుమారీస్ సేవలు అభినందనీయం



కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి తలసాని

కంటోన్మెంట్, న్యూస్‌టుడే: స్వలాభాన్ని ఆశించకుండా అనేక సామాజిక, సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న బ్రహ్మకుమారీస్ సేవలు ఎంతో విలువైనవని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. ఆదివారం మోండా మార్కెట్‌లో ఏర్పాటు చేసిన ఓం శాంతి భవన్‌ను తలసాని ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ. . ఒత్తిడికి గురయ్యేవారు బ్రహ్మకుమారీస్ చేపడుతున్న వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటే ఎంతో ఉపశమనం లభిస్తుందని సూచించారు. మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ... బ్రహ్మకుమారీస్ సేవలు అభినందనీయమని అన్నారు. సంస్థ అదనపు చీఫ్, రాజ్‌యోగిని సంతోష్‌దీదీ, సరోజ, కులదీప్, నితిన్, సత్యనారాయణ, సుహాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయొద్దు: కిషన్‌రెడ్డి



వైద్య శిబిరంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

బౌద్ధనగర్, న్యూస్‌టుడే: బౌద్ధనగర్ డివిజన్ వారాసిగూడలో ఆదివారం భాజపా జిల్లా కార్యదర్శి శ్యామ్‌సుందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురితో మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ..ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. భాజపా జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవిప్రసాద్‌గౌడ్ పాల్గొన్నారు.

క్రీడా ప్రాంగణాలను ప్రైవేటుకు అప్పగించొద్దంటూ నిరసన

అమీర్‌పేట, న్యూస్‌టుడే: అమీర్‌పేట ధరంకరం రోడ్డులోని జీహెచ్‌ఎంసీ గురుగోవింద్‌సింగ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్వహణను ప్రైవేటుకు అప్పగించవద్దంటూ ఆదివారం విద్యార్థులు, వారి తల్లిదండ్రులు స్టేడియం ఆవరణలో నిరసనకు దిగారు. అమీర్‌పేట కార్పొరేటర్ కేతినేని సరళ వారికి మద్దతుగా పాల్గొన్నారు. స్టేడియంలో శిక్షణ పొందుతున్న బాలబాలికలు ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. స్టేడియంలోని స్కేటింగ్ కోర్టులో బైఠాయించారు. కార్పొరేటర్ సరళ మాట్లాడుతూ జీహెచ్‌ఎంసీ క్రీడా ప్రాంగణాల నిర్వహణ ప్రభుత్వానికి బరువై ప్రైవేటుకు అప్పగించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. క్రీడా వసతులు కల్పించి, సమర్థంగా నిర్వహించాల్సింది పోయి ప్రైవేటుకు అప్పగించడం ఏమిటని ప్రశ్నించారు. కోచ్‌లకు వేతనాలుఇవ్వడం లేదని, క్రీడా పరికరాలు అందుబాటులో లేవన్నారు. ప్రైవేటుకు అప్పగిస్తే అడ్డుకుంటామని హెచ్చరించారు.



గురుగోవింద్‌సింగ్ స్టేడియంలో నిరసన వ్యక్తం చేస్తున్న చిన్నారులు, వారి తల్లిదండ్రులు, కార్పొరేటర్ సరళ

స్పందనకు వందనం

సనత్‌నగర్: ఎర్రగడ్డలోని రైతుబజార్‌లో పేరుకుపోతున్న కూరగాయాల వ్యర్థాలను తొలగించకపోవడంతో దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నామని 'మేమున్నాం.. మీకు తోడుగా' దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎర్రగడ్డ రైతుబజార్ ఎస్టేట్ అధికారి వ్యర్థాలను తొలగించేందుకు చర్యలు తీసుకున్నారు.

WANTED
1. CUSTOMER RELATIONS EXECUTIVE (Female)
2. CREATIVE MANAGER
Minimum qualification: Graduate/ Engineer with creativity and communication skills.
BR GROUP-MEDIA Educational Institutions and Construction Fields. ECIL,
Ph. 8121245245

హరియాణా ప్రభుత్వాన్ని చూసి నేర్చుకోవాలి: ఎమ్మార్పీఎస్


మాట్లాడుతున్న గోవిందు నరేష్ మాదిగ

బౌద్ధనగర్, న్యూస్‌టుడే: ఎస్సీ వర్గీకరణ అమలులో హరియాణా ప్రభుత్వాన్ని చూసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేర్చుకోవాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ మాదిగ అన్నారు. పార్సిగుట్టలో ఆదివారం సికింద్రాబాద్ నియోజకవర్గ మాదిగల ధర్మయుద్ధ సమాయత్త సదస్సులో ఆయన మాట్లాడుతూ.. వర్గీకరణ అమలు విషయంలో సీఎం రేవంత్ రెడ్డి.. మాదిగ జాతిని మోసం చేశారని విమర్శించారు. హరియాణా ముఖ్యమంత్రి నయబ్ సింగ్ సైనీ ఎస్సీ వర్గీకరణను అమలు చేసి నిబద్ధతను చాటుకున్నారని ప్రశంసించారు. సీఎం రేవంత్‌రెడ్డి వర్గీకరణ అమలు చేయకుండా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి మాదిగలకు ద్రోహం చేశాడని ఆరోపించారు. వర్గీకరణ అమలు సాధన కోసం ఈ నెల 25 నుంచి 30 వరకు ఉమ్మడి జిల్లాల్లో మహాసభలు నిర్వహిస్తున్నామన్నారు. 30న హైదరాబాద్‌లో నిర్వహించే సభను మాదిగలు జయప్రదం చేయాలని కోరారు. జిల్లా ప్రతినిధి డప్పు మల్లికార్జున పాల్గొన్నారు.

గణపతి ఆలయంలో సంకటహర చతుర్థి పూజలు

రెజిమెంటల్‌బజార్, న్యూస్‌టుడే: సికింద్రాబాద్ గణపతి ఆలయంలో సంకటహర చతుర్థి పూజలు ఘనంగా జరిగాయి. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై గణనాథుని దర్శించుకుని గరిక సమర్పించి తమ గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు జరిపించారు.


ప్రత్యేక అలంకరణతో భక్తులకు దర్శనమిస్తున్న గణనాథుడు

సనత్‌నగర్: సంకటహర చతుర్థి సందర్భంగా సనత్‌నగర్ హనుమాన్ దేవస్థానంలోని శ్రీ గణపతి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 6 గంటలకు నిర్వహించిన గణపతి హోమానికి భక్తులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. దేవస్థాన ఈవో సత్యనారాయణ, పర్యవేక్షకులు శ్రీనివాస్‌గౌడ్ పర్యవేక్షించారు.

ఓయూ వీసీని కలిసిన ఔట సీ ప్రతినిధులు


వీసీకి పుష్పగుచ్ఛం అందిస్తున్న ఔట సీ ప్రతినిధులు

లాలాపేట, న్యూస్‌టుడే: ఓయూ వీసీగా బాధ్యతలు స్వీకరించిన ప్రొ.కుమార్‌ను ఔట సీ, యూటీఏసీ ఆధ్వర్యంలో యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల రాష్ట్ర నాయకులు ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఔట సీ అధ్యక్షుడు డా.పరుశురాం, కార్యనిర్వాహక అధ్యక్షుడు జితేందర్, రాందాస్‌నాయక్, ప్రధాన కార్యదర్శి డా. అంబటి శ్రీనివాస్, కోశాధికారి బాలకోటి నాయక్ పాల్గొన్నారు.

పోలీసు అమరవీరులకు జోహార్లు
కీ.శే. K.S వ్యాస్ IPS కీ.శే. ఉమేష్‌చంద్ర IPS కీ.శే. పరదేశీనాయుడు IPS
శాంతి భద్రతల పరిరక్షణలో తమ ప్రాణాలను పణంగా పెట్టి అమరులైన పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా వారికి మా శ్రద్ధాంజలి
సనత్‌నగర్ పోలీస్ స్టేషన్ అధికారులు మరియు సిబ్బంది

మాస్టర్ కబాబ్స్ రెస్టారెంట్ & టీ స్టాల్ - సనత్‌నగర్

పోలీసు అమరవీరులకు జోహార్లు
కీ.శే. K.S.వ్యాస్ I.P.S కీ.శే. ఉమేష్‌చంద్ర I.P.S కీ.శే. పరదేశీనాయుడు I.P.S
శాంతి భద్రతల పరిరక్షణలో తమ ప్రాణాలను పణంగా పెట్టి అమరులైన పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా వారికి మా శ్రద్ధాంజలి.
సంజీవరెడ్డి నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ అధికారులు మరియు సిబ్బంది

పోలీసు అమరవీరులకు జోహార్లు
కీ.శే. K.S.వ్యాస్ I.P.S కీ.శే. ఉమేష్‌చంద్ర I.P.S కీ.శే. పరదేశీనాయుడు I.P.S
ప్రజాస్వామ్య రక్షణే పరమావధిగా, సమాజ శ్రేయస్సే ఊపిరిగా, ప్రజా క్షేమం కోసం ప్రాణాలను పణంగా పెట్టిన పోలీస్ యోధులారా వెలకట్టలేని మీ త్యాగానికే మా హృదయాంజలి.
RAMSHI PERUMAL North Zone DCP
G.RAMESH, ACP Trimulgherry Division | G. NAGA RAJU SHO | R.Rajashekar Reddy, Admin SI
Smt. SANDHYA SI | S.ANTHONAMMA SI | K.PRASHANTH SI
తిరుమలగిరి పోలీస్ స్టేషన్ మరియు సిబ్బంది
Space Courtesy by:
CITI NEURO CENTRE Advanced Brain and Spine Hospital Trimulgherry Branch
S.C.B.6-R1-027, Beside RTA Office, Rajeev Rahadari, Trimulgherry, Secunderabad-500015.
040 - 69289999/ 9052984747.

పోలీసు అమరవీరులకు జోహార్లు
కీ.శే. K.S వ్యాస్ IPS కీ.శే. ఉమేష్‌చంద్ర IPS కీ.శే. పరదేశీనాయుడు IPS
శాంతి భద్రతల పరిరక్షణలో తమ ప్రాణాలను పణంగా పెట్టి అమరులైన పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా వారికి మా శ్రద్ధాంజలి
సంజీవరెడ్డి నగర్ పోలీస్‌స్టేషన్ అధికారులు మరియు సిబ్బంది

పోలీసు అమరవీరులకు జోహార్లు
కీ.శే. K.S. వ్యాస్ IPS కీ.శే. ఉమేష్‌చంద్ర IPS కీ.శే. పరదేశీనాయుడు IPS
ప్రజాస్వామ్య రక్షణే పరమావధిగా, సమాజ శ్రేయస్సే ఊపిరిగా, ప్రజా క్షేమం కోసం ప్రాణాలను పణంగా పెట్టిన పోలీస్ యోధులారా వెలకట్టలేని మీ త్యాగానికే మా హృదయాంజలి.
S. RASHMI PERUMAL, IPS North Zone DCP | G. RAMESH ACP Trimulgherry Division
Ch. SRINIVAS SHO Bollaram Police Station | G. NAGARAJU, SHO Trimulgherry, Police Station
SUB-INSPECTORS AND STAFF OF TRIMULGHERRY AND BOLLARAM Police Stations
Space Courtesy By HOTEL BIRYANI MAHAL Lothkunta Alwal, Sec-bad. Ph: 040-27940088

KIMS-SUNSHINE HOSPITALS
Begumpet Metro Pillar No : C1327 Hyderabad, Telangana - 500016
For Appointment: 040 - 44550000
EMERGENCY NUMBER : 8008108108
పోలీస్ అమరవీరులకు జోహార్లు
TELANGANA STATE POLICE
బేగంపేట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సికింద్రాబాద్

పోలీసు అమరవీరులకు జోహార్లు
కీ.శే. K.S వ్యాస్ IPS కీ.శే. ఉమేష్‌చంద్ర IPS కీ.శే. పరదేశీనాయుడు IPS
శాంతి భద్రతల పరిరక్షణలో తమ ప్రాణాలను పణంగా పెట్టి అమరులైన పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా వారికి మా శ్రద్ధాంజలి
సంజీవరెడ్డి నగర్ పోలీస్‌స్టేషన్ అధికారులు మరియు సిబ్బంది
LAKSHMI NARASIMHA VILAS
MIG 175/B, B.K.Guda, Opp. Adarsh Bank, S.R. Nagar, Hyderabad- 500038. T.S.
Email: lnvfoods.vilas@gmail.com
Ph: 91604 40619 / 91607 70619
అన్నిరకాల ఫంక్షన్లకు క్యాటరింగ్ చేయబడును

విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించిన పోలీస్ అమరవీరులకు సెల్యూట్
కీ.శే. K.S వ్యాస్ IPS కీ.శే. ఉమేష్‌చంద్ర IPS కీ.శే. పరదేశీనాయుడు IPS
ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, సమాజ శ్రేయస్సు కోసం రాజ్యాంగ పరిరక్షణలో భాగంగా అహర్నిశలు దుష్టశక్తులతో పోరాడుతూ, త్యాగాల బాటలో నడిచి కర్తవ్య నిర్వహణే ధ్యేయంగా భావించి విధినిర్వహణలో తమ ప్రాణాలను పణంగా పెట్టి అశువులు బాసిన పోలీసు అధికారులకు ఇవే మా అశ్రునయన జోహార్లు
S.R. నగర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది
P. VENKATARAMANA, ACP
SRINATH REDDY C.I | M.GOPAL, D.I
THE GOLDEN CAVE ఫ్యామిలి రెస్టారెంట్ & బార్, S.R. నగర్

పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా అమరవీరులకు శ్రద్ధాంజలి
కీ.శే. K.S. వ్యాస్ IPS కీ.శే. ఉమేష్‌చంద్ర IPS కీ.శే. పరదేశీనాయుడు IPS
శాంతిభద్రతల పరిరక్షణలో తమ ప్రాణాలను పణంగాపెట్టి అమరవీరులైన పోలీసు అమరవీరులకు ఇదే మా శ్రద్ధాంజలి.
శ్రీ సుబ్బయ్య ACP | M. శంకర్ Inspector
కిరణ్‌కుమార్‌రెడ్డి SI | పర్వతాలు SI | M. మాన్‌సింగ్ DSI
తుకారాంగేట్ పోలీసుస్టేషన్ సిబ్బంది
Space Sponsored by: DELHI PUBLIC SCHOOL MAHENDRA HILLS

(c) eenadu

సికింద్రాబాద్

• సికింద్రాబాద్ • కంటోన్మెంట్ • సనత్‌నగర్

వీరభద్రీయ కులసంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

సికింద్రాబాద్: పార్సిగుట్ట వీరభద్రీయ కుల సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం ఆదివారం జరిగింది. ముఖ్య అతిథిగా తెలంగాణ బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్, కాంగ్రెస్ ఖైరతాబాద్ ప్రధాన కార్యదర్శి కృష్ణగౌడ్ హాజరయ్యారు. సంఘం అధ్యక్షుడిగా మిట్టపల్లి బాబురావు, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా మిట్టపల్లి ప్రతాప్, ప్రధాన కార్యదర్శిగా గండగత్తర వెంకటేశ్వర్లు, కోశాధికారి రావుల ఎల్లయ్య ప్రమాణ స్వీకారం చేశారు. కాంగ్రెస్ ఓబీసీ రాష్ట్ర కోఆర్డినేటర్ ప్రదీప్ పాల్గొన్నారు.



బారికేడ్లు.. భద్రతా వలయంలో కుమ్మరిగూడ


ఆలయం కమాన్ వద్ద బారికేడ్లు.. సీఆర్పీఎఫ్ బృందాలతో భద్రత

రెజిమెంటల్‌బజార్, న్యూస్‌టుడే: సికింద్రాబాద్ కుమ్మరిగూడలోని ముత్యాలమ్మ ఆలయం ప్రాంతంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. ఆలయ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నారు. శనివారం సికింద్రాబాద్ బంద్‌లో భాగంగా హిందూ సంఘాల కార్యకర్తల ఆందోళన ఉద్రిక్తంగా మారడంతో లాఠీఛార్జికి దారి తీసింది. దీంతో ఆలయం వద్ద పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆలయానికి వచ్చే దారులను బారికేడ్లతో మూసివేశారు. మహంకాళి ఏసీపీ సర్దార్‌సింగ్ నేతృత్వంలో సీఆర్పీఎఫ్, ఉత్తరమండలం ఠాణాలకు సంబంధించిన ఇన్‌స్పెక్టర్లు, ఎస్సైలు, సిబ్బందితో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు. సికింద్రాబాద్ పాస్‌పోర్టు కార్యాలయం ప్రాంతంలోని అమ్మవారి ఆలయానికి వెళ్లే ద్వారం వద్ద కూడా ప్రత్యేక పికెట్‌ను ఏర్పాటు చేశారు. వ్యాపారాలు కొనసాగకుండా అక్కడున్న దుకాణాలను మూసివేయించారు. ఇన్‌స్పెక్టర్ల స్థాయి అధికారులతో గస్తీని ముమ్మరం చేసి పర్యవేక్షిస్తున్నారు.

‘తప్పుడు ఆరోపణలు చేయడం బాధాకరం’

రెజిమెంటల్‌బజార్: ప్రభుత్వం నుంచి తాము ఎలాంటి నిధులు తీసుకోకున్నా కొంత మంది తప్పుడు ఆరోపణలు చేయడం తగదని ముత్యాలమ్మ దేవాలయ కమిటీ నిర్వాహకులు పేర్కొన్నారు. ఆదివారం ఆలయం వద్ద నిర్వాహకులు సంతోష్, కిరణ్, సాయిప్రకాష్, కిషన్, ఎల్లేష్, వైష్ణవి, సోను మాట్లాడారు. ఈనెల 14న దుండగుడు ఆలయంలో అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేశాడన్నారు. వేదపండితులు, పెద్దల సూచనల మేరకు మూడురోజుల పాటు శుద్ధి కార్యక్రమం చేపట్టామన్నారు. స్థానిక ఎమ్మెల్యే శ్రీగణేష్ సంఘటన జరిగిన రోజు


మాట్లాడుతున్న ఆలయ నిర్వాహకులు

వచ్చి వివరాలు ఆరా తీశారని, ఇన్‌ఛార్జి మంత్రి అందుబాటులో లేకపోవడంతో రాలేకపోయారని తమకు చెప్పినట్లు వివరించారు. ఈనెల 19న ఎమ్మెల్యే సూచన మేరకు మినిస్టర్ క్వార్టర్స్‌లో ఎమ్మెల్యే శ్రీగణేష్ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిపించారని తెలిపారు. గుడి పునర్నిర్మాణానికి ఎమ్మెల్యే రూ.10లక్షలు, ప్రభుత్వం తరపున మరో రూ.10లక్షలు అందిస్తామని హామీ ఇచ్చారన్నారు. అయితే ఈ విషయాన్ని ఆలయం వద్దకు వచ్చి బస్తీవాసుల ముందే చెప్పాలని, అందరి సమక్షంలోనే నిర్ణయం తీసుకుంటామని చెప్పినట్లుగా చెప్పారు. తాము డబ్బులు తీసుకున్నట్లు కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.





ప్రశాంత వాతావరణం నెలకొల్పేలా చర్యలు: తలసాని


ముత్యాలమ్మ ఆలయం పరిధిలోని బస్తీవాసులు, ప్రజాప్రతినిధులతో ఎమ్మెల్యే శ్రీనివాస్‌యాదవ్

రెజిమెంటల్‌బజార్, న్యూస్‌టుడే: ఎంతో ప్రశాంతంగా ఉండే నార్త్‌జోన్ పరిధిలో ఇటీవల జరుగుతున్న వరుస ఘటనలు ఎంతో బాధ కలిగిస్తున్నాయని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. ఆదివారం వెస్ట్‌మారేడుపల్లిలోని తన కార్యాలయం వద్ద సికింద్రాబాద్‌లోని ముత్యాలమ్మ ఆలయం పరిధిలోని బస్తీవాసులు, పలువురు ప్రజాప్రతినిధులతో సమావేశమయ్యారు. ఆలయ పరిధిలోని ప్రజలు, విద్యార్థులు పోలీసు బందోబస్తు, ఆందోళనల కారణంగా తాము పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహాన్ని దుండగులు ధ్వంసం చేసి వారం కావస్తుందని, నేటి వరకు వివిధ రకాల ఆందోళనలు, నిరసనలతో ఆ ప్రాంతం భయానకమైన వాతావరణాన్ని తలపిస్తుందని దీనికి ముగింపు పలికి ప్రశాంతమైన వాతావరణం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. విగ్రహం ధ్వంసం, లాఠీచార్జి వంటి సంఘటనలు ఎంతో బాధాకరమన్నారు. సమస్య పరిష్కారం దిశగా ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని, ఆ కమిటీ బస్తీవాసులతో సంప్రదింపులు జరుపుతుందని తెలిపారు. మంగళవారం నాడు బస్తీ ప్రజలు, ఆలయ కమిటీ, పండితులతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. టి.మహేశ్వరి, కుర్మ హేమలత, మాజీ కార్పొరేటర్లు ఆకుల రూప, నామన శేషుకుమారి, నేతలు సైకిలాబ్‌యాదవ్ పాల్గొన్నారు.

ఘనంగా గ్యార్వీ షరీఫ్ వేడుకలు

సనత్‌నగర్: ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సనత్‌నగర్ బస్టాండ్‌లో ఆదివారం సాయంత్రం గ్యార్వీ షరీఫ్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక యువకులు, ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హాజరయ్యారు. నిర్వాహకులు ఆయనను సన్మానించారు. ఖలీల్, ఫాజిల్, అస్లం, అబ్రార్, జమీర్, తాజ్, ఖలీం, సురేష్‌గౌడ్, రాజు తదితరులు పాల్గొన్నారు.



అత్యధిక సభ్యత్వం కలిగిన ఏకైక పార్టీ భాజపా

కంటోన్మెంట్: దేశంలో అత్యధిక సభ్యత్వం కలిగిన ఏకైక పార్టీ భాజపా అని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. కంటోన్మెంట్ ఆరో వార్డులోని వాహినినగర్‌లో ఆదివారం భాజపా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈటల ముఖ్యఅతిథిగా హాజరై పార్టీ సభ్యత్వాన్ని తీసుకున్న కాలనీవాసులను అభినందించారు. కంటోన్మెంట్ బోర్డ్ నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ, మల్లికార్జున్ పాల్గొన్నారు.


కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఎంపీ ఈటల రాజేందర్

గైనలాజికల్ క్యాన్సర్లను గుర్తించడంలో అల్ట్రాసౌండ్ పనితీరు అద్భుతం

అమీర్‌పేట, న్యూస్‌టుడే: గైనలాజికల్ క్యాన్సర్లను గుర్తించడంలో అల్ట్రాసౌండ్ పనితీరు అద్భుతమని అల్ట్రాసౌండ్ నిపుణులు డా.మాలా సిబల్ అన్నారు. ఫెర్నాండేజ్ హాస్పిటల్ ఎడ్యుకేషనల్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అధునాత గైనకాలజికల్ అల్ట్రాసౌండ్ పద్ధతులపై ‘అల్ట్రాసోనోగ్రఫీ ఆఫ్‌ది అడ్నెక్సా అండ్ ఎండోమెట్రియం-అప్టిమైజింగ్ డయాగ్నోసిస్ ఇన్ ఎవ్రీడే ప్రాక్టీస్’ అనే అంశంపై ఆదివారం సదస్సు నిర్వహించారు. అమీర్‌పేటలోని గ్రీన్‌పార్క్ మ్యారీగోల్డ్ హోటల్‌లో జరిగిన సదస్సుకు హాజరైన డా.మాలా సిబల్ మాట్లాడుతూ అల్ట్రాసౌండ్ విధానంలో చోటుచేసుకుంటున్న సాంకేతికత సరైన వైద్య నిర్వహణపై కచ్చితమైన సమాచారాన్ని అందిస్తుందన్నారు. ముందస్తు రోగ నిర్ధారణలో సహాయ పడుతుందన్నారు. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి సుమారు 200 మంది వైద్య నిపుణులు పాల్గొన్నారు.


సదస్సులో పాల్గొన్న వైద్య నిపుణులు

బుద్ధనగర్ బస్తీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా బాజీబాబా

సంజీవరెడ్డినగర్: అమీర్‌పేట డివిజన్ బుద్ధనగర్ బస్తీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా బాజీబాబా ఎన్నికయ్యారు. ఆదివారం జరిగిన ఎన్నికల్లో ఆయన విజయం సాధించారు. స్థానికంగా నివాసితులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నందు వల్లే తనను బస్తీవాసులు గెలిపించారని బాజీబాబా చెప్పారు. ఆయనను మద్దతుదారులు ఘనంగా సన్మానించి అభినందించారు.

మాదిగ విద్యార్థుల సదస్సును జయప్రదం చేయాలి

లాలాపేట: ఈ నెల 24న వరంగల్‌లో జరిగే తెలంగాణ రాష్ట్ర యూనివర్సిటీల మాదిగ విద్యార్థుల సదస్సును జయప్రదం చేయాలని ఎంఎస్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి డా.పల్లెర్ల సుధాకర్ మాదిగ కోరారు. ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద ఆదివారం ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... వర్గీకరణ అమలు చేయకుండా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాదిగలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ మోసానికి నిరసనగా కాకతీయ యూనివర్సిటీలో సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రఘువరన్ మాదిగ, అజయ్ మాదిగ, ఆదిత్య మాదిగ, రాజీవ్ ప్రదీప్‌మాదిగ పాల్గొన్నారు.

శారీరక, మానసిక రుగ్మతలకు పరిష్కారం యోగా

రెజిమెంటల్‌బజార్, న్యూస్‌టుడే: శారీరక, మానసిక రుగ్మతలకు పరిష్కారం యోగా అని లయన్ డాక్టర్ జి.మహేంద్ర కే రెడ్డి అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఉభయ బంజారా ఆధ్వర్యంలో ఆదివారం సికింద్రాబాద్ లయన్స్ భవన్‌లో 3వ లయన్స్ యోగా ఫెస్టివిటీకి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పలువురు యోగా గురువులు మెలకువలు వివరించారు. యోగా గురువులను ఘనంగా సత్కరించారు. అంతర్జాతీయ జడ్జి, యోగా డిస్టిక్ కోఆర్డినేటర్ ఎస్.కోటేశ్వరరావు, అంతర్జాతీయ యోగచార్యులు టి.జయరామిరెడ్డి, రీజియన్ ఛైర్‌పర్సన్ ఉమాశంకర్‌రెడ్డి, జోన్ ఛైర్‌పర్సన్ డి.మురళికృష్ణ, ఉభయ బంజారా అధ్యక్షులు రాఘవేంద్ర, ఆదిరెడ్డి, పవన్‌కుమార్ పాల్గొన్నారు.


సత్కారం అందుకుంటున్న కోటేశ్వరరావుతో మహేంద్ర కే రెడ్డి





‘చెకుముకి’ సైన్స్ సంబరాల గోడపత్రిక ఆవిష్కరణ

గన్‌ఫౌండ్రి, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో శాస్త్రీయ భావాలు పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కోరారు. జన విజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ‘చెకుముకి’ సైన్స్ సంబరాల గోడపత్రాలను ఆయన ఆవిష్కరించారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజా మాట్లాడుతూ.. 36 ఏళ్లుగా విద్యార్థుల్లో శాస్త్రీయ భావాలు పెంపొందించేందుకు చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. చెకుముకి పరీక్షను నాలుగు దశల్లో నిర్వహిస్తామని, పాఠశాల, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో జరుగుతుందన్నారు. 8, 9, 10వ తరగతి విద్యార్థులు పాల్గొనాలని కోరారు. విజేతలకు బహుమతులు అందచేస్తామన్నారు. హైదరాబాద్ నగరంలో 20 వేల మంది విద్యార్థులు ఏటా చెకుముకి సైన్స్ పరీక్షకు హాజరవుతున్నారన్నారు.


కార్యక్రమంలో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



(c) eenadu

మల్కాజిగిరి

అల్వాల్ రైతుబజార్‌లో కూరగాయల ధరలు

అల్వాల్: (ఆదివారం నాటివి.. కిలో రూ.లో) టమాటా 39, వంగ 28, బెండ 55, పచ్చిమిర్చి 40, కాలీఫ్లవర్ 23, క్యాబేజీ 35, క్యారెట్ 41, దొండ 28, ఆలు 37, ఉల్లి 44, సొర 18, పొట్ల 23, బీన్స్ 125, గోరుచిక్కుడు 35, చిక్కుడు 70, దోస 35, బీర 55, కాకర 38, చామగడ్డ 45, క్యాప్సికం 75, బీట్‌రూట్ 33, కందగడ్డ 65, మునగ 75, ముల్లంగి 6(ఒకటి).

రామకృష్ణాపురంలో..

డిఫెన్స్‌కాలనీ, న్యూస్‌టుడే: టమాట రూ.39, వంగ 35, బెండ 55, పచ్చిమిర్చి 40, కాకర 38, బీర 55, క్యాబేజీ 26, బీన్స్ 125, క్యారెట్ 41, దొండ 28, చిక్కుడు 70, క్యాప్సికం 75, ఆలు 37, కీర 23, దోస 35, చామగడ్డ 45, అరటి 9, బీట్‌రూట్ 33, సొర 17, గోకర 35.

ఉచిత వైద్య శిబిరం

అల్వాల్: వెంకటాపురంలోని సౌజన్య క్లినిక్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచితంగా ఎముకల డెన్సిటీ పరీక్ష శిబిరాన్ని నిర్వహించారు. స్థానిక సామాజిక కార్యకర్త పట్టాబి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానికులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఎముకల బలాన్ని పెంచేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వైద్యుడు సాయిదినేశ్ వివరించారు. సరైన ఆహారం, వ్యాయామం అవసరమని చెప్పారు. కార్యక్రమంలో అనిత తదితరులు పాల్గొన్నారు.

WANTED
1. CUSTOMER RELATIONS EXECUTIVE (Female)
2. CREATIVE MANAGER
Minimum qualification: Graduate/ Engineer with creativity and communication skills.
BR GROUP-MEDIA Educational Institutions and Construction Fields. ECIL,
Ph. 8121245245

ORIGINAL SALE DEED డాక్యుమెంట్ పోయినది
నేను రామకృష్ణ రామిశెట్టి, S/o. లక్ష్మీనారాయణ, వయస్సు: 50 Yrs, మారుతీనగర్, మల్కాజిగిరి, H.No. 4-120, రంగారెడ్డి జిల్లా 500047. నేను ఇల్లు షిఫ్ట్ చేస్తుండగా నా Original Sale Deed డాక్యుమెంట్ పోయినది. డాక్యుమెంట్ No: 10258/2007, దొరికినవారు ఈ క్రింది నెంబరుకు Phone చెయ్యగలరు.
సంప్రదించండి
Ph: 9700198789

పేదింటి పెళ్లికి చేయూత

గౌతంనగర్, న్యూస్‌టుడే: మల్కాజిగిరికి చెందిన మానవసేవే-మాధవసేవ వాట్సప్ బృంద సభ్యులు తమ మానవత్వాన్ని చాటుకున్నారు. గౌతంనగర్‌లో నివాసం ఉంటున్న రవీందర్, రమాదేవి దంపతులు తమ కుమార్తె కావ్య వివాహానికి ఇబ్బందులు ఎదుర్కొన్న నేపథ్యంలో బృంద సభ్యులు వారికి పుస్తె, మెట్టెలు ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో కుమ్మరిరాజు, రషీద్, సత్యనారాయణ, అనిత తదితరులు పాల్గొన్నారు.



అందుబాటులోకి సఫిల్‌గూడ మురుగు శుద్ధి కేంద్రం

నిత్యం 5.5 ఎంఎల్‌డీ మురుగు నీటి శుద్ధి

గౌతంనగర్, న్యూస్‌టుడే: నగరంలోని చెరువులను కాలుష్య రహితంగా తీర్చి దిద్దేందుకు కోట్ల రూపాయల వ్యయంతో గతంలో ఏర్పాటు చేసిన మురుగు నీటి శుద్ధి కేంద్రాలు (సీవరేజీ ప్లాంట్‌లు) మోటార్ల కెపాసిటీ చాలక నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. ఈ నేపథ్యంలో హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ (హైదరాబాద్ మెట్రోపాలిటిన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు) ఆధ్వర్యంలో ఈ కేంద్రాలను ఆధునీకరిస్తున్నారు. ఇందులో భాగంగా సఫిల్‌గూడ మినీట్యాంక్ బండ్ సీవరేజీ ప్లాంట్ అందుబాటులోకి వచ్చింది.


మురుగుని శుద్ధి చేసే బావి


కొత్త ప్లాంట్

ప్రస్తుతం ఈ ప్లాంట్ పూర్తి స్థాయిలో పనిచేస్తున్నప్పటికీ చిన్నచిన్న లీకేజీలను సరిచేయాల్సి ఉండగా ఇంజినీరింగ్ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

మినీట్యాంక్‌బండ్‌లో... మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని సఫిల్‌గూడ మినీట్యాంక్‌బండ్‌కు చేరే మురుగు నీటిని ప్రక్షాళన చేసేందుకు నెదర్లాండ్ ప్రభుత్వ సహకారంతో 2001 జులైలో మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని దాదాపు రూ.2.39 కోట్ల వ్యయంతో శ్రీకృష్ణానగర్ కాలనీలో ఏర్పాటు చేశారు. అప్పుడు హెచ్ఎండీఏ ఆధీనంలో ఉండే ఈ కేంద్రం నిర్వహణ బాధ్యతలను ఓ ప్రైవేటు సంస్థకు అప్పగించారు. స్థానిక శ్రీకృష్ణానగర్, ఎల్‌బీనగర్‌కాలనీ, బలరాంనగర్, సీతారాంనగర్ తదితర కాలనీలకు చెందిన మురుగు నీరు మూడు బావుల గుండా ఈ శుద్ధి కేంద్రానికి చేరుతాయి. కాలనీలు అభివృద్ధి చెంది జనావాసాలు పూర్తి స్థాయిలో ఏర్పాటైనప్పటికీ 23 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన 2 హెచ్‌పీ మోటార్లనే నేటికీ వినియోగిస్తున్నారు. దీంతో నిత్యం దాదాపు 7 ఎంఎల్‌డీ మురుగునీరు ప్లాంట్‌కు చేరుతుంటే 0.6 ఎంఎల్‌డీ నీటిని మాత్రమే శుద్ధి చేసేందుకు వీలు కలుగుతోంది. దీంతో ఏడాదిన్నర క్రితం హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ ఆధ్వర్యంలో సుమారు రూ.12 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా 5.5 ఎంఎల్‌డీ కేంద్రం నిర్మాణాన్ని చేపట్టారు. ఇటీవల నిర్మాణం పూర్తి చేసుకున్న నేపథ్యంలో అధికారులు దీని నిర్మాణ బాధ్యతలను రానున్న 15 ఏళ్లు 'మెగా' ప్రాజెక్ట్ సంస్థ నిర్వహిస్తున్నప్పటికీ హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీకి చెందిన ఓ మేనేజర్ స్థాయి అధికారి ప్రాజెక్టును నిత్యం పర్యవేక్షిస్తున్నారు.

ప్రస్తుతం అన్ని మోటార్లు పని చేస్తున్నాయి

–నరహరి, ప్రాజెక్ట్ మేనేజర్

గతంలో ఉన్న సీవరేజీ ప్లాంట్ స్థానంలో 5.5 ఎంఎల్‌డీ కెపాసిటీతో నూతనంగా ప్లాంట్ నిర్మాణం పూర్తయింది. ప్రస్తుతం అన్ని మోటార్లు పని చేస్తున్నాయి. చిన్న చిన్న లీకేజీల సమస్యను అధిగమించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నాం.

గంగపుత్రుల అభివృద్ధికి ఐకమత్యంతో పోరాడాలి

నేరేడ్‌మెట్, న్యూస్‌టుడే: గంగపుత్రుల అభివృద్ధి సంక్షేమం కోసం ఐకమత్యంతో కృషి చేయాల్సిన అవసరం ఉందని భగత్ సింగ్ నగర్ గంగపుత్ర సంఘం తీర్మానించింది. ఆ కాలనీ గంగపుత్ర సంఘం సర్వసభ్య సమావేశం ఆదివారం జరిగింది. ఇందులో అధ్యక్షుడు కృష్ణమూర్తి, ఉపాధ్యక్షుడు రాములు, ప్రధాన కార్యదర్శి బాల నరసింహ, కోశాధికారి నరేందర్, సంఘం సభ్యులు పాల్గొన్నారు. ప్రభుత్వ పరంగా తమ సంఘానికి రావాల్సిన హక్కులు విద్య, ఉద్యోగ అవకాశాలపై చర్చించారు. సామాజికంగా అభివృద్ధి చెందాలంటే అందరూ కలిసికట్టుగా ఉద్యమించాలని చెప్పారు. సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



కొట్టేసిన కొమ్మలు తరలించరా..?


గాయత్రినగర్ వీధి నంబర్ 6 మైత్రినిలయం వద్ద

మౌలాలి, న్యూస్‌టుడే: మౌలాలి డివిజన్ గాయత్రినగర్ వీధి నంబర్ 6 మైత్రినిలయం వద్ద నెల రోజుల క్రితం విద్యుత్తు తీగలకు అడ్డుగా వస్తున్నాయని చెట్ల కొమ్మలు కొట్టి వదిలేశారు. దీంతో చుట్టూ అపరిశుభ్రత నెలకొంది. వెంటనే వాటిని తరలించాలని స్థానికులు కోరుతున్నారు.

వెలిగిన వీధి దీపాలు

స్పందనకు వందనం

డిఫెన్స్ కాలనీ: నేరేడ్‌మెట్ డివిజన్ పరిధి యాప్రాల్- కౌకూర్ ప్రధాన మార్గంలో పలు వీధి దీపాలు వెలగడం లేదని స్థానికులు 'ఈనాడు'ను సంప్రదించగా 'మేమున్నాము..మీకు తోడుగా'లో ప్రచురితమైంది. స్పందించిన అధికారులు వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకున్నారు.

భక్తిశ్రద్ధలతో సంకష్టహర చతుర్థి

గౌతంనగర్, న్యూస్‌టుడే: సంకష్టహర చతుర్థి సందర్భంగా మల్కాజిగిరి పరిధిలోని వినాయక ఆలయాల్లో ఆదివారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వాణీనగర్ విజయ వినాయక, గోపాల్‌నగర్ వరసిద్ధి వినాయక, మల్కాజిగిరి సాయిబాబా, మిర్జాలగూడ వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో గణపతి హోమం, అభిషేకం, ప్రత్యేక అలంకరణ చేపట్టారు.

అల్వాల్, న్యూస్‌టుడే: కానాజిగూడలోని ప్రసిద్ధ మరకత లక్ష్మీగణపతి ఆలయంలో సంకష్టహర చతుర్థి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా 32 ఔషధీకృత ద్రవ్యాలతో విశేష అభిషేకం, మోదకములు, తామర, మల్లె పూలతో దుర్గా, శ్రీసూక్తపూర్వక మహాలక్ష్మి హోమం నిర్వహించారు. అనంతరం ఆలయ వ్యవస్థాపక ట్రస్టీ మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి అన్నప్రసాద వితరణ చేశారు.


వాణీనగర్ విజయ వినాయక ఆలయంలో హోమం


కాశీవిశ్వేశ్వర దేవాలయంలోని గణపతి

మల్కాజిగిరి, న్యూస్‌టుడే: తూర్పు ఆనంద్‌బాగ్‌లోని కాశీవిశ్వేశ్వర దేవాలయంలో సంకష్టహర చతుర్థిని పురస్కరించుకుని భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకం, అర్చనలు నిర్వహించారు.

భాజపా సభ్యత్వ నమోదు

అల్వాల్, న్యూస్‌టుడే: వెంకటాపురంలోని వేద విహార్- ఏడబ్ల్యూహెచ్‌వో కాలనీలో ఆదివారం భాజపా ఆధ్వర్యంలో పార్టీ సభ్యత్వ నమోదు నిర్వహించారు. పార్టీ డివిజన్ అధ్యక్షుడు రవికిరణ్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావు హాజరయ్యారు. సభ్యత్వ నమోదుకు మంచి స్పందన లభిస్తోందని ఆయన చెప్పారు. ప్రతి కాలనీ, బస్తీల్లో నమోదును చేపట్టాలని పార్టీ శ్రేణులను కోరారు. సర్వే ఆఫ్ ఇండియా విశ్రాంత అధికారి స్వరూప భట్నాగర్, సుజాత, శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


స్థానికులతో మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావు

చరవాణి చోరీ

గౌతంనగర్: దుకాణానికి వచ్చిన వ్యక్తిని దృష్టి మరల్చి ఖరీదైన చరవాణి చోరీ చేసిన సంఘటన మల్కాజిగిరి ఠాణా పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం ఆనంద్‌బాగ్‌లో పాలు కొనుగోలు చేసేందుకు వచ్చిన తేజాను అక్కడే ఉన్న ఇద్దరు వ్యక్తులు నగదు కింద పడిపోయిందని చెప్పి జేబులో ఉన్న సుమారు రూ.1.30 లక్షల చరవాణి తస్కరించారు. అప్పటికే అక్కడ వారి కోసం ద్విచక్ర వాహనంపై ఎదురు చూస్తున్న మూడో వ్యక్తితో కలిసి క్షణాల్లో పారిపోయారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు చేస్తున్నారు.

ఉరేసుకొని ఒకరి ఆత్మహత్య

గౌతంనగర్: వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మల్కాజిగిరి ఠాణా పరిధిలో జరిగింది. సీఐ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం జేఎల్ఎన్ఎస్ నగర్‌కు చెందిన నాగేందర(39) భార్య, కుమార్తెలు అతన్ని తొమ్మిదేళ్ల క్రితం వదిలేసి వెళ్లారు. అప్పటి నుంచి తాగుడుకు బానిసై శనివారం రాత్రి తన గదిలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.









బ్రాహ్మణ సేవావాహిని కమిటీ నియామకం


ప్రతినిధులుగా నియమితులైన సభ్యులు

మల్కాజిగిరి, న్యూస్‌టుడే: బ్రాహ్మణసేవా వాహిని సమితి నియోజకవర్గ, డివిజన్ల కమిటీ సమావేశాన్ని మల్కాజిగిరి ఆనంద్‌బాగ్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ కమిటీ అధ్యక్షుడిగా శేషం రఘుకిరణాచార్యులు, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా పతంజలి శర్మ, ప్రధాన కార్యదర్శి అభిషేక్‌శర్మ, ఉపాధ్యక్షుడు కొండపల్లి రాకేశ్, సహాయ కార్యదర్శి భువనగిరి సందీప్‌శర్మ, సంయుక్త కార్యదర్శి రాఘవేంద్రశర్మ, సెక్రటరీ శేషం శ్రీకరాచార్యులను నియమించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

మల్కాజిగిరి:80085 73378, అల్వాల్: 93911 06395
వినాయక్‌నగర్: 98498 60095, మౌలాలి: 80089 02818
గౌతంనగర్: 93475 56399 డిఫెన్స్‌కాలనీ: 84990 06641

డిఫెన్స్‌కాలనీ, మల్కాజిగిరి, గౌతంనగర్, అల్వాల్, న్యూస్‌టుడే:

? నేరేడ్‌మెట్ డివిజన్ పరిధి కిందిబస్తీ పోచమ్మ ఆలయం వీధిలో రోడ్డు పక్కన చెత్తాచెదారం పేరుకుపోయింది. – రాంబాబు, కిందిబస్తీ
✓ పరిశీలించి చెత్తాచెదారాన్ని డంపింగ్ యార్డ్‌కు తరలిస్తాం. – నాగరాజు, పారిశుద్ధ్య అధికారి

? మల్కాజిగిరి డివిజన్ ఆనంద్‌బాగ్‌లో పగటి సమయంలోనూ వీధి దీపాలు వెలుగుతున్నాయి. – వేణుగోపాల్, కాలనీవాసి
✓ పగటి సమయంలో దీపాలు వెలగకుండా చర్యలు తీసుకుంటాం. – వెంకటేశ్, పర్యవేక్షకుడు, సర్కిల్ వీధిదీపాల విభాగం


? గౌతంనగర్ డివిజన్ మధుసూదన్‌నగర్‌లో చెత్తాచెదారం పేరుకుపోయి దుర్వాసన వెలువడుతోంది. –రాజు, మధుసూదన్‌నగర్
✓ చెత్త నిల్వలను డంపింగ్ యార్డుకు తరలిస్తాం. –నాగరాజు, పారిశుద్ధ్య నిర్వహణ సూపర్‌వైజర్

? యాదమ్మనగర్- వేణుగోపాల్‌రావునగర్ కాలనీల్లో నెల రోజుల నుంచి రోడ్లను శుభ్రం చేయడం లేదు. –సంజయ్‌సింగ్, స్థానికుడు.
✓ చర్యలు తీసుకుంటా. – ప్రభాకర్, అధికారి, పారిశుద్ధ్యం.









(c) eenadu

ముషీరాబాద్

• ముషీరాబాద్ • అంబర్‌పేట


మహిళకు పట్టుచీర అందిస్తున్న ముఠా గోపాల్

బహుమతుల అందజేత

రాంనగర్, న్యూస్‌టుడే: రాజకీయాలతో సంబంధం లేకుండా అన్ని పార్టీల నాయకులు రెండు దశాబ్దాలకు పైగా నిర్వహిస్తున్న బతుకమ్మ వేడుకలు అందరికి ఆదర్శంగా నిలుస్తున్నాయని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. ఇటీవల సద్దుల బతుకమ్మ రోజు రాంనగర్ గుండు వద్ద అడిక్‌మెట్ డివిజన్ అఖిలపక్షం ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. అందులో పాల్గొన్న మహిళలకు ఇచ్చిన లక్కీడ్రా కూపన్లను ఆదివారం రాంనగర్ మీసేవ వద్ద ఎమ్మెల్యే డ్రా తీసి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. మొదటి బహుమతిగా సృజనకు పట్టు చీరను, స్వప్న, ఐశ్వర్య, కన్నమ్మలకు చీరలు, కిచెన్ ఐటెమ్స్ అందజేశారు. ముఠా జయసింహా, శ్రీను, మాదవ్ తదితరులు పాల్గొన్నారు.

'చెకుముకి' సైన్స్ సంబరాల గోడపత్రిక ఆవిష్కరణ


కార్యక్రమంలో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

గన్‌ఫౌండ్రి: విద్యార్థుల్లో శాస్త్రీయ భావాలు పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కోరారు. జన విజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 'చెకుముకి' సైన్స్ సంబరాల గోడపత్రాలను ఆయన ఆవిష్కరించారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజా మాట్లాడుతూ. . 36 ఏళ్లుగా విద్యార్థుల్లో శాస్త్రీయ భావాలు పెంపొందించేందుకు చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. చెకుముకి పరీక్షను నాలుగు దశల్లో నిర్వహిస్తామని, పాఠశాల, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో జరుగుతుందన్నారు. 8, 9, 10వ తరగతి విద్యార్థులు పాల్గొనాలని కోరారు. విజేతలకు బహుమతులు అందచేస్తామన్నారు. హైదరాబాద్ నగరంలో 20 వేల మంది విద్యార్థులు ఏటా చెకుముకి సైన్స్ పరీక్షకు హాజరవుతున్నారన్నారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు వరప్రసాద్, సోషల్ మీడియా సబ్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ లింగస్వామి, నగర నేతలు రవీంద్రబాబు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

'భారాస పాలనలో విద్య, వైద్య రంగాలు నిర్వీర్యం'


ప్రొ.పురుషోత్తంను సన్మానిస్తున్న యాదగిరి తదితరులు

బాగ్‌లింగంపల్లి, న్యూస్‌టుడే: భారాస పాలనలో ప్రభుత్వ విద్యా, వైద్య రంగాన్ని నాయకులు నిర్వీర్యం చేశారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత సుల్తాన్ యాదగిరి అన్నారు. ఉన్నత విద్యామండలి వైస్ ఛైర్మన్‌గా పదవి పొందిన ఓయూ ప్రొఫెసర్ ఇటిక్యాల పురుషోత్తంను ఆదివారం నగరంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. వెంకటలక్ష్మి, సునీత, అరుణ తదితరులు పాల్గొన్నారు.

రోడ్లు గుంతలమయం.. ప్రయాణం ప్రమాదకరం

రాంనగర్, న్యూస్‌టుడే: ముషీరాబాద్ నియోజకవర్గంలోని ప్రధాన రహదారులు ప్రమాదకరంగా మారాయి. ఆర్టీసీ క్రాస్ రోడ్డు నుంచి విద్యానగర్‌కు వెళ్లే రహదారి వీఎస్‌టీ కంపెనీ ముందు రోడ్డు గుంతలుగా మారింది. దీంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. కొన్ని చోట్ల మ్యాన్‌హోల్ మూతలు అడుగు మేరకు కుంగిపోవడంతో ద్విచక్ర వాహనదారులు అదుపు తప్పి పడిపోతున్నారు. బస్ భవన్ ఎదురుగా ఆర్టీసీ క్రాస్ రోడ్డుకు వెళ్లే ప్రధాన రహదారిలో మ్యాన్‌హోల్ మూత ఎత్తులో ఉండటంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరా పార్కు చౌరస్తా నుంచి రామకృష్ణ మఠం వెళ్లే రహదారిలో తాగునీటి పైప్‌లైన్ లీకేజీతో మూడు నెలలుగా వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. సప్తగిరి థియేటర్ ముందు బస్టాండ్ వద్ద భారీగా డ్రైనేజీ నీరు నిలుస్తోంది. బస్సులు ఆగిన తర్వాత ప్రయాణికులు డ్రైనేజీలో అడుగు వేయనిదే బస్సు ఎక్కలేని పరిస్థితి నెలకొంది. సాగర్‌లాల్ ఆస్పత్రి ముందు డ్రైనేజీ పొంగి పొర్లుతోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు డ్రైనేజీ మ్యాన్‌హోల్ మూతలను సరిచేయాలని, గుంతలుగా మారిన రహదారులకు మరమ్మతులు చేయాలని ఆయా ప్రాంతాల వాసులు, వాహనదారులు కోరుతున్నారు.


అశోక్‌నగర్ ప్రధాన రహదారిలో..


వీఎస్‌టీ పిల్లర్ నంబర్ 66 వద్ద మ్యాన్‌హోల్

డ్రైనేజీ సమస్యతో తప్పని తిప్పలు

ముషీరాబాద్, న్యూస్‌టుడే: భోలక్‌పూర్ డివిజన్ సంధాని వీధిలో నెలకొన్న దీర్ఘకాలిక డ్రైనేజీ సమస్యతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని డివిజన్ కాంగ్రెస్ నాయకుడు సయ్యద్ మసూద్ పేర్కొన్నారు. స్థానికుల ఫిర్యాదు మేరకు ఆయన ఆదివారం సంధాని వీధిలో పర్యటించారు. డ్రైనేజీ సమస్యను పరిష్కరించిన తర్వాతే సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని స్థానికులు చేస్తున్న నిరసనకు మద్దతు తెలిపారు.



భాజపా ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు

అంబర్‌పేట, న్యూస్‌టుడే: ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించి ప్రజలను పార్టీ సభ్యులుగా చేర్పించాలని భాజపా అంబర్‌పేట అధ్యక్షుడు నాగభూషణంచారి నాయకులను కోరారు. ఆదివారం ఆజాద్‌నగర్‌లో భాజపా ఇంటింటి సభ్యత్వ నమోదు ప్రారంభించి మాట్లాడారు. సమన్వయకర్త వినోద్‌యాదవ్, పోలింగ్ బూత్ అధ్యక్షుడు ఉపేందర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


సభ్యత్వ నమోదులో భాజపా అంబర్‌పేట అధ్యక్షుడు నాగభూషణంచారి, నేతలు

పేదలకు అండగా నిలవండి

కాచిగూడ, న్యూస్‌టుడే: పేదలకు అండగా నిలవాలని మాజీ మంత్రి, భాజపా నేత సి.కృష్ణాయాదవ్ అన్నారు. బుధవారం కాచిగూడలో శాస్త్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణను భాజపా హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్‌యాదవ్‌తో కలిసి ప్రారంభించి మాట్లాడారు. యువత సేవా కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనాలని తెలిపారు. నేతలు సుభాష్‌పటేల్, మల్లికార్జున్‌రావు తదితరులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారులకు ఇబ్బందులు కల్గించొద్దు: ఎమ్మెల్యే

ముషీరాబాద్, న్యూస్‌టుడే: ఎవరికీ ఇబ్బందులు కల్గించకుండా పాదబాటలపై చిరువ్యాపారాలు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నా పేదలను ఇబ్బందులకు గురిచేయొద్దని ఎమ్మెల్యే ముఠా గోపాల్ జీహెచ్ఎంసీ అధికారులకు సూచించారు. ముషీరాబాద్ డివిజన్ జీహెచ్‌ఎంసీ వాలీబాల్ క్రీడా మైదానం ప్రహరీ పక్కన పాదబాటపై వ్యాపారం నిర్వహిస్తున్న పలువురు చిరువ్యాపారుల దుకాణాలను జీహెచ్‌ఎంసీ శనివారం కూల్చివేసింది. ఈవిషయమై బాధితులు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేయడంతో ఆయన ఆదివారం కూల్చివేసి దుకాణాలను పరిశీలించి, బాధితులను వివరాలు అడిగి తెలుసుకొని మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్యే చరవాణిలో జీహెచ్‌ఎంసీ అధికారులతో మాట్లాడారు. స్వయం ఉపాధితో జీవనం గడుపుతున్న పేదలను ఆదుకోవాల్సింది పోయి వారి ఉపాధిని దెబ్బతీయడం సమంజసం కాదన్నారు. భారాస నేతలు ముఠా జైసింహ, శ్రీధర్‌రెడ్డి, శ్రీధర్‌చారి తదితరులు పాల్గొన్నారు.

శ్రవణానందంగా సినీ సంగీత విభావరి

గాంధీనగర్: కళాంజలి కళాపరిషత్ సాంస్కృతిక సేవా సంస్థ ఒంగోలు ఆధ్వర్యంలో ఆదివారం త్యాగరాయ గానసభలో నిర్వహించిన సినీ సంగీత విభావరి అలరించింది. గాయని గాయకులు పాల్గొని ఎంపిక చేసుకున్న గీతాలను శ్రవణానందంగా ఆలపించారు. గాయనీగాయకులను నిర్వాహకులు సన్మానించారు. సంస్థ అధ్యక్షుడు వేణుమాస్టర్ అధ్యక్షత వహించిన కార్యక్రమంలో దుర్గాప్రసాద్, కృష్ణప్రసాద్, లక్ష్మణ్‌కుమార్, భాను తదితరులు పాల్గొన్నారు.


గీతాలను ఆలపిస్తున్న గాయనీగాయకులు

దాడిచేసిన వ్యక్తిని శిక్షించాలని వినతి

ముషీరాబాద్, న్యూస్‌టుడే: ఉద్దేశపూర్వకంగా ప్రార్థనా మందిరాలపై దాడులకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ముషీరాబాద్ నియోజకవర్గం మైనార్టీస్ వెల్ఫేర్ అసియేషన్ ప్రతినిధులు పోలీసులను కోరారు. ఆదివారం ముషీరాబాద్ ఠాణాలో సీఐ రాంబాబును కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ.. ఇటీవల సికింద్రాబాద్‌లోని ఓ ప్రార్థన మందిరంలో దాడికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని కోరారు. ఏ మతమైనా ఇతరులకు హాని చేయొద్దని, ఇతరుల మనోభావాలను కించపరచొద్దనే బోధిస్తుందన్నారు. సయ్యద్ అహ్మదుల్లా భక్తియార్, మహ్మద్ అలీ, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.


సీఐ రాంబాబుకు వినతిపత్రం అందజేస్తున్న ప్రతినిధులు

నిందితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి


వి.హనుమంతరావు

విద్యానగర్, న్యూస్‌టుడే: బాగ్ అంబర్‌పేట డివిజన్ సాయిబాబానగర్‌లోని వృద్ధ దంపతులు లింగారెడ్డి, ఊర్మిళాదేవీల దారుణ హత్యపై ఏఐసీసీ కార్యదర్శి వి.హనుమంతరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం డివిజన్‌లోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. హత్య చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేసి ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా కఠినంగా శిక్షించాలని డీసీపీ, ఏసీపీ, సీఐలకు ఫోన్‌చేసి కోరినట్టు వివరించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు పెట్రోలింగ్ విస్తృతంగా నిర్వహించాలన్నారు.

కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి పరామర్శ హత్యకు గురైన వృద్ధ దంపతుల అల్లుడు జయపాల్‌రెడ్డితో కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి ఫోన్‌లో మాట్లాడి సానుభూతిని తెలిపారు. పోలీస్ ఉన్నతాధికారులతో మాట్లాడానని త్వరలోనే నిందితులను పట్టుకుంటారని తెలిపారు. భాజపా హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు ఎన్.గౌతంరావు, రాష్ట్ర నాయకుడు పి.గోవర్ధన్‌రెడ్డి జయపాల్‌రెడ్డిని కలిసి మనోధైర్యం నింపారు. ● రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి హత్యకు గురైన దంపతుల అల్లుడుని ఫోన్‌లో పరామర్శించారు. ఈ సంఘటన తనను కలిచివేసిందన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ● వృద్ధ దంపతుల దారుణ హత్య పట్ల కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రోహిణిరెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.



ప్రతిభ చాటిన విద్యార్థులు


అవార్డు పొందిన విద్యార్థులతో డీసీపీ బాలస్వామి, పాఠశాల రీజినల్ డైరెక్టర్ శ్రీకాంత్‌రెడ్డి తదితరులు

విద్యానగర్, న్యూస్‌టుడే: బాగ్ అంబర్‌పేట డివిజన్ డీడీ కాలనీలోని విద్యార్థులు ఇటీవల దిల్లీలో నిర్వహించిన పలు క్రీడా పోటీల్లో పాల్గొని అవార్డులు కైవసం చేసుకున్నారు. బ్యాడ్మింటన్, ఇతర సాంస్కృతిక కార్యక్రమాల్లో 78 మంది విద్యార్థులు బహుమతులు కైవసం చేసుకుని ప్రశంసాపత్రాలు పొందారు. శనివారం వారికి డివిజన్ డీడీ కాలనీలోని అకాడమిక్ హైట్స్ ఆవరణలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో డీసీపీ బాలస్వామి పాల్గొని అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల రీజినల్ డైరెక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, డైరెక్టర్ రూపారెడ్డి, ఆపరేషన్ డైరెక్టర్ కౌశిక్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ సులక్షణ తదితరులు పాల్గొన్నారు.

'ధర్నాను జయప్రదం చేయండి'

రాంనగర్: మణిపూర్‌లో క్రైస్తవులపై జరుగుతున్న భౌతికదాడులను నిరసిస్తూ ఈ నెల 26న దిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద మహాధర్నా నిర్వహిస్తున్నట్లు నేషనల్ కాంగ్రెస్ ఆఫ్ ఇండియన్ క్రిస్టియన్(ఎన్‌సీఐసీ) అధ్యక్షుడు సీఏ డానియెల్ ఆడమ్స్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మహాసభను జయప్రదం చేయలని కోరారు. ఈ నెల 22న హైదరాబాద్ నుంచి పెద్ద ఎత్తున క్రైస్తవులు బయలుదేరి వెళ్తున్నట్లు తెలిపారు.

'నిరుద్యోగులపై లాఠీఛార్జి హేయమైన చర్య'

రాంనగర్: అశోక్‌నగర్‌లో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న నిరుద్యోగులపై పోలీసులు లాఠీఛార్జి చేయడం హేయమైన చర్య అని తెదేపా సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు సాయిబాబా అన్నారు. ఆదివారం దోమగూడలోని తెదేపా నగర కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం దొరలు, రెడ్డీల పాలనగా మారిందని విమర్శించారు. ఎంతో కష్టపడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో యువతకు ఉద్యోగాలు లేకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్లు భారాస ప్రజలను మోసం చేసిందని, కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే కూడా ప్రజలకు తిప్పలు తప్పడం లేదన్నారు. తెదేపాకు పూర్వ వైభవం తీసుకొస్తామని తెలిపారు. నాయకులు కిషోర్, బాలరాజుగౌడ్ పాల్గొన్నారు.

'రజకులకు ప్రత్యేక రక్షణ చట్టం తేవాలి'


మాట్లాడుతున్న ఆశయ్య

బాగ్‌లింగంపల్లి, న్యూస్‌టుడే: రజకులపై బహిష్కరణలు, దాడులు జరుగుతున్న నేపథ్యంలో ప్రత్యేక రక్షణ చట్టం తేవాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం (టీఆర్‌వీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య అన్నారు. ఆదివారం సుందరయ్య కళానిలయంలో జరిగిన టీఆర్‌వీఎస్ రాష్ట్ర కమిటీ సమావేశం ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌లో ప్రకటించిన విధంగా ప్రతి రజక కుటుంబానికి రూ.10లక్షల ఆర్థిక సాయం అందించాలన్నారు. సొసైటీకి రూ.30లక్షల చొప్పున కేటాయించాలన్నారు. విద్యుత్తు పంపిణీ విషయంలో ఎల్‌టీ-2 నుంచి ఎల్‌టీ-4కు మార్పు చేయాలన్నారు. 50 ఏళ్లు నిండిన రజకులకు పింఛన్ ఇవ్వాలన్నారు. ధోబీ పోస్టులను రజకులకే కేటాయించాలని తెలిపారు. టీఆర్‌వీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గుమ్మడిరాజు నరేశ్ అధ్యక్షత జరిగిన సమావేశంలో మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



మెస్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్


మాట్లాడుతున్న ప్రభాకర్‌రెడ్డి

అంబర్‌పేట: పది నెలలుగా పెండింగ్‌లో ఉన్న సంక్షేమ వసతి గృహాల మెస్ చార్జీల బకాయిలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ఈబీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొట్ర ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలను పెంచాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. ఆదివారం అంబర్‌పేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండేళ్లుగా హాస్టల్ భవనాల అద్దెలు చెల్లించకపోవడంతో ఖాళీ చేయాలంటూ యజమానులు ఒత్తిడి తెస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు అడ్వకేట్ సతీష్, రాష్ట్ర యువజన అధ్యక్షుడు హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సంప్రదాయ పద్ధతిలో దీపావళి చేసుకుందాం

బాగ్‌లింగంపల్లి, న్యూస్‌టుడే: నగరంలో కాలుష్యం తీవ్రంగా పెరిగి పోతున్న నేపథ్యంలో ప్రజలు చైతన్యంతో ఆలోచించి భావితరాలకు నష్టం వాటిల్లకుండా సంప్రదాయ పద్ధతి(మట్టి ప్రమిదలతో)లో దీపావళి పండగను నిర్వహించుకుందామని మిమిక్రీ కళాకారుడు, సినీ దర్శకుడు మల్లం రమేశ్ పిలుపునిచ్చారు. ఆదివారం సుందరయ్య కళానిలయంలో హైదరాబాద్ జిందాబాద్ సంస్థ, హైదరాబాద్ సిటిజన్స్ ఫోరం సంయుక్త ఆధ్వర్యంలో దీపాలతో దీపావళి పేరిట గోడపత్రిక ఆవిష్కరించారు. ప్లకార్డులను ప్రదర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దీపావళి రోజు టపాసులు కాల్చి కాలుష్యాన్ని పెంచొద్దన్నారు. కార్యక్రమంలో హైదరాబాద్ జిందాబాద్ అధ్యక్షుడు ఎస్.వీరయ్య, నేతలు నాగేశ్వర్‌రావు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

ముందస్తుగా హీరో ప్రభాస్ జన్మదిన వేడుకలు


క్రీడామైదానంలో కేకు కోస్తున్న నేతలు, అభిమానులు

ముషీరాబాద్, న్యూస్‌టుడే: పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ పుట్టిన రోజు వేడుకలను ముందస్తుగా ఆదివారం భోలక్‌పూర్ డివిజన్ పరిధి గాంధీనగర్ ఘంటసాల క్రీడా మైదానంలో నిర్వహించారు. ప్రభాస్ కథానాయకుడిగా నటించిన తొలిచిత్రం ఈశ్వర్ 23 ఏళ్లు పూర్తిచేసుకొని రీరిలీజ్ అవుతున్న సందర్భంగా ఆర్టీసీ క్రాస్ రోడ్డు ప్రభాస్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 40కిలోల కేకును కోసి సంబరాలు నిర్వహించారు. పేదలకు అన్నదానం చేశారు. భారాస యువజన నాయకుడు ముఠా జైసింహ, ప్రభాస్ ఫ్యాన్స్ నాయకుడు రామకృష్ణ, ఆర్టీసీ క్రాస్ రోడ్ ప్రభాస్ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు భాస్కర్ హాజరయ్యారు. అనంతరం కేకు కోసి పంచిపెట్టారు.

హనుమాన్ దేవాలయం హుండీ లెక్కింపు

రాంనగర్: దోమలగూడలోని హనుమాన్ దేవాలయం అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని దేవాలయ హుండీ ఇన్‌చార్జి సురేఖ అన్నారు. శనివారం ఆలయ హుండీ లెక్కింపు అందరి సమక్షంలో లెక్కించారు.. ఏడు నెలలకు సంబంధించి రూ.2,08,610 ఆదాయం వచ్చినట్లు ఈవో మాచర్ల దేవనాథం తెలిపారు. భక్తులు శ్రీనివాస్ యాదవ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మ్యాన్‌హోల్‌పై మూత పునరుద్ధరణ

ఈనాడు కథనానికి స్పందన

విద్యానగర్, న్యూస్‌టుడే: బాగ్‌అంబర్‌పేట డివిజన్ సెంట్రల్ ఎక్సైజ్(సీఈ) కాలనీలోని మ్యాన్‌హోల్ గుంతపై ధ్వంసమైన మూతను జలమండలి అధికారులు పునరుద్ధరించారు. సీఈ కాలనీ మీ-సేవా కేంద్రం వద్ద మ్యాన్‌హోల్ మూత పగలడంతో గుంత ఏర్పడిన వైనంపై 'ప్రమాదకరంగా మ్యాన్‌హోల్ గుంత' శీర్షికతో శుక్రవారం 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్రకథనానికి సంబంధిత అధికారులు స్పందించారు. శనివారం సిబ్బంది అక్కడికి చేరుకుని.. మ్యాన్‌హోల్ గుంతపై నూతన మూతను ఏర్పాటు చేశారు.

నేటి నుంచి ప్రైవేట్ ఎలక్ట్రీషియన్లకు అవగాహన

ఖైరతాబాద్, న్యూస్‌టుడే: విద్యుత్తు ప్రమాదాలు నిరోధించేందుకు ప్రైవేటు సెక్టార్‌లో పని చేస్తున్న ఎలక్ట్రీషియన్ల కోసం పోలీక్యాబ్ కంపెనీ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు ఉచిత టెక్నికల్ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ఎలక్ట్రికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నక్క యాదగిరి ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 21, 22వ తేదీల్లో మదీనాగూడలోని రావిలా గ్రాండ్ హాల్‌లో, 23న నాగోల్‌లోని వైట్ పెర్ల్ బంకెట్ హాల్‌లో ఉదయం 10:30 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఈ సదస్సులు ఉంటాయని తెలిపారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి



వెంకటేశ్వర్లుకు జ్ఞాపిక అందజేస్తున్న బుచ్చిబాబు, జనార్ధనరావు తదితరులు

గాంధీనగర్: పెన్షనర్ల సమస్యలను ఏపీ ప్రభుత్వం పరిష్కరించాలని అసోసియేషన్ ఫర్ ఆంధ్రప్రదేశ్ పెన్షనర్స్ సెటిల్డ్ ఎట్ హైదరాబాద్ ప్రతినిధులు కోరారు. ఆదివారం చిక్కడపల్లిలోని త్యాగరాయగానసభలో అసోసియేషన్ వార్షికోత్సవ సమావేశం జరిగింది. స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ అమరావతి అధ్యక్షుడు డి.వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో సామాజిక సేవల్లో భాగంగా అన్న క్యాంటిన్ ఏర్పాటు, గాంధీ ఆసుపత్రి మెటర్నిటీ వార్డులో 400 చీరల పంపిణీ, వరద బాధితులకు సాయం చేయడం అభినందనీయమన్నారు. అసోసియేషన్ అసోసియేట్ అధ్యక్షుడు వీవీ జనార్ధనరావు అధ్యక్షత వహించిన కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి టీఎంబీ బుచ్చిబాబు పాల్గొన్నారు.

ప్రమాదభరితంగా మ్యాన్‌హోల్



నల్లకుంట డివిజన్ న్యూనల్లకుంటలో హనుమాన్ దేవాలయం ఎదురు వీధిలో ఉన్న మ్యాన్‌హోల్ కుంగిపోయి ప్రమాదకరంగా మారింది. దీంతో రాకపోకలకు వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. దీన్ని గుర్తించిన స్థానికులు ప్రమాదాలు జరగకుండా చెట్టుకొమ్మ అడ్డుగా పెట్టారు. వెంటనే మ్యాన్‌హోల్‌కు మరమ్మతులు చేపట్టాలని ఆ ప్రాంతవాసులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, నల్లకుంట



(c) eenadu

ఉప్పల్

•ఉప్పల్ •మేడ్చల్

రైతులను మోసం చేసిన ప్రభుత్వం

మేడ్చల్: ఎకరాకు రూ.15వేలను రైతు భరోసాగా ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని భారాస నాయకులు ఆదివారం మేడ్చల్‌లో నిరసన వ్యక్తం చేశారు.

ఎస్సీ వర్గీకరణ విరమించుకోవాలి

ఘట్‌కేసర్: ఎస్సీ వర్గీకరణను విరమించుకోవాలని జాతీయ మాల మహానాడు డిమాండ్ చేసింది. ఈనెల 25 నుంచి నిర్వహించనున్న పాదయాత్రను విజయవంతం చేయాలని జాతీయ మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగ్‌రావు పేర్కొన్నారు. ఆదివారం ఆయన ఘట్‌కేసర్‌లో మాట్లాడారు.

చెట్లు పెంచి.. ఆహ్లాదాన్ని పంచి



మేడ్చల్ మండలం డబిల్‌పూర్ రహదారి ఆహ్లాదాన్ని పంచుతోంది. గ్రామ ప్రజాప్రతినిధులు చెరువుకట్టపై చేపట్టిన సుందరీకరణ పనుల్లో భాగంగా బీటీ రోడ్డు నిర్మాణంతో పాటు రహదారికి ఇరువైపులా పచ్చటి మొక్కలు నాటారు. ప్రస్తుతం ఆ మొక్కలు పెరిగి వాహనదారులకు కనువిందు చేస్తున్నాయి.

– న్యూస్‌టుడే, మేడ్చల్ రూరల్

ఆకట్టుకున్న కూచిపూడి నృత్యం



ఉప్పల్, న్యూస్‌టుడే: ఉప్పల్‌లోని శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు సందడిగా సాగాయి. ఆదివారం శిల్పారామంలో డా.జ్యోతిశేఖర్ శిష్య బృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్యం ఆకట్టుకుంది. ఈ సందర్భంగా కళాకారులు గాయత్రీశేఖర్, సాగరిక, వైష్ణవి, లాస్య, నాగమణి, మీనాక్షి, సంధ్యారాణి, హవిషా, నోషిత, అక్షర, తదితరులు పలు అంశాలపై చక్కటి నృత్యాలను ప్రదర్శించారు.

ముగ్గురు యూట్యూబర్లపై కేసు

కాప్రా, న్యూస్‌టుడే: బంగారం వ్యాపారిని బెదిరించి రూ. 60 లక్షల డిమాండ్ చేసిన యూట్యూబర్స్‌పై కేసు నమోదు అయింది. కుషాయిగూడ ఎస్‌ఐ నిర్మాల వెంకన్న కథనం ప్రకారం కాప్రాలోని శ్రీనివాసనగర్‌కు చెందిన గుడివాడ రమణలాల్ ఏఎస్‌రావునగర్‌లో అదృష్టార్ బంగారం దుకాణం నిర్వహిస్తున్నాడు. య్యూట్యూబ్ ఛానళ్ల నిర్వాహకులు దువ్వాడ శివప్రసాద్, లలిత్ కుమార్, హరికృష్ణలు అతడిని బెదిరిస్తున్నారు. రూ.1.50 లక్షలు తీసుకున్నారు. మరో రూ.60లక్షలు ఇవ్వాలని, లేకుంటే చంపేస్తామని పలుమార్లు బెదిరించడంతో కేసు నమోదయ్యింది.

దశల వారీగా అభివృద్ధి పనులు



కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, నేతలు

ఉప్పల్, న్యూస్‌టుడే: చిలుకానగర్ డివిజన్‌లో ఆదివారం రూ.63 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ గీత శంకుస్థాపన చేశారు.

కనులపండువగా ముత్యపు పందిరి వాహనోత్సవం



వాహనంపై కొలువుదీరిన శ్రీవారు

నాచారం: హెచ్‌ఎంటీనగర్‌లోని వేంకటేశ్వరస్వామి షోడశ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆదివారం రాత్రి ముత్యపు పందిరి వాహనోత్సవం అత్యంత వైభవంగా సాగింది.

క్రీడలను ప్రోత్సహించాలి: ఏసీపీ



ప్రశంసాపత్రాలతో విద్యార్థులు


బోడుప్పల్, న్యూస్‌టుడే: చదువుతోపాటు క్రీడల్లోనూ విద్యార్థులను ప్రోత్సహిస్తే భావి క్రీడాకారులుగా రాణిస్తారని మల్కాజిగిరి ఏసీపీ చక్రపాణి పేర్కొన్నారు. బోడుప్పల్ అకాడమిక్ హైట్స్ విద్యార్థులు హరియాణాలో నిర్వహించిన జాతీయ స్థాయి 11వ మెగా ఛాంపియన్ షిప్ ట్రోఫీని కైవసం చేసుకున్న సందర్భంగా ఆదివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.

WANTED
1. CUSTOMER RELATIONS EXECUTIVE (Female)
2. CREATIVE MANAGER
Minimum qualification: Graduate/ Engineer with creativity and communication skills.
BR GROUP-MEDIA Educational Institutions and Construction Fields. ECIL,
Ph. 8121245245































ఉప్పల్

•ఉప్పల్ •మేడ్చల్

కరపత్రాల ఆవిష్కరణ

నాచారం, న్యూస్‌టుడే: నాచారం ఇందిరానగర్ శ్రీనల్లపోచమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు ఈ నెల 25 నుంచి ప్రారంభం కానున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు ఉమామహేశ్వర చారి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ నాయక్ తెలిపారు. ఆదివారం కరపత్రాన్ని భాజపా గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేనావత్ రవినాయక్ ఆవిష్కరించారు.

సమస్యల పరిష్కారానికి కృషి

పోచారం(ఘట్‌కేసర్)న్యూస్‌టుడే: పురపాలిక సంఘంలో కొత్తగా వీలైనమైన గ్రామాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు పోచారం మున్సిపల్ ఛైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం చౌదరి గూడ, వెంకటాద్రి టౌన్ షిప్ ఫేజ్, యాదాద్రి కాలనీ, వెంకటాపురం, వైభవ్ కాలనీ కొర్రెములలో పర్యటించి కాలనీ వాసులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కౌన్సిలర్ సుర్వి రవీందర్, తదితరులున్నారు.

భాగస్వాములు కావాలి

కీసర: దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని శ్రీనిధి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డా.శివారెడ్డి అన్నారు. ఆదివారం కీసరగుట్టలో 40 మంది ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు ఆలయ పరిసరాలను శుభ్రం చేశారు. ఆలయ ఛైర్మన్ టి.నాగలింగంశర్మ, కార్యనిర్వహణాధికారి కె.సుధాకర్‌రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ డా.ప్రీతీజీవన్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

బోడుప్పల్, న్యూస్‌టుడే: బోడుప్పల్ నగర పాలక సంస్థ 15,19 డివిజన్లలో రూ.కోటి వ్యయంతో చేపడుతున్న అభివృద్ధి పనులను ఆదివారం నగర మేయర్ తోటకూర అజయ్‌యాదవ్, డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి ప్రారంభించారు.

భగాయత్‌లో ప్రత్యేక పారిశుద్ధ్యకార్యక్రమం



పరిశీలిస్తున్న డీసీ ఆంజనేయులు, కార్పొరేటర్ రజిత

ఉప్పల్, న్యూస్‌టుడే: ఉప్పల్ భగాయత్‌లోని హెచ్‌ఎండీఏ లే అవుట్‌లో తొలి సారిగా ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్‌ను నిర్వహించారు. ఆదివారం డీసీ ఆంజనేయులు, కార్పొరేటర్ మందుముల రజితారెడ్డి పరిశీలించారు. పారిశుద్ధ్య పనులను చేపట్టకపోవడంతో కాలనీలో అంతా అపరిశుభ్రంగా మారింది. దీంతో కాలనీవాసులు కార్పొరేటర్ రజితారెడ్డి దృష్టికి సమస్యను తీసుకొచ్చారు.

ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలి: ఎంపీ



మాట్లాడుతున్న ఎంపీ ఈటల రాజేందర్

కీసర, న్యూస్‌టుడే: వ్యాపార రంగాల్లో రాణిస్తు ఉన్నతంగా జీవించే ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఆదివారం కీసరలో జరిగిన మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జిల్లా నూతన అధ్యక్షుడు బెలిదె రమేష్‌గుప్తాను అభినందించి సత్కరించారు. ఎమ్మెల్యే సిహెచ్.మల్లారెడ్డి, రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు ఎ.లక్ష్మీనారాయణ, మాజీ రాజ్యసభ సభ్యుడు గిరీష్ కుమార్‌సంఘీ, మహాసభ జిల్లా కార్యదర్శి బి.నగేష్‌గుప్తా, నాయకులు రాములు, గణేష్, రవికుమార్, శారద, లక్ష్మయ్య, విలాస్, వివిధ మండలాల ఆర్యవైశ్య సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఆలయాలపై దాడులు ఆపాలి

కీసర, న్యూస్‌టుడే: హిందూ ఆలయాలపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ ఆదివారం కీసరలో భాజపా, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో యువకులు ర్యాలీ నిర్వహించారు. హనుమాన్ ఆలయం నుంచి చౌరస్తా వరకు ర్యాలీగా వచ్చి నిరసన వ్యక్తం చేశారు. భాజపా రాష్ట్ర నాయకులు ఎస్.వెంకట్‌రెడ్డి, జిల్లా యువమోర్చా ప్రధాన కార్యదర్శి నల్ల వెంకట్‌రెడ్డి, విశ్వహిందూ పరిషత్ నాయకులు పాల్గొన్నారు.

సందడిగా ఆత్మీయ సమ్మేళనం



పాల్గొన్న మాజీ సైనికులు

జవహర్‌నగర్, న్యూస్‌టుడే: సైన్యంలో వివిధ హోదాల్లో అధికారులు, జవానులుగా పనిచేసిన మాజీ సైనికుల ఆత్మీయ సమ్మేళనం సందడిగా సాగింది. మాజీ సైనికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 4 ఇంజినీర్ రెజిమెంట్‌కు చెందిన మాజీ సైనికులు ఆదివారం మిలటరీ ఆర్‌ఎస్‌ఐ క్లబ్‌లో కలుసుకున్నారు. తమిళనాడు, కేరళ, మహారాష్ట్ర, కర్ణాటక, ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు చెందిన విశ్రాంత సైనికాధికారులు, జవానులు సమ్మేళనంలో కుటుంబాలతో కలిసి పాల్గొన్నారు.

పోలీసు అమరవీరులకు జోహార్లు
కీ.శే. K.S వ్యాస్ IPS | కీ.శే. ఉమేష్‌చంద్ర IPS | కీ.శే. పరదేశీనాయుడు IPS
జీవితాన్ని అవిరి చేశారు. దేశానికి ఊపిరి పోశారు. అనన్యం మీ ఆత్మార్పణం.. అందుకోండి మా అశ్రుతర్పణం. శాంతి భద్రతల పరిరక్షణలో అసువులు బాసిన పోలీసు అమరవీరులకు ఇవే మా జోహార్లు.
పోలీస్ సిబ్బంది కీసర పోలీస్‌స్టేషన్
GEETHANJALI COLLEGE OF ENGINEERING & TECHNOLOGY
NBA Accredited, Accredated by NAAC with 'A+' Grade Autonomous
Chiryal (V), Keesara (M), Medchal-Malkajgiri (Dist), T.S., India- 501301
Cell: 9182058188, 9866308271
email: info@gcet.edu.in
GEETHANJALI COLLEGE OF PHARMACY
Approved by AICTE, PCI And Permanently Affiliated to JNTUH
Cell: 9866308259
Email: infogcp@gcet.edu.in

పోలీసు అమరవీరులకు జోహార్లు
కీ.శే. K.S.వ్యాస్ I.P.S | కీ.శే. ఉమేష్‌చంద్ర I.P.S | కీ.శే. పరదేశీనాయుడు I.P.S
1959 అక్టోబరు 21వ తేదీన 10 మంది జవాన్లు చైనాతో వీరోచితముగా పోరాడి అమరవీరులయ్యారు. నాటి నుంచి నేటి వరకు దేశరక్షణలో, శాంతి భద్రతల పరిరక్షణలో చట్టానికి, పౌరులకు రక్షణ కల్పించుటలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఎందరో పోలీసు వీరులు, ధీరులు అమరులయినారు. వారికి "Police Commemoration Day" సందర్భంగా మా అశ్రునివాళులు.
కుషాయిగూడ పోలీస్ స్టేషన్ మరియు సిబ్బంది
Space Sponsored by
OXYCARE HOSPITALS
For Appointments: 8790193737, 6303690169
24/7 SERVICES
ALL HEALTH INSURANCES AVAILABLE
20/B, Electronics Complex, ECIL, Kushaiguda, Hyderabad

పోలీసు అమరవీరులకు జోహార్లు
కీ.శే. K.S. వ్యాస్ I.P.S | కీ.శే. ఉమేష్‌చంద్ర I.P.S | కీ.శే. పరదేశీనాయుడు I.P.S
1959 అక్టోబర్ 21వ తేదీన 10 మంది జవాన్లు చైనాతో వీరోచితముగా పోరాడి అమరవీరులయ్యారు. నాటి నుంచి నేటి వరకు దేశరక్షణలో, శాంతి భద్రతల పరిరక్షణలో, చట్టానికి, పౌరులకు రక్షణ కల్పించుటలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఎందరో పోలీసు వీరులు, ధీరులు అమరులయినారు. వారికి "Police Commemoration Day" సందర్భంగా మా అశ్రునివాళులు.
ఉప్పల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది
Space Sponsored By:
PHOENIX HERO
HABSIGUDA: Phoenix Towers, IDA Uppal, Cell: 7207170222
RAMANTHAPUR: Komisetty Mall, Opp: T.V. Studio, Cell: 9246394475
NAGOLE: Opp: Amaravathi Restaurant, Near Nagole 'X' Road, Cell: 9246394476

పోలీసు అమరవీరులకు జోహార్లు
1959 అక్టోబర్ 21వ తేదీన 10 మంది జవాన్లు చైనాతో వీరోచితముగా పోరాడి అమరవీరులయ్యారు. నాటి నుంచి నేటి వరకు దేశరక్షణలో, శాంతి భద్రతల పరిరక్షణలో, చట్టానికి, పౌరులకు రక్షణ కల్పించుటలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఎందరో పోలీసు వీరులు, ధీరులు అమరులయినారు. వారికి "POLICE COMMEMORATION DAY" సందర్భంగా మా అశ్రునివాళులు.
కీ.శే. K.S.వ్యాస్ IPS | కీ.శే. ఉమేష్‌చంద్ర IPS | కీ.శే. పరదేశీనాయుడు IPS
నాచారం పోలీస్‌స్టేషన్ మరియు సిబ్బంది
Best Hospital Award Winner
All Major Specialities Availabale
PRASAD HOSPITALS
NACHARAM | PRAGATHINAGAR | MANIKONDA
040-68244555, 8801233333
24X7 AMBULANCE LAB & PHARMACY CT SCAN & X-RAY
All Major Insurances, Aarogyasri, State & Central Govt Employee Schemes Accepted

పోలీస్ అమరవీరులకు జోహార్లు
కీ.శే. K.S.వ్యాస్ IPS | కీ.శే. ఉమేష్‌చంద్ర IPS | కీ.శే. పరదేశీనాయుడు IPS
1959 అక్టోబరు 21వ తేదీన 10 మంది జవాన్లు చైనాతో వీరోచితముగా పోరాడి అమర వీరులయ్యారు. నాటి నుంచి నేటి వరకు దేశరక్షణలో, శాంతి భద్రతల పరిరక్షణలో, చట్టానికి, పౌరులకు రక్షణ కల్పించుటలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఎందరో పోలీసు వీరులు, ధీరులు అమరులయినారు. వారికి "Police Commemoration Day" సందర్భంగా మా అశ్రునివాళులు.
నాచారం పోలీస్ స్టేషన్ మరియు సిబ్బంది
Space Sponsored by:
NOMA KALYANA VEDIKA
NOMA CONVENTION CENTRE
NOMA GROUP
Noma Group Chairman : M. YADAGIRI REDDY
Mallapur, Nacharam, Sec-bad-76
Ph: Hall: 9704567331, 9704567334

పోలీస్ అమరవీరులకు జోహార్లు
1959 అక్టోబర్ 21వ తేదీన 10 మంది జవాన్లు చైనాతో వీరోచితముగా పోరాడి అమరవీరులయ్యారు. నాటి నుంచి నేటి వరకు దేశరక్షణలో, శాంతిభద్రతల పరిరక్షణలో, చట్టానికి, పౌరులకు రక్షణ కల్పించుటలో తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఎందరో పోలీసు వీరులు, ధీరులు అమరులయినారు. వారికి "Police Commemoration Day" సందర్భంగా మా అశ్రునివాళులు.
కీ.శే. K.S.వ్యాస్ IPS | కీ.శే. ఉమేష్‌చంద్ర IPS | కీ.శే. పరదేశీనాయుడు IPS
కుషాయిగూడ & చర్లపల్లి పోలీస్‌స్టేషన్ మరియు సిబ్బంది
SVE DRILLING TOOLS PVT LTD
Plot No.8, Survey No. 184 & 185, Phase V, Industrial Park, Cherlapally, Hyderabad, Telangana - 500051. E-mail: infor@svedrillingtools.in, www. svedrillingtools.in

పోలీసు అమరవీరులకు జోహార్లు
కీ.శే. K.S. వ్యాస్ IPS | కీ.శే. ఉమేష్ చంద్ర IPS | కీ.శే. పరదేశీనాయుడు IPS
1959 అక్టోబర్ 21వ తేదిన 10 మంది జవాన్లు చైనాతో వీరోచితముగా పోరాడి అమరవీరులయ్యారు. నాటి నుంచి నేటి వరకు దేశరక్షణలో, శాంతి భద్రతల పరిరక్షణలో, చట్టానికి, పౌరులకు రక్షణ కల్పించుటలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఎందరో పోలీసు వీరులు, ధీరులు అమరులయినారు. వారికి "POLICE COMMEMORATION DAY" సందర్భంగా మా అశ్రునివాళులు.
నాచారం పోలీస్ స్టేషన్ మరియు సిబ్బంది
Space Sponsored By
DELHI PUBLIC SCHOOL
NACHARAM | NADERGUL | MAHENDRA HILLS | AERO CITY | SANTHOSH NAGAR
Feeder School of DPS Nadergul

పోలీసు అమరవీరులకు జోహార్లు
కీ.శే. K.S.వ్యాస్ IPS | కీ.శే. ఉమేష్‌చంద్ర IPS | కీ.శే. పరదేశీనాయుడు IPS
కీ.శే. విజయ భాస్కర్‌రెడ్డి గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ | కీ.శే. సైదులు SI మంచాల | కీ.శే. సాయిలు కానిస్టేబుల్, మంచాల | కీ.శే. రాజేశ్వర్‌రావు కానిస్టేబుల్, యాచారం | కీ.శే. జమీల్ కానిస్టేబుల్, యాచారం
జీవితాన్ని ఆవిరి చేశారు. దేశానికి ఊపిరి పోశారు. అనన్యం మీ ఆత్మార్పణం.. అందుకోండి మా అశ్రుతర్పణం. శాంతిభద్రతల పరిరక్షణలో అసువులు బాసిన పోలీసు అమరవీరులకు ఇవే మా జోహార్లు.
Space Sponsored by
SNIST
Sreenidhi Institute of Science and Technology
Because, Life is all about taking the right decisions
AUTONOMOUS
Yamnampet, Ghatkesar, Hyd. Cell: 9948411193


(c) eenadu

కార్మికుల సంక్షేమానికి చర్యలు చేపట్టాలి


మాట్లాడుతున్న అలీక్‌చక్రవర్తి

బాగ్‌లింగంపల్లి, న్యూస్‌టుడే: కార్మిక సంఘాలన్నీ ఏకమై కేంద్రంలోని భాజపా సర్కారు అవలంబిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని టీయూసీఐ జాతీయ ఉపాధ్యక్షుడు అలీక్‌ చక్రవర్తి అన్నారు. ఆదివారం సుందరయ్య కళానిలయంలో ఇండియన్‌ ఫెడరేషన్‌ ఆఫ్‌ ట్రేడ్‌ యూనియన్‌(ఐఎఫ్‌టీయూ) టీయూసీఐలో విలీన సభ జరిగింది. ఈ సందర్భంగా అలీక్‌ చక్రవర్తి మాట్లాడుతూ.. కార్మికుల సామాజిక భద్రతకు నెలకు రూ. 26వేల వేతనం చెల్లించాలని ప్రభుత్వాలను డిమాండ్‌ చేశారు. టీయూసీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యం మాట్లాడుతూ.. కార్మికుల హక్కుల సాధనకు పోరాటాలే శరణ్యమన్నారు. టీయూసీఐ జాతీయ ఉపాధ్యక్షుడు ఉమాకాంత్‌, మహారాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్‌నట్కర్‌, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్‌ఎల్‌ పద్మ, నేతలు హన్మేష్‌, రాజన్న, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

నిర్యాణం


శ్రద్ధాంజలి

శ్రీ మేదరమెట్ల గోపాలకృష్ణయ్య గారు పరమపదించినారని తెలుపుటకు చింతిస్తున్నాము. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ..

శోకతప్త హృదయులతో..

కుమారుడు-కోడలు: మేదరమెట్ల మురళీధర్‌ - మేదరమెట్ల విద్యావతి

కుమార్తె-అల్లుడు: చదిపిరాళ్ల శశికళ - చదిపిరాళ్ల గాంధీ చౌదరి


మనుమలు, మనుమరాళ్లు.

కీ.శే. మేదరమెట్ల గోపాలకృష్ణయ్య గారు

జననం: 29/6/1937, మరణం: 11/10/2024

Ex. GM of Andhra Bank, Former Executive Director: Bank of Maharashtra

కర్మక్రతువు తేదీ: 23/10/24, బుధవారం మ. 12 నుం to 3 PM వరకు ప్లాట్‌ నెం.20, రాయల్‌ ఫామ్స్‌, 7 టూంబ్స్‌ రోడ్‌, టోలిచౌకి, హైదరాబాద్‌. Ph: 8498800594, 8885520648


37వ వర్ధంతి

కీ.శే. మర్రి లక్ష్మారెడ్డి

మరణం: 21-10-1987

MARRI LAXMA REDDY TOWERS - Vinay Nagar

M L REDDY COMPLEX - Hasthina Puram

MARRI LAXMA REDDY GODOWNS - Nadergul

MARRI LALITHA LAXMA REDDY EDUCATIONAL SOCIETY


ఆరవ వర్ధంతి

శ్రీ శ్రీ దొంతుల బస్వరెడ్డి గారు (DBR) 6వ వర్ధంతి

ఆ భగవంతుని దివ్య సన్నిధి నుండి మమ్మల్ని సదా ఆశీర్వదించాలని ప్రార్థిస్తూ..

జననం: 1-7-1942 మరణం: 21-10-2018

శ్రీ శ్రీ దొంతుల బస్వరెడ్డి

భార్య: దొంతుల కౌసల్య మరియు కుటుంబసభ్యులు, దిల్‌సుఖ్‌నగర్‌

అంత్యక్రియలు, వర్ధంతి, జయంతి

మీ ప్రయత్నానికి ఒక సులభ మార్గం ఈనాడు లో ప్రకటన ఇవ్వడం ద్వారా

GST 5% అదనం

99635 22257

L.B.Nagar & Uppal: 90000 15736

Ameerpet, Oldcity & Sec-bad : 80085 97633

Kukatpally : 8008515142

మౌలిక వసతుల కల్పనకు కృషి: కేంద్ర మంత్రి


ప్రారంభిస్తున్న కిషన్‌రెడ్డి, లావణ్య, శ్రీనివాస్‌ముదిరాజ్‌ గౌతంరావు తదితరులు

గోల్నాక, న్యూస్‌టుడే: మౌలిక వసతుల కల్పనకు తన వంతు కృషి చేస్తానని కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి తెలిపారు. కాలనీలు, బస్తీల్లో రహదారులు, తాగునీరు, డ్రైనేజీ, వీధిదీపాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానన్నారు. ఆదివారం జైస్వాల్‌ గార్డెన్‌ కాలనీ ముఖ ద్వారాన్ని గోల్నాక కార్పొరేటర్‌ దూసరి లావణ్య, కాలనీ అధ్యక్షుడు చింతల శ్రీనివాస్‌ ముదిరాజ్‌, భాజపా జిల్లా అధ్యక్షుడు గౌతంరావు తదితరులతో కలిసి ప్రారంభించారు. అజయ్‌, రవీందర్‌గౌడ్‌, రమేష్‌గౌడ్‌, మధుసూదన్‌చారి పాల్గొన్నారు.

పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాలి: ఎంపీ


ప్రసంగిస్తున్న ఈటల రాజేందర్‌

ఎల్బీనగర్‌, న్యూస్‌టుడే: పద్మశాలీలు ఐక్యంగా ఉండి, అన్నిరంగాల్లో రాణించాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌ సూచించారు. ఆటోనగర్‌ హరిణి వనస్థలి అనన్య ఎకో పార్కులో ఆదివారం ఎల్బీనగర్‌ సర్కిల్‌ పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో దసరా మేళా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ రాజేందర్‌ మాట్లాడుతూ.. సమాజంలో పద్మశాలీల పాత్ర కీలకమైందన్నారు. టీపీసీసీ ప్రచార కమిటీ ఛైర్మన్‌ మధు యాస్కీ గౌడ్‌ మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాలు ఏకమైనప్పుడే రాజ్యాధికారం సాధ్యమన్నారు. ఎమ్మెల్సీ ఎల్‌.రమణ, మాజీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌, వరంగల్‌ పూర్వ మేయర్‌ గుండు సుధారాణి, అఖిల భారత పద్మశాలీ సంఘం అధ్యక్షుడు కందగట్ల స్వామి, తెలంగాణ అధ్యక్షుడు కె.మురళి, బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం, ఎల్బీనగర్‌ పద్మశాలీ సంఘం అధ్యక్షుడు పున్న గణేశ్‌ నేత, మేళా కమిటీ ఛైర్మన్‌ రవితేజ నేత పాల్గొన్నారు.

దేవాలయాలపై దాడులు... విచారణకు కమిటీ వేయాలి


నినాదాలు చేస్తున్న పుట్టి యాదగిరి ముదిరాజ్‌, యమున్‌సింగ్‌, బాబూరావు, రాంచందర్‌ తదితరులు

అంబర్‌పేట, న్యూస్‌టుడే: నగరంలోని దేవాలయాలపై జరుగుతున్న దాడులపై విచారణ కమిటీ ఏర్పాటు చేయాలని సనాతన హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి డిమాండ్‌ చేసింది. వరుస దాడులను ఖండిస్తూ ఆదివారం అంబర్‌పేటలో ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో సమితి రాష్ట్ర ఛైర్మన్‌ పుట్టి యాదగిరి ముదిరాజ్‌, అధ్యక్షుడు ఠాకూర్‌ యమున్‌సింగ్‌ తదితరులు మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆలయాలపై దాడులు జరుగుతున్నాయని విమర్శించారు. శ్రీ కాశీబుగ్గ బాబూరావు, నగర కన్వీనర్‌ తూర్పు రాంచందర్‌, రాష్ట్ర కార్యదర్శులు సదానంద్‌, జేకే రాయుడు, చంద్రశేఖర్‌, కృష్ణగౌడ్‌ పాల్గొన్నారు.

బండి సంజయ్‌ వ్యాఖ్యలు హాస్యాస్పదం: మాజీ ఎంపీ

గన్‌ఫౌండ్రి: భారాస, కాంగ్రెస్‌ ఒక్కటేనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదమని మాజీ ఎంపీ [illegible] ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల్లో ప్రజలు ఎనిమిది మంది ఎంపీలను గెలిపిస్తే భారాస హయాంలో జరిగిన అవినీతిపై చర్యలు తీసుకోవాలని నరేంద్రమోదీ ప్రభుత్వంపై ఎందుకు ఒత్తిడి తీసుకురావడం లేదని ప్రశ్నించారు. భారాసతో భాజపా కుమ్మక్కై ఆ పార్టీ చేసిన అవినీతిపై మౌనం వహిస్తూ కాంగ్రెస్‌ పార్టీపై విమర్శలు చేయడం సిగ్గు చేటన్నారు.

టెర్మినల్‌ వద్ద మూడు రోడ్లను విస్తరించాలి



కాప్రా, న్యూస్‌టుడే: చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను ఆదివారం సందర్శించిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని మహాలక్ష్మి కాలనీ మహిళలు కలిశారు. టెర్మినల్‌కు ఉత్తరం వైపు ఉన్న మూడు రోడ్లను విస్తరించి ప్రయాణికుల రాకపోకలకు అనువుగా తీర్చిదిద్దాలని కోరారు. ప్రతిపాదిత 80 అడుగుల రోడ్డు విస్తరణను 50 అడుగులకే కుదించాలని కోరుతూ మంత్రికి వినతి పత్రాన్ని అందజేశారు.

త్వరలోనే కాగిత రహిత న్యాయసేవలు

నాంపల్లి కోర్టులో మొదలైన దస్త్రాల డిజిటలైజేషన్‌

ఈనాడు, హైదరాబాద్‌



నాంపల్లి క్రిమినల్‌ కోర్టుల సముదాయం

గ్రేటర్‌లో కాగిత రహిత న్యాయ సేవలు అందుబాటులోకి రానున్నాయి. డిజిటల్‌ పద్ధతిలో వేగంగా కేసులు విచారించే దిశగా అడుగులు పడుతున్నాయి. తొలిదశలో కేసు దస్త్రాల డిజిటలైజేషన్‌ ప్రక్రియను చేపట్టగా నల్గొండ, వరంగల్‌ జిల్లాలతో పాటు నగరంలోని నాంపల్లి క్రిమినల్‌ కోర్టులు ఎంపికయ్యాయి. అందుకు సంబంధించిన టెండర్ల ప్రక్రియ పూర్తవ్వడంతో ఆరు నుంచి ఎనిమిది నెలల్లో డిజిటలైజేషన్‌ పూర్తి చేసేలా ప్రణాళికలు రచిస్తున్నారు. డిజిటలైజేషన్‌ ప్రక్రియ పూర్తయిన వెంటనే కాగిత రహిత సేవల అందించే ప్రక్రియకు శ్రీకారం చుట్టనున్నారు. డిజిటలైజేషన్‌ ప్రక్రియ పూర్తయిన వెంటనే నగరంలోని మిగిలిన కోర్టులతో పాటు రంగారెడ్డి, మేడ్చల్‌ జిల్లాల న్యాయస్థానాల్లో దశల వారీగా ప్రక్రియ మొదలు పెట్టనున్నారు.

సేవలు ఇలా... కాగితరహిత న్యాయ సేవల్లో భాగంగా.. కోర్టు ఇన్ఫర్మేషన్‌ సిస్టమ్‌ (సీఐఎస్‌) ద్వారా డిజిటల్‌ పద్ధతిలో సేవలు అందించనున్నారు. కేసు నమోదు నుంచి తీర్పు (డిస్పోజ్‌) అయ్యే వరకు పూర్తి వివరాలను అందించే కేంద్రీకృత వ్యవస్థ ఇది. న్యాయమూర్తుల కోసం 'ఏ' డైరీ, కేసు సంబంధించిన 'బీ' డైరీ పూర్తి వివరాలన్నీ ఇక్కడ నమోదు చేస్తారు. కక్షిదారులు కేసు నమోదు సమయంలో ఇచ్చిన స్కాన్‌ కాపీలు, రోజువారీ విచారణ అంశాలు, తీర్పులు అన్నీ ఇక్కడి సర్వర్‌లోనే ఉంటాయి. ఫలానా కేసుకు సంబంధించిన ఫైల్‌ తీసుకురమ్మని ఆదేశిస్తే ఇక నుంచి పాత దస్త్రాలన్నీ తిరగేయాల్సిన పని ఉండదు. 'ఇ' ఫైల్‌, అడ్వకేట్‌ వైజ్‌ బుక్‌మార్కింగ్‌, సీక్వెన్స్‌ వివరాల ఆధారంగా కేసుల వివరాలు వస్తాయి.

లక్షలాది దస్త్రాలు... జంట నగరాలతో పాటు రంగారెడ్డి, మేడ్చల్‌ జిల్లాల్లో మొత్తం 20 కోర్టు సముదాయాలున్నాయి. రాజధాని పరిధిలోని అన్ని న్యాయస్థానాల్లో లక్షలాది ఫైళ్లను డిజిటలైజ్‌ చేసి కాగితరహిత సేవలు అందించేందుకు మరికొంత సమయం వేచి చూడాల్సిందే అని న్యాయ నిపుణులు చెబుతున్నారు.

కుటుంబ న్యాయస్థానాల్లో అవగాహన

పాత నగరంలో కుటుంబ న్యాయస్థానాల సముదాయాన్ని ప్రారంభించిన సమయంలోనే కాగిత రహిత సేవలు ప్రారంభించేందుకు అధికారులు ప్రయత్నాలు సాగించారు. వివాదాల పరిష్కారానికి వచ్చేవారికి పూర్తిస్థాయిలో అవగాహన వచ్చే వరకు తొలుత హైబ్రీడ్‌ పద్ధతిలో సేవలు అందించి అనంతరం పూర్తిస్థాయిలో సేవలు విస్తరించేందుకు ప్రయత్నిస్తున్నారు.

సగరుల అభివృద్ధే ధ్యేయం


అభివాదం చేస్తున్న నేతలు హరికిషన్‌సగర, ప్రకాశ్‌రావు తదితరులు

బాగ్‌లింగంపల్లి, న్యూస్‌టుడే: సగరులు ఐక్యంగా ఉంటూ అందరి సహకారంతో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని అఖిల భారత సగర మహాసభ జాతీయ అధ్యక్షుడు హరికిషన్‌ సగర పిలుపునిచ్చారు. ఆదివారం సుందరయ్య కళానిలయంలో సగర క్షత్రియ వెల్ఫేర్‌ చారిటబుల్‌ ట్రస్ట్‌, సగర మహాసభ సంయుక్త ఆధ్వర్యంలో దసరా సమ్మేళనం పేరిట సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా హరికిషన్‌ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సగరుల జనాభా ప్రకారం అన్ని రంగాల్లో సమాన వాటా కల్పించాలని కోరారు. చారిటబుల్‌ ట్రస్ట్‌ ఛైర్మన్‌ గణపతి ప్రకాశ్‌రావు సగర, ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్‌, కోశాధికారి వేణుగోపాల్‌, గౌరవ అధ్యక్షుడు శ్రీరాములు సగర, రాష్ట్ర అధ్యక్షుడు శేఖర్‌సగర, ప్రధాన కార్యదర్శి సత్యం, మహిళా అధ్యక్షురాలు స్రవంతి, సురేశ్‌ పాల్గొన్నారు.



ఉత్తేజంగా యమహా ట్రాక్‌ డే

శామీర్‌పేట: బొమ్మరాశిపేట లియోనియా రిసార్ట్స్‌ చికెన్‌ సర్క్యూట్‌లో ఇండియా యమహా మోటార్‌ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ట్రాక్‌ డే ఈవెంట్‌కు వివిధ రాష్ట్రాల నుంచి 120 మంది బైక్‌ రైడర్లు వచ్చారు.

పోలీస్‌ శిక్షణ కేంద్రంలో రక్తదాన శిబిరం



మేడ్చల్‌, న్యూస్‌టుడే: పోలీస్‌ అమరవీరుల దినోత్సవం సందర్భంగా కండ్లకోయ పోలీస్‌ శిక్షణ కేంద్రంలో ఆదివారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. శిక్షణ పొందుతున్న 250 మంది పోలీసులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్‌ మధుకర్‌స్వామి, వైస్‌ ప్రిన్సిపల్‌ వెంకటేశ్వరబాబు పాల్గొన్నారు.



సాహసం.. కొండచిలువకు ప్రాణం

ఆదివారం సాయంత్రం.. హిమాయత్‌సాగర్‌ గేట్ల మధ్య ఓ కొండ చిలువ చిక్కుకుని విలవిలలాడుతూ అక్కడి సిబ్బందికి కనిపించింది. వెంటనే స్నేక్‌ సొసైటీ సభ్యులకు సమాచారాన్ని అందించారు. వారు వచ్చి సాహసోపేతంగా తాడు సహాయంతో గేట్ల వద్దకు చేరుకుని దానిని రక్షించారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

Income with/ without invstmnt. Small/ Medium/ Big & Homebased Opportunities. We provide best income ways. Ph:6371797847

HEALTH & CARE

మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరుగుటకు, జాయింట్‌ పెయిన్స్‌, షుగర్‌కు. హైదరాబాద్‌:- హోటల్‌ శ్రీక్రాస్టల్స్‌, కామత్‌ హోటల్‌ ఎదురుగా, నాంపల్లి స్టేషన్‌రోడ్‌, ప్రతీనెల 7, 14, 21 తేదీల్లో మందులు.

PEOPLE CARE

OLD AGE HOME

త్రినేత్ర హోంకేర్‌ : వృద్ధులను, పేషంట్లను, చంటి పిల్లలను, వంట / ఇంటిపని 24 గంటలు చూసుకోవడానికి మీ ఇంటి వద్దకే కేర్‌టేకర్స్‌ని పంపబడును. హైదరాబాద్‌. ✆ 73968 57799, 73967 53377.

ఒమేగా హోంకేర్‌ వంట / ఇంటిపని, వృద్ధులను, పేషెంట్లని, చిన్నపిల్లలను 24 గం|| చూసుకొనుటకు మీ ఇంటి వద్దకే కేర్‌టేకర్స్‌ని పంపబడును. హైదరాబాద్‌. ✆ 89776 39664, 89776 39665.

REAL ESTATE

FLAT FOR SALE

UPPAL

HMDA Uppal Bus depo Nr. Medypally D-Mart B/S 24 Flats & Plots 200, 300, 60 Sq.y Houses, 180 Sq.y House G+3 Pent, 16 yrs Old. 9985191111.

PLOT FOR SALE

CHARMINAR

Prime Land for sale. 460 Sq.yd. Plot with Complete Tin Shed at Shamsheer gunj, Hyd. Ph: 9848912749, 11.00 AM to 7.00 PM only.

HAYATHNAGAR

గజము 2500/-విజయవాడ హైవే, నార్కట్‌పల్లి దగ్గర గేటెడ్‌ కమ్యూనిటీ వెంచర్‌ స్విమ్మింగ్‌ పూల్‌ , కాటేజీ 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలు 1210 గ. (10 గుంటలు) ప్లాట్‌ అమ్మకం. Ph:9390261598.

SHADNAGAR

Shadnagar Town Diwali Offer. Rs.16,500/- Offer Rs.14,500 Sq.yd. DTCP/ RERA, Bank Loan, 2km Bustand, Well Devp, G.Comty. Ph: 9177385251

TUKKUGUDA

334 sq.yds North East Plot for sale in HMDA approved Layout at Tukkuguda Junction. Rate 65k per Sq.Yd. Contact: 9059525336, 9652899143

GENERAL

Farm Plots @ 2250/- Per Yd. @ Near Balanagar, Bangalore highway, DTCP Norms, Fruit Plantation, Red Soil, Gtd Community. ✆ 9652860980.

VJA, రాజధాని అమరావతి, మంగళగిరి, గన్నవరం, బందరు రోడ్డు, బెంజిసర్కిల్‌ కి 5 కి.మీ|| నున్న నూజివీడు రోడ్డు, కంచికచర్లలో DTCP & APCRDA ప్లాట్స్‌ చ||గ||1,900 /- నుండి 12,900/- సంప్ర: ✆ 90328 90357.

COMMERCIAL SPACE FOR SALE

1800 sft Real Estate office for sale with furniture @B.N Reddy nagar, Sagar Highway facing, Ready to occupy. 9848475375, 9989391957.

LEASE/ RENT

LB.Nagar 'X' Roads towards Sagar Ring Road 200' Main Road & 30' Backside Road, G+4 Floors, 14000Sft With Cellar, new Complete building, OC received & Ready to occupy suitable for Corporate Office, Hospitals, Institutions Restaurants & Hotel, ect,. Ph: 9391428899, 9059415299, 9849822085

LEASE/ SALE

Lease/ Rent 10,000 sq feet High end Industrial Shed / Warehouse. Power, water, compound wall available. Location: Pashamylaram, Export Promotion Industrial Park. Contact: 9505776801

JOBS

Pragyan IIT/ NEET Academy & Junior College, ECIL 'X' Roads, Hyd. Required Residential Staff Junior Lecturers for all Subjects, Wardens, Tele Callers, Physical Directors. Candidates should stay in Hostel along with Students (Girls & Boys seperate Hostels) ✆ 8309824771, 9398184178, 8522912552.

Wanted 'Female Tele Calling BDE & Male LED Machin Operator' Exp. 1 Yr @ Empire Metals India, Ranigunj, Sec'bad. ✆ 9182188796, 9246804752.

Need retired Bank Employees and Home Makers please contact: 9248303929, 6304994315. Good salary + incentives.

Wanted Legal officers 2 nos for Listed company. Minimum 5 years experience in lower courts, high courts, Revenue and commercial diputes, drafting of agreements etc.. Salary commensurate with experience. Please Contact Us Ph No: 9704333414 email: krrailengg@gmail.com

Job Vacancy: Marketing/ Technical Executive for Cement Company. Qualification: Graduate/ Civil Diploma. Experience: Minimum 3-5 Years in Marketing. Contact: 83418 64333/ 70326 21757.

Wanted manager for Naveen Dreamcraft event management company male/ female sal: 25,000/- & Audio visual person sal: 15,000-18000. Ph: 9908551324.

Wanted Boys Age below 35 Yr with 2 Wheeler for Delivery of Orthopedic Implants to Hospitals (Hyd) @ Trinity Agency, Karkhana ✆ 9100920955, 9000399033.

Wanted Female & Male. Durga Associates Telecallers Experience, DRA Freshers & Collection Executive. Goutham Nagar, Malkajgiri. Hyd. Ph: 8142051234.

Wanted 4 to 5 Years Experienced CNC Turners for an AeroSpace Industry at Balanagar. Salary: 30 to 35,000/- Double OT, P.F, Bonus, Gratuity, Health Card after one year Service, Uniforms, Shoes shall be provided. Contact: 9848883220/ 7306005050

కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్లని చూసుకోవడానికి స్త్రీ/పు|| ఆయా, నర్సులు, వంటవారు, RMP & డాక్టర్స్‌ కావలెను. జీ: 15-40 వేలు. ఫ్రీ రూమ్‌ + భో|| Hyd. ✆ 7995984445.

ఘట్‌కేసర్‌, జోడిమెట్ల లేడీస్‌ హాస్టల్‌లో వంటమనుషులు స్త్రీ/పు భార్యభర్తలైనా & హౌస్‌కీపింగ్‌కు ఒంటరి మహిళ కావలెను. మంచి జీతము+ ఉచిత వసతి+ భోజనం. ✆ 9949338350.

వైష్ణవి లాండ్రి సర్వీసెస్‌కు Steam ఐరన్‌ & పావని ఫుడ్స్‌ బూంది, మిక్చర్‌ కొరకు M/F వర్కర్స్‌ కావలెను. 20 సం|| - 30 లోపు సంప్ర|| 9100007188 బాలనగర్‌.

oasis - FERTILITY -

WALK IN INTERVIEWS - 21st Oct 24 to 30th Oct'24

Opening's:
Sales Manager - Fertility
Sales Executive/ Associate - Fertility Centre/ Operations Manager
Patient Counsellor/ Co-ordinator
Front Office Executive
Nurse-Fertility/ IVF/ Reproductive Medicine.
Scan the QR code to apply
For details Call:
8977555476/ 8978556048
8712605625/ 9154170749
Job Locations: Hyderabad, Bengaluru, Chennai, Pune, Ranchi, Raipur, Vijayawada, Karimnagar, Kakinada, Vizag, Baroda, Warangal, Kurnool, Guntur, Ongole.

MARKETING/ SALES

రియల్‌ ఎస్టేట్‌ రంగంలో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న ప్రముఖ కంపెనీలో మార్కెటింగ్‌ చేయుటకు ఉత్సాహవంతులైన యువతి / యువకులు కావలెను. శాలరీ + కమీషన్‌, ఫ్రీ ట్రైనింగ్‌ (freshers only) Ph: 8008292829

రియల్‌ఎస్టేట్‌ కం.కి మార్కెటింగ్‌ డైరెక్టర్స్‌ కావాలి. ఫాంల్యాండ్‌ ప్లాట్స్‌ మెగా ప్రాజెక్ట్స్‌ @ ₹80K మాత్రమే. Exp & టీం ఉన్నవారికి ప్రాధాన్యం. స్పా.రిజి. జీ+INC=₹40K. Ph: 6304804450

FACULTY/ TEACHERS

Wanted efficient admin/ floor incharges, counsellors, vice principals Comp. operators, accountants for college/ schools. Ph: 7680006828

Wanted Primary & Middle school and English Language Teachers & Middle school Social Teachers with at least 2 years of Experience and good comm and on the Language. (For Immediate Appointment) Salary Negotiable, Little Scholar School Affiliated to CBSC. Behind D-Mart, Sanathnagar, Hyd. Ph: 8885577227 / 040-23700415. Email ID: principal@littlescholarschool.in

DRIVERS

EVZIP Mobility, Wanted Drivers (50) at Gachibowli, Hyderabad. 12 Hours Duty. Free Food During Duty Hours. Good Salary. Call: 9390051628, 9390373549.

పర్సనల్‌ డ్రైవర్స్‌ కావలెను: BMW & BENZ కార్స్‌ నడుపుటలో 5 సం||ల అనుభవం (సిటీ & హైవే) జీతం 25k. బంజారాహిల్స్‌ ఫో: 9848172914.

BPO/ CALL CENTER

మధురానగర్‌ శారదా శారీస్‌ నందు కస్టమర్లకు ఫోన్‌లు చేయడం కొరకు అనుభవం కల్గిన Tele Callers కావలెను. ✆ 9912641658, 7981582891.

TOURS AND TRAVELS

కార్తీకమాసం జ్యోతిర్లింగాలు భీమశంకర్‌, త్రయంబకేశ్వర్‌, ఘృష్ణేశ్వర్‌, ఔండా నాగనాథ్‌, పరళీ వైద్యనాథ్‌, షిరిడి, కొల్హాపూర్‌, పండరీపూర్‌, తుల్జాపూర్‌ + 20 క్షేత్రములు 8 రోజులు మహారాష్ట్ర ఏసీ బస్సు Nov. 4 & 26. లక్ష్మి టూర్స్‌. ✆ 98662 46466.

రామేశ్వరం, కన్యాకుమారి, మధురై, కంచి 10,500/- 8 రో|| 25-11 * కాశి, ప్రయాగ, అయోధ్య, నైమిషారణ్యం 12,500/- 9 రో|| 1-12 అన్ని టూర్స్‌ మా స్వంత భోజనం & రూమ్స్‌ సత్యసాయి. 9618933189.

గమనిక

క్లాసిఫైడ్‌ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ముదిరాజ్‌లు అన్నిరంగాల్లో రాణించాలి

కుషాయిగూడలో అలయ్‌ బలయ్‌


సభలో ప్రసంగిస్తున్న శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్‌ బండ ప్రకాష్‌ ముదిరాజ్‌, ఎంపీ ఈటల, ఇతరులు

కాప్రా, న్యూస్‌టుడే: సామాజికంగా చైతన్యవంతులైన ముదిరాజ్‌లు అన్నిరంగాల్లో రాణించాలని శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్‌ బండ ప్రకాష్‌ ముదిరాజ్‌ పేర్కొన్నారు. ఆదివారం చక్రీపురంలో కుషాయిగూడ ముదిరాజ్‌ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అలయ్‌ బలయ్‌ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్షేమం, సమస్యల పరిష్కారం, ముదిరాజ్‌ల ఆత్మగౌరవ భవనాల నిర్మాణానికి కృషి చేస్తామని హామీఇచ్చారు. ఎంపీ ఈటల రాజేందర్‌ ముదిరాజ్‌లకు అండగా ఉంటానని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బొంతు శ్రీదేవి, సంఘ నేతలు నీలం మధు,బి.విజయ్‌ ముదిరాజ్‌, గణేష్‌, నగేష్‌, నాగారాజు, పాండు, ప్రేమ్‌, శేఖర్‌, యాదగిరి, శ్రీకాంత్‌ పాల్గొన్నారు.

నిజాయతీ చాటుకున్న ఆటో డ్రైవర్‌



ఉప్పల్‌, న్యూస్‌టుడే: ఆటోలో మరిచిపోయిన ప్రయాణికురాలి బ్యాగును డ్రైవర్‌ పోలీసులకు అప్పగించి నిజాయతీ చాటుకున్నాడు. పోలీసుల సమక్షంలో బ్యాగు తీసి చూడగా అందులో 7 తులాల బంగారం, రూ.40వేల నగదు ఉంది. పోలీసుల కథనం ప్రకారం.. రామంతాపూర్‌కు చెందిన జి.శిల్ప ఆదివారం ఉబర్‌ ఆటో ఎక్కి ఉప్పల్‌ రింగురోడ్డులో దిగారు. బ్యాగును ఆటోలోనే మరిచిపోయారు. అనంతరం శిల్ప ఉప్పల్‌ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఆటో డ్రైవర్‌ రమావత్‌ వెంకటేశ్వర్లుకు ఫోన్‌ చేశారు. వెంటనే ఆటో డ్రైవర్‌ బ్యాగుతో పాటు అందులో ఉన్న 7 తులాల బంగారం, రూ.40 వేల నగదును అప్పగించాడు. ఆటో డ్రైవర్‌ను ఇన్‌స్పెక్టర్‌ ఎలక్షన్‌రెడ్డి అభినందించి నగదు బహుమతిని అందజేశారు.


డిజిటల్‌ పంట సర్వేపై ప్రభుత్వం పునరాలోచించాలి

రాష్ట్ర అడ్‌హక్‌ కమిటీ ఛైర్మన్‌ బదావత్‌ రాజ్‌కుమార్‌


సంఘీభావం ప్రకటిస్తున్న రాష్ట్ర స్థాయి అడ్‌హక్‌ కమిటీ ప్రతినిధులు

శామీర్‌పేట, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో డిజిటల్‌ పంట సర్వేపై ప్రభుత్వం పునరాలోచించాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విస్తరణ అధికారుల సంఘం అడ్‌హక్‌ కమిటీ ఛైర్మన్‌ బదావత్‌ రాజ్‌కుమార్‌ కోరారు. ఆదివారం మేడ్చల్‌-మల్కాజిగిరి జిల్లా తూంకుంట పురపాలికలో వ్యవసాయ విస్తరణాధికారుల రాష్ట్ర స్థాయి ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఇందులో అడ్‌హక్‌ కమిటీని ఎన్నుకున్నారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన రాజ్‌కుమార్‌ మాట్లాడుతూ.. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను రైతుల ముంగిటకి తీసుకవెళ్లే గురుతర బాధ్యతను వ్యవసాయ విస్తరణాధికారులు నిర్వహిస్తున్నారన్నారు. రైతు వేదికల్లో పంటల డిజిటల్‌ సర్వేకు సహకరించే సహాయకులు లేక అనేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. 5వేల ఎకరాలకు ఓ వ్యవసాయ క్లస్టర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదని పేర్కొన్నారు. ఒకే విస్తరణాధికారి 8 నుంచి 10 గ్రామాల్లో 49 రకాల విధులను నిర్వహిస్తూ తీవ్రమైన పని భారంతో ఒత్తిడికి గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

చీకట్లో గేదె కనిపించక.. ద్విచక్రవాహనం ఢీ: మహిళ మృతి



శామీర్‌పేట, న్యూస్‌టుడే: రాజీవ్‌ రహదారిపై చీకట్లో గేదె కన్పించక ద్విచక్రవాహనం ఢీకొట్టిన సంఘటనలో ఓ మహిళ మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. శనివారం రాత్రి తుర్కపల్లి జీనోంవ్యాలీ ఠాణా పరిధిలో ఈ ప్రమాదం జరిగింది. ఇన్‌స్పెక్టర్‌ యాదయ్యగౌడ్‌ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. జగిత్యాల జిల్లా వెల్గటూరు మండలం పైడిపల్లి గ్రామానికి చెందిన ప్రవీణ్‌, తన అక్క సంధ్య(24), మేనల్లుడు కౌశిక్‌తో కలిసి రాజీవ్‌ రహదారి మీదుగా హైదరాబాద్‌కు బయలుదేరారు. మేడ్చల్‌-మల్కాజిగిరి జిల్లాలోని తుర్కపల్లి జీనోంవ్యాలీ ఠాణా పరిధిలోకి రాగానే మజీద్‌పూర్‌-మురహరిపల్లి గ్రామాల మధ్య ట్రాక్‌ బై వద్ద ఓ గేదె రోడ్డు దాటుతున్న సమయంలో చీకట్లో కన్పించక ద్విచక్రవాహనం ఢీకొట్టింది. దీంతో ముగ్గురు కింద పడిపోయారు. సంధ్య తలకు తీవ్ర రక్తగాయమై సంఘటన స్థలంలోనే దుర్మరణం చెందారు. ప్రవీణ్‌, కౌశిక్‌కు గాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించారు.

కాంగ్రెస్‌వి గొప్పలే..: ఈటల

మేడ్చల్‌, న్యూస్‌టుడే: చెరువుల చుట్టూ ఇల్లు కట్టుకున్న వాళ్లలో 99 శాతం అక్రమాలు లేవని, పట్టాభూముల్లో ప్రభుత్వ అనుమతులతో కట్టుకున్నవేనని మల్కాజిగిరి పార్లమెంట్‌ సభ్యుడు ఈటల రాజేందర్‌ పేర్కొన్నారు. గుండ్లపోచంపల్లిలో ఆదివారం అల్పాహార సమావేశంలో ఆయన పాల్గొని సభ్యత్వ నమోదు ప్రారంభించారు. ప్రభుత్వం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని విమర్శించారు. మాటలు గొప్పగా ఉన్నంత చేతలు లేవన్నారు. రెండు నెలల కాలంలో ఆరు ఆలయాలు ధ్వంసం చేసినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.